తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-2-2018 మంగళవారం సంపుటి : 24 సంచిక : 13 పేజీలు :16 వెల : 5.00



మహా శివరాత్రి సందర్భంగా వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయం విద్యుత్‌దీపకాంతులతో విరాజిల్లుతున్న దృశ్యం 11లో

మహాశివరాత్రి వేడుకలు ఆరంభం

ఆలయాలకు తరలివస్తున్న లక్షలాదిభక్తులు

అభివృద్ధే ఎన్నికల మంత్రం!

ఆరుగురు మంత్రులకు ఎంపీ టిక్కెట్లు

సిట్టింగ్‌లకు కోత, కొత్త ముఖాల ప్రయోగం

గెలుపు సర్వేల ధీమాతో సిఎం కెసిఆర్

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి మంత్రంతోనే టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందుకు వెళ్లనున్నారని తెలుస్తోంది. తాజాగా తాను అంతర్గతంగా చేయించుకున్న రెండు సర్వేల్లోనూ టిఆర్‌ఎస్ వంద సీట్లకు పైగా సాధిస్తుందన్న విశ్లేషణ తేల్చడంతో ఇప్పుడు ఎన్నికలకు సిద్ధం కావడం తప్ప మరో పని పెట్టుకోవద్దని ఆయన భావిస్తున్నారిన అంటున్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు కొత్త హామీలు ఇవ్వాల్సి లేకుండానే, పాత హామీల్లో పురోగతిని, అభివృద్ధి పనుల వివరాలను సిద్ధం చేసుకోవడమే ఉంటుందని కెసిఆర్ సన్నిహితులు అంటున్నారు. అయితే కేంద్రంలో అధి కారంలో ఉన్న బిజెపి 2018 నవంబర్‌లో ముందస్తు ఎన్నికలకు వెళ్లవచ్చుని, ఈ ఏడాది ఆగస్టు 15న ప్రధాని నరేంద్రమోడీ ఎర్రకోటలో చేసే ప్రసంగంలో ఈ సంకేతాలు ఇవ్వవచ్చుని అంటున్నారు. ఇటీవల కొత్త రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పార్లమెంట్‌లో ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ తగ్గించేందుకు జమిలీ ఎన్నికలు నిర్వహించాలని, అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగాల్సి న అవశ్యకత ఉందని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పైగా ఇటీవల కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్ల వచ్చునే ప్రచారం జోరుగా సాగుతోంది కూడా. ఈ



మధ్యనే జరిగినగుజరాత్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఉందని కాంగ్రెస్ పక్షం పుంజుకున్నట్లుగా తేలిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేకత పెరగక ముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లి, మళ్లీ అధికారంలోకి రావాలనేది మోడీ ప్లాన్ అని కొందరంటున్నారు. గుజరాత్‌లో 22 ఏళ్లగా పాలన చేసిన బిజెపి మళ్లీ గెలిచినప్పటికీ, రాహుల్‌గాంధీ ఒంటరి పోరాటం చేసి కాంగ్రెస్ పుంజుకు నేలా చేయడం ≫2

ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో

ఇంకుడు గుంతలు



జలమే జీవం పోస్టర్‌ను విడుదల చేస్తున్న మంత్రి కెటిఆర్

రాజధానిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పార్కు

టిశాట్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించాలి: మున్సిపల్ మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యుత్తమ విధానాలతో హైదరాబాద్ నగరంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పార్కును ఏర్పాటు చేస్తామని మున్సి పల్ పరిపాలన శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. సోమవారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జలమండలి, జిహెచ్‌ఎంసి, టిఎస్‌ఐఐసి, హెచ్‌ఎండిఎ, సిడిఎంఎ అధికారులతో సమీక్షా సమావేశం ≫2



పార్టీ అధినేతలుగా

నేరచరితులా?

ఎలా కొనసాగుతారని ప్రశ్నించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: దేశంలో అవినీతిపరులు, నేరస్తులు ఒక రాజకీయపార్టీకి అధినేతగా ఎలా కొనసాగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా ప్రశ్నలు సంధించారు. ≫2

మత్స్య రహస్యాలను... బయటపెట్టే రోబో చేప!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో శాస్త్రవేత్తల ఐటి చేప! కడలి గర్భంలో జీవరాశి తీరును పసిగట్టేందుకే..



వార్త, సెన్స్‌డెస్క్: కృత్రిమ మేధస్సు ఒక్క కంప్యూటర్ రంగంలోనే కాదు అన్ని రంగాలలోకీ విస్తరిస్తోంది. జీవశాస్త్ర రంగంలో వివిధ పరిశోధనలు నిర్వహించేందుకు రంగ ప్రవేశంచేసిన భౌతికశాస్త్రం క్రమంగా అక్కడే బయోఫిజిక్స్‌గా స్థిరపడిపోయింది. ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ రంగ ప్రవేశంతో జీవశాస్త్ర రంగంలో విప్లవాత్మక మార్పులే వస్తున్నాయి. మైక్రోబయాలజీ, జెనెటిక్ టెక్నాలజీ, బయోకెమిస్ట్రీ వంటి జీవశాస్త్రానికి చెందిన ముఖ్య విభాగాలలో ఇప్పటికే ఏఐ రంగప్రవేశం చేసేసింది. తాజాగా న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు ఒక రోబో ఫిష్‌ను తయారుచేసి సముద్రంలో ఉన్న చేపలతో స్నేహం చేయించి సముద్ర గర్భజీవులపై విజయవంతంగా మరిన్ని పరిశోధనలు చేసేస్తున్నారు. ఇది చూడటానికి అచ్చు జీబ్రాచేపలాగా ఉంటుంది. అచ్చు అలాగే ప్రవర్తిస్తుంది. దీంతో తమ జాతి జీవే అనుకొని మిగతా చేపలు దానితో స్నేహం కట్టాయట. ఇదంతా ఎందుకు అంటే .. వినోదం కోసం మాత్రం కాదు అంటున్నారు శాస్త్రవేత్తలు. సముద్ర గర్భంలో మనకు తెలిసిన జీవజాలంకన్నా అసంఖ్యాకమైన జీవరాశుల ఉన్నాయని అవి కొన్ని కంటికి కనిపిస్తాయని మరికొన్ని మైక్రోస్కోప్ కంటికే కనిపిస్తాయని వివరిస్తున్నారు. ఈ రోబో చేప రెండు పాత్రలూ నిర్వహిస్తూ శాస్త్రవేత్తలకు జలచరాలనుండీ మరిన్ని విషయాలు రాబట్టటానికి సహాయం చేస్తోంది.

'హరితాంధ్ర కానున్న ఎపి'

అమరావతి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త: రాష్ట్రంలో సత్వరం హరిత హారాన్ని నిర్మించి ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా మార్చేదిశగా తెలుగుదేశం ప్రభుత్వం సన్నాహాలలో ఉంది. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి రాష్ట్రంలో అరణ్యశాతం అభయారణ్యశాతం మొత్తం కలిపి మునుపటి సంవత్సరాలతో పోల్చితే 1.31%పెరిగినట్లు సోమవారం ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.డిసెంబరు2015-17 నాటికి రాష్ట్రంలో అరణ్య విస్తీర్ణం 14 లక్షల ఎకరాలనుండి 43.14లక్షల హెక్టార్లకు పెరిగిందని తెలిపింది. ఇండియా స్టేట్ ఆఫ్‌ఫారెస్టు రిపోర్టు వెలువరించిన లెక్కలను ప్రభుత్వం ప్రస్తావిస్తూ...2015నుండి 2017 మధ్యకాలంలో దేశంలో 6,778 చదరపు కి.మీ మేరకు అరణ్య విస్తీర్ణం, గ్రీనరీ విస్తీర్ణం పెరిగిందని తెలిపింది.అందులో ఏపిలోనే 2,141 చదరపు కిలోమీటర్లు అని ఇది దేశంలోనే ప్రథమమని కేంద్ర రిపోర్టు వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ధరణి వెబ్‌సైట్ అభివృద్ధి, నిర్వహణ కోసం

రూ.116 కోట్ల ఖర్చు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12: భూరికార్డుల ప్రక్షాళన తర్వాత రెవెన్యూ రికార్డుల సమర్థవంతమైన నిర్వహణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. భూరికార్డుల డేటా సమగ్ర నిర్వహణ కోసం ధరణి పేరిట ఓ వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశించిన విషయం తెలిసిందే. ధరణి వెబ్‌డిజైన్,సైట్ అభివృద్ధి,దాని అమలు, నిర్వహణ తదితర అంశాలకు షార్ట్ సర్క్యులేషన్ పద్ధతిలో కేబినెట్ ఆమోదం. ధరణి వెబ్‌సైట్ అభివృద్ధి, నిర్వహణ కోసం వచ్చే మూడేళ్లలో రూ.116 కోట్ల 5లక్షల 77వేలను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. ధరణి వెబ్‌సైట్‌ను మార్చి 11న,2018న సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. రిజిస్ట్రేషన్‌శాఖ డేటాకు సిసిఎల్‌ఏలోని ల్యాండ్ రికార్డు డేటాను జోడించి సమగ్ర సమీకృత భూ సమాచారాన్ని ధరణి వెబ్‌సైట్‌లో పొందుపరిచి అందుబాటులో ప్రభుత్వం ఉంచనుంది. భూరికార్డుల ప్రక్షాళన తర్వాత వాటిని అప్‌డేట్ బాధ్యత ఎమ్మార్వోలకు అప్పగించన్నారు. పట్టాదార్ పాస్ బుక్కులను జిపిఎస్ సిస్టం ద్వారా ధరణి వెబ్‌సైట్‌కు ఐటీ శాఖ అనుసంధానం చేయనుంది. భూ యజమానులకు స్మార్ట్‌కార్డులు అందించేయోచనలో ప్రభుత్వం ఉంది. తద్వారా ఏటిఎంతరహా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసు కునే వెసులుబాటు ఉంది. కాగా ధరణివెబ్‌సైట్ కోసం సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయడానికి వచ్చిన బిడ్డర్లలో ఎల్1గా ఢిల్లీకి చెందిన ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ టెక్నాలజీ లి.సంస్థ నిలిచింది. ధరణి వెబ్‌సైట్ రూపకల్పన,నిర్వహణ బాధ్యతలను ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌టెక్నాలజీస్ సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వెబ్‌సైట్‌ను రూపొందించి, దాని కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి, వచ్చే మూడేళ్ల పాటు ధరణి సైట్ నిర్వహణ బాధ్యతలను ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ టెక్నాలజీస్ సంస్థ చేపట్టింది.సమీకృత భూరికార్డుల నిర్వహణ వ్యవస్థగాధరణి వెబ్‌సైట్ చెలామణిలోకి రానుంది. రాష్ట్ర ఐటీ అండ్ సి శాఖ అధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న స్టేట్ డేటా సెంటర్‌లోని సర్వర్‌లో ధరణి సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం ఇన్‌స్టాల్ చేయనుంది. అక్కడి నుంచే సమీకృత భూరికార్డుల నిర్వహణ వ్యవస్థను ఆపరేట్ చేస్తారు.వెబ్‌సైట్ రూపకల్పన కోసం సోమవారంనాడు నాంపల్లిలోని సిసిఎల్‌ఏ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది.రెవెన్యూ,ఐటీఈ అండ్ సీ శాఖ అధికారులు, ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

పార్టీ అధినేతలుగా నేరచరితులా?

≫ ఇలాంటి చర్యలే ఎన్నికలవిధానంలో స్వచ్ఛతకు భంగం కలిగిస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం దేశ రాజకీయవ్యవస్థలో ఉన్న విధానాన్ని మిశ్రా కడిగిపారేశారు. రాజకీయాల్లో అవినీతిపై తామిచ్చే తీర్పులకు వ్యతిరేకమని, ఇలాంటి వాటిని ఎన్నికల్లో స్వచ్ఛతనుంచి పారద్రోలాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఆతని పార్టీ బ్యానర్‌పైనే అఈభ్యర్థులను నిలబెడతారని, ఇలాంటి పార్టీ అధిపతిగా ఆయన అభ్యర్థులను ఎంచుకునేవిధానం కూడా సందేహాస్పదం అవుతుందని అన్నారు. ముగ్గురున్యాయమూర్తుల బెంచ్‌కు దీపక్‌మిశ్రా నేతృత్వం వహిస్తున్నారు. దీనివల్ల ఒక నేరస్తుడు ప్రజలు ఎవరికి ఓటువేయాలన్న నిర్ణయం చేస్తారని ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలకే ఇది విరుద్ధమని ఆయన అన్నారు. ఒక శిక్షపడిన అభ్యర్థి ఒక రాజకీయ పార్టీకి ఎలా అధిపతిగా కొనసాగుతారని, అలాగే ఎనినకలకోసం అభ్యర్థులనుఎలా ఎంపికచేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీచేసేందుకు వ్యక్తిగతంగా కాకపోయినా మీవద్ద ఉన్న ఏజెంట్ల ద్వారా అయినాసరే అభ్యర్థులను ఎంపికచేసి ఎన్నికల్లో పోటీకి దించుతారన్నారు. ఒక పౌరుడు నేరుగా ఎన్నికల్లో పోటీచేయలేరని, అందువల్లనే ఒక గ్రూప్ వ్యక్తులను చేరదీసి రాజకీయ పార్టీగా ఏర్పాటు చేసి ఎన్నికల్లో పోటీచేస్తారని అన్నారు. ప్రజలు ధాతృత్వ కార్యక్రమా లకు మాత్రమే గ్రూప్‌లుగా ఏర్పడటం న్యాయబద్ధమని ఒక ఆసుపత్రి, లేదా ఒక స్కూలునిర్మాణానికి ఇలాంటిగ్రూపులు పనిచేస్తే సహజమని, అయితే నేరచరిత్ర అభ్యర్థులుప్రభుత్వ పాలననుసైతంపభావితంచేస్తారని అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ పింకీ ఆనంద్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించిప్రభుత్వపరంగా కొంత వ్యవధి అవసరం అవుతుందని అన్నారు. ఎన్నికల్లో నేరచరితులు పోటీచేయకుండా సంస్కరణలు అవసరమని ఆయన అన్నారు. సుప్రీంకోర్టుతదుపరి విచారణను 2వారాలతర్వాత చేపడతామనిప్రకటించింది. గడచినడిసెంబరునెలలోనే సుప్రీంకోర్టు ఎన్నికలసం ఘం ఒక రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ చేయకుండా అధికారం ఉందా అన్న అంశంపై పరిశీలించాలని కోరింది. శిక్షపడిన నాయకుల ఆధ్వర్యంలోఉన్న రాజకీయ పార్టీలను రంగంనుంచి తప్పించాలన్న అభిప్రాయం వ్యక్తంచేసారు. ఒక శిక్షపడిన అభ్యర్థి నేతృత్వంలో వచ్చినా,లేక ఆపార్టీలో కీలక పదవిలో ఉన్నా పార్టీకి రిజిస్ట్రేషన్ తిరస్కరించే అవకాశాలను పరిశీలించాలనికోరింది. ఈపిటిషన్‌లో ఆర్‌జెడి అధినేత లల్లూ ప్రసాద్ పేరు ఐఎన్‌ఎల్‌డి నేత ఒపి చౌతాల వంటి వారి పేర్లను సైతం పిటిషనర్ ఉదహరించారు. న్యాయ వాది అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఒకనేరచరితుడైన అభ్యర్థిని ఎన్నికలనుంచి బహిష్కరించడమే కాకుండా ఒక రాజకీయ పార్టీకి అధినేతగా కూడా తొలగించాలని కోరారు. దాణా కుంభకోణంలో ఆర్‌జెడి లల్లూప్రసాద్, ఐఎన్‌ఎల్‌డి నేత ఒపి చౌతాలాజూనియర్ టీచర్స్ నియామకాల కుం భకోణంలో శిక్షపడటం వంటి సంఘటనలను ఉదహరించారు. హత్య, అత్యాచారం, స్మగ్లింగ్,మనీలాండరిం గ్, దేశద్రోహం, దోపిడీ వంటి వాటిలో ఉన్న నిందితులను కూడా ఒక రాజకీయ పార్టీ ఏర్పాటుచయడం కానీ, ఆపార్టీకి అధ్యక్షునిగా కొనసాగించకూడదని ఆయన కోరారు. ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951లోని సెక్షన్ 29ఎ ప్రకారంచూస్తే ఇదంతా చట్టవ్యతిరేకమని అందుకే రాజకీయ పార్టీలను రిజిస్ట్రేషన్‌నుంచి తొలగించాలని గోస్వామి కమిటీ ఎన్నికల సంస్కరణల సిఫారసులను అమలుచేయాలని కోరినప్పటికీ పిటిషనర్ తన అభ్యర్థనను ఉపసంహరించుకున్నారు.

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని వేంకటేశ్వరుని కోరుకున్నా

కుటుంబసభ్యులతో శ్రీవారిని దర్శించుకున్న చీఫ్ విప్ పల్లె

అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్‌కు 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది మళ్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతోపాటు కేరళ డీజీపీ కుటుంబ సభ్యులు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా పల్లె మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని అందరూ సుఖశాంతులతో జీవించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. పవిత్ర శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



సోమవారం ఒమన్‌లోని మస్కట్‌లో గల చరిత్రాత్మక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

లాబ్ టెక్నీషియన్ అర్హతల నిబంధనల్లో సడలింపు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీ కోసం టిఎస్‌పిఎస్‌సి ఇచ్చిన నోటిఫికేషన్‌లోని నిబంధనల్లో సవరణలు చేసింది. ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సు చేసి, ఒక ఏడాది అనుభవం ఉన్న వాళ్లను మాత్రమే అర్హులుగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 2017లో 200ల ఉద్యోగాల భర్తీకి 67వ నెంబర్ నోటిఫికేషన్‌ను టిఎస్పీఎస్సీ జారీ చేసింది. ఇందులో హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 103 పోస్టులు,మెడికల్ ఎడు ్యకేషన్ డైరెక్టరేట్ పరిధిలో 88 పోస్టులు, వైద్య విధాన పరిషత్ పరిధిలో 9 పోస్టులు ఉన్నాయి.

అభివృద్ధే ఎన్నికల మంత్రం!

≫ దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తులకు కొంత ఊరట ఇచ్చింది. రాహుల్ గాంధీ పప్పు కాదని రుజువైంది. కాంగ్రెస్ అధినేత్రిగా ఉన్న సోనియాగాంధీ బాధ్యతల నుంచి తప్పుకున్నా రాజకీయాలకు దూరంగా లేదు. పైగా రాహుల్ కూడా తనకూ బాసేనని, ఆయన సూచనలు,సలహాలు పాటించాలని పార్టీ నేతలను,శ్రేణులను ఆదేశించారు కూడా. కానీ బిజెపి మాత్రం దీపం ఉండగానే ఇల్లు సర్దుకోవాలనే యోచనతో విపక్షాలు బలహీనంగా ఉన్న సమయంలోనే, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరగక ముందే ఎన్నికలకు వెళ్లడమే మేలనే భావనతో ఉంది. గుజరాత్ ఎన్నికల్లో బిజెపి ఓడిపోయి ఉంటే ఎనీ ్డయే పక్షాలు, మిత్ర పక్షాలమాట వినేది. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపునకు సంబంధించి పార్లమెంట్‌లో సవరణ బిల్లును ఆమోదించేది.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా,ప్రత్యేక ప్యాకేజీని అందించే విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా ఉండేది కాదు, ఏపీ ఎంపీలు ఆందోళన చేసే వారు కాదు. ఇప్పుడు బిజెపి అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించడమే లక్ష్యంగా అధిష్ఠానం పావులు కదుపుతోంది. ఇప్పటికే ఎనీ ్డయే పక్షాల సీట్ల మద్దతుతో పనిలేకుండానే సొంతంగా అధికారంలోకి వచ్చిన బిజెపి వచ్చే ఎన్నికల్లో మరింత అత ్యధిక సీట్లు సాధించేందుకు ముందస్తు ఎన్నికలకు వెళ్లడం మేలనే అభిప్రాయంతో ఉంది. గతంలో కాంగ్రెస్ 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే, ఇప్పుడు బిజెపి 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉండటం కూడా ఆ పార్టీకి కలిసొస్తుందని భావిస్తున్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ కూడా బిజెపి బాటలోనే వెళ్లనుంది. ఈసారి గతంకన్నా అత్యధిక సీట్లు గెలుచుకునేందుకు ముందస్తు ఎన్నిలకు వెళ్లడం మేలనే భావనతో ఉంది.2014 ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌ను ఎంచుకున్న కెసిఆర్ ఈసారి పూర్తిగా అభివృద్ధి మంత్రాన్ని ఎంచుకోనున్నారు. ఈ మేరకు అభివృద్ధి పనుల జాబితాను, వాటి వివరాలను, వీడియోలను జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా తయారు చేయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలోనూ, అభివృద్ధి రంగంలోనూ దేశంలోనే నెంబర్ వన్‌గా చేసేందుకు టిఆర్ఎస్‌నే గెలిపించాలన్న లక్ష ్యంతో ప్రచార కార్యక్రమాలను ఇప్పటి నుంచే రూపొందిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలుపు కోసం 40శాతం వరకు సిట్టింగ్‌లకు కోత పెట్టనున్నారు. అందులో మంత్రులకు స్థాన భ్రంశం చేయనున్నారు. కనీసంగా ఆరు నుంచి 10 మంది మంత్రులకైనా ఎంపీ టిక్కెట్లు ఇవ్వనున్నారు. ఈసారి సీట్ల పెరు గుదల లేని నేపథ ్యంలో ఉన్న నేతలను సర్దుబాటు చేసుకోవడం, పలు చోట్ల కొత్త ముఖాలను రంగంలోకి దింపడం వంటి జిమ్మిక్కులు చేయనున్నారు. టిఆర్ఎస్‌లోకి ఇప్పటికే వలస వచ్చిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలకు టికె ్కట్ల గ్యారంటీలేదని తెలుస్తోంది. గుజరాత్ ఎన్నికల సమయంలో బిజెపిలోకి వలస వచ్చిన ఇతర పార్టీల నేతలకు టిక్కెట్లు ఇస్తే అత్యధిక శాతం ఓడిపోయారు. జిల్లాల్లో మంత్రుల పనితీరుపై వ్యతిరేకత ఉంటే వచ్చే ఎన్నికల్లో దాని ప్రభావం పడకుండా వారికి ఎంపీ టిక్కెట్లు ఇచ్చి సర్దుబాటు చేయనున్నారు.వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ గెలుపు వ్యూహం కొంత భిన్నంగా ఉండ నుందనే అంటున్నారు. టిఆర్ఎస్‌ను ఉద్యమ పార్టీగా చూడటం కన్నా, ఫక్తు రాజకీయ పార్టీగా చూడాలని, అన్ని పార్టీల తరహాలోనే రాజకీయంగానే ముందుకు వెడతామని గతంలో కెసిఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌లో పుట్టి, టిడిపిలో పెరిగిన కెసిఆర్ గెలుపు వ్యూహాలు ఎరిగిన వారే. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప ్పకుండా గెలిపిస్తారన్న ధీమాతో ఉన్న కెసిఆర్ వేటినీ పట్టించుకోవడం లేదని, ప్రశాంతంగానే ఉన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల కోత పడనున్న సిట్టింగ్‌లు, స్థానభ్రంశం కానున్న మంత్రులు కూడా భయంతోనే ఉన్నారు.



జెపితో భేటీ అయిన ఉండవల్లి, రామకృష్ణ తదితరులు

ప్రత్యేక హోదాకై ప్రయత్నిస్తాం

-జయప్రకాశ్‌నారాయణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ప్రత్యేక హోదాకై ప్రయత్నాలు చేస్తామని లోక్‌సత్తాజాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని లోక్‌సత్తా కార్యాలయంలో జయప్రకాశ్‌నారాయణ్‌తో సోమవారం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ తదితరులు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు, నిజనిర్ధారణ కమిటీ విధివిధానాలపై చర్చ జరిగింది. ప్రచారాలు, ఆర్భాటాలు తప్ప రాష్ట్రానికి వచ్చింది ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. నాలుగేళ్లయినా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సినవి ఏవీ రాలేదని నిర్ణయానికి వచ్చారు. ఈ సమావేశం అనంతరం జయప్రకాశ్‌నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ అంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాలను గూర్చి చర్చించినట్లు చెప్పారు. అలాగే కేంద్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు అందిన సాయం విషయమై తేడాలు ఉండడంతో వాటిని తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన విధివిధానాలను గూర్చి చర్చించినట్లు తెలిపారు. మానవ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మేధావులు, అందరి ఆలోచనలు తెలుసుకోవాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారాలు, ఆర్భాటాలు తప్ప రాష్ట్రానికి ఒనగూరిందేమీ లేదని వెల్లడించారు. నాలుగేళ్లయినా రాష్ట్రానికి రావాల్సినవి ఏవీ రాలేదని, వీటిపై తాము చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తామని తెలిపారు.

గవర్నర్, కెసిఆర్ శివరాత్రి శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12: తెలంగాణ ప్రజలకు గవర్నర్ నరసింహన్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా భగవంతుడు దీవించాలని ప్రార్థించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. ఈ పండుగ అందరిలోనూ భక్తి భావంపెంచి, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా చేయాలని కోరారు.

వారం - వర్జ్యం

13-2-2018 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, మాఘమాసం కృష్ణపక్షం
త్రయోదశి రా. 10.34
ఉత్తరాషాఢ తె. 4.57
రా. మ. 3.00-4.30
యమ. ఉ. 9.00-10.30
వ. ఉ. 11.02-12.49వ

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:140 DrawDate on:12/02/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 479970
2nd Prize Rs.7,000/- 45033
3rd Prize Rs.3,500/-
00998 13378 15067 39314 58761
68463 69443 90893 93566 99512
4th Prize Rs.200/-
0957 1405 3484 3524 5509 6376 6837
6968 9472 9787
5th Prize Rs.100/-
0610 1090 1941 2298 3994 4559 5205
5337 7648 9694
6th Prize Rs.50/-
0024 1625 3017 4425 6246 7647 9095
0279 1803 3053 4435 6506 7752 9170
0282 1842 3087 4637 6538 7790 9316
0386 2115 3116 4708 6607 7828 9347
0507 2192 3197 4748 6638 7879 9366
0560 2197 3221 4769 6738 8369 9452
0620 2240 3620 5046 6801 8396 9668
0651 2329 3681 5066 6812 8500 9689
0681 2472 3690 5428 6871 8512 9735
0828 2494 3872 5634 6982 8576 9880
0874 2502 3920 5992 7103 8653
0960 2824 4108 6054 7145 8726
0992 2893 4144 6083 7426 8893
1127 2914 4197 6154 7451 8946
1509 2980 4234 6194 7543 9051

KUIL SERIES
1st Prize Rs.50,000/- 856016
2nd Prize Rs.7,000/- 54807
3rd Prize Rs.3,500/-
08253 14161 43638 68094 69596
74358 77699 79908 80499 82115
4th Prize Rs.200/-
0210 2735 2825 4657 5839 7010 7627
7675 9035 9441
5th Prize Rs.100/-
0021 0900 1291 1300 2975 4550 5388
5944 6836 9821
6th Prize Rs.50/-
0061 1829 2986 4424 6033 7300 9360
0161 1965 3054 4447 6043 7501 9424
0191 2097 3075 4480 6123 7503 9560
0634 2150 3234 4539 6166 7791 9562
0761 2445 3521 4580 6226 8044 9566
0944 2514 3528 5117 6418 8154 9692
1268 2665 3568 5176 6434 8382 9706
1364 2684 4047 5203 6641 8449 9750
1398 2708 4056 5494 6698 8450 9887
1461 2741 4083 5515 6878 8471 9993
1592 2765 4160 5647 7130 8654
1616 2829 4271 5666 7134 8732
1710 2868 4343 5748 7141 8843
1738 2892 4367 5887 7189 9023
1809 2979 4418 6004 7280 9323

ROSA DEER ROYAL MONDAY
Draw No:140 DrawDate on:12/02/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 165171
2nd Prize Rs.7,000/- 68344
3rd Prize Rs.3,500/-
08908 37661 53096 60099 63210
73698 79836 95472 96801 99926
4th Prize Rs.200/-
1134 3064 3946 4051 4866 5436 6057
6113 6823 8030
5th Prize Rs.100/-
0785 2231 2966 6032 7197 7377 8326
8850 8993 9492
6th Prize Rs.50/-
0051 1259 2567 3980 6461 7688 9009
0189 1338 2629 4168 6525 7720 9074
0259 1345 2651 4683 6555 7793 9198
0477 1384 2713 4821 6643 8017 9242
0534 1430 2743 4924 6651 8256 9496
0573 1613 2801 5180 6708 8279 9573
0601 1744 2913 5181 6803 8297 9864
0653 1866 2972 5254 6807 8410 9980
0691 2026 3091 5345 6911 8582 9983
0760 2126 3120 5412 6946 8645 9994
0901 2224 3243 5505 7083 8723
0989 2238 3473 5553 7153 8764
1054 2416 3512 5574 7215 8792
1100 2459 3589 5964 7553 8848
1116 2498 3632 5999 7662 8890

DEER SERIES
1st Prize Rs.50,000/- 556279
2nd Prize Rs.7,000/- 09852
3rd Prize Rs.3,500/-
14482 21845 23014 29206 45083
55765 79710 83308 93385 94684
4th Prize Rs.200/-
0183 2061 2122 3902 4772 5638 6560
8029 9470 9841
5th Prize Rs.100/-
3081 4071 5215 5822 6374 6888 6966
7599 7831 7985
6th Prize Rs.50/-
0007 1968 3214 4524 6087 7155 8570
0143 2287 3231 4610 6267 7206 8947
0208 2314 3515 4668 6354 7321 9045
0226 2411 3705 4709 6495 7552 9060
0241 2466 3851 4771 6526 7567 9116
0450 2473 3859 4811 6541 7568 9304
0554 2594 3883 5071 6574 7758 9356
0710 2637 3915 5249 6680 8035 9615
1078 2701 3918 5329 6706 8072 9743
1305 2761 3924 5443 6796 8155 9760
1572 2842 4229 5697 6869 8189
1792 2909 4288 5785 6910 8201
1812 2944 4370 5793 6929 8240
1867 3035 4406 6018 6992 8383
1879 3121 4446 6086 7058 8489

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:140 DrawDate on:12/02/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 839868
2nd Prize Rs.7,000/- 49202
3rd Prize Rs.3,500/-
03969 14680 20994 51946 57546
83825 87667 90910 91609 95722
4th Prize Rs.200/-
0804 0816 1717 2752 5801 6571 7433
8671 9349 9978
5th Prize Rs.100/-
0292 2790 2860 3917 4737 4839 6366
6772 8047 9751
6th Prize Rs.50/-
0041 1495 3660 5324 6739 8178 9256
0171 1568 3703 5362 6806 8182 9343
0252 1832 3765 5513 6891 8280 9428
0310 2148 3848 5568 6928 8388 9451
0317 2300 3997 5577 6935 8457 9462
0327 2463 3999 5631 7015 8496 9466
0375 2481 4255 5689 7126 8513 9478
0626 2560 4284 5734 7298 8520 9551
0639 2655 4328 5867 7359 8633 9768
0695 2705 4465 6006 7486 8724 9830
0717 2974 4973 6041 7505 8874
0718 2995 5030 6091 7527 8957
1094 3246 5108 6138 7595 9107
1211 3543 5116 6284 7975 9180
1236 3578 5162 6344 8095 9210

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 958323
2nd Prize Rs.7,000/- 69988
3rd Prize Rs.3,500/-
19258 51865 56670 58572 60886
63972 86238 88786 90245 99588
4th Prize Rs.200/-
0550 1265 3491 4231 4798 4951 5464
5483 8437 8789
5th Prize Rs.100/-
0070 1715 3563 5852 6383 6417 6890
8439 8700 9672
6th Prize Rs.50/-
0077 1808 3629 5481 7244 8553 9390
0107 2065 3733 5551 7252 8631 9400
0151 2068 3753 5592 7369 8741 9444
0205 2100 3853 5608 7382 8853 9564
0277 2103 3914 5760 7560 8860 9675
0417 2146 4103 5859 7730 8888 9737
0437 2393 4214 5973 7740 8894 9792
0589 2398 4475 6235 8005 8895 9848
0742 2503 4620 6410 8042 8915 9932
0820 2915 4801 6459 8091 9010 9955
0881 3051 4950 6509 8175 9100
1072 3296 5028 6611 8218 9131
1184 3354 5361 7071 8378 9132
1282 3475 5423 7089 8429 9222
1569 3534 5426 7094 8535 9279

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:140 DrawDate on:12/02/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 686753
2nd Prize Rs.7,000/- 00304
3rd Prize Rs.3,500/-
07409 10539 14416 19429 42951
54608 59971 76309 90490 94168
4th Prize Rs.200/-
1423 1877 2533 4670 5022 5053 5363
6960 8215 8389
5th Prize Rs.100/-
0423 1534 2286 2485 3306 5141 7253
8613 9835 9866
6th Prize Rs.50/-
0140 1064 1943 3580 5279 7181 8669
0212 1073 1987 3624 5282 7192 8833
0240 1230 2094 3636 5327 7273 8836
0380 1231 2475 3718 5463 7360 8917
0387 1246 2480 3731 5537 7693 8924
0401 1296 2628 3834 5694 7713 9067
0571 1323 2754 3975 6069 8010 9151
0585 1422 2770 4076 6471 8056 9332
0711 1503 2827 4099 6591 8187 9553
0773 1607 3144 4107 6674 8425 9954
0791 1659 3153 4184 6838 8504
0798 1677 3233 4228 6972 8538
0834 1823 3253 4452 7039 8564
0956 1837 3381 4554 7051 8575
1051 1871 3567 4989 7149 8656

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 697578
2nd Prize Rs.7,000/- 25077
3rd Prize Rs.3,500/-
02956 12936 27441 45094 50614
56723 64165 71212 92817 95957
4th Prize Rs.200/-
1120 1122 1343 1849 2157 3097 3992
4014 5701 7325
5th Prize Rs.100/-
1408 1766 3332 3691 4802 5297 6491
7391 8485 9663
6th Prize Rs.50/-
0062 1862 2836 4124 6129 7328 8662
0069 1873 2911 4187 6132 7404 8664
0094 1897 3011 4210 6148 7492 8779
0356 2195 3090 4398 6203 7497 9164
0480 2264 3117 4497 6240 7548 9251
0735 2383 3194 4736 6666 7779 9352
0867 2389 3240 4745 6679 7812 9369
0871 2407 3294 4751 6726 7887 9371
0882 2427 3488 4820 6757 7954 9521
0959 2438 3509 5015 6849 7989 9734
0980 2483 3559 5487 7066 8312
1228 2750 3710 5493 7080 8320
1487 2763 3830 5871 7108 8346
1640 2771 3879 5906 7118 8367
1673 2806 4060 5923 7203 8424



సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం అందుకుంటున్న ప్రముఖ కవి దేవిప్రియ

ఇంకుడుగుంతలు

≫ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాననీటిని ఒడిసి పట్టడంపై ఈ పార్కు ద్వారా ఇంకుడు గుంతల విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ పార్కులో అన్ని అవసరాల కోసం ఎటువంటి నల్లా కనెక్షన్ తీసుకోకుండా వాన నీటినే వినియోగిస్తామని వివరించారు. ఈ పార్కును ఆదర్శంగా తీసుకుని హైదరాబాద్ మహానగరంలో అలాంటి పార్కును ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. నగరంలో అనువైన చోట ప్రజలు, విద్యార్థులు దాని నుంచి ప్రేరణ పొందేలా ఈ పార్కు రూపుదిద్దుకుంటుదని తెలిపారు. లాతూర్‌లో ఎదురైన నీటి కష్టాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో అలా కాకుండా జలం-జీవంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లాతూర్‌కు ప్రత్యేక రైళ్ల ద్వారా నీటిని తీసుకుని వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. నగరంలో కరువును పరిస్థితులు వచ్చిన నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు జలం-జీవం కార్యక్రమం చేపట్టినట్లు మంత్ర తెలిపారు. నీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నది సిఎం లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకే కృష్ణా, గోదావరి నదుల నుంచి నగరి దాహార్తిని తీసుకుంటున్నట్లు తెలిపారు. భూగర్భజలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు అవసరం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బ్యాంకుల ప్రాంగణాలలో నిర్మాణం తప్పనిసరి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ రంగం సంస్థలు, కార్యాలయం, విద్యాసంస్థలు, ఇంకుడు గుంతలు తప్పనిసరి అన్నారు. ఈ ఇంకుడు గుంతల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు. టిసాట్, నిపుణ చానళ్ల ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కార్యక్రమాలు ప్రసారం చేయాలని సూచించారు. వీటితో పాటు పిల్లలను చైతన్య పరిచే విధంగా అవగాహన కార ్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇంకుడు గుంతలు నిర్మించడంతో పాటు వాటి నిర్వహణ చేపట్టడం అత్యంత ఆవశ్యకత విషయమన్నారు. జలం-జీవం కార్యక్రమంలో సెలబ్రిటీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. జలమండలి ఎండి దానకిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వెయ్యి ఇంకుడు గుంతల్లో అన్ని శాఖల సమన్వయంతో ఇప్పటికే 821 పూర్తిచేసినట్లు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా జలం-జీవం పోస్టరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, హెచ్ఎండిఎ కమిషనర్ టి.చిరంజీవులు, మెట్రో ఎండి ఎన్‌వి.ఎస్ రెడ్డి, మున్సిపల్ శాఖ డైరక్టర్ శ్రీదేవి, జలమండలి ఇడి సత్యనారాయణతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

వార్తాఫలం

మేషం: రోజంతా ప్రశాంతంగా ఉంటారు. వ్యాపార వృత్తిలో ధనలాభాలను పొందుతారు. దుర్మార్గులతో కలహానికి అవకాశం మాత్రమే కాదు, కొన్ని నష్టాలకు అవకాశం.

వృషభం: స్త్రీల వల్ల కొన్ని సమస్యలకు అవకాశం. ధన వ్యయం చేస్తారు. ధనలాభాలను పొందుతారు. కుటుంబ సమస్యలకు అవకాశం.

మిథునం: ధనవ్యయం చేస్తారు. స్త్రీల వల్ల కొన్ని బాధలకు అవకాశం. అధికార సందర్శనం చేస్తారు. వ్యాపారం తగ్గును.

కర్కాటకం: మానసిక బాధలకు అవకాశం. ప్రయత్న కార్యసిద్ధి. ప్రమోషన్స్‌కు అవకాశం. అధికార కోపాలకు అవకాశం.

సింహం: బంధుమిత్రులతో కలహానికి అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోవేదనలకు అవకాశం.

కన్య: బంధుమిత్రులతో కలహానికి అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. యాత్రాసందర్శనం చేస్తారు.

తుల: ఆపదలకు అవకాశం. సంతానవిషయ చర్చలు చేస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం. బంధువులను దర్శించే అవకాశం.

వృశ్చికం: ఉద్యోగులకు ధనలాభాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ధన నష్టాలకు అవకాశం. వృత్తిలో లాభాలను పొందుతారు.

ధనుస్సు: అధికార ఒత్తిడికి గురయ్యే అవకాశం. రుణాలు తీర్చక సమస్యలకు అవకాశం. సంతాన విషయ చర్చలకు అవకాశం.

మకరం: వస్తుసముదాయం, కుటుంబ సమస్యలకు అవకాశం. వ్యాపారం తగ్గే అవకాశం. వస్తుసముదాయం.

కుంభం: ఉద్యోగసౌఖ్యం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. ఆపదలకు, మానసిక ఆందోళనలకు అవకాశం.

మీనం: వృత్తియందు ధనవృద్ధి, రుణాలు తీరుస్తారు. గృహము నందు రుణాలు చేస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై

బిజెపి సమరభేరి

19 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో భారీఎత్తున బిజెపి ధూందాం

కార్పొరేషన్లకు ఫుల్ నిధులున్నా..అభివృద్ధి పనులకు ఖర్చుచేయని అసమర్థ సర్కార్

మోడీ ప్రభుత్వం రూపొందించిన వికలాంగుల చట్టం అమల్లోకొస్తే..

బోధకాల బాధితులకు 1500 ఫించన్ ఇవ్వొచ్చు: డా. కె.లక్ష్మణ్



హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర బిజెపి సమరభేరి మోగించింది. కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, హామీల వైఫల్యాలపై కళాబృందాల చేత ప్రచారం నిర్వహిస్తూ..ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు బిజెపి సన్నద్ధమవుతోంది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు, తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతున్న పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కళాబృందాలను రంగంలోకి దింపేందుకు బిజెపి ఏర్పాట్లు చేస్తుంది. దీనికి సంబంధించిన జన చైతన్య కళామండలి వాల్‌పోస్టల్‌ను పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనచైతన్య కళామండలి ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 23 వరకు త్యాగరాయ గానసభలో భారీఎత్తున బిజెపి ధూందాం నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు వంద కళాబృందాలతో కేంద్ర ప్రభుత్వ పథకాలు కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేయడమే పార్టీ ప్రధాన ఉద్దేశమన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, కేసిఆర్ ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలు, హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను వంచించిన తీరును ప్రజలకు వివరించేందుకు పాటలు, కథలు, నాటకాల రూపంలో కార్యక్రమాలుంటాయని లక్ష్మణ్ తెలిపారు. వివిధ సామాజిక శ్రేణులకు కేసిఆర్ సర్కార్ ఎలా దగ చేసింది..రైతులు, వివిధ కులవృత్తుల వారు పడుతున్న కష్టాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. మద్యంపై మహిళా మోర్చా యుద్ధభేరి, బిసి సంగ్రామ సభలు, నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ గర్జనలు మొదలగు వాటితోపాటు..రైతాంగ సమస్యలను సైతం కళారూపాల ద్వారా ప్రజా బహుళ్యంలోకి తీసుకెళతామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్ బలంగా ఉందని, నాయకత్వం కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యువతతోపాటు అన్నివర్గాల వారిని ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పుష్టిగా నిధులున్నప్పటికీ వాటిని ఖర్చు పెట్టే యంత్రాంగం లేదని, సొమ్మున్నా సోయి లేదన ్నట్లుగా అధికార యంత్రాంగం పరిస్థితి ఉందని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో రోడ్ల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 500 కోట్ల నిధులు కేటాయిస్తే సగం నిధులు కూడా ఖర్చు కాలేదన్నారు. మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్ రాష్ట్రాన్ని వదిలి విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారని, విమానాల్లో తిరుగుతూ గాల్లో తేలిపోతున్నారని లక్ష్మణ్ విమర్శించారు. వారు పట్టణాల అభివృద్ధి కంటే రాజకీయాల పట్లనే ఎక్కువ మక్కువ చూపుతున్నారన్నారు. తెలంగాణలో పురపాలన ప్రగతిపద్దు కింద ప్రభుత్వం 4800 కోట్లను కేటాయిస్తే..60% నిధుల విడుదలయ్యాయని, కొన్ని నగర పాలకసంస్థలకు, పురపాలక సంఘాలకు కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా కూడా పెద్దఎత్తున నిధులు విడుదలవుతున్నాయని, కానీ..వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే స్థితిలో రా ష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం లేదన్నారు. వరంగల్ కార్పొరేషన్ కోసం బడ్జెట్‌లో 300 కోట్లు కేటాయిస్తే..అందులో 100 కోట్లు కూడా ఖర్చు పెట్టలేకపోయారని విమర్శించారు. యాదాద్రి అభివృద్ధి కోసం 300 కోట్ల కేటాయిస్తే..150 కోట్లుకూడా ఖర్చు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట పట్టణంలో 15% మించి నిధులు ఖర్చుపెట్టలేదని, కరీంనగర్ కారొ ్పరేషన్‌లో కేవలం 33% ఇలా ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో నిధులను నిర్దేశిత పనులను గడువులోగా ఖర్చు పెట్టలేదని లక్ష్మణ్ దుయ్యబట్టారు. 2016 మోడీ ప్రభుత్వం పార్లమెంటులో వికలాంగుల హక్కుల కోసం చట్టం తీసుకొచి ్చందని, కానీ దాన్ని అమలు చేయడంలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బోధకాళ్ల బాధితులను మోడీ ప్రభుత్వం వికలాంగుల చట్టంలో చేర్చిందని, కేసిఆర్ ప్రభుత్వం బోధకాలు బాధితులకు రూ.వెయ్యి ఫించన్ ఇస్తామని చెబుతున్నారని, కానీ మోడీ ప్రభుత్వం రూపొందించిన వికలాంగుల చట్టం అమల్లోకలి వస్తే బోధకాల బాధితులకు 1500 ఫించన్ ఇవ్వొచ్చని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసిఆర్ ప్రభుతా ్వనికి త్వరలోనే ప్రజలు తగినబుద్ధి చెబుతారని, ప్రజలను చైతన్యపరచడానికి కళాబృందాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపడుతారన్నారు.

నేరగాళ్లను తేలికగా పట్టిస్తున్న సిసి కెమెరాలు

పోలీసుల విచారణలో కీలక ఆధారాలిస్తున్న క్లోజ్డ్ సర్క్యూట్ టివిలు

మొన్న మియాపూర్‌లో మైనర్ బాలిక హత్య కేసు.. నిన్న బేగంపేటలో ఇంటి దొంగ కేసు

నేడు మాదాపూర్ మహిళ హత్య మిస్టరీలను సిసి కెమెరా ఆధారంగా ఛేదించిన పోలీసులు



హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఒక సిసి టివి వంద మంది కానిస్టేబుళ్లతో సమానంగా పనిచేస్తాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్న మాటలు వాస్తవంలో నిజమవుతున్నాయి. సిసి టివిల వల్ల నేరగాళ్ల భరతం పట్టడం మరింత సులభమవుతుందని వీటిని ఏర్పాటు చేసిన తొలినాళ్లలో ఉన్నతాధికారులు చెప్పిన మాట లను చాలా మంది పట్టించుకోలేదు. కానీ నేడు ఇవే సిసి టివిలు కీలక, సంచలన కేసుల్లో నిందితులను గంటలు, రోజుల వ్యవధిలోనే పట్టుకునేందుకు దోహదం చేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. గడచిన ఏడాది వ్యవధిలో జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో జరిగిన అనేక నేరాలు, ఘోరాలకు సంబంధించి నిందితులు పట్టుబడడం కేవలం సిసి కెమెరాల వల్లేననడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన మాదాపూర్‌లోని మహిళ హత్య కేసులో చిన్నపాటి క్లూ కూడా దొరకకున్నా కేవలం సిసి కెమెరాల ఆధారంగా నిందితులను స్వల్ప వ్యవధిలో పోలీసులు అరెస్టు చేశారు. అంతకు ముందు బేగంపేట్‌లో ఓ ఇం టి దొంగను సిసి టివిల ఆధారంగా పోలీసులు పట్టుకోగా గత సెప్టెంబర్ నెలలో మియాపూర్ చాందిని జైన్ అనే మైనర్ బాలిక హత్య కేసు మిస్టరీని పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించడం సిసి టివిల వల్లే కావడం గమనార్హం. నగర శివార్లలోని మాదాపూర్‌లో జనవరి 30వ తేదీన గుర్తు తెలియని మహిళ శవం ముక్కలు, ముక్కలుగా గోనె సంచిలో పడి వుండగా లభించింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆ మహిళ శవం ఎవరిదన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఘటనా స్థలంలో ఎలాంటి క్లూ లభించలేదు. దీంతో ఆ మహిళ శవం ఎవరి దన్న విషయం పోలీసులకు మిస్టరీగా మారింది. చివరకు ఆమె ఆచూకి తెలిపిన వారికి లక్ష రూపాయల రివార్డు ఇస్తామని పోలీసులు ప్రకటించినా ప్రయోజనం లేకుం డా పోయింది. చివరకు పోలీసులు చేసేది లేక మహిళ శవం లభించిన ప్రాంతం నుంచి సమీప ప్రాంతాలలో వున్న సిసి కెమెరాలలోని సిసి ఫుటేజిలను పరిశీలించగా కీలక ఆధారాలు లభించాయి. ఇద్దరు వ్యక్తులు బైకుపై ఓ గోనె సంచిని మోసుకు వచ్చిన దృశ్యాలు, వారు ఎక్కడి నుంచి వచ్చిన దృశ్యాలు సిసి కెమెరాల్లో చిక్కాయి. దీ ని ఆధారంగా విచారిస్తే మహిళ హత్య మిస్టరీ వీడింది. హత్యకు గురైన మహిళ బిహార్‌కు చెందిన మహిళగా తేలింది. ఆమెను చంపింది సొంత వారేనని కూడా తేలింది. ఈ కేసులో మహిళ పేరును పోలీసులు ఇంకా వెల్లడించలేదు. ఇదే సమయంలో ఆమెను హత్య చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆ మెను ఎందుకు హత్య చేశారన్నది ఒకటి రెండు రోజుల్లో తేలిపోనుంది. మొత్తంమీద పోలీసులకు రెండు వారాల పాటు ఉరుకులు పరుగులు పెట్టించిన ఓ కేసు మిస్టరీ సిసి కెమెరాలవల్ల వీడింది. ఈ ఘటనకు ముందు ఇంతకు మించి సంచలనం రేపిన మియాపూర్‌కు చెందిన 17 ఏళ్ల మైనర్ బాలిక చాందిని జైన్ అనుమానాస్పద అదృశ్యం ఆ తరువాత హత్యగా తేలగా దీనికి కారకుడైన నిందితుడిని కూడా సిసి కెమెరాలు పట్టించాయి. గత సెప్టెంబర్ నెల తొమ్మిదవ తేదీన ఆ బాలిక ఇంటి నుం చి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదే రోజున ఆ బాలిక సంగారెడ్డి పరిధిలోని అమీన్‌పూర్ గుట్టల్లో హత్యకు గురైంది. అయితే ఈ విషయం మూడు రోజుల ఆలస్యంగా వెలుగు చూసింది. చాందిని జైన్ అదృశ్యంపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దీనిపై విచారిస్తుండగానే అమీన్‌పూర్ గుట్టల్లో ఓ బాలిక శవం వున్న విషయం తెలిసింది. ఆ శవం చాందిని జైన్‌దిగా తేల్చిన పోలీసులు ఇది హత్యగా గుర్తించారు. ఇదే సమయంలో ఆమె ఒంటిపై గాయాలు వున్న విషయాన్ని కూడా గుర్తిం చారు. ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాని చాందిని జైన్ హత్యకు గురవ్వడం సంచలనం రేపగా ఈ కేసు విచారణను సవాల్‌గా తీసుకున్న సైబరాబాద్, సంగారెడ్డి పోలీసులు నిందితుల కోసం వేట మొదలుపెట్టిన నాలుగు గంటల వ్యవధిలోనే కీలక ఆధారాలు లభించాయి. చాందిని హత్య కేసులో పోలీసులకు లభించిన ఆధారాల్లో ముఖ్యమైనది అమీన్‌పూర్ గుట్టల వద్ద వున్న సిసి టివిలలోని దృశ్యాలు. హత్యకు గురికాక ముందు చాందిని జైన్ తన బాయ్ ఫ్రెండ్ సాయికిరణ్ రెడ్డితో కలిసి ఆటోలో అమీన్‌పూర్ గుట్టల వద్దకు వచ్చింది. ఈ దృశ్యాలు అక్కడ వున ్న సిసి టివిల్లో స్పష్టంగా వున్నాయి. చాందిని జైన్‌తో పాటు వున్న సాయికిరణ్ రెడ్డిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని విచారించగా తానే ఈ హత్య చేశానని అంగీకరించాడు. క్షణికావేశంలో ఈ హత్యకు పాల్పడ్డానని, తనను పెళ్లి చేసుకోమని చాందిని జైన్ వేధించింద ని, దీంతో కోపావేశానికిలోనై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డానని అతను అంగీకరించాడు. మొత్తం మీద చాందిని జైన్ శవం దొరికిన నాలుగు గంటల వ్యవధిలోనే నింది తుడు దొరికిపోగా అతని నుంచి పూర్తి నిజాలు రాబట్టి అతడే ఈ హత్యకు పాల్పడ్డాడని పోలీసులు 24 గంటల వ్యవధిలోనే తేల్చేశారు. ఇదంతా అమీన్‌పూర్ గుట్టల్లో వున్న సిసి కెమెరాల వల్లే సాధ్యమయ్యిందనడంలో ఎలాంటి సందేహం లేదు. మాదాపూర్‌లో మహిళ హత్య, అమీన్‌పూర్‌లో మైనర్ బాలిక చాందిని జైన్ హత్య ఘట నలే కాదు బేగంపేట్ పరిధిలో ఓ ఇంట్లో ఒంటరిగా వుంటున్న వృద్ధురాలి కంట్లో కారం చల్లి ఇంట్లోని బంగారు నగలను గుర్తు తెలియని దొంగ కాజేశాడు. అయితే దీ నిపై ఇంటి అల్లుడి పాత్ర వుందని నిర్ధారణకు వచ్చిన పోలీసులు సమీపంలోని సిసి కెమెరాలలోని ఫుటేజిలను పరిశీలించగా చివరకు అది నిజమని తేలింది. వెంటనే అ తన్ని అరెస్టు చేసి నగలను స్వాధీనం చేసుకున్నారు. ఇక రెండున్నరేళ్ల క్రితం హైకోర్టు ఆవరణలో రెండేళ్ల బాలుడి కిడ్నాప్ కూడా సిసి కెమెరాలోని దృశ్యాలతోనే వీడిం ది. ఈ కేసులో నిందితులతోపాటు కిడ్నాప్‌కు గురైన బాలుడిని పోలీసులు వరంగల్‌లో పట్టుకున్నారు. బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. మొహదీపట్నం ప్రాంతంలో మూడేళ్ల క్రితం జరిగిన చిన్నపాటి గొడవ ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీయగా పోలీసులు ఆ ప్రాంతంలోని సిసి కెమెరాల ఆధారంగా నిందితులను అరెస్టు చేసి గొడవ సద్దు మణిగేలా చేశారు. అ ంతకు ముందు మారెడ్‌పల్లి పోలీసు స్టేషన్‌పై జరిగిన దాడి ఘటనలో వంద మంది వరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయడం వెనుక సిసి కెమెరాలలోని దృశ్యాలు కీలకంగా మారాయి. దీంతో పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితు లను పోలీసులు త్వరితగతి న పట్టుకుంటుండడం వెనుక కూడా ఆయా ప్రాంతాలలోని సిసి కెమెరాల పాత్ర కీలకంగా మారుతున్నాయి. రాయదుర్గం పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ పోలీసు అధికారి తం డ్రి ఉదయం వేళ వాకింగ్‌కు వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని చనిపోగా ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. అయితే ఆ ప్రాంతంలోని సిసి కెమెరాల ఆధారంగా మూడు నెలల తరువాత ఆ వాహనాన్ని పట్టుకుని, డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేయగలిగారు. బేగంపేట్‌లో జరిగిన ఓ దారిదోపిడి కేసులో ఏకంగా నైజీరియాకు చెందిన నేరగాళ్లు వుండగా నేరం జరిగాక వీరు తమ దేశానికి పారిపోయారు. ఆరు నెలల తరువాత సిసి కెమెరాలలోని దృశ్యాల ఆధారంగా వీరిని గుర్తించిన సిసిఎస్ పోలీసులు అందరు నిందితులను కటకటాల్లోనెట్టారు. ఐదేళ్ల క్రితం దిల్‌సుక్‌నగర్‌లో జరిగిన జంట పేలుళ్ల కేసులో కూడా నిందితులు పట్టుబడడం వెనుక సిసి కెమెరాల పాత్ర కీలకంగా మారింది.

పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారిన సిసి టివి ఫుటేజీలు

ఇదిలావుండగా జంట నగరాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల పెద్ద సంఖ్యలో సిసి టివిలు ఏర్పాటయ్యాక పోలీసుల దర్యాప్తు చాలా వరకు సులభంగా మారిందని చెప్పాలి. ఎక్కడైనా నేరం జరిగిందని తెలియగానే పోలీసులు నిమిషాల వ్యవధిలో అక్కడికి చేరుకుంటున్నారు. ఇదే సమయంలో అక్కడ సిసి టివిలు వుంటే వాటి లోని ఫుటేజీలను పరిశీలించి తమకు పనికివచ్చే వాటిని తీసుకుంటున్నారు. పోలీసుల దర్యాప్తులో ఈ ఫుటేజీలు ఎంతో ఉపకరిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల లో సిసి కెమెరాలను చాలా మంది ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవి పోలీసుల విచారణలో ఎంతో ఉపయోగపడుతోంది. నేరాల నివారణలో సిసి టివిల పాత్ర కీలకం గా మారడంతో జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో వేల సంఖ్యలో వీటిని పోలీసులు ఏర్పాటు చేయసాగారు. ఇందులో కొన్ని సర్కారు ఏర్పాటు చేస్తుండగా ఇంకొన్నింటిని ఆయా ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మొత్తం పది లక్షల సిసి కెమెరాలు ఏర్పాటు కానుండడంతో నేరగాళ్ల భరతం పట్టే విషయంలో పోలీసులకు మరింత ఊతం లభించనుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

తెలంగాణలో త్వరలో 14 సబ్‌జైళ్ల మూసివేత: డిజి వికె.సింగ్



హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్

సైదాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ జైళ్ల శాఖ చేపడుతున్న సంస్కరణవల్ల జైళ్లకు వచ్చే నేరస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడంతో రాష్ట్రంలోని పలు సబ్ జైళ్లను మూసి వేయనున్నట్లు డిజి వి.కె.సింగ్ తెలిపారు. మూసి వేసిన జైళ్లను జైళ్లశాఖ నూతనంగా చేపట్టనున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంచల్‌గూడలోని సికా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజన్ 2025 లక్ష్యంగా తాము చేపడుతున్న వివిధ సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఉపాధి కల్పన, సామాజిక సేవ, నేరాల తగ్గింపు లక్ష్యంగా జైళ్ల శాఖ పనిచేస్తుందన్నారు. జైళ్ల నుంచి విడుదలైన ఖైదీలకు పునరావాస కల్పనకు చేయూత నందిస్తున్నామని, బెగ్గర్ ఫ్రీ సిటిలో భాగంగా తాము చంచల్‌గూడ, చర్లపల్లిలో నిర్వహిస్తున్న ఆనందాశ్రమాలకు మొత్తం 3749 బిక్షగాళ్లు రాగా వారిలో 3526 మందిని వివరాలు తీసుకుని తిరిగిపంపించి వేయడం జరిగిందన్నారు. 235 మంది మాత్రమే రెండవ సారి రావడం జరిగిందన్నారు. మొత్తం 14 సబ్ జైళ్లు మధిర, భోధన్, ఆర్మూర్, పర్కల్, నర్సంపేట, కొడంగల్, అచ్చంపేట, కొల్హాపూర్, నారాయణపేట, ఎల్లారెడ్డి, వెంకటాపురం, మంథని, సిర్పూర్, చెన్నూర్ సబ్ జైళ్లను మూసి వేయనున్నట్లు డిజి తెలిపారు. మూసి వేసిన సబ్‌జైళ్లను అంధుల, మానసిక వికలాగుల, అనాథల, డెస్టిట్యూట్ ఉమెన్, వృద్ధులు, రోగుల, వికలాంగుల హోమ్స్‌గా మార్చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కేంద్రాలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.

అసైన్డ్ భూములకు రీఅసైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణలోని అసైన్డ్ భూములను రీఅసైన్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో ప్రారంభమయ్యే శాసనసభ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోగా దీనిపై ఆర్డినెన్స్ తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రతిపాదనలు న్యాయ శాఖ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రం మొత్తం మీద 22.63 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ప్రతీ గ్రామంలోనూ దాదాపు 60 శాతానికి పైగా అసైన్డ్ భూములు ఆక్రమణలకు గురైనట్లు ఇటీవల చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన ద్వారా తెలిసింది. దీన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 84,706 మంది ఆక్రమణల జాబితాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇప్పటి వరకూ ఉన్న నిబంధనల ప్రకారం 2007 జనవరి 29 నాటికి ఆక్రమణలో ఉన్న వారికే ప్రయోజనం చేకూరుతుంది. తాజాగా ఈ కటాఫ్ తేదీని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి అసైన్డ్ భూములు ఎవరి పేరిట ఉన్నాయో గుర్తించి వారి పేరిట రీ అసైన్ చేస్తారు. అందుకు అనుగుణంగా తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) యాక్టు-977లో పలు నిబంధనలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు ఆర్డినెన్స్ జారీచేయాల్సి ఉంటుందని రెవెన్యూవర్గాలు చెబుతున్నాయి. మార్చి 12వ తేదీకల్లా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అసైన్డ్ భూములను రీఅసైన్ చేసేందుకు తీసుకురానున్న ఆర్డినెన్స్‌కు అధికార యంత్రంగం రూపకల్పన చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పేదవర్గాలకు రీఅసైన్డ్ చేశారు

సునీతారెడ్డి వ్యవహారంలో కొత్త మలుపు

పదేళ్లక్రితం మొదటి వివాహమైనట్లు తాజాగా ఫోటోలు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: వివాహేతర సంబంధం కేసులో సస్పెండ్ అయిన ఎసిబి అదనపు ఎస్పీ సునితా రెడ్డి వ్యవహారం తాజాగా మరో మలుపు తిరిగింది. మల్లిఖార్జున్‌రెడ్డిఅనే సిఐతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న ఆమెను భర్త సురేందర్ రెడ్డి ఇటీవలే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం పోలీసు శాఖలో దు మారం రేపడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సునితా రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డిలపై పోలీసుశాఖ వేటువేసింది. ఈ వ్యవహారంపై పోలీ సు ఉన్నతాధికారులు ఓవైపు విచారణ చేస్తుండగానే సోమవారం నాడు అనూహ్యంగా సునితా రెడ్డి పదేళ్ల క్రితం ఓ యాంకర్ సోదరుడు లెనిన్‌ను ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్నట్లు ఫోటోలు వాట్సాప్‌లో హల్‌చ ్‌ల్ చేశాయి. ఈ ఫోటోలు చూసిన సునితా రెడ్డి భర్త సురేందర్ రెడ్డి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. ఐతే ఇందులో వున్నది తన భార్యేనా? అని ఆయన అనుమానం చెందారు. ఒకవేళ ఇది నిజమైతే సునితా రెడ్డి తనను మోసం చేసినట్లుగా భావించాల్సి వుంటుందని ఆయన ఆవేదన చెందారు. తనకన్నా ముందు ఆమెకు మరొకరితో వివాహం అయిన విషయం తెలియదని సురేందర్ రెడ్డి చెప్పాడు. ఈ ఉదంతంపై పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి వ్యాఖ్యలు చేయడానికి నిరాకరించారు.

పురుషోత్తంరెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో నిందితుడుగా వుండి సస్పెండ్‌కుగురైన హెచ్ఎండిఎఅధికారి కట్టా పురుషోత్తం రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. పురుషోత్తం రెడ్డిపై ఎ సిబి అధికారులు ఆదాయానికిమించి ఆస్తులు కలిగివున్నందుకు కేసు నమోదు చేయగా దీనిపై ముందుగానే సమాచారం అందుకున్న ఆయన కుటుంబ సభ్యులతోసహా ఇంటికి తాళం వేసి పారిపోయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండు వారాలుగా ఆయన కోసం ఎసిబి అధికారులు గాలిస్తున్నా ప్రయోజం లేకపోవడం విదితమే. చివరకు పురుషోత్తం రెడ్డిని పరారీలో వున్న నిందితుడుగా ప్రకటించిన ఎసిబి, ఆయనపై లుకవుట్ నోటీ సు జారీ చేయాలని ఏకంగా ఇమిగ్రేషన్ శాఖకు లేఖకూడా రాసింది. అయితే ఇమిగ్రేషన్ శాఖ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పురుషోత్తంరెడ్డిని ఎలాగైనా పట్టుకోవాలని పలు ప్రత్యేక బృందాలను రంగంలో దింపి ఎసిబి అధికారులు గాలింపు చేబట్టడంతోపాటు ఆయన బినామీలుగా చెబుతూ ఇద్దరిని ఎసిబి అరెస్టు చేసింది. ఇదే సమయంలో మరికొందరి ఇళ్లపై సోదాలు నిర్వహించసాగింది. ఎసిబి అధికారులు ఇలా ముప్పేట దాడులు నిర్వహిస్తున్నా పురుషోత్తం రెడ్డి ఆచూకీ తెలియకపోగా సోమవారం నాడు అనూహ్యంగా ఆయన తరపున హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలైంది. పురుషోత్తం రెడ్డిని ఎసిబి అధికారులు అనవసరంగా కేసులో ఇరికించారని, ఇదంతా ఓ కుట్రఅని ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పాటు తన క్లయింటుకు వెంటనే ముం దస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు ఎసిబి అధికారుల వేధింపులను ఎదుర్కొంటున్న శ్రీనివాస్ రెడ్డి, నిపుణ్ రెడ్డిలకు కూడా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని న్యాయవాది కోర్టును కోరారు. ఈ పిటిషన్లను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై వివరణలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని హైకో ర్టు ఎసిబిని ఆదేశించింది. కాగా ఈ కేసులో శ్రీనివాస్ రెడ్డి పిటిషన్‌ను ఈ నెల 14వ తేదీన, నిపుణ్ రెడ్డి పిటిషన్‌పై 19వ తేదీన విచారణను వాయిదా వేసింది.

పోలీసు జాగిలాల దీక్షాంత్ పెరేడ్

తొలిసారిగా పాసింగ్ పెరేడ్‌లో పాల్గొన్న 71 శునకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: పోలీసు జాగిలాలకు విభిన్న అంశాలలో శిక్షణ ఇచ్చే విషయంలో తెలంగాణ పోలీసు విభాగం మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే పోలీసులకు ఇస్తున్న శిక్షణలో అనేక కొత్తఅంశాలను చేర్చిన హోంశాఖ తాజాగా జాగిలాలకు ఇచ్చే శిక్షణలోనూ భిన్న అంశాలను జోడించింది. ఇలాంటి కఠినపరిస్థితుల్లో 8 నెలలపాటు శిక్షణ తీసుకున్న 71 పోలీసు జాగిలాలు తాముపోలీసులకు ఎంతమాత్రం తీసిపోమ్మంటూ డాబుదర్పంతో దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొన్నాయి. నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల పోలీసు జాగిలాల శిక్షణా కేంద్రంలో సోమవారం జరిగిన ఈ దీక్షాంత్ పరేడ్ ఆ హుతును ఆద్యంతం ఆకట్టుకున్నాయి. మొత్తం జాగిలాలలో అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన 6, త్రిపురకు చెందిన నాలుగు, సిఐఎస్ఎఫ్‌కు చెందిన మూడు, గ్రే హౌండ్స్‌కు చెందిన రెండు, ఆక్టోపస్‌కు చెందిన మూడు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌కు చెందిన రెండింటితో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాలు, పోలీసు కమిష నరేట్లలకు చెందిన 51 జాగిలాలు ఈ పాసింగ్ పరేడ్‌లో పాల్గొన్నాయి. ఈ జాగిలాలతో పాటు వీటిని సంరక్షించే 92 మంది సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ శైలేంద్ర కుమార్ జోషి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొన్న జాగిలాలను ఆయన అభినందిం చడంతో పాటు శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వాటికి మెడల్స్ అందించారు. పోలీసుల విధి నిర్వహణలో జాగిలాల పాత్ర ఎంతో వుందని చీఫ్ సెక్రటరీ అన్నారు. పేలుడు పదార్థాలను గుర్తించడం, మాదకద్రవ్యాల స్మగింగ్‌ను నివారించడంలో, నేరగాళ్ల పట్టివేతలో జాగిలాల పాత్ర చాలా వుందని ఆయన తెలిపారు. పో లీసు శాఖలో జాగిలాలు అసమానంగా సేవలందిస్తున్నాయని ఆయన కొనియాడారు. జాగిలాల కోసం ప్రత్యేకంగా శిక్షణా కేంద్రాన్ని నిర్వహించడంతో పాటు దాని ని సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో శ్రమతో కూడినదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిజిపి మహేందర్ రెడ్డితో పాటు అదనపు డిజిలు గోపీకృష్ణ, జితేందర్, సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా, నిఘా విభాగం అధిపతి నవీన్ చంద్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఓఎస్‌డి ఎం.కె సింగ్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై

బిజెపి సమరభేరి

19 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో భారీఎత్తున బిజెపి ధూందాం

కార్పొరేషన్లకు ఫుల్ నిధులున్నా..అభివృద్ధి పనులకు ఖర్చుచేయని అసమర్థ సర్కార్

మోడీ ప్రభుత్వం రూపొందించిన వికలాంగుల చట్టం అమల్లోకొస్తే..

బోధకాల బాధితులకు 1500 ఫించన్ ఇవ్వొచ్చు: డా. కె.లక్ష్మణ్



హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర బిజెపి సమరభేరి మోగించింది. కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, హామీల వైఫల్యాలపై కళాబృందాల చేత ప్రచారం నిర్వహిస్తూ..ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు బిజెపి సన్నద్ధమవుతోంది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు, తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతున్న పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కళాబృందాలను రంగంలోకి దింపేందుకు బిజెపి ఏర్పాట్లు చేస్తుంది. దీనికి సంబంధించిన జన చైతన్య కళామండలి వాల్‌పోస్టల్‌ను పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనచైతన్య కళామండలి ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 23 వరకు త్యాగరాయ గానసభలో భారీఎత్తున బిజెపి ధూందాం నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు వంద కళాబృందాలతో కేంద్ర ప్రభుత్వ పథకాలు కేసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేయడమే పార్టీ ప్రధాన ఉద్దేశమన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, కేసిఆర్ ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలు, హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను వంచించిన తీరును ప్రజలకు వివరించేందుకు పాటలు, కథలు, నాటకాల రూపంలో కార్యక్రమాలుంటాయని లక్ష్మణ్ తెలిపారు. వివిధ సామాజిక శ్రేణులకు కేసిఆర్ సర్కార్ ఎలా దగ చేసింది..రైతులు, వివిధ కులవృత్తుల వారు పడుతున్న కష్టాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. మద్యంపై మహిళా మోర్చా యుద్ధభేరి, బిసి సంగ్రామ సభలు, నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ గర్జనలు మొదలగు వాటితోపాటు..రైతాంగ సమస్యలను సైతం కళారూపాల ద్వారా ప్రజా బహుళ్యంలోకి తీసుకెళతామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్ బలంగా ఉందని, నాయకత్వం కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యువతతోపాటు అన్నివర్గాల వారిని ప్రోత్సహించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పుష్టిగా నిధులున్నప్పటికీ వాటిని ఖర్చు పెట్టే యంత్రాంగం లేదని, సొమ్మున్నా సోయి లేదన ్నట్లుగా అధికార యంత్రాంగం పరిస్థితి ఉందని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో రోడ్ల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 500 కోట్ల నిధులు కేటాయిస్తే సగం నిధులు కూడా ఖర్చు కాలేదన్నారు. మున్సిపల్ శాఖమంత్రి కేటిఆర్ రాష్ట్రాన్ని వదిలి విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారని, విమానాల్లో తిరుగుతూ గాల్లో తేలిపోతున్నారని లక్ష్మణ్ విమర్శించారు. వారు పట్టణాల అభివృద్ధి కంటే రాజకీయాల పట్లనే ఎక్కువ మక్కువ చూపుతున్నారన్నారు. తెలంగాణలో పురపాలన ప్రగతిపద్దు కింద ప్రభుత్వం 4800 కోట్లను కేటాయిస్తే..60% నిధుల విడుదలయ్యాయని, కొన్ని నగర పాలకసంస్థలకు, పురపాలక సంఘాలకు కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా కూడా పెద్దఎత్తున నిధులు విడుదలవుతున్నాయని, కానీ..వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే స్థితిలో రా ష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం లేదన్నారు. వరంగల్ కార్పొరేషన్ కోసం బడ్జెట్‌లో 300 కోట్లు కేటాయిస్తే..అందులో 100 కోట్లు కూడా ఖర్చు పెట్టలేకపోయారని విమర్శించారు. యాదాద్రి అభివృద్ధి కోసం 300 కోట్ల కేటాయిస్తే..150 కోట్లుకూడా ఖర్చు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట పట్టణంలో 15% మించి నిధులు ఖర్చుపెట్టలేదని, కరీంనగర్ కారొ ్పరేషన్‌లో కేవలం 33% ఇలా ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో నిధులను నిర్దేశిత పనులను గడువులోగా ఖర్చు పెట్టలేదని లక్ష్మణ్ దుయ్యబట్టారు. 2016 మోడీ ప్రభుత్వం పార్లమెంటులో వికలాంగుల హక్కుల కోసం చట్టం తీసుకొచ్చి ్చందని, కానీ దాన్ని అమలు చేయడంలో కేసిఆర్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బోధకాళ్ల బాధితులను మోడీ ప్రభుత్వం వికలాంగుల చట్టంలో చేర్చిందని, కేసిఆర్ ప్రభుత్వం బోధకాలు బాధితులకు రూ.వెయ్యి ఫించన్ ఇస్తామని చెబుతున్నారని, కానీ మోడీ ప్రభుత్వం రూపొందించిన వికలాంగుల చట్టం అమల్లోకలి వస్తే బోధకాల బాధితులకు 1500 ఫించన్ ఇవ్వొచ్చని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసిఆర్ ప్రభుతా ్వనికి త్వరలోనే ప్రజలు తగినబుద్ధి చెబుతారని, ప్రజలను చైతన్యపరచడానికి కళాబృందాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపడుతారన్నారు.

తెలంగాణలో త్వరలో 14 సబ్‌జైళ్ల మూసివేత: డిజి వికె.సింగ్

సైదాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణ జైళ్ల శాఖ చేపడుతున్న సంస్కరణవల్ల జైళ్లకు వచ్చే నేరస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడంతో రాష్ట్రంలోని పలు సబ్ జైళ్లను మూసి వేయనున్నట్లు డిజి వి.కె.సింగ్ తెలిపారు. మూసి వేసిన జైళ్లను జైళ్లశాఖ నూతనంగా చేపట్టనున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంచల్‌గూడలోని సికా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజన్ 2025 లక్ష్యంగా తాము చేపడుతున్న వివిధ సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఉపాధి కల్పన, సామాజిక సేవ, నేరాల తగ్గింపు లక్ష్యంగా జైళ్ల శాఖ పనిచేస్తుందన్నారు. జైళ్ల నుంచి విడుదలైన ఖైదీలకు పునరావాస కల్పనకు చేయూత నందిస్తున్నామని, బెగ్గర్ ఫ్రీ సిటిలో భాగంగా తాము చంచల్‌గూడ, చర్లపల్లిలో నిర్వహిస్తున్న ఆనందాశ్రమాలకు మొత్తం 3749 బిక్షగాళ్లు రాగా వారిలో 3526 మందిని వివరాలు తీసుకుని తిరిగిపంపించి వేయడం జరిగిందన్నారు. 235 మంది మాత్రమే రెండవ సారి రావడం జరిగిందన్నారు. మొత్తం 14 సబ్ జైళ్లు మధిర, భోధన్, ఆర్మూర్, పర్కల్, నర్సంపేట, కొడంగల్, అచ్చంపేట, కొల్హాపూర్, నారాయణపేట, ఎల్లారెడ్డి, వెంకటాపురం, మంథని, సిర్పూర్, చెన్నూర్ సబ్ జైళ్లను మూసి వేయనున్నట్లు డిజి తెలిపారు. మూసి వేసిన సబ్‌జైళ్లను అంధుల, మానసిక వికలాగుల, అనాథల, డెస్టిట్యూట్ ఉమెన్, వృద్ధులు, రోగుల, వికలాంగుల హోమ్స్‌గా మార్చనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కేంద్రాలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.



హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్

పురుషోత్తంరెడ్డి ముందస్తు బెయిలు పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో నిందితుడుగా వుండి సస్పెండ్‌కుగురైన హెచ్ఎండిఎఅధికారి కట్టా పురుషోత్తం రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. పురుషోత్తం రెడ్డిపై ఎసిబి అధికారులు ఆదాయానికిమించి ఆస్తులు కలిగివున్నందుకు కేసు నమోదు చేయగా దీనిపై ముందుగానే సమాచారం అందుకున్న ఆయన కుటుంబ సభ్యులతోసహా ఇంటికి తాళం వేసి పారిపోయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండు వారాలుగా ఆయన కోసం ఎసిబి అధికారులు గాలిస్తున్నా ప్రయోజం లేకపోవడం విదితమే. చివరకు పురుషోత్తం రెడ్డిని పరారీలో వున్న నిందితుడుగా ప్రకటించిన ఎసిబి, ఆయనపై లుకవుట్ నోటీసు జారీ చేయాలని ఏకంగా ఇమిగ్రేషన్ శాఖకు లేఖకూడా రాసింది. అయితే ఇమిగ్రేషన్ శాఖ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పురుషోత్తంరెడ్డిని ఎలాగైనా పట్టుకోవాలని పలు ప్రత్యేక బృందాలను రంగంలో దింపి ఎసిబి అధికారులు గాలింపు చేబట్టడంతోపాటు ఆయన బినామీలుగా చెబుతూ ఇద్దరిని ఎసిబి అరెస్టు చేసింది. ఇదే సమయంలో మరికొందరి ఇళ్లపై సోదాలు నిర్వహించసాగింది. ఎసిబి అధికారులు ఇలా ముప్పేట దాడులు నిర్వహిస్తున్నా పురుషోత్తం రెడ్డి ఆచూకీ తెలియకపోగా సోమవారం నాడు అనూహ్యంగా ఆయన తరపున హైకోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలైంది. పురుషోత్తం రెడ్డిని ఎసిబి అధికారులు అనవసరంగా కేసులో ఇరికించారని, ఇదంతా ఓ కుట్రఅని ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పాటు తన క్లయింటుకు వెంటనే ముం దస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు ఎసిబి అధికారుల వేధింపులను ఎదుర్కొంటున్న శ్రీనివాస్ రెడ్డి, నిపుణ్ రెడ్డిలకు కూడా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని న్యాయవాది కోర్టును కోరారు. ఈ పిటిషన్లను హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై వివరణలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని హైకో ర్టు ఎసిబిని ఆదేశించింది. కాగా ఈ కేసులో శ్రీనివాస్ రెడ్డి పిటిషన్‌ను ఈ నెల 14వ తేదీన, నిపుణ్ రెడ్డి పిటిషన్‌పై 19వ తేదీన విచారణను వాయిదా వేసింది.

అసైన్డ్ భూములకు రీఅసైన్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: తెలంగాణలోని అసైన్డ్ భూములను రీఅసైన్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో ప్రారంభమయ్యే శాసనసభ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోగా దీనిపై ఆర్డినెన్స్ తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రతిపాదనలు న్యాయ శాఖ పరిశీలనో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రం మొత్తం మీద 22.63 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ప్రతీ గ్రామంలోనూ దాదాపు 60 శాతానికి పైగా అసైన్డ్ భూములు ఆక్రమణలకు గురైనట్లు ఇటీవల చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా తెలిసింది. దీన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 84,706 మంది ఆక్రమణల జాబితాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇప్పటి వరకూ ఉన్న నిబంధనల ప్రకారం 2007 జనవరి 29 నాటికి ఆక్రమణలో ఉన్న వారికే ప్రయోజనం చేకూరుతుంది. తాజాగా ఈ కటాఫ్ తేదీని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి అసైన్డ్ భూములు ఎవరి పేరిట ఉన్నాయో గుర్తించి వారి పేరిట రీ అసైన్ చేస్తారు. అందుకు అనుగుణంగా తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) యాక్టు-977లో పలు నిబంధనలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు ఆర్డినెన్స్ జారీచేయాల్సి ఉంటుందని రెవెన్యూవర్గాలు చెబుతున్నాయి. మార్చి 12వ తేదీకల్లా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అసైన్డ్ భూములను రీఅసైన్ చేసేందుకు తీసుకురానున్న ఆర్డినెన్స్‌కు అధికార యంత్రాంగం రూపకల్పన చేస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పేదవర్గాలకు రీఅసైన్డ్ చేశారు

వార్త

పది రూపాయల ఆదాయానికి వంద రూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.

-టి. ఫుల్లర్

ఉరుముతున్న ఉగ్రవాదం

కాశ్మీర్ ఎప్పటికీ రావణకాష్టంలా రగులుతూ ఉండాలనేదే పాకిస్థాన్ వ్యూహం. అందులో భాగంగానే కాశ్మీర్‌లోకి పెద్దఎత్తున ఉగ్రవాదుల చొరబాటును ప్రోత్సహిస్తూనే ఉంది. కాల్పుల ఒప్పందాన్ని కాలరాస్తూనే ఉంది. ఇటీవల కాలంలో వరుసగా దాదాపు నూటనలభైసార్లకుపైగా కాల్పులకు తెగబడింది. తాజాగా శనివారం వేకువజామున సాయుధులైన జైషేమహ్మద్ ఉగ్రవాదులు సైనిక శిబిరంలోకి చొరబడి విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో ఆరుగురు మృతి చెందారు. ఈ ఉగ్రదాడిని ఎదురొడ్డే ప్రయత్నంలో ఇద్దరు సుబేదారులు కూడా మరణించారు. శనివారం సాయంత్రం వరకు కొనసాగిన కాల్పుల్లో చివరకు ముగ్గురు ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుపెట్టాయి. వారి నుంచి ఎకె-56 రైఫెల్స్, గ్రైనెట్ లాంచర్, గ్రైనేడ్‌లు పెద్దఎత్తున మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఆర్మీ కుటుంబాలను తరలించే కార్యక్రమం కొనసాగిస్తుండగా ఒక జవాను, ఆయన తండ్రి మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో మరణించిన వారి సంఖ్య ఆరుకి పెరిగినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. ఆరుగురు మహిళలు పిల్లలతోసహా పది మంది గాయపడ్డారు. ఈ దాడిని హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. సైనిక కుటుంబాలకు ప్రజలంతా మద్దతుగా ఉండాలని పలువురు జాతీయ నేతలు పిలుపునిచ్చారు. రాజోరీ, పూంఛ్ జిల్లాల్లో సరిహద్దు రేఖ వెంబడి ఉన్న గ్రామాలపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఆ ప్రాంతంలో ఒక వృద్ధురాలు మరణించినట్లు సైనిక వర్గాలు చెప్తున్నాయి. సైనిక కుటుంబ సభ్యుల్లో చాలా మంది ఇప్పటికి అక్కడి ఇళ్లల్లోనే ఉన్నారని, సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమం కొనసాగుతుందని జమ్మూలో హై అలర్ట్ ప్రకటించినట్లు కూడా జమ్మూకాశ్మీర్ డిజిపి ఎస్పీ వైద్ వెల్లడించారు. ఏదిఏమైనా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొని ఉంది. పాకిస్థాన్ ఇలా సరిహద్దు వెంబడి తరచుగా ఒప్పందానికి విరుద్ధంగా కాల్పులు జరపడం సాధారణమైపోతున్నది. ఒకపక్క ఉగ్రవాదులను దేశంలోకి చొప్పిస్తూ మరొక పక్క సరిహద్దు వద్ద ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడేందుకు పాక్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నదనే దాంట్లో సందేహం లేదు. ఉగ్రవాదులను పాక్ పెంచి పోషిస్తుందనే విషయంలో ప్రపంచదేశాలు కూడా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా లాంటి అగ్రరాజ్యం కూడా పాకిస్థాన్‌పై కన్నెర్ర చేసింది. ఇప్పటికే వారు పాకిస్థాన్‌కు అందిస్తున్న సహాయ సహకారాల విషయంలో ఆంక్షలు విధించడమేకాక బహిరంగంగానే హెచ్చరించింది. ఎవరెన్ని హెచ్చరికలు చేసినా, ఉగ్రవాదులను మట్టుపెడుతున్నా ప్రపంచాన్ని వణికిస్తున్న ఉగ్రవాదం మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. ఉగ్రవాదుల దాడుల్లో అల్లాడుతున్న దేశాల్లో భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ఎక్కడో ఒక చోట ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి. బాంబు పేలుళ్లతో ఉగ్రవాదులు ఎప్పటికప్పుడు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూనే ఉన్నారు. వారిని నిరోధించలేక నిఘా సంస్థలు పట్టుకోలేక పోలీసు వ్యవస్థలు తమ బలహీనతలను చాటుకుంటూనే ఉన్నాయి. మొన్న పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తులో ఉన్న ఉగ్రవాదిని పక్కా పథకం ప్రకారం ఉగ్రవాదులు దాడులు చేసి తప్పించి తీసుకుపోయారంటే భద్రతా విభాగానికే ఒక సవాల్ విసిరినట్టు అయింది. ఒక ఉగ్రవాదిని పట్టుకోడానికి ఎన్ని ఏళ్లు, ఎన్ని రకాలుగా వ్యూహాలు పన్నాలో, ఎంత సమాచారం సేకరించాలోతెలియంది కాదు. ఇన్ని వ్యయప్రయాసాలకు ఓర్చి పట్టుకున్న ఉగ్రవాదిని ఒక క్షణం పాటులో తప్పించి తీసుకుపోయారంటే అక్కడి పోలీసుల సమర్థత చెప్పకనే చెబుతున్నది. ఒకరకంగా చెప్పాలంటే మనదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగిపోవడానికి, ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోవడానికి పోలీసులవైఫల్యమే కారణమని చెప్పొచ్చు. పోలీసులు దశాబ్దాల తరబడి ఉగ్రవాదులతో పోరాడుతున్నా వారి కదలికలను సమాచారాన్ని పసికట్టి నియంత్రించడంలో మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నారు. ఉగ్రవాదుల్లో పట్టుబడుతున్న వారి సంఖ్య ఒక్క శాతం కూడా లేకపోగా ఆ పట్టుబడిన వారిని కూడా తప్పించి తీసుకుపోతున్నారు. మనదేశంలో జరిగిన ఉగ్రవాద పేలుళ్లకు సంబంధించి కూడా సమగ్రమైన దర్యాప్తు జరిపి అసలైన నిందితులను అదుపులోకి తీసుకోవడంలో అంత సామర్థ్యం పోలీసులు కనబరచలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిఘావర్గాలు అప్రమత్తంగా ఉంటే కొంతమేరకైనా వీటిని నియంత్రించే అవకాశం ఉంది. భారత ఆర్థిక రాజధాని ముంబాయిలో 2008లో జరిగిన దాడి యావత్ జాతిని నివ్వెరపరిచింది. దాదాపుమూడు రోజుల పాటు జరిగిన ఈ కాల్పుల కాండ ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. ఆ కాల్పుల్లో విదేశీలయులతోసహా నూటయాభైఐదు మందికి పైగా నిహితులైనట్లు మరో నాలుగువందల మంది క్షతగాత్రులయ్యారు. ఇందులో పాకిస్థాన్ హస్తం ఉందని కూడా అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత నిర్ధారణ అయింది. అలాగే మన రాష్ట్రంలో జరిగిన దాడుల్లో కూడా అనేక మంది మరణించడం మరెం దరో గాయపడ్డారు. నేటికీ అందుకు కారకులైనవారిని ప్రత్య క్షంగా పాల్గొన్న వారిని పోలీసులు కనుగొనలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆనాటి ప్రధాని ఈ దాడుల గురించి ముఖ్యంగా ముంబాయి దాడి గురించి ప్రస్తావిస్తూ జాతీయ భద్రత చట్టాన్ని మరింత పటిష్టంగా వినియోగించ డంతోపాటు ఫెడరల్ దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎన్ని చట్టాలు తెచ్చినా, మరెన్ని సంస్థలను ఏర్పాటు చేసినా వాటిని అమలు చేయాల్సింది ఉన్న పోలీసులనే విషయాన్ని విస్మరించకూడదు. సరిహద్దు వద్ద ప్రాణాలకు తెగించి కాపాడుతున్న సైనికులకు సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఆయుధ సామగ్రిని అవసరం మేరకు సమకూర్చాలి. అలాగే ఉగ్రవాదుల విషయంలో ఉక్కు పాదం అంటూ మాటల్లోకాక చేతల్లో చూపాలి.

సాంకేతికత అనేది వికాసానికి ఒక సాధనంగా ఉపయోగపడలే కానీ వినాశనానికి దారి తీయకూడదు.



నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

దేశం కోసం పోరాడాల్సిన పరిస్థితి వస్తే మూడు రోజుల్లో ఒక సైన్యాన్ని సిద్ధం చేసే సామర్థ్యం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు ఉంది.



మోహన్ భగవత్
ఆర్ఎస్ఎస్ అధినేత

ప్రజావాక్కు

విద్యుత్ వాహనాలపై దృష్టి

ప్రపంచ దేశాల్లో కెల్లా అగ్రగామిగా నిలిచేందుకు భారత ప్రభుత్వం విద్యుత్‌వాహనాల వినియోగం విషయంలో 2030 కల్లా 100 శాతం విద్యుత్ వాహనాల దేశంగా రూపొందాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ పథకం రూపొందించడం ముదావాహం. ఇందుకోసం విద్యుత్ వాహనాల తయారీ, విక్రయానికి పన్నుల రాయితీ ప్రకటించడం, రోడ్డు పన్నులను తగ్గించడం, తక్కువ వడ్డీతో రుణాలు అందించడం వంటి ప్రత్యేక ప్రోత్సాహాలను ప్రకటించడం సరైన చర్య. ఇందువలన భారత జిడిపిలో, ఉద్యోగాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న వాహన రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. విద్యుత్ వాహనాల వలన పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా నియంత్రించవచ్చు. డీజిల్, పెట్రోల్ వ్యయాలు తగ్గించడం ద్వారా విదేశీ మారక రుసుంను నిల్వ చేసుకోవచ్చు.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

పర్యావరణమే అజెండా కావాలి

ఇండియాలో ఎన్నో రాజకీయ పార్టీలున్నా పర్యావరణం ఏ పార్టీ ఎజెండా కావటం లేదు. దీన్ని ఒక ప్రధానమైన ప్రచారాంశంగా చేసే పార్టీలు లేవు. తెలుగు రాష్ట్రాల్లో రాబోయే సాధారణ ఎన్నికలకు ఏ పార్టీ వచ్చినా దాని ఎజెండా ఏదయినా ఓట్లు, సీట్లు నాయకత్వం మాత్రం కోరుకుంటున్నది. దేశంలో తీవ్ర రూపం దాల్చిన పర్యావరణ అంశాన్ని ఏపార్టీ భూజాలకెత్తుకోవడంలేదు. పర్యావరణాన్ని సంరక్షిం చడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నా రాజకీయ పార్టీలు అసలు ముందుకు రావడం లేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కఠిన శిక్షలు విధించాలి

గత అయిదేళ్లలో మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, మానభంగాలు వంటి కేసులు పదిహేను శాతం పెరిగాయన్న జాతీయ మహిళా కమిషన్ నివేదిక దేశంలో మహిళలకు రక్షణ అనేది లోపభూయిష్టంగా మారిందన్న విషయం స్పష్టం చేస్తోంది. స్త్రీలపై హింసాత్మక ఘటనలు వరుసబెట్టి చట్టాలు చేయడం వలన, వేదికలెక్కి ఉపన్యాసాలు ఇవ్వడం వలన, హింస నివారణ దినోత్సవాలు జరపడం వలన ఆగవు. చట్టనిబంధనలు కఠినంగాఉండి వాటి అమలు పక్కాగా సాగితే నేరాలు అదుపులోనికి వస్తాయి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

కన్నవారిపై నిర్లక్ష్యం

రెక్కలు వచ్చిన పక్షులు ఎగిరిపోయినట్లుగా ఉద్యోగాల పేరుతో విదేశాలకు వెళ్లిపోతున్నారు పిల్లలు. దాంతో కన్నవారి పట్ల చూపాల్సిన గౌరవం, మర్యాద, ప్రేమ, ఆదరణ కరవుతోంది. కన్నవారిని దగ్గరుండి చూసుకునేంత తీరిక లేకుండాపోతోంది. పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య ఉండాల్సిన సంబంధం తెగిపోతోంది. కన్నవారిని వదిలి పిల్లలు తమదారి తాము చూసుకుని వెళ్లిపోవడంతో ప్రతి ఇల్లు తల్లిదండ్రులు మాత్రమే నివసించే వృద్ధాశ్రమంగా మిగిలిపోతున్నాయి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

పాఠశాలల్లో క్రీడలు

పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత తగ్గిపోయింది. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగాఉన్నాయి. వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల్లో కొన్ని పాఠశాలల్లోనే క్రమం తప్పకుండా ఆటలు ఆడిస్తున్నారు. తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయు ఉండాలి. ప్రైవేట్ పాఠశాలలో క్రీడలు శూన్యం. ప్రైవేట్ పాఠశాలల్లో తప్పనిసరిగా రోజూ ఆటలకు ఒక పీరియడ్ కేటాయించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఎదగాలి

నేడు అందరూ సాంకేతికంగా అభివృద్ధి చెందాల్సి ఉంది. సాంకేతిక నైపుణ్యం లేనినాడు ఉపాధి అవకాశాలు మృగ్యమైపోతాయన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. పట్టుదలతో నైపుణ్యాన్ని ఒడిసిపట్టుకోవాలి. అప్పుడు మాత్రమే సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తిగా మన్నన పొందగలుగుతాడు. అయితే అందుకు ఆర్థికంగా అండ ఉండాలి. అది లేకుంటే అవకాశాలు అందనంత దూరానికి ఎగిరిపోతాయి. కాబట్టి ఆర్థికంగా శక్తిని పుంజుకునేందుకు నీతివంతంగా మానవుడు ఎదగాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

అవార్డులకు అర్హులు లేరా?

రేపటి తరం ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమించిన ఎందరికో ఈ సంవత్సరం పద్మ అవార్డులు వరించాయి. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 85 మందికి పద్మ అవార్డులను ప్రకటించింది. భారతదేశంలో కూడా చాలా మంది గొప్పవాళ్లు ఉన్నారు. అయితే అలాంటి గొప్పవాళ్లు తెలంగాణలో ఒక్కరు కూడా కన్పించక పోవడం బాధాకరం.

-గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఖరీదైన పంటలకు సమస్యల చిక్కు


ఎన్.మోహన్‌రావు

దక్షిణాదిలో కాఫీ, తేయాకు, రబ్బరు తోటలకు, సుగంధ ద్రవ్యాల పంటల సాగుకు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఈ తోటల సాగుపై ఆధారపడి 13 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ రాష్ట్రాల్లో ఉత్పత్తి అవుతున్న తేయాకులో 40 శాతం అదేవిధంగా మిరియాల పంటలో 31 శాతం విదేశాలకు ఎగుమతి అవుతోంది. అయినప్పటికీ ఈ విలువైన పంటల ఉత్పత్తులకు సవాలక్ష సమస్యలు ముసురు కొంటున్నాయి. వాతావరణ మార్పులు, వ్యవసాయ కూలీల వేతనాలు పెరుగుదల, వ్యవసాయ మదుపులు ఎక్కువ కావడం, ఈ సమస్యలన్నీ ఎదురవుతున్నాయి. ఇన్ని సమస్యలున్నా వీటిని అధిగమించి తమ పంట ఉత్పత్తుల నాణ్యత ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా పెంపొందించుకోవలసిన అవసరం రైతులకు తప్పనిసరి.

తేయాకు తోటల సంగతి ఎలా ఉన్నా కాఫీ, రబ్బరు, తోటలకు, యాలకులు, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాల పంటలు ఎక్కువగా దక్షిణాదిలోనే పండిస్తారు. దక్షిణాదిలో మొత్తం 12.54 లక్షల పంట మొక్కలు పెంచే ఎస్టేట్‌లో 9.73 లక్షల వరకు రబ్బరు, 1.66లక్షల కాఫీ మొక్కలను పండిస్తుంటారు. 11.47 లక్షల హెక్టార్లలో ఈ పంటలు పండిస్తారు. ఇందులో 6లక్షల హెక్టార్లలో రబ్బరు, 3.55 లక్షల హెక్టార్లలో కాఫీ, 1.2 లక్షల హెక్టార్లలో తేయాకు పండిస్తుంటారు. అంతర పంటగా సుగంధ ద్రవ్యాల మొక్కలను సాగుచేస్తుంటారు. రబ్బరు, మిరియాల తోటల పెంపకం దారులు స్వదేశీ పరిశ్రమల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ స్వదేశీ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు తక్కువ ధరలకు ఆయా ఉత్పత్తులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. తేయాకు తోటల విషయాన్ని పరిశీలిస్తే కూలీలకు చెల్లించవలసిన ఛార్జీలు అత్యధికంగా పెరిగాయి. తేయాకు తోటలను పెంచే దేశాలు అన్నిటిలో ఉత్పత్తి ఎక్కువయింది. కాఫీ పంటకు సంబంధించి ఎక్కువగా ఎగుమతి అయ్యేపంట ఇదే. అందువల్ల ఈ పంట దిగుబడులను ఎక్కువగా పెంచుకోవలసి ఉంది. ఈ మొక్కలను పండించే వ్యవసాయ రంగం దిగుబడులను ఎక్కువగా పెంచుకుంటేనే కానీ మార్కెట్‌లో పోటీని తట్టుకోలేరని దక్షిణాది తోటల పెంపకం అసోసియేషన్ అధ్యక్షుడు టి.జయరామ్ పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ధరల్లో పోటీ ఎక్కువగా ఉంటోంది. దక్షిణాదిలో ఉత్పత్తి వ్యయం కన్నా కూలీల చెల్లింపులు, ఇతర ఖర్చులు అన్నీ కలిసి 50 శాతానికి మించి ఉంటున్నాయని ప్లాంటర్స్ అసోసియేషన్ (తమిళనాడు) ఛైర్మన్ సురేష్ జాకబ్ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతాల్లో రోజువారీ దినకూలీ 130 నుంచి 140 రూపాయల వరకు ఉండగా దక్షిణాదిలో 300 రూపాయలకు మించి చెల్లించవలసి వస్తోంది. తేయాకు పంటగురించి పరిశీలిస్తే దాదాపు అరవైఏళ్లక్రితం దక్షిణాది తేయాకు శ్రీలంక తేయాకుతో నాణ్యతలో ధరల్లో పోటీ ఉండేది. క్రమేణా దక్షిణాది ఎస్టేట్లలోని సంప్రదాయ తేయాకు కన్నా సిటిసి తేయాకు ఉత్పత్తి పెరుగుతూ వచ్చింది. రెండు దశాబ్దాల నుంచి సిసిసి తేయాకుకు రష్యా నుంచి డిమాండ్ ఎక్కువగా ఉంటోంది. దక్షిణాదిలో ప్రసిద్ధి చెందిన తేయాకు తోటల ఉత్పత్తులకు కూడా వేలం రేటు కిలోకి రూ. 100 మించి పలకడం లేదు. అదే శ్రీలంకలో అయితే కిలో 240 వరకు ధర పలుకుతోంది. బెంగళూరు కేంద్రంగా ఏర్పాటయిన కొత్త పరిశ్రమ 'టీబాక్స్' వంద కన్నా ఎక్కువ దేశాలకు తేయాకు ఎగుమతి చేస్తోంది. దేశంలోని అనేక టీ ఎస్టేట్‌లలో నీలగిరిలోని 13 టీ ఎస్టేట్‌లతో సహా వాణిజ్య బంధాలు పెంచుకొంటోంది. నీలగిరి తేయాకు నాణ్యత ఎక్కువగా ఉండేలా మార్కెట్ నెరపుతోంది. ఏడాది పొడుగునా తేయాకు తోటలను సాగు చేయడానికి అనువైన వాతావరణం నీలగిరిలో ఉంది. ప్రత్యేకమైన తేయాకు రకం దిగుబడి చలికాలంలో వస్తుంది. ఇది మంచి సువాసనల తేయాకుగా మెచ్చుకొంటుంటారు. కాఫీ గురించి పరిశీలిస్తే ఎగుమతులు అత్యధికంగా ఉంటాయి. గత ఏడాది 3.55 లక్షల టన్నులు ఎగుమతి అయ్యాయి. ఈఏడాది కూడా ఎగుమతులు అదే స్థాయిలో ఉంటున్నాయి. జాతీయస్థాయి సర్వే 2012లో నిర్వహించిన స్వదేశీ మార్కెట్ కూడా ఐదు శాతం మించి ఆరు శాతానికి పెరుగుతున్నట్టు వెల్లడయింది. గత కొన్నేళ్లుగా అరేబికా వెరైటీ రకం కన్నా రొబస్టా వెరైటీ డిమాండ్ పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతదేశానికి చెందిన రొబస్టా వెరైటీకి గుర్తింపు బాగా వచ్చి ప్రీమియం పొందగలిగింది. అయినా స్వదేశీ మార్కెట్‌లో అరేబికా వెరైటీ వినియోగం ఎక్కువగా ఉండడంతో దీన్నే అత్యధికంగా సాగు చేయవలసి వస్తోంది. అంతేకాక అడవుల్లో పర్యావరణ సమతుల్యానికి, పరిరక్షణకు అరేబికా వెరైటీ బాగా ఉపయోగపడుతుంది. శీతోష్ణస్థితి మార్పులకు ఈ రకం బాగా తట్టుకోగలుగుతుంది. అయితే వాతావరణ మార్పుల కారణంగా అరేబికా బాగా దెబ్బతిందని కాఫీ బోర్డు అధికారి ఒకరు తెలిపారు. భారత దేశంలో 1950 ప్రాంతంలో కాఫీ ఉత్పత్తిలో 82 శాతం అరేబికా రకం కాఫీయే ఉండేది. రొబస్టా 18 శాతానికి పరిమితమయ్యేది. అయితే 2016-17లో అరేబికా వెరైటీ ఉత్పత్తి 31.3 శాతానికి దిగజారగా రొబస్టా రకం 68.7 శాతానికి పెరిగింది. ఏదేలాగున్నా వియత్నాం వంటి దేశాల్లో కాఫీ ఉత్పత్తి వ్యయం చాలా తక్కువ. వియత్నాం కాఫీ దిగుమతులు విరివిగా వస్తున్నందున స్వదేశీ మార్కెట్ దెబ్బతింది. రబ్బరు సాగును పరిశీలిస్తే రబ్బరును ఉత్పత్తి చేసిన దేశాల్లో స్వదేశీ మార్కెట్ లేదు. అందువల్ల విదేశాలకు ఎగుమతులు తప్పనిసరి. రబ్బరు వినియోగ పరిశ్రమగతంలో స్వదేశీ రబ్బరునే వినియోగించేది. రబ్బరు నుంచి రబ్బరు షీట్లను తయారు చేయించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. నాణ్యమైన రబ్బరును రప్పించుకుంటున్నారు. స్వదేశీ రబ్బరు ఉత్పత్తిదారుల్లో చాలా మంది చిన్నతరహా వారే. వీరు రబ్బరును ఒలిచి రబ్బరు షీట్‌ను తయారు చేసేవారు. భారీ రబ్బరు ఉత్పత్తి దారులు తక్కువ మంది ఉన్నారు. వాతావరణం మార్పులు, దిగుమతులు పెరగడం, రబ్బరు సేకరణ తగ్గిపోవడం, ఇవన్నీ దేశంలో రబ్బరు చెట్ల పెంపకాన్ని తగ్గించడానికి దోహదపడ్డాయి. లవంగాలు, జాజికాయ, పంటల సంగతి ఎలా ఉన్నా ఏలకులు, మిరియాలు సుగంధ ద్రవ్యాల పంటలు ప్రముఖంగా వినియోగ మవుతుంటాయి. గత ఆరునెలల నుంచి 12 నెలల్లో విదేశాల నుంచి సుగంధ ద్రవ్యాల దిగుబడులు కుప్పలు తెప్పలుగా రావడంతో స్వదేశీ సుగంధద్రవ్యాల ధరలు పతనమవుతున్నాయి. స్వదేశీ మిరియాల ధర కిలో 697 రూపాయల నుంచి 452 రూపాయలకు దిగజారడం గమనార్హం. దేశంలో ఏటా 60వేల నుంచి 70వేల టన్నుల వల్ల మిరియాలు ఉత్పత్తి అవుతుంటాయి. ఎగుమతులతో కలిపి డిమాండ్ 80వేల టన్నుల వరకు ఉంది. ఏటా 2500 టన్నులు మిరియాలు సుంకం విధింపు లేకుండా సరఫరా చేయాలని శ్రీలంకతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. దేశీయ మార్కెట్‌కు మిరియాలు డిసెంబరు-జనవరి నాటికి కానీ రావు. అందువల్లనే ఈలోగా సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు డిమాండ్‌ను తట్టుకోడానికి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోందని మిరియాల సాగురైతు నిషాంత్ ఆర్ గుర్బర్ చెప్పారు. ఏదెలాగున్నా వియత్నాం నుంచి కూడా అక్రమంగా మిరియాలు దిగుమతి అవుతుండడం గమనార్హం. వీటి ధర కూడా స్వదేశీ మిరియాల ధర కన్నా సగానికి సగం తక్కువగానే ఉంటోంది. అయితే దిగుమతి అవుతున్న మిరియాలు చాలా వరకు తక్కువ నాణ్యత కలిగి ఉంటున్నాయి. ఈ మేరకు నాణ్యతను పరీక్షించి నియంత్రించే వ్యవస్థ మనదేశంలో సరిగ్గా లేదు.

ప్రభుత్వం ఈ సుగంధ ద్రవ్యాల కనీస ధర ఆధారంగా మిరియాల దిగుమతులపై పన్ను విధించాల్సిన అవసరం ఉందని మిరియాల రైతులు సూచిస్తున్నారు. సుగంధ ద్రవ్యాల పంటల సాగు చాలా సున్నితమైన అంశాలతో ముడిపడి ఉంటుంది. శీతోష్ణస్థితిలో మార్పులు వీటిపై ప్రభావం చూపిస్తుంటాయి. వర్షపాతంలో చిన్న తేడా ఉన్నా ఉత్పత్తి 50 శాతం నుంచి 60 శాతానికి దిగజారుతుందని మిరియాల రైతు నిషాంత్ తన అనుభవాన్ని వివరించాడు. గతరెండేళ్లుగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు వెంటాడుతుండడంతో ఏలకుల పంట బాగా దెబ్బతింది. ప్రతి పదేళ్లకోసారి పంట మార్పిడి అంటే తిరిగి కొత్త పంట వేయాల్సిన అవసరం ఉన్నా కొత్తగా వచ్చే పంటకు కరవు పరిస్థితులు పీడి స్తున్నాయి. ఎస్టేట్లలో తిరిగి కొత్త పంటసాగు చేయాలంటే మరో నాలుగేళ్లు పడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో హెక్టారుకు 350 కిలోల వంతున ఏలకుల దిగుబడి వస్తుండగా, భారతదేశంలో ఈ దిగుబడి హెక్టారుకు 200 కిలోలు మించి రావడం లేదు.

నీవే శివుని ఆలయం



శ్రీశ్రీ రవిశంకర్

నీ శరీరం ఏర్పడినప్పుడు అది కేవలం ఒకే ఒక్క కణం మాత్రమే. ఆ ఒక్క కణమే నీ మొత్తం శరీరంగా మారింది. నీ శరీరంలో ఎక్కడ కన్నుగా మారాలో, ఎక్కడ చెవులుగా ఏర్పడాలో, ఎక్కడ మూత్రపిండంగా స్థిరపడాలో, ఎక్కడ గుండెగా పనిచేయాలో అన్నీ ఆ కణానికి తెలుసు. అలా ఆ ఒక్క కణమూ తనను తాను పునర్విభజించుకుంటూ అనేక విధాలుగా, గోళ్లు, జుట్టు, నాలుక, కండరాలు, ఎముకలు, ఇలా అన్నిటిగా రూపొందింది. మీరెప్పుడైనా దీని గురించి ఆలోచించారా? ఒక్క కణమే తనను తాను పునఃసృష్టించుకుంటూ శరీరంలోని అన్ని అంగాలనూ రూపొందించింది. మానవ శరీరం ఒక్కటే. కాని ఎంతో విభిన్నమైనది. తన స్వభావంలో, ఆకృతిలో ఎంతో వైవిధ్యం కలది. ఈ విధమైన భిన్నత్వంలో ఏకత్వం అనేది సృష్టి అంతటా మనకు కనిపిస్తుంది. ఈ సృష్టి మొత్తం సూర్యచంద్రులు, నక్షత్రాలు, మేఘాలు, నీరు, భూమి అన్నీ ఒకే పదార్థంతో తయారైనాయి. ప్రతిదీ ఒకే దానితో తయారైనది. ఆ ఒక్కటే 'శివ' అని పేరు.

శివతత్వాన్ని గూర్చి మాట్లాడటం చాలా కష్టం. ఎందుకంటే అది అనుభవంలోకి మాత్రమే వచ్చేది. పదాలన్నీ అక్కడిదాకా, అంత దగ్గరగా వెళ్తాయి. కాని తిరిగి వచ్చేస్తాయి. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఫలానా ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుండి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతాలయమైపోతున్నదో అదే శివతత్వం. శివతత్వం నుండి బయటకు వెళ్లడానికి నీకు ఎన్నడూ వీలు కాదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. శివుడు విశ్వరూపుడు అంటే ఈ విశ్వం మొత్తం అతని రూపం. అదే సమయంలో అతడు ఏ రూపమూ లేనివాడు. నిరాకారుడు. విశ్వానికి ఆది నాదమైన ఓంకారంలోనికి లోతుగా వెళ్లినప్పుడు అతడిని తెలుసుకొనవచ్చు. మరి అతడిని అర్థం చేసుకొనటం ఎలా? అది కేవలం ధ్యానం ద్వారానే సాధ్యం. శివరాత్రిని గురించి ఒక చక్కని కథ ఉన్నది. ఒకసారి సృష్టికర్త అయిన బ్రహ్మ, జగత్పాలకుడైన విష్ణువు శివుని వ్యాప్తిని కొనుగొనాలని సంకల్పించారు. 'నీవు శివుని పాదాలు కనుక్కో, నేను తలను కొనుగొంటాను' అని బ్రహ్మ చెప్పగా, సరే అని విష్ణువు, శివునిపాదాలను వెదకుతూ పాతాళానికి బయల్దేరాడు. బ్రహ్మ ఆకాశ మార్గాన పైకెగిరాడు. కొన్ని వేల సంవత్సరాలపాటు గాలించినా వారు కనుక్కోలేకపోయారు. చివరకు మధ్యలో కలుసుకుని, వారు శివుని ఆద్యం తాలను కనుక్కోలేకపోయామని తెలుసు కున్నారు. శివునికి ఆది లేదు. అంతమూ లేదు. శివునిలో మొత్తం సృష్టి అంతా ఉన్నది.

సృష్టి పరస్పర వ్యతిరేక విలువలతో నిండి ఉన్నది. ఒకవంక అతడు శ్వేత వస్త్రధారుడిగా(తెల్లనివస్త్రాలు ధరించినవాడిగా) గుర్తింపబడతాడు. మరోవంక అతడు కృష్ణవర్ణుడు. అంటే నల్లనివాడు. అతడు విశ్వానికి అధిపతి అయినా తనకుంటూ ఒక వస్త్రం కాని, ఆభరణాలుగాని లేవు. ఒకవైపు అతడు రుద్రమూర్తి, మరోపక్క భోళాశంకరుడు అంటే అత్యంత అమాయకమైనవాడు. అతడు సుందరేశుడు సౌందర్యానికి అధిపతి. అతడే అఘోర అంటే భయానకమైన తీవ్రరూపం కలవాడు కూడా. ఆనందతాండవంలోని చైతన్యశీలతనూ, ధ్యానంలోని స్థిరత్వాన్నీ, చీకటినీ, వెలుగునూ, అమాయకతనూ, తార్కికబుద్ధి నీ, భయానక ఆవేశాన్నీ, దయాగుణాన్నీ, శివతత్వం కలిపి ఉంచుతున్నది. వేదాచారాలలోని అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావులేదు. అది ఒక శరీరంనుండి మరొక శరీరానికి ప్రయాణి స్తుంది. మృత్యుంజయ అంటే ఈ అశాశ్వతమైన జీవనంపై గెలిచి, మనసు శాశ్వతత్వానికి చేరుకోవటం. 'నేను శాశ్వతం. ఎన్నటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నది' అని మనసు గ్రహిస్తుంది. అప్పుడు ఇక భయం లేదు. భయం అనేది మృత్యు వుకు గల సంకేతాలలో ఒకటి. నీవు భయాన్ని జయించినప్పుడు ఈ అశాశ్వతమైన విషయాలలో నిన్ను గుర్తించుకోవటం మానేసి నీవు ఎన్నటికీ నాశనం కాని దానికోసం కదలుతావు మనం ఈ రెండింటి కలయికగా ఉన్నా ము. మన ఆత్మ నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలా సార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసును ఈ పరిమితమైన గుర్తింపు నుండి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపునకు మృత్యుంజయ మంత్రం తీసుకువెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉన్నది. 'శివుడు నన్ను బలవంతునిగా చేయుగాక. అతడు నన్ను బలవంతునిగా చేయుగాక, అతడు నన్ను బంధమునుండి విముక్తుని చేయుగాక'. శివుని అనుభవంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయవద్దు. నీవు కేవలం ఈ క్షణంలో వర్తమానంలో విశ్రాంతిగా ఉండు. శివతత్వం ముందే ఇక్కడ ఉన్నది. మన చైతన్యంలో మూడు దశలు ఉంటాయి. మెలకువ, కల, నిద్ర, ఇవిగాక మరో నాలుగోవ చైతన్య స్థితి ఉన్నది. అది మెలకువ కాదు. కలా గాదు. నిద్రకూడా కాదు. అది ధ్యానంలో అనుభవం లోనికి వస్తుంది. ఆ నాలుగోవ స్థితి క్షణకాల దర్శనమే శివతత్వం అని పిలువబడుతోంది. శివమ్ (మంగళకరము) శాంతమ్, అద్వైతమ్ (రెండుగా లేనిది), చతుర్థమ్ (4వ స్థితి), మాన్యంతే స ఆత్మా (ఏదైతే నీవో అది), స విజ్ఞేయః (తెలుసుకొనదగినది) అని ఉపనిషత్తుల వచనం. నీవు ఎవరివని అనుకుంటున్నావు? నీవు కేవలం పేరు కాదు. ఒక రూపం కాదు. ఏ ప్రకాశవంతమైన చైతన్యం శివతత్వమో అదే నీవు. శివుని దేవాలయం మానవుల చైతన్యంతో నిర్మింపబడింది. రాళ్లతోకా దు, సమస్త విశ్వమంతటా ఏదైతే వ్యాపించి ఉన్నదో, దేనిలోనైతే ప్రతీ జీవమూ ఉన్నదో అదే మహాత్మ్యం- అదే శివతత్వం.

(రచయిత: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు)

సామాన్యులకు భారం కిడ్నీ చికిత్స వ్యయం



డాక్టర్ బి.రామకృష్ణ

ప్రపంచంలో 50 మిలియన్ల మందిని దీర్ఘకాల మూత్ర పిండాల వ్యాధి (క్రానికల్ కిడ్నీ డిసీజ్) పీడిస్తోంది. వీరిలో మిలియన్‌మంది మాత్రమే మూత్రపిండాల మార్పిడికి అర్హులవుతున్నారు. అమెరికాలోని జనాభాలో 11శాతం మంది ఇదే వ్యాధితో సతమతమవుతున్నారు. డయాలిసిస్ చికిత్స లేదా మూత్ర పిండాల మార్పిడి చేయించుకోవలసి వస్తోంది. ఇటువంటి కేసులు2003లో 4,53,000వరకు ఉండగా 2010నాటికి 6,51,000కు పెరిగింది. 1988 నుంచి 2006 వరకు జరిపిన అధ్యయనాల్లో మూత్రపిండాల వైఫల్యం 30 శాతం పెరిగింది. అమెరికన్లలో ప్రతి పది మందిలో ఒకరికి ఈవ్యాధి దాపు రిస్తున్నట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అంచనా వేసింది. ఇవి విస్తరించడానికి ఇదమిత్థంగా కారణాలు తెలియడం లేదని, అయితే అనారోగ్య జీవనవిధానం ఊబకాయానికి, మధుమేహానికి దారి తీయడంతో చివరకు మూత్రపిండాల వైఫల్యం సంభవిస్తోందని నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ అధ్యక్షురాలు బెత్‌పిలైనో వెల్లడించారు. అమెరికాలో ఏటా 2మిలియన్‌కన్నా ఎక్కువమంది డయాబెటిక్ రోగులు బయట పడుతున్నట్లు అమెరికన్ డయాబెటిక్ అసోసియే షన్ వివరిస్తోంది. మూత్రపిండాల వైఫల్యంలో డయాబెటిస్ ప్రభావం 45శాతంవరకు ఉంటోంది. డయాబెటిస్, మూత్రపిండాల వ్యాధి రెండూరోగిలో ఉంటే గుండెపై తీవ్ర ప్రభావం చూపించి మృత్యువు కు దారితీస్తాయని నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ హెచ్చరిస్తోంది.

జన్యుపరంగా కూడా మూత్రపిండాల వ్యాధి దాపురిస్తోంది. దీన్ని ఆటో సోమల్ డామినెంట్ పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ (ఎడిపికెడి) అని శాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారు. ఈ జన్యుపరవ్యాధితో ప్రపంచంలో 12.5మిలియన్ల మంది బాధపడుతున్నారని ఎడిన్‌బర్గ్ సదస్సు వెల్లడించింది. వ్యాధి లక్షణాల్లో పొత్తికడుపు నొప్పిగా ఉండడంతో పాటు మానసికవైకల్య సమస్యలు తలెత్తుతుంటాయి. మూత్రపిండాలలో తిత్తులు పెరిగిపోతుంటాయి. అధికరక్త పీడనం ఏర్పడి మూత్ర పిండాలు పనిచేయడం మానేస్తాయి. 55ఏళ్ల వయస్సు వారికి ఇది వస్తే డయాలిసిస్, మూత్రపిండాల మార్పిడి తప్ప వేరే గత్యంతరం లేదు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే మిగతా అవయవాలూ దెబ్బతింటాయి. భారత్, శ్రీలంక దేశాల్లో ఈవ్యాధి ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఈ రెండు దేశాల్లోనూ అధిక శాతం మంది వ్యవసాయదా రులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. శ్రీలంకలో1990లో ఈ వ్యాధి బయట పడింది. ఈ వ్యాధికి ప్రధాన కారణాలని భావిస్తున్న డయాబెటిస్, అధికరక్తపీడనంవంటి లక్షణాలు శ్రీలంక రోగుల్లో కనిపించడంలేదు. పైగా 30 నుంచి 60 ఏళ్ల వయస్సు వారిలో పురుషులే అధికంగా ఉన్నారు. శ్రీలంకలో ఈ వ్యాధి పుట్టుపూర్వో త్తరాలు తెలుసుకోవడానికి పరిశోధనలు సాగుతున్నాయి. ఇంత వరకు రూపొందించిన అనేక సిద్ధాంతాలలో ఏ ఒక్కటీ వ్యాధికి మూలకారణం తెలుసుకోలేకపోయింది. నేషనల్ సికెడియు రీసెర్చ్ ప్రాజెక్టు2009-11 సంవత్సరాల కాలంలో పరిశోధన చేపట్టినా ఏ ఒక్క కారణం కనుక్కోలేకపోయింది. అయితే అనేక కారణాలవల్ల వ్యాధి వస్తుందని ప్రకటించగలిగారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సహ కారంతో శ్రీలంక ఆరోగ్య మంత్రిత్వశాఖ వ్యాధికి దారితీసే కొన్ని ప్రమాదకర అంశాలను వెల్లడించింది. కాడ్మిమ్, ఆర్సెనిక్, తదితర లోహమూలకాలు, లవణాలను ఆహారంలో కలిపి తీసుకోవడమే వ్యాధికి కారణమని పేర్కొంది. పంటచేలల్లోని రసాయనాలు, క్రిమి సంహారక మందుల కారణంగా ఆయాలోహాల మూలకాలు ఆహారం ద్వారా సరఫరా అవుతున్నాయని తేలింది. కొన్ని మొక్కలు తమ పరిసరాల నుంచి భారీ ఎత్తున లోహ మూలకాలను ఏవిధంగా గ్రహిస్తాయో పరిశీలించవలసి ఉందని చెబుతున్నారు. ప్రజారోగ్యానికి 'సికెడి' ప్రధాన సమస్యగా ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు సరఫరా చేస్తే ఈ సమస్య చాలా వరకు పరిష్కారమవుతుందన్న ఉద్దేశంతో శ్రీలంకలో భూగర్భజలాల శుద్ధిని బృహత్తర ప్రణాళికగా చేపట్టారు. స్థానికంగా నీటిని శుద్ధి చేయడానికి ఆస్మోసిస్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు నెలకొల్పడానికి ప్రోత్సాహం అందిస్తున్నారు. 2014 బడ్జెట్‌లో 900 మిలియన్ రూపాయలను కేటాయించారు. వాన నీటిని పొదుపు చేస్తున్నారు. 2013లో శ్రీలంక ఆరోగ్య మంత్రిత్వ శాఖ మూత్రపిండాల వైఫల్యంతో 4,50,000 మంది బాధపడుతున్నారని ఏటా 22వేలమంది చనిపోతున్నారని అంచనా వేసింది. 2013 డిసెంబరులో శ్రీలంక కొలంబో నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జాతీయ సదస్సులో శ్రీలంకలోని అనురాధపురా జిల్లాలో మూత్రపిండాల రోగులు విశేషంగా ఉన్నారని వివరిం చారు. శ్రీలంకలోని సామాజిక పర్యావరణ ఆందోళనకారులు కొందరు మూత్రపిండాల వ్యాధికి దారితీస్తున్న రసాయనాలను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కిడ్నీ కేన్సర్ రెండు రకాలు. రీనల్‌సెల్ కేర్సినోమా (ఆర్‌సిసి), యురోథిలియల్ సెల్‌కేర్సినోమా (యుసిసి). అలసట, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, ఉష్ణోగ్రతలు పెరగడం, పొత్తికడుపులో వ్యర్థపదార్థాలు పేరుకుని నొప్పి పుట్టడం ఈ వ్యాధి లక్షణాలు. మూత్రపిండాల కేన్సర్ కేసులు ఏటా2,08,500 వరకు ఉంటున్నాయి. ఆసియా, ఆఫ్రికా దేశాలకన్నా ఉత్తరఅమెరికాలో ఈ కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. 2013లో అమెరికాలో 64,770 కొత్త కేసులురాగా, 13,570 మంది చనిపోయారు. 2008లో బ్రిటన్‌లో 8757 మంది రోగులను గుర్తించగా 3848 మంది ప్రాణాలు కోల్పోయారు. ఐరోపాలో ఏటా 63,300 కేసులు బయట పడుతు న్నాయి. 2008లో కొత్త కేసుల్లో 5377 మంది పురుషులు 3380 మంది స్త్రీలున్నట్లు తేలింది. చిన్నపిల్లల్లోని మూత్రపిండాల్లో కూడా కేన్సర్ ట్యూమర్లు పుడుతున్నాయి. బిడ్డ తల్లికడుపులో ఉన్నప్పుడే ఈ ట్యూమర్లు కనిపిస్తుంటాయి. వారు బాగా పెరిగిన తరువాతనే బయటపడతా యి. కిడ్నీలు చెడిపోతే బాగుచేయడానికి డయాలిసిస్, మూత్రపిండాల మార్పిడి వంటి అత్యంత ఆధునిక చికిత్సలు అందు బాటులో ఉన్నా వాటికయ్యే ఖర్చు సామాన్యులు భరించలేరు. కొన్ని లక్షల రూపాయలు వెచ్చిస్తేనే కాని మూత్రపిండాల చికిత్స జరగడం లేదు. ఈఖర్చు రానురానూ పెరుగుతోంది. మూత్రపిండాల వ్యాధిగ్ర స్తుల సంఖ్య కూడా లక్షలుకోట్లు దాటుతోంది. ఆర్థికంగా ఎంత స్థితిమం తులైనప్పటికీ మూత్రపిండాలు పూర్తిగా పాడైతే కొత్తగా వేరే మూత్ర పిండాలు కొని తేవడానికి కావలసిన దాతలు లభ్యంకావడం లేదు. జన్యుపరంగా కొందరిని, పర్యావరణ కాలుష్యంవల్ల కొందరిని, మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు వల్ల ఇంకొందరిని మూత్ర పిండాల వ్యాధులు వెంటాడుతున్నాయి. దీనికితోడు చెడు వ్యసనాలు మూత్ర పిండాలను అధికంగా పాడుచేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఆసియా దేశాల్లో ఈ వ్యాధిగ్రస్తులు అధిక శాతం ఉన్నారు. మన దేశంలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఒడిషాలో రోగులు అధిక సంఖ్యలో ఉన్నారు. వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

(మదర్ థెరిస్సా సర్వీస్ కేర్ సెంటర్)

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంక్షేమ పథకాలు

విభజన చట్టంలోని హామీలను మార్చి 5 లోగా నెరవేర్చాలి: మంత్రులు శిద్దా, ప్రత్తిపాటి

- కేంద్ర బడ్జెట్‌పై ఏపి ప్రజల్లో తీవ్ర నిరాశ
- రేషన్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- మార్చి 5లోగా కేంద్రం రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని సిఎం డెడ్‌లైన్ విధింపు
- అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తాం



సోమవారం గుంటూరులో టిడిపి నాయకులతో మాట్లాడుతున్న మంత్రులు శిద్దా, ప్రత్తిపాటి

గుంటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అనేక సంక్షేమపథకాలను చేపట్టి పేదలు, బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిందని నరసరావుపేట పార్లమెంట్ నియోజక ఇన్‌ఛార్జ్ మంత్రి, అటవీశాఖా మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. సోమవారం గుంటూరు ఐబిలో జరిగిన తెలుగుదేశంపార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్యేలు శ్రీధర్, ఆంజనేయులు, శ్రీనివాసరావు, ప్రసాద్, మాచర్ల ఇన్‌ఛార్జ్ చలమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శిద్దా మాట్లాడుతూ..ప్రజల్లో 80శాతం సంతృప్తి కనిపించాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలపై ఎంతో ఉందన్నారు. ప్రతి పథకంలో పారదర్శకత ఉండేలా చర్యలుతీసుకుంటున్నామన్నారు. నూతనంగా దళితతేజం పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా దళితుల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనేక మంది దళిత నాయకులు పార్టీలకు అతీతంగా సిఎంకి ధన్యవాదాలు చెబుతున్నారన్నారు. రాబోయే కాలంలో సంక్షేమ పథకాలు మరిన్ని అందుబాటులోకి వస్తాయని, ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా సమగ్ర కార్యాచరణను రూపొందిస్తానన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలు టిడిపికి రానున్న ఎన్నికల్లో సహకరిస్తారని దీన్ని కార్యకర్తలు గుర్తించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల్లో కొంత నిరాశను నింపిందన్నారు. దీంతో బాధపడ్డారు. ముఖ్యమంత్రి 28సార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసిన వారు సరైన రీతిలో స్పందించకపోవడం ప్రజలతోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఆవేదనకు గురిచేసిందన్నారు. వారు సహకరించకపోవడం వలన మన రాష్ట్రానికి రావలసిన నిధులు అందటంలేదన్నారు. విభజన చట్టంలో పేర్కొన్నవిధంగా మనకు రావల్సిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఎంపీలు ఇటీవల పార్లమెంటు సమావేశంలో చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని దిగువస్థాయి నాయకులు కూడా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. విభజన చట్టంలో ఉన్న రైల్వే జోన్ పోలవరం, దుగరాజు పట్నానికి సంబంధించిన హామీలను కేంద్రం వెంటనే నెరవేర్చాలన్నారు. ఇందుకోసం సిఎం మార్చి 5 వరకు కేంద్ర ప్రభుత్వానికి గడువు విధించారన్నారు. అంతేకాకుండా ఇస్తామన్న నిధులను 5లోగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమచేయాలన్నారు. జరిగిన పరిణామాలపట్ల తెలుగు ప్రజలు తీరని మనోవేదన చెందుతున్నారన్నారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాల్సి అవసరం కేంద్రంపై ఉందన్నారు. ప్రజలు బాధ, కోపం ఆవేదనతో ఉండి రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిఎం ఇప్పటివరకు సయమనం పాటించారన్నారు. దీనికి ఒక హద్దు ఉంటుంది. ఓర్పు నసిస్తోంది. మార్చి 5వరకు సిఎం ఇచ్చిన గడువును కేంద్ర ప్రభుత్వమే సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి టిడిపితో ఉన్న మిత్ర ధర్మాన్ని విస్మరిస్తే 2014ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎలాంటి ఎదురుదెబ్బ తగిలిందో రాష్ట్రంలో బిజెపికి కూడా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మిత్రధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం ఇతర నిత్యావసర వస్తువులు అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి హెచ్చరించారు. కొంతమంది కార్డుదారుల వేలిముద్రలు పడిన పడలేదని చూపుతూ డీలర్లు బియ్యాన్ని ప్రక్కదారి పట్టిస్తున్నారని ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికికూడా ప్రభుత్వం వెనుకాడబోదని హెచ్చరించారు. దీనికోసం స్పెషల్ డ్రైవ్ పెట్టి కేసులు నమోదుచేసి అరెస్టులు కూడా చేస్తామని చెప్పారు. ఇప్పటికే కొంతమందిపై 6ఎ కేసులు నమోదు చేశామన్నారు. వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులకు పంచదార, కందిపప్పును కూడా అందించేందుకు ఏర్పాటుచేస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులను కూడా రంగంలోకి దించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇక ప్రతినెలా20వరకు రేషన్ సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రతి కార్డుదారులకు 100శాతం నిత్యావసర సరుకులు అందేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు మాట్లాడారు.

గన్నవరం విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ ఏర్పాటు: సిపి



గన్నవరం విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారుల శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న సిపి గౌతమ్ సవాంగ్

గన్నవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా ప్రకటించిన నేపథ్యంలో విదేశాలకు విమానాల రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చురుగ్గాసాగుతున్నాయి. గన్నవరం విమానాశ్రయానికి ఇమ్మిగ్రేషన్ అధికారులు, సిబ్బంది మొత్తం కలిపి 55 మందిని డిజిపి మంజూరు చేసారు. వీరందరికీ నెలరోజుల్లో శిక్షణను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈమేరకు మొదటి విడతగా 13మందికి శిక్షణా కార్యక్రమం చేపట్టారు. గన్నవరం విమానాశ్రయంలో సోమవారం ఉదయం శిక్షణా క్యార్యక్రమాన్ని విజయవాడ సిపి గౌతమ్ సవాంగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల నుండి వచ్చే ప్రయాణికులు విమానం దిగిన వెంటనే మొట్టమొదట మాట్లాడేది ఇమ్మిగ్రేషన్ అధికారులతోనే అన్నారు. ఇమ్మిగ్రేషన్ సిబ్బంది ప్రయాణికులతో నవ్వుతూ మాట్లాడటం, డాక్యుమెంట్స్, పాస్‌పోర్ట్, వీసాలు తనిఖీలుచేసే సమయంలో మర్యాదగానూ, స్నేహపూర్వకంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఈ అంశాలపై ఇమ్మిగ్రేషన్ అధికారులు సిబ్బందికి శిక్షణ నివ్వనున్నట్లు సిపి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ విదేశీ విమానాల రాకపోకలు సాగించేందుకు అన్ని వసతులు మార్చి 15లోగా ఏర్పాటుచేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. మార్చి 15 నుండి అంతర్జాతీయసర్వీసులు నడిపేందుకు అన్ని వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. ఇవ్వన్నీ పూర్తి చేసి విమానయానసంస్థలకు సమాచారం ఇస్తామన్నారు. ఇదిలా ఉండగా ఇండిగో విమానసంస్థ మార్చి 2వతేదీ నుండి 5 విమానసర్వీసులు నడుపనుందన్నారు. ప్రాంతీయ అనుసంధానంలో బాగంగా మార్చి 1నుండి ట్రూజెట్ గన్నవరం-కడపకు విమానసర్వీసులు నడపనున్నారు. ఏయిరేషియా, సిల్క్ ఎయిర్‌వేస్ సంస్థలు సైతం గన్నవరం విమానాశ్రయం నుండి అపరేషన్స్ నిర్వహించేందుకు అసక్తి చూపిస్తున్నాయని వివరించారు. గన్నవరం విమానాశ్రయంకు ఇమ్మిగ్రేషన్ అధికారిగా డిసిపి డాక్టర్ గజరావుభూపాల్‌ను నియమించారు. ఈకార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆర్.ఏ.చంద్రశేఖర్, ఐజి ట్రైనింగ్ ఎన్.సంజయ్, అడ్మిన్ డిసిపి జే.బ్రహ్మారెడ్డి, ఏయిర్‌పోర్ట్ డైరెక్టర్ జి.మధుసూధనరావు, ఏసిపి జి.రాజీవ్‌కుమార్, ఎస్‌బి ఏసిపి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈశిక్షణా తరగతులను బ్యూరోఆఫ్ ఇమిగ్రేషన్, ఐబి, యంహెచ్ మరియు ఏయిర్‌పోర్ట్ ఆధ్వర్యంలో జరిగాయి.

నవరత్నాలతో అన్నివర్గాల ప్రజల అభివృద్ధి: జగన్



సోమవారం కనిగిరి మండలంలో పాదయాత్రలో పాల్గొన్న జగన్

నెల్లూరు (కలిగిరి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాలను అమలు చేసి అన్ని వర్గాల పేద ప్రజలను ఆదుకుంటానని కందులవారిపాళెం గ్రామం వద్ద మహిళలనుద్దేశించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్ నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర 85వ రోజు సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలంలోని అనంతపురం నుండి ఉదయం 8.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.30 గంటలకు పెద్దకొండూరు వద్ద ముగిసింది. పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య మొత్తం 12 కిలోమీటర్ల దూరం పాదయాత్రను ఆయన నిర్వహించారు. పాదయాత్రలో జగన్‌తో కలిసి ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. దారిపొడవునా ప్రతి గ్రామంలో నాయకులు, మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరపురం నుండి ప్రారంభమైన యాత్ర కండ్రిక, సిద్దనకొండూరు, లక్ష్మీపురం, పరికోట, 14వ మైలు, అయ్యపరెడ్డిపాళెం, పెద్దకొండూరు వరకు సాగింది. పెద్దకొండూరు వద్ద రాత్రి బస ఏర్పాట్లు చేశారు. ఉదయం అనంతపురం నుండి ప్రారంభమైన యాత్ర జన హృదయాలను తాకుతూ సమస్యలపై స్పందిస్తూ వారికి ధైర్యం చెబుతూ భవిష్యత్‌పై అందరికి భరోస కల్పిస్తూ ప్రత్యేకించి మహిళలకు ధైర్యం కల్పిస్తూ ఉల్లాసంగా నిర్వహించారు. ఆయుష్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సంవత్సరం నుండి జీతాలు అందడం లేదని, తమను ఆదుకోవాలని అనంతపురం వద్ద ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. కండ్రిక వద్ద మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. సిద్దనకొండూరు, లక్ష్మీపురం, కందులవారిపాళెం మీదుగా సాగిన యాత్రలో కందులవారిపాళెం వద్ద మహిళనుద్దేశించి మాట్లాడుతూ పొదుపు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని హామీ ఇచ్చారు. మీ పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తానని వారికి భరోస ఇచ్చారు. అనంతరం కందులవారిపాళెం గ్రామంలో ఫ్లోరైడ్, కిడ్నీల సమస్యలు ఎక్కువుగా వున్నాయని ఆదుకోవాలని పలువురు మహిళలు ఆయనను కోరారు. పరికోట వద్ద నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పుటూరి బాలగురుస్వామి, అనిల్‌లు కలిసి నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కోదండరామపురం వద్ద రైతులు పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకట రమణ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, స్థానిక నాయకులు పాలూరి మాల్యాద్రిరెడ్డి, బొల్లినేని సత్యనారాయణ, నోటి జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రియాజ్, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు 57 వేల కోట్లు ఖర్చు చేశాం

- రోడ్లమీద షికారు చేస్తున్న జగన్‌కు బడ్జెట్‌పై అవగాహన లేదు
- రాయలసీమకు 140 టిఎంసిల కృష్ణా జలాలు: మంత్రులు సోమిరెడ్డి, ఆది



మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు సోమిరెడ్డి, ఆది

కడప జిల్లాపరిషత్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇప్పటివరకు 52 వేల కోట్లు ఖర్చు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 140 టిఎంసిల కృష్ణా జలాలను రాయలసీమకు అందించినట్లు తెలిపారు. కడపలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో సోమవారం జరిగిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన జిల్లా మంత్రిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లాకు 40 టిఎంసిల నీరు ఇచ్చామని, ముఖ్యంగా పులివెందుల ప్రాంతంలోని సీనియర్ రైతులకు సాగునీరు అందించాలనే తపనతో సిఎం పులివెందుల ప్రాంతానికి రెండుసార్లు రావడం కూడా జరిగిందన్నారు. కడప జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు 50 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమలోని రైతులకు ప్రత్యేక రాయితిద్వారా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పండ్లు, కూరగాయలు నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజిలను, రవాణా వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి మూడవ వారంలో కర్నూలు జిల్లాలో విత్తనాల నాణ్యతా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో ఎన్డీయే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కొన్ని సాధించుకున్నామన్నారు. ఇప్పటికీ రైల్వేజోన్ రాజధాని, రెవెన్యూ, కడప ఉక్కు పరిశ్రమ, పోలవరం నిధుల కోసం పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నామన్నారు. రోడ్ల మీద సికార్లు చేస్తున్న ప్రతిపక్ష నేత జగన్‌కు బడ్జెట్‌పై అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారం మాదే, ప్రతిపక్షం మాదేనట్లుగా పని చేస్తున్నామన్నారు. వైసిపి ఎంపిలు బడ్జెట్ బాగుందని ఢిల్లీలో అంటున్నారని రాష్ట్రంలో మాత్రం ఆ పార్టీ నాయకులు మాట్లాడే మాటలకు అర్థం లేదన్నారు. మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధారణ సహాయం చేసి అసాధారణ మాటలు మాట్లాడుతోందన్నారు. జగన్ డబ్బు కోసం, కేసుల నుండి బయట పడేందుకే రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు చేసేదేమీ ఉండదని విమర్శించారు. సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎన్నికల పరిశీలకులు దొరబాబు, పుట్టా సుధాకర్ యాదవ్, హరిప్రసాద్, హాజ్ కమిటీ ఛైర్మెన్ మహ్మద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

24 నుంచి సిఐఐ సదస్సు

- ప్రారంభోత్సవానికి ఉప రాష్ట్రపతి వెంకయ్య
- పాల్గొననున్న సిఎం చంద్రబాబు
- రానున్న 18 దేశాల నుంచి 200 మంది ప్రతినిధులు



సిఐఐ సదస్సు వివరాలను వెల్లడిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: భారత పరిశమల సమాఖ్య (సిఐఐ) 24 నుంచి 26 వరకూ విశాఖలో వరుసగా మూడోసారి భాగస్వామ్య సదస్సును నిర్వహించడానికి సిద్ధమవుతోంది. 2016, 2017లలో జరిగిన సదస్సులకు భిన్నంగా భారీఎత్తున ఈ ఏడాది సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 18 దేశాల నుంచి దాదాపు 2వేలమంది ప్రతినిధులు పాల్గొననున్న ఈ సదస్సును 24న భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారు. ప్రారంభసమావేశంలో సిఎం చంద్రబాబుతోపాటు కేంద్రమంత్రులు అశోక్‌గజపతి రాజు, సుజనా చౌదరి పాల్గొంటారు. ముగింపు సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ పాల్గొంటారు. సదస్సు ముగింపు రోజున విశాఖ వి కన్వెన్షన్ సెంటర్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా కియో మోటార్స్ అనంతపురంలో నెలకొల్పనున్న పరిశ్రమకు కూడా చంద్రబాబు విశాఖ నుంచే శంకుస్థాపన చేస్తారు. విశాఖ వేదికగా వరుసగా మూడో పర్యాయం జరగనున్న సిఐఐ సదస్సును విజయవంతం చేయడానికి అన్ని చర్యలను తీసుకుంటున్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. సదస్సు ఏర్పాట్లపై సోమవారం అధికారులతో సమీక్షించిన మంత్రి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్రీలంక, జపాన్, కొరియా, నేపాల్, మలేషియా లాంటి 18 దేశాలకు చెందిన ప్రతినిధులు సదస్సునకు హాజరవుతారు. భారతదేశంలో పెద్దపారిశ్రామికవేత్తలు కూడా సదస్సునకు హాజరవుతారని మంత్రి గంటా వివరించారు. గతంలో 2016, 2017 లలో జరిగిన భాగస్వామ్య సదస్సులో విజయవంతం అయ్యాయని వీటికి మించి 2018 సదస్సును విజయవంతంచేయాలన్న పట్టుదలతోసిఎం ఉన్నారని చెప్పారు. సదస్సునకు హాజరయ్యే ప్రతినిధులకు వసతి కల్పించడానికి ఇప్పటికే ప్రముఖ హోటళ్లలో 900 గదులను రిజర్వు చేశామన్నారు. ప్రతినిధులకు విశాఖ ఆతిథ్యాన్ని చూపించడానికి ఎంజిఎం, కైలాసగిరిలలో ప్రతినిధులకు ప్రత్యేక విందు ఏర్పాట్లు చేస్తామని ఆయన చెప్పారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదస్సు నిర్వహించడానికి కమిటీలను ఏర్పాటు చేశామని మంత్రి గంటా వివరించారు. గతంలో జరిగిన రెండు సదస్సులలో 10లక్షల 97వేల 240 కోట్ల రూపాయల విలువ చేసే 876 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు. వీటిద్వారా 1496515 ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. అవగాహన కుదిరిన ఒప్పందాలు కార్యరూపం దాల్చేలా చూసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఒప్పందాలను 8 తరగతులుగా విభజించి సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఉత్పత్తి ప్రారంభించిన సంస్థలను జీ-1 తరగతిలో చేర్చామని ఇంతవరకూ 2016 కుదిరిన అవగాహన మేరకు 85 సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయని గంటా వివరించారు. మిగిలిన ఒప్పందాలు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రిపేర్కొన్నారు. విశాఖజిల్లాకు సంబంధించి 2016 లో కుదిరిన అవగాహన ఒప్పందాలవల్ల 21 పరిశ్రమలు 23వేల 980 కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. వీటిలో 637 కోట్ల రూపాయల పెట్టుబడులతో నాలుగు పరిశ్రమలు ఉత్పత్తులను ప్రారంభించాయని వీటి ద్వారా 1750 మందికి ఉపాధి లభించిందన్నారు. 2017లో 13వేల 616 కోట్ల రూపాయలతో పరిశ్రమలను ఏర్పా టుచేసి 64వేల 710మందికి ఉపాధి కల్పించడానికి 20 అవగాహన ఒప్పందాలు కుదిరాయని మంత్రి గంటా వివరించారు.

మోడీపై టిడిపి నేతలు రాద్ధాంతం తగదు: మధుసూదన్



మీడియాతో మాట్లాడుతున్న మధుసూదన్

అమరావతి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: రాష్ట్రవిభజన కష్టాలు తెచ్చినవారిని ప్రక్కన బెట్టి రాష్ట్రాన్ని అన్నివిధాల ఆదుకుంటున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై రాద్ధాంతం చేయడం తగదని నాడు విభజనకు సహకరించిన నేతలంతా కేంద్రంపై నిందలు వేయడం తగదని, ప్రత్యేకప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి కావాల్సిన నిధులను కేంద్రం ఇస్తోందని బిజెపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జల్లి మధుసూదన్ సోమవారం విలేకర్లతో పేర్కొన్నారు. ఏపీకి ప్యాకజీ, రెవెన్యూ లోటు, విభజన చట్టం అమలులో మోడీ చిత్తశుద్ధితో అమలుచేస్తున్నారని, ఈఏపీలకు నాబార్డు నుంచి నిధులపై రెవెన్యూ లోటుభర్తీకి కేంద్రం సానుకూలంగా ఉందని రాష్ట్ర అధికారులు డిపిఆర్‌లు పంపడంలో నిర్లక్ష్యం వహిస్తూ కేంద్రంపై నిందలు వేయడం మానుకోవాలని హితబోధచేశారు. ఇక విశాఖ రైల్వే జోన్‌పై పొరుగురాష్ట్రమైన ఒడిస్సా ప్రభుత్వం అనేక అభ్యంతరాలు లేవనెత్తడం, సాంకేతిక లోపాలు సరిదిద్ది జోన్ ఇవ్వడానికి కేంద్రం కట్టుబడి ఉంద`న్నారు. నాడు ఎన్డీఏ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించడం, నాడు విభజనకు కారకులైన వారంతా నేడు ప్రత్యేక హోదా అంటూ, ప్రత్యేక ప్యాకేజీ అంటూ తలా ఒక దారిలో మోడీ ప్రభుత్వంపై విమర్శించే అర్హతల`దని, నాడు విభజనకు కారకులైనవారు పవన్‌కల్యాణ`తో చేతులు కలిపి జేఏసీ ఏర్పాటుచేయడం సిగ్గుచేటన్నారు. ఇక రాజధానినిర్మాణానికి రూ.3,500 కోట్లు, లోటు బడ్జెట్ కింద రూ.3,970 కోట్లు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.4,660 కోట్లు, జాతీయ రహదార్లు నిర్మాణాలకు రూ.లక్ష కోట్లు, 4 స్మార్ట్ సిటీల నిర్మాణాలకు రూ.1,500 కోట్లు, అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డుకు రూ.20వేలకోట్లు, రెవెన్యూ లోటుగ్రాంట్ కింద రూ.22,133 కోట్లు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికింద ఏటా రూ.350 కోట్లు, వైద్య-ఆరోగ్యరంగానికి రూ.1.38 లక్షల కోట్లు, ఆరోగ్య కేంద్రాలవృద్ధి కోసం రూ.1,200 కోట్లు, రైల్వేశాఖకు రూ.1,48,528 కోట్లు రాష్ట్రానికి రూ.2,014 కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. జాతీయ విద్యాసంస్థలకు రూ.421కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక విభజన చట్టంలోని అంశాల అమలుకు రాష్ట్ర అధికారులతో శాఖలవారీగా కేంద్ర సంబంధిత అధికారులు సమీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విభజన చట్టం హామీలు అమలుకు జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, ఉప రాష్ట్రపతి వెంకయ్య, ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ, హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎప్పటికప్పుడు ప్రధానితో చర్చిస్తూ కృషిచేస్తున్నారన్నారు.

కేంద్రానికి మంచిబుద్ధిని ప్రసాదించాలి: చీఫ్‌విప్ పల్లె



సతీసమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పల్లె

తిరుమల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి: విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని అన్నివిధాలా ఆదుకునేలా కేంద్రప్రభుత్వానికి మంచిబుద్ధిప్రసాదించాలని తిరుమల శ్రీవేంకటేశ్వంస్వామివారిని ప్రార్ధించినట్లు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లెరఘునాధరెడ్డి తెలిపారు. రాష్ట్రానికి రావలసిన నిధులను కేటాయించేలా కేంద్రానికి మంచిబుద్ధినివ్వాలని స్వామివారిని కోరినట్లు చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో వుండాలని ఆకాంక్షించారు. శ్రీవారి దర్శనార్థం సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ చీఫ్‌విఫ్ పల్లెరఘునాధరెడ్డి కుటుంబంతో కలసి సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాస రాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహుకరించి చిత్రపటాన్ని అందించారు. వీరివెంట డిప్యూటీ ఇవో బాలాజీ, ఓఎస్‌డి లక్ష్మీనారాయణయాదవ్ ఉన్నారు.

19 అంశాలు అమలు చేయకపోతే.. తెగతెంపులే

నమ్మి వెంటనడిస్తే.. నట్టేట ముంచుతారా!: మంత్రి ఆది

తిరుపతి రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: విభజన హామీలో పొందుపరిచిన 19 అంశాలను అమలు చేయకపోతే 2019 ఎన్నికలలో బిజెపితో తెగతెంపులు చేసుకోవటానికి సిద్దంగా ఉన్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి చిదిపిరాళ్ళ ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్నాళ్ళు చందమామ కథలు...దెయ్యాలు కథలు చెప్పి కళ్ళు కప్పుతారని...దోబూచులాటలు దొంగతిరుగుడు మాటలు కట్టిపెట్టి ఆంధ్రకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. తిరుపతి వైశువైద్య విశ్వవిద్యాలయంలో జరిగే 'వ్యవసాయ యువజనోత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర విభజనతో తీ వ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ బిజెపితో జతకట్టి వెంటనడిస్తే ఐదు బడ్జెట్‌లలోను కేంద్రం ఆంధ్రకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఆంధ్రకు ఏదో ఉడతాభక్తి చేసిన సాయం వద్దు, కేంద్రం రాష్ట్రానికి ఏమి చేసిందో చెప్పాలని, అవసరమైతే ఓపెన్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. విభజనతో కష్టాల్లో ఆంధ్ర ఇంపార్టెంట్ ఇంటెన్సీవ్ కేర్ యూనిట్ వున్న సమయంలో తాత్కలిక ఉపశమనం కొరకు గ్రామీణ వైద్యం అందిస్తే ఎలా అని ప్రశ్నించారు. జాతీయ ప్రాజెక్టు పోలవరానికి నిధులు ఇవ్వలేదని, విశాఖపట్నం రైల్వే జోన్ కేటాయింపు జరగలేదని, కడపకు ఉక్కు కర్మాగాన్ని ఏర్పాటు చేయలేదని, రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయలేదని, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, విజయవాడకు మెట్రో ఊసే లేదని వాపోయారు. రాష్ట్ర విభజనలో రాజధాని లేకుండా విడిపోయిన ఆంధ్రప్రదేశ్ తల లేని మొండెం లాంటిదని, బిజెపితో దోస్తీ చేస్తే రాష్ట్రానికి న్యాయం జరగతాదని భావిస్తే కేంద్రం మొండి చెయ్యి చూపడం బాధాకరం అన్నారు. కేంద్ర నాయకులు గ్లామరస్ డైలాగులు మాని గ్రామర్‌గా వ్యవహరించిన ఆంధ్రకు న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాల ప్రోత్సహించి, అభివృద్ధి చేయటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని మంత్రి ఆదినారాయణరెడ్డి తెలిపారు. గొర్రెలు, కోళ్ళు, చేపలుతో పాటు ఆరోగ్యకరమైన పశు సంపద పెంపుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మూగజీవాల పరిరక్షణకు 1శాతంతోనే ఇన్సూరెన్స్‌ను పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరి శ్రమను పెంచుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని, చేపల పెంపకానికి ప్రత్యేక నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. మనుషులకు ఏవిధంగా అయితే 108, 104 వాహన సేవలు ఉన్నాయే అలాగే మూగజీవాల కొరకు మొబైల్ వాహన సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. మూగజీవాలకు ఆధార్‌ను లింకప్ చేసి, పశువుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. మూగజీవాలు మారుమూల ప్రాంతాలలో ఉన్నా మొబైల్ వాహనాలు ద్వారా మూగజీవాల ఆరోగ్యాని పరిరక్షిస్తామని తెలిపారు.

ధనిక రాష్ట్రంలో పేదలకు ఇచ్చేందుకు డబ్బులు లేవా?

ఉపాధి కూలీలకు నిధులివ్వని టిఆర్ఎస్ ప్రభుత్వం -ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఉపాధి హక్కు చట్టంపై శిక్షణ

ఉపాధి హామీ చట్టం దేశంలోనే విప్లవాత్మకం: సమావేశంలో సంజీవరెడ్డి, కుంతియా

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఉపాధి హామీ చట్టం కింద పేద కూలీలకు వారు చేసిన కూలీ డబ్బులు ఇవ్వడానికి నాలుగు నెలలుగా తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ధనిక రాష్ట్రంలో లక్షన్నర కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న తెలంగాణలో కూలీలకు ఇవ్వడానికి నిధులు లేవా, పేదలంటే ఇంత నిర్లక్ష్యమా అని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం నారాయణగూడలోని ఐఎన్‌టియుసి ప్రధాన కార్యాలయంలో ఉపాధి హామీ చట్టంపై ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ ఆర్.సి కుంతియాలతో కార్మిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశ చరిత్రలోనే కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక విప్లవాత్మకమైన చట్టమని, కోట్లాది మంది కూలీలకు పనిని హక్కుగా కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా చేపట్టడం చాలా గొప్పవిషయమన్నారు. అలాంటి చట్టాన్ని కూడా తెలంగాణలో తుంగలో తొక్కి కూలీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. నాలుగు నెలలుగా కూలీలు చేసిన పనులకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం చాలా దారుణమన్నారు. దేశంలో 674 జిల్లాల్లో 2.5లక్షల గ్రామాలలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పనులను గత యుపిఎ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో చేపట్టిందని, దీని వల్ల కూలీలకు సమాజంలో ఎంతో గౌరవం పెరిగిందన్నారు. వారికి బతుకుపై భరోసా ఏర్పడిందని, కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. కూలీలకు, పేదలకు కడుపునిండా ఆహారం దొరికిందని, ఇంత గొప్ప చట్టాన్ని టిఆర్‌ఎస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్రకు ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమన్నారు. కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు విడుదల చేసి వారి నుంచి కిక్ బ్యాక్స్ తీసుకుంటూ అవినీతి పాల్పడుతున్న పాలకుల పేదవారికి కడుపునింపే ఉపాధి హామీ పనులకు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. వందరోజులపాటు పనిదినాలు కల్పించడం, 150రోజులు పనిదేయాలనే కూలీ వేతనాలు ఇవ్వడం లాంటివి చట్టంలో ఉన్నాయని, ఈ చట్టం వల్ల సమాజంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన కూలీలకు ఎంతో ధైర్యంవచ్చిందన్నారు. గ్రామీణ భారతదేశంలో ఈచట్టంతో భారీమార్పులు వచ్చాయన్నారు. కూలీల వలసలు భారీగా తగ్గి, గ్రామాలు కలకళలాడుతున్నాయని, సామాజిక మార్పులకు, కూలీల భద్రతకు ఆస్కారమైన ఉపాధి హామీ చట్టాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చే కుట్ర చేస్తుందన్నారు. ఒక విప్లవాత్మకమైన చట్టం, పేదల జీవితాలలో వెలుగులు నింపే పనిని ప్రశంసించి కొనసాగించాల్సి ఉండగా, నిధులు ఇవ్వకుండా నీరు గార్చే ప్రయత్నాలు చేయడం దురదుష్టకరమన్నారు. కూలీల వేతనాల గురించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలోనూ, బయట చాలా సార్లు ప్రభుత్వాన్ని నిలదీశామని, ప్రభుత్వం ఇచ్చిన మాటాలను నిలబెట్టుకోలేదన్నారు. ఈ విషయంలో కూలీలతో కలిసి ప్రయత్నంపై పోరాటం చేస్తామని, ఐఎన్‌టియుసి కార్మికుల పక్షాన చేసే ప్రతి పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ ఆర్.సి కుంతియా మాట్లాడుతూ ఈ ప్రభుత్వాలు పేదల కోసం పనిచేయడం లేదని, ఆధాని, అంబానీల సేవలో నిమగ్నమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, అసంఘటిత కార్మికుల అంతా ఒక్కటైతే ఏ ప్రభుత్వమైనా దిగి రావాల్సిందేనన్నారు. పేదల కోసం కార్మికుల కోసం ప్రభుత్వాలు ఎన్నో విప్లవాత్మకమైన చట్టాలు తెస్తే టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు, వాటిని నీరు గార్చి పేదలకు అన్యాయం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం ఉపాధిహామీ చట్టంపై అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి

ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేష్, రమణ, కళా, బాలయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటి, కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు ఎల్. రమణ, ఎపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వాతావరణ మార్పులు, పరిశోధనపై అంతర్జాతీయ సదస్సు

హాజరైన వివిధ దేశాల, 16 రాష్ట్రాల శాస్త్రవేత్తలు



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన వాతావరణ మార్పులు, పరిశోధన సదస్సులో పాల్గొన్న వివిధ దేశాలు, రాష్ట్రాల ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: వాతా వరణ మార్పులు, పరిశోధనపై సదస్సును పర్యావరణ, పరిశోధన, పరిరక్షణ, శిక్షణా సంస్థ (ఇపిటిఆర్‌వై) ఆధ్వర్యంలో సోమవారం ప్రముఖ సంస్థలైన ఐఐటి వాతావరణ సంస్థ పుణే, అమెరికాకు చెందిన సంస్థ నార్త్ కరోలినా రాష్ట్ర విశ్వవిద్యాలయ ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తలతో నిర్వహించారు. ఈకార్యక్రమాఇన్న నాబార్డు సహా సౌజన్యంతో జరిపారు. రాష్ట్ర పర్యావరణ, అడవుల శాఖ ముఖ్యకార్యదర్శి డా.రజతకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తెలంగాణ ప్రభుత్వం వాతావరణ మార్పులు తగ్గించడానికి తీసుకున్న వివిధ ప్రభుత్వ పథకాలు హరితహారం, మిషన్ కాకతీయ గురించి విశదంగా వివరించారు. డైరెక్టర్ జనరల్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ పర్యావరణ మార్పులు ప్రపంచంలో ఎలా జరుగుతున్నాయి, వాటిని మన రాష్ట్రానికి అన్వయిస్తూ తీసుకోవాల్సిన చర్యలు, రెన్యువబల్ ఎనర్జీ గురించి వివరించారు. తర్వాత రాష్ట్రం వాతావరణ మార్పులపై యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ డేవిడ్ ఈస్టర్ లింగ్ మాట్లాడుతూ ప్రపంచంలో వాతావరణ మార్పులను గుర్తించేందుకు వాడు వివిధ మోడల్స్‌ను చర్చించి మన భారతదేశానికి కావాల్సిన మోడల్స్ ఎలా ఉపయోగించాలో వివరించారు. డాక్టర్ అశ్విని మాట్లాడుతూ మన భారతదేశానికి అన్వయించదగ్గ మోడల్స్‌ను దానిద్వారా ఏవిధంగ వాతావరణ మార్పులను విశదీకరించారు. నార్త్ కరోలినా నుంచి వచ్చిన డాక్టర్ కెన్‌కున్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ప్రపంచంలో వాడుతున్న విభిన్న రకాల మోడల్స్ వివరించి వాతావరణంలో జరుగు మార్పులను ముందే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిందిగా సలహా ఇచ్చారు. నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనే జర్ ఇలాంటి కార్యశాల పెద్ద మొత్తంలో చేయడానికి తగిన సహకారం ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో వాతావరణంలో జరుగు ఉష్ణోగ్రత పెరుగుదల, విపరీతమైన వర్షాలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల వాటిని ఎలా గుర్తించాలనే విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి 16 రాష్ట్రాల నుంచి సీనియర్ వాతావరణ మార్పునకు సంబంధించిన శాఖాధికారులు, ఇపిటి ఆర్‌వై శాస్త్రవేత్తలు పిజెటిఎస్ ఎయు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛతతో హైదరాబాద్‌ని అగ్రస్థానంలో నిలుపుదాం

గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న స్వచ్ఛ సర్వేక్షణ్: మంత్రి కెటిఆర్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: స్వచ్ఛత విషయంలో హైదరాబాద్ మహానగరాన్ని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో ఉంచుదామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. 2017లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశవ్యాప్తంగా ఉన్న మెట్రో నగరాల్లో హైదరాబాద్‌కు అగ్రస్థానం దక్కిందని గుర్తు చేస్తూ అదే స్ఫూర్తితో ఈ ఏడాదికి సంబంధించి చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లోని రామ్‌నగర్ డివిజన్‌లో చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం గిన్నీస్ రికార్డుల్లో చోటు దక్కింది. సోమవారం ఉదయం సరిగ్గా మూడు నిమిషాల వ్యవధిలో 15,320 విద్యార్థులు ఏకకాలంలో రోడ్లను ఊడ్చి ఈ రికార్డు సొంతం చేసుకున్నారు. గతేడాది గుజరాత్‌లో 5,058 మందితో రోడ్లను ఊడ్చి గిన్నీస్ రికార్డు సాధించిన సంగతి తెలిసిందే. రామ్‌నగర్ డివిజన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ ఆలీ, రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ సలహాదారు జి.వివేక్, మాజీ మంత్రి జి.వినోద్, టిఆర్ఎస్ బిసిసెల్ రాష్ట్రఅధ్యక్షుడు ముఠా గోపాల్, జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కళాశాల నుంచి వేలాదిగా విద్యార్థులతో పాటు జిహెచ్ ఎంసి కార్మికులు కూడా భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. అనంతరం బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్ రికార్డుకు సంబంధించిన ప్రశంసాపత్రాన్ని రామ్‌నగర్ కార్పొ రేటర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డికి అందించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ప్రారంభం కంటే ముందే స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టడం జరిగిందని, స్వచ్ఛ హైదరాబాద్ కింద నగరాన్ని 400 యూనిట్లుగా విభజించి, జిహెచ్‌ఎంసి సహకారంతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో కోటి జనాభా ఉందని, 22వేల మంది పారిశుద్ధ్య కార్మికులు నగరాన్ని క్లీన్ చేస్తే సరిపోదని, కాబట్టి నగరంలోని విద్యార్థులందరూ పరిశుభ్రత కోసం కృషి చేయాలన్నారు. తడి,పొడి చెత్తకోసం పంపిణీ చేసిన బుట్టలను వేరే అవసరాలను ఉప యోగించకుండా, చెత్తకోసమే ఉపయోగించాలన్నారు. మన ఇంటిలోనే తడి,పొడి చెత్తను వేరు చేసేందుకు ప్రతిజ్ఞతీసుకోవాలని, అప్పుడే ఖచ్చితంగా నగరం పరిశుభ్రంగా మారుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018సర్వేలో అందరంపాల్గొని హైదరాబాద్ నగరాన్ని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో ఉంచేందుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత కోసం మంత్రి కెటిఆర్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.



సోమవారం హైదరాబాద్‌లో రికార్డుకు సంబంధించిన ప్రశంసాపత్రాన్ని రామ్‌నగర్ కార్పొరేటర్ వి.శ్రీని వాస్‌రెడ్డికి అందిస్తున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, చిత్రంలో డిప్యూటీ సిఎం మహమూద్ ఆలీ, హోంమంత్రి నాయిని, మంత్రి తలసాని, ముఠాగోపాల్ తదితరులున్నారు

మూడు జిల్లాలకు టిడిపి కొత్త అధ్యక్షుల నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎండి. యూసుఫ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పెద్దిరెడ్డి రాజా, యదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు బంద్రు శోభారాణి, నల్లగొండ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మాదగాని శ్రీనివాస్‌గౌడ్‌లను నియమించారు.

టిడిపి కేంద్ర పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎల్.రమణ ఈమేరకు నియ మిస్తూ ఆదేశాలు జారీ చేశారని పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి. బుచ్చిలింగం వెల్లడించారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ప్రజలే ఎన్‌కౌంటర్ చేస్తారు

మళ్లీ గెలవలేమన్న భయంతోనే నీచ రాజకీయాలు: మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : తెలంగాణలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎన్‌కౌంటర్ చేస్తారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి. జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మళ్లీ గెలవలేమన్న భయంతోనే నల్లగొండ కాంగ్రెస్ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం సచివాలయంలో షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం అమలుపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగి గొడవ పడిన హత్యను రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 20 ఏళ్ల క్రితం పార్టీ అంతర్గత కుమ్ములాటలతో అదే చోట నరసింహ అనే వ్యక్తి హత్య జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం, పోలీసులపై నిందలు వేసేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హత్యకు గురైన శ్రీనివాస్ టీఆర్‌ఎస్‌లో చేరతానని ఇటీవల చెప్పాడనీ, అందుకు చంపారని తామూ అనొచ్చుగా అని మంత్రి ప్రశ్నించారు. మిగతా నియోజకవర్గాలలో లేని హత్యలు ఒక్క నల్లగొండలోనే ఎందుకు జరుగుతున్నాయి ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికలలో మెజార్టీ సీట్లు వస్తాయని ఆ పార్టీ నేతలు కలలు కంటున్నారనీ, ప్రజలు ఆ పార్టీ భవిష్యత్తును మోరీల్లో కలుపుతారని వ్యాఖ్యానించారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి కోసం బడ్జెట్లలో 14,300 కోట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఎస్సీల కోసం ప్రత్యేకంగా కేటాయించిన నిధులలో ఇప్పటి వరకు రూ. 6,689 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. సాధారణ బడ్జెట్ వ్యయంలో 16 శాతానికి పైగా ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధికి ఖర్చు చేసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ ప్రత్యేక నిధి చట్టం దేశానికే ఆదర్శమని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి కావడానికి మరో 50 రోజుల గడువు ఉందనీ, షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక నిధిని ఈ గడవులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం నిధులు ఖర్చు పెడితే సులువుగా లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు. నిధులు మురిగిపోకుండా అధికారులు పనులు వేగవంతం చేయాలనీ, బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా కేసీఆర్ ఈ చట్టాన్ని తీసుకు వచ్చారని పేర్కొన్నారు. అభివృద్ధి నిధులు పారదర్శకంగా ఉండాలనీ, అదనపు బడ్జెట్ కేటాయింపులతోనైనా దళితుల అభివృద్ధి వేగంగా జరగాలని ఆకాంక్షించారు. ఎస్సీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు, మహిళా గురుకుల పాఠశాలలు స్థాపించామనీ, విద్యార్థులు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తున్నారని మంత్రి కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేరయ్యే ఎస్సీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లలో ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ స్టడీ సర్కిల్ కేవలం హైదరాబాద్‌లో మాత్రమే ఉండేదనీ, ఇప్పుడు ప్రతీ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. విద్యను పూర్తి చేసుకున్న దళిత విద్యార్థులు ఉద్యోగ పోటీ పరీక్షల కోసం ఇచ్చే శిక్షణకు ఉద్దేశించిన స్టడీ సర్కిల్ విస్తరించిన మీదటనే 100 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని చెప్పారు. దళితుల కోసం ఖర్చు పెట్టిన ప్రతి పైసా పారదర్శకంగా ఉండేలా చూడటంతో పాటు లబ్దిదారుల వివరాలను పెన్‌డ్రైవ్‌ల ద్వారా ప్రజాప్రతినిధులు అందరికీ అందజేయడం జరిగిందన్నారు. కేటాయింపులకు మించి ఖర్చు చేసిన రోజునే సీఎం కేసీఆర్ ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరుతుందన్న విషయం అధికారులు గుర్తించాలని సూచించారు. దేశంలో కులాలవారీగా సమాజం విడిపోయిందనీ, అటువంటి పరిస్థితిలో మంచి సమాజాన్ని నిర్మించాలన్న బృహత్ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఈ చట్టానికి అంకురార్పణ చేశారన్నారు. ఇప్పటి వరకు నినాదాలకే పరిమితమైన దళితుల సంక్షేమపథకాలు ఈ చట్టం అమలుతో ఆచరణలో కార్యరూపం దాల్చాయని పేర్కొన్నారు. మొత్తం42శాఖల అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్‌ఆచార్య, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, ఎస్జీ అభివృద్ధి కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రసాద్, పాఠశాల విద్యా సంచాలకులు కిషన్,గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్వర రెడ్డి

తక్కువ ఖర్చుతో ప్రాణాంతక వ్యాధులకు చికిత్స

వివిధ పరిశోధనల కోసం రూ.50 లక్షలు మంజూరు: మంత్రి జోగు




సోమవారం సచివాయలంలో జరిగిన సమీక్షాసమావేశంలో పాల్గొన్న మంత్రి జోగు రామన్న

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : తెలంగాణలో తక్కువ ఖర్చుతో ప్రాణాంతక వ్యాధులకు చికిత్స అందించేందుకు వివిధ పరిశోధనలు జరుగుతున్నాయనీ, అందుకు 10 ప్రాజెక్టులకు పరిశోధనల బాధ్యతలను అప్పగించినట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. ప్రస్తుతం ఖరీదుగా మారిన వైద్య సేవలను ప్రజలకు చౌకగా అందించేందుకు సైన్, టెక్నాలజీ తరఫున కృషి చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం సచివాలయంలోని తన చాంబర్‌లో జరిగిన రాష్ట్ర సైన్స్, టెక్నాలజీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్, కిడ్నీ, మైగ్రేన్, థలసేమియా వంటి ప్రాణాంతక వ్యాధులకు తక్కువ ఖర్చుతో వైద్యం ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పరిశోధనల బాధ్యతలను 10 ప్రాజెక్టులకు అప్పగించామనీ, ఇందుకోసం రూ. 50 లక్షలు మంజూరు చేశామని, వీటిలో వెంటనే రూ. 25 లక్షలను తొలి విడతగా మంజూరు చేసినట్లు చెప్పారు. వాన నీటిని భూగర్భ జలాల్లోకి నేరుగా కలపడం ద్వారా నల్లగొండ జిల్లాలో ఫ్లోరిన్ శాతాన్ని క్రమంగా తక్కువగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల పాఠశాలలో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసిన విషయాన్ని శాస్త్రవేత్తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో రేడియేషన్ గుర్తించడం ప్రాజెక్టు మరో లక్ష్యమని పేర్కొన్నారు. జీఎస్‌ఐ ద్వారా రోడ్డు ప్రమాదాలను క్రోడీకరించి ఈ మెసోర్మెంట్ బుక్‌ను తయారు చేసినట్లు చెప్పారు. గత ఏడాది డిసెంబర్ నెలాఖరులో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో తెలంగాణకు చెందిన ఇద్దరు బాల శాస్త్రవేత్తలు అరీబా, మహేందర్‌రెడ్డి అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ బృందానికి ఎంపికయ్యారనీ, ఇందుకు ఈ ఇద్దరు బాలలను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి రజత్ కుమార్, మెంబర్ సెక్రటరీ జి.కృష్ణవేణితో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

చుట్టం మేలు కోసమే సిఎం కెసిఆర్ కొత్త చట్టం: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇతరులు చేతుల్లోకి వెళ్లిన అసైన్డ్ భూములను అస్మదీయులకు దోచిపెట్టాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అసైన్డ్ భూముల ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని తొందరపడుతుందని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో సిఎం కెసిఆర్ తన సమీప బందువైన మైహోం రామేశ్వరరావుకు లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతో ఆర్డినెన్స్ భాగో తానికి తెరలేపారంటూ ధ్వజమెత్తారు. సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో ప్రభుత్వ చర్యలపై నిప్పులు చెరిగారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్-1972, ఎపి అసైన్డ్ లాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రొహిబిషన్‌యాక్ట్-1977ల నేపథ్యాన్ని వివరించిన రేవంత్ ఈ ఆర్డినెన్స్ విషయంలో ప్రభుత్వానిది సదుద్దేశమే అయితే వాస్తవంగా ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాల్సి ఉంటుందని, ఆ సమావేశాలు ఏర్పాటు చేసి అందులో బడ్జెట్ సమావేశాలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశాలు ఏర్పాటు చేసి అందులో చర్చించకుండా అసెంబ్లీని ప్రోరోగ్ చేసి ఇంత హడావుడిగా ఆర్డినెన్స్‌ను తీసుకురావాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. తాను నేరుగా ముఖ్యమంత్రిమీదనే ఆరోపణలు చేస్తున్నానన్నారు.



సిఎం బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న, సిఎం సమీప బంధువు మై హోం రామేశ్వరరావు, ఆయన బంధువులు శంషాబాద్, మహేశ్వరం మండలాల్లోని ముచ్చింతల, నాగారం, నాగిరెడ్డి పల్లి తదితర పది గ్రామాలలో నాలుగువేల నుంచి ఐదు వేల ఎకరాల భూములను సేకరించడం జరిగిందని ఆరోపించారు. ఈ భూములలో 1500-2000 ఎకరాల వరకు అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. గ్రామాలలో ఉన్న అసైన్డ్ భూములను రైతుల నుంచి తీసుకుని వాటికి బదులుగా ఇతర గ్రామాల్లోని అసైన్డ్ భూములను కొని ఇస్తున్నారని, మరో విధానంలో అసైన్డ్ భూములను టిఎస్‌ఐఐసి స్వాధీనం చేయించి పరిశ్రమల పేరుతో ఆ భూములను తక్కువ ధరలకు టిఎస్‌ఐఐసి ద్వారానే దక్కించుకుంటున్నారని ఆరోపించారు. ఇది కాకుండా జిల్లాలో ఉన్న అసైన్డ్ భూములలో ఇతరుల ఆధీనంలో ఉన్న భూములను అవి ఎవరి ఆధీనంలో ఉంటే వారికి క్రమబద్ధీకరణ చేయాలంటూ ప్రభుత్వ కార్యదర్శి బిఆర్ మీనా గత డిసెంబర్, 18న కలెక్టర్‌కు మెమోను జారీ చేశారని, అయితే దీన్ని అడ్డం పెట్టుకుని భూబదలాయింపుపై విషయంలో సహాయ నిరాకరణ చేస్తానన్నందుకే ఆయను బదిలీ చేశారని ఆరోపించారు.

ప్రభుత్వం తీసుకుని రావాలని ప్రయత్నిస్తున్న చట్టం 2007లో శాసనసభలో ఆమోదం పొందిందని ఆరోపించారు. దీనిపై బొజ్జా తారకం కోర్టుకు వెళ్లడంతో దీని అమలు ఆగిందన్నారు. ఈ చట్టం ప్రకారం 2007, మే 29 నాటికి అసైన్డ్ భూములలో ఉన్న వారికి మాత్రమ వర్తిస్తుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చట్టం 1908 ప్రకారం అసైన్డ్ భూములను రిజిస్టర్ చేసిన చెల్లదని, అలాంటప్పుడు మహేశ్వరం, శంషాబాద్ మండలాల్లో వేల ఎకరాల భూములు మైహోం అధినేత, ఆయన బంధువుల పేరిట ఎలా రిజిస్టర్ చేస్తారని నిలదీశారు. రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేసి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రేవంత్ డిమాండ్ చేశారు. సమగ్ర వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచాలని డిమాండ్‌చేశారు. మహేశ్వరం, శంషాబాద్ మండలాల్లో మై హోం ఆధీనంలో ఉన్న పది గ్రామాల భూముల వివ రాలను బయటపెడతామని, విచారణ అధికారిని నియమిస్తే ఈ విషయాన్ని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఈ వ్యవహారంపై దీర్ఘకాలిక పోరాటం చేయనున్నట్లు ప్రకటించారు.

నయీమ్ ఎన్‌కౌంటర్ గురించి తెలియాలంటే ముచ్చింతల భూముల వ్యవహారం ఆ గ్రామ ప్రజలను అడగాలని, ముఖ్యమంత్రి టేబుల్ మీద భూ ఆక్రమాల వివరాలన్ని ఉన్నా యన్నారు. అసైన్డ్ భూముల ఆర్డినెన్స్ వెనుక కెసిఆర్ కుటుంబం వేల కోట్ల భూ దందదా ఉందని, ఆ స్కాంలో కెసిఆర్ బినామా రామేశ్వ రరావు ఉన్నారన్నారు. ఈ భూ దందాపై విచారణ జరిపించాలని, నన్ను రెచ్చగొడితే తిట్ల కోసమే కాకుండా నా ప్రశ్నలకు సమాధానం పేదల అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ సీలింగ్ చట్టాన్ని తెచ్చిందన్నారు. పేదలకు భూములను పంచిన ఘతన కాంగ్రెస్‌ది అన్నారు.

ఓటర్ల సవరణను పొడగించండి

అశాస్త్రీయంగా ఓటర్ల తొలగింపు: కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఓటర్ల సవరణ కోసం మరోమూడు వారాల పాటు పొడగించాలని, గతంలో ఇచ్చిన 14వ తేది చివరి గడువు ఓటర్ల సవరణను ఏ రకంగా కూడా సరిపోదని, ప్రత్యేక ఓటర్ల సవరణ కోసం క్యాంపులు ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ అందుబాటులో ఉండటం లేరని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు, సోమవారం గాంధీనగర్‌లో టిపిసిసి ఎన్నికల కమిటీ సమావేశం చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి అధ్యక్షతన జరగగా ఎఐసిసి ఇంచార్జ్ కుంతియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్‌రెడ్డి రాష్ట్రంలో ఓటర్ల సవరణకు సంబంధించి వివరాలను వారికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 నుంచి 10వ తేదీ వరకు తమ కమిటీ గ్రామీణ జిల్లాలలో పర్యటించామని, ఓటర్ల తొలగింపులో అనేక అక్రమాలు జరిగాయని, అశాస్త్రీ యంగా ఓటర్ల తొలగింపు జరిగిందన్నారు. ఈనెల 4వ తేదిన, 11వ తేదీన స్పెషల్ క్యాంపెయిన్ కోసం గ్రామాలలో సవరణ క్యాంపులు పెడుతున్నామని, ఎన్నికల సంఘం ప్రకటించిందని, అయితే చాలా ప్రాంతాలలో క్యాంపులలో సంబంధించి బూత్‌లెవల్ అధికారులు ఎవరూ రాలేదన్నారు. అలాంటప్పుడు ఓటర్లు ఎవరి వద్ద తమ ఫిర్యాదులు నమోదు చేస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ఉండే ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి కూడా అందుబాటులో లేరని ఇక ప్రజలు ఓటర్ల నమోదులోనూ, తొలగింపులలోనూ ఎవరికి ఫిర్యాదు చేస్తారని, వారికి ఫోన్‌లో చేసినా ఎవరూ స్పందించడం లేదన్నారు. ఈ సందర్భంగ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందిస్తూ ఈ నెల 14వ తేది వరకు ఉన్న ఓటర్ల సవరణ చివరి తేదిని మరో మూడు వారాల పాటు పొడగించాలని కోరుతూ ఎన్నికల కమిషనర్‌కు ఒక లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ఎన్నికల సంఘం సరైన విధంగా ప్రకటించలేదన్నారు. ఈ విషయాలపై సమగ్రంగా శాస్త్రీయంగా వివరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధులు నిరంజన్, కమలాకర్‌రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌రెడ్డి, రాజేశ్వర్, నరేందర్, రాజేశ్‌లు పాల్గొన్నారు.

శివారాధనతో పాపవిముక్తి

పర్వదినం

షణ్మత హిందూ పండుగలలో మహాశివరాత్రి పండుగ ఒకటి. ఇది శివభక్తులకు ముఖ్యమైన పండుగ. ఈ పండుగ ప్రతియేటా మాఘమాసంలో కృష్ణచతుర్దశి నాడు వస్తుంది. ఆ రోజున భక్తులు పగలంతా ఉపవాసముండి రాత్రి జాగరం చేస్తారు. ఆ రోజు భక్తులు శివకథలు వినడంతోను, కీర్తనలతోను, భజనలతోను, రుద్రాభిషేకంతోను జాగరణ చేస్తారు. పరమేశ్వరుడు ఐశ్వర్య ప్రదాత. మృత్యుంజయుడు, అపమృత్యునివారణకు శివాభిషేకంలో మనం ఈ శ్లోకం పఠిస్తాం.

శ్లో॥ త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనమ్
ఉర్వారుకమివ బందనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్.

శివునికి సంబంధించి తైత్తిరీయోపనిషత్తులో ఒక మంత్రం ఇలా ఉన్నది. మంత్రం: తత్పురుషాయ విద్మహే,
మహాదేవాయ ధీమహే,
తన్నోరుదః ప్రచోదయాత్.

మాఘబహుళ చతుర్దశి నాడు జ్వాలాస్తంభంలో తేజోలింగంగా మహాశివుడు ఆవిర్భవిస్తాడు. అందువలన ఈ రోజు మహాశివరాత్రిగా లోకంలో ప్రసిద్ధి పొందింది.

శ్లో॥ శివరాత్రి మహారాత్రం నిరాహారో జితేంద్రియః
అర్చయేద్వా యథాన్యాయం యథా బల బవంచకః,

యత్ఫలం లభతే సద్యః శివరాత్రౌమదర్శనాత్.

భావము: శివరాత్రి పర్వదినమున దివారాత్రములు ఉపవాసముండి, ఇంద్రియ నిగ్రహంతో విధి విధానంగా శివుని అర్చించేవారు ఒక సంవత్సర కాలం శివుని పూజిస్తే వచ్చే ఉత్తమ ఫలాన్ని శివరాత్రి నాడు ఒక్కరోజే పొందగలరు. శివరాత్రి రోజు శివుని స్మరించినవారు కూడా శివసాన్నిధ్యం పొందగలుగుతారు. శివుని గూర్చి, మహాశివరాత్రిని గూర్చి శ్రీనాథ మహాకవి శివరాత్రి మహాత్మ్యమునందు, భవిష్య పురాణమునందు, ఆలంపురీ మహాత్మ్యమునందు, లింగపురాణమునందు తైత్తిరీయోపనిషత్తునందు, శివపురాణమునందు వివరింపచబడ్డాయి. శంకరుడు శుభకరుడు, చిదానందాన్ని ఇచ్చేవాడు (శంకరోతి శంకరః) మహాదేవుని భక్తి ప్రపత్తులతో స్మరించే ప్రతి జీవికి ఇహపర సుఖములతోపాటు ముక్తిని శివుడు ప్రసాదిస్తాడు. కాళిదాసు తన రఘువంశంలో పార్వతీ పరమేశ్వరులు కలిసి ఉంటారని ఆది దంపతులను ఈ శ్లోకంలో స్తుతించాడు.

శ్లో॥వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిప్రత్తయే
జగతః పితారౌవందే పార్వతీ పరమేశ్వరౌ॥

శ్రీరాముడు త్రేతాయుగంలో, శ్రీకృష్ణుడు ద్వాపరయుగంలో శివుని పూజించి తమ కోరికలను నెరవేర్చుకున్నారు. ఓం నమశ్శివాయః అను పంచాక్షరీ మంత్రంలో శివునికి పంచభూతాత్మకమైన సర్వవ్యాపకత్వము కలదని తెలిస్తున్నది. అక్షరములలో ఓం పరమేశ్వరుడు న= నభము= ఆకాశము, మరుత్తు= అనగా గాలి, శి=శిక్ష అనగా అగ్ని, వ అనగా= నీరు, య= పృధ్వి అనగా నేల అను అర్థాలు కలవు. లింగ పురాణములో ఈ పర్వదినమును గూర్చి ఇలా శివుడు చెప్పినట్లున్నది. 'ఈ పర్వదినమున ఎవ్వడైనను తెలిసి కాని తెలియక కాని పరమేశ్వరుని ఆరాధించినచో వాడెంత పాపాత్ముడైనను సరే సర్వ పాపముల నుండి విముక్తుడై మోక్షమును పొందగలడు' అని కలదు. వ్యాసమహర్షి రచించిన 18 పురాణాలలో శివపురాణమొకటి.

శ్లో॥ పఠనాచ్ఛ శ్రవణా దస్య భక్తి మాన్నర సత్తీమః
సద్యశివప్రద ప్రాప్తిం లభ్యతే సర్వసాధనాత్

భావము: శివ పురాణాన్ని భక్తి శ్రద్ధలతో పఠించేవారు, ఆలకించేవారు, శివుని ఆరాధించేవారు మానవుల్లో ఉత్తములై ఈ లోకంలో అన్ని సుఖాలు పొంది మరణానంతరం శివపదాన్ని చేరుకుంటారు.

శ్లో॥ శ్రుతి స్మృతి పురాణా నామాలయం కరుణాలయం
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరం.

భావము: వేదాల్లో, స్మృతులలో, పురాణాలలో మూల స్వరూపుడుగా కీర్తింపబడి శుభాలను ఇచ్చే శంకర భగవానుని పాదారవిందములను మ్రొక్కుచున్నాను.

శైవ మతప్రాశస్త్యము: హిందువుల షణ్మతములలో శైవము, వైష్ణవము, శాక్తము, గానాపతము, సౌరము, కాపాలికము ఆంధ్రదేశం నందుకాని, హిందూదేశము నందుకాని శైవమతము ప్రముఖస్థానము కలిగి ఉన్నది. ఆంధ్రదేశానికి తెలుగు దేశం అను పేరు వచ్చుటకు కారణం ఈ దేశం త్రిలింగావృతమగుటయే. ఆ త్రిలింగములు తూ.గో.జిల్లాలోని దక్షారామములోని భీమేశ్వర లింగం, కరీంనగర్‌జిల్లాలోని మంథెన తాలూకాలోని కాళేశ్వర లింగం, కర్నూలు జిల్లాలోని శ్రీశైలంలోని మల్లికార్జున లింగాల మధ్యలోనున్నది త్రిలింగదేశం. అదియే తెలుగుదేశం. అంతేకాదు శివునకు అభీష్టమైన ఆరామములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదున్నాయి. అవి దక్షారామము, కుమారామము, క్షీరారామము, సోమారామము, అమరారామము అనునవి. యావద్భారతదేశంలోను 12 జ్యోతిర్లింగాలున్నాయి. ఇవి సుప్రసిద్ధమైన శివక్షేత్రాలు. అవి సోమనాథక్షేత్రం (సౌరాష్ట్ర) శ్రీశైలం- మల్లికార్జున క్షేత్రం, మహాకాళేశ్వర క్షేత్రం -ఉజ్జయిని (మధ్యప్రదేశ్) ఓంకారేశ్వర క్షేత్రం శివపురి (మధ్యప్రదేశ్) కాశీవిశ్వేశ్వర క్షేత్రం- వారణాసి (ఉత్తరప్రదేశ్) వైద్యనాథక్షేత్రం -దేవఘర్ (జార్ఖండ్) కేదార్‌నాథ్-కేదారేశ్వర క్షేత్రం (ఉత్తరాఖండ్) నాగేశ్వరక్షేత్రం -ద్వారక (గుజరాత్) ఘృష్ణేశ్వర క్షేత్రం ఔరంగాబాద్ (మహారాష్ట్ర) త్ర్యంబకేశ్వర క్షేత్రం- నాసిక్ (మహారాష్ట్ర) రామేశ్వర క్షేత్రం-రామేశ్వరం (తమిళనాడు) భీమశంకర క్షేత్రం- మంచార్ (మహారాష్ట్ర) అను జ్యోతిర్లింగాలున్నాయి.





శివరాత్రి పర్వదినం రోజున యావద్భావతం దేశంలోను ప్రతిగ్రామంలోనున్న శివాలయంలో భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు ప్రార్థనలు పూజలు చేస్తూ రాత్రులు జాగరం చేస్తూ శివారాధనలో తెల్లవారేవరకు ఉంటూ తరిస్తారు.

- డా॥ రాపాక ఏకాంబరాచార్యులు

శివరాత్రి దీక్ష

శివరాత్రి రోజు పాటించాల్సిన నియమాలు. దీనికి ఒకరోజు ముందే నియమానికి సంకల్పం చేపట్టాలి. ముందురోజు ఏకభుక్తమే. మద్యమాంసాలను దీక్షా ముందురోజు నుంచి దీక్ష పూర్తయ్యే వరకు ముట్టరాదు. బ్రహ్మచర్యం పాటించాలి. ఈరోజు సాయంత్రం దీపారాధన చేసాక రేపటి శివరాత్రి/మహాశివరాత్రి/మాసశివరాత్రి/ద్వాదశి వ్రతానికైనా నిర్విఘ్నంగా జరిగేటట్లు చూడమని శివుని ప్రార్థించాలి.

మాఘమాస నియమం పాటించేవారు మహాశివరాత్రి రోజైనా సూర్యోదయానికి ముందు చన్నీళ్లతో స్నానం చేయాలి. నదీస్నానం ప్రాముఖ్యత. ప్రాతఃకాలంలోనే శివుడ్ని అర్చించాలి. అర్చించి ఉపవాసం రోజున ధాన్యం, సముద్రపు ఉప్పు, కూరగాయలు, నూనె పనికిరాదు. కందమూలాలు మాత్రమే తినవచ్చు. ఇది కూడా వృద్ధులు, అనారోగ్యంగా ఉన్నవారికి మాత్రమే ఈ ప్రత్యామ్నాయం. ఇలా పాటించే సమయాల్లో, రోజుల్లో భక్తి సంబంధిత విషయాలు తప్ప వేరే విషయాలన్నీ మాట్లాడుకోవడం కూడా పనికిరాదు. ధాన్యాలు పనికిరావు. సైంధవ లవణం వాడవచ్చు. మరునాడు ఉదయం స్నానపూజాదికాలు అయిన తర్వాతనే భోజనం చేయాలి. సముద్రపు ఉప్పు జలచరాల విసర్జకాల వలన వస్తుంది కనుక వద్దు. కందమూలాలను ఉడికించి తినాలి. ఉపవాస వ్రతం చేసినపుడు సినిమాలు చూడటం, టి.వి.సీరియల్స్ చూడటం కూడా తప్పే. అందుకే మన పూర్వకాలంలో ఉపవాసమున్న రోజున పారాయణం చేసుకుంటూనే, వత్తులు చేసుకుంటూ కూర్చోవడమే చేసేవారు. భక్తితత్వం తప్ప వేరే వ్యాపకమేమీ కూడదు. ఇలా పాటిస్తేనే శివరాత్రి వ్రత ఫలితం వస్తుంది. **శివాయ నమః** ఉపదేశం పొంది తేనే **'ఓం నమశ్శివాయ'** అనుకోవాలి. లేనివారు 'శివాయనమః' అనుకుంటే చాలు. ❐




శివలింగ తత్త్వం

మాఘకృష్ణ చతుర్దశ్యామాది దేవో మహానిశి!
శివలింగ తయోద్భూతః కోటిసూర్య సమప్రభః

కోటిసూర్యుల సమమైన తేజస్సుతో మాఘకృష్ణ చతుర్దశి అర్ధరాత్రి సమయంలో లింగోద్భవం జరిగింది. ఆనాడే శివరాత్రి. బ్రహ్మవిష్ణువులు పరస్పరాధిక్యతను నిరూపించుకోవడం కోసం బ్రహ్మాస్త్ర నారాయణాస్త్రాలు సంధించే సమయంలో శివుడు వారి మధ్య అఖండాగ్నిస్తంబంగా లింగరూపంలో ఆవిర్భవించాడు. ఈ శివపురాణ కథ అందరికీ తెలిసిందే. నిరాకార, నిరమయ, నిరంజన, సృష్ట్యున్ముఖ శివతత్త్వమే లింగరూపం. శివుడు నిష్కలసకల రూపాలలో దర్శనమిస్తాడు. నిష్కలంగా శివుడు లింగరూపంలో ఉంటాడు. త్రిశూలధారి, చంద్రశేఖర, నాగభూషణ ఇత్యాది నామాలలో ధ్యానించేది, అర్చించేది సకలరూపం. ఈ రెండు రూపాలు ఆరాధనీయాలే. 'లింగం' అను మాటకు 'చిహ్నం' అని అర్థం. పరమాత్మకు ప్రతీక లింగస్వరూపం శివలింగార్చన వల్ల అజాన తమనస్సులు పరిహరింపబడతాయి. పరబ్రహ్మమే శివుడు ఇతణ్ణి మించిన దైవం వేరొకటి లేదు. ఇతనిని శరణువేడమని వేదమాత ఘోష కల్పారంభంలో జ్యోతిర్మండలానికి మూలకాంతి అయిన బ్రహ్మజ్యోతి శివలింగం. శివలింగతత్వం అద్భుతం, అగాధం, అమోఘం. శివలింగం పానపట్టం చేత అమృతమై ఉంటుంది. అది శివలింగపీఠం. పానపట్టం ప్రకృతీశక్తికి ప్రతీక. అర్ధనారీశ్వర తత్వానికి సంకేతం. శక్తి సంస్పర్ణ చేతనే శివుడు వ్యక్తమౌతాడు. ప్రకృతి పీఠస్పర్శ ఉన్నభాగం మాయావృతమైన ఈశ్వరతత్వం. పైనున్న భాగం మాయతీత సదాశివతత్త్వం. సృష్టి నిర్మాణానికి మూలపురుషుడుగా తెలియబడ్డాడు. ప్రకృతి శక్తిని, ఈశ్వరుని శక్తిని సమ్మేళనం చేస్తూ ఆరాధించడమే లింగార్చనలోని విశేషం. ప్రకృతికి ప్రతీక పార్వతి శివుడు అచలుడు. ఒకరు అపర్ణ-ఆకులు లేని తీగ మరొకరు స్థాణువు స్థాణువును చుట్టుకుని ఉంటుంది. వీరు కలసి ఉంటారు. ఈ కలసి ఉన్న రూపమే శక్తీయుత శివతత్త్వం. 'పీఠమంచామయం సర్వం శివలింగం 'చ చిన్మయమ్' అని వేదోక్తి. అంబామయమైనది పీఠం అదే యోని. చిన్మయమైనది శివలింగం.

'మమయోనిర్మహద్ బ్రహ్మ తస్మిన్ గర్భం దదామ్యహమ్' అని గీత పేర్కొంది. వ్యాపకశీలమైన ప్రకృతీ తత్త్వమే యోని. ఉత్పత్తికి ఉపాదాన కారణం పరమపురుషుడే శివలింగం. 'యోని' మూలకారణశక్తిగా 'యోని'ని స్పష్టపరిచాయి వేదాలు, ఉపనిషత్తులు. భగవద్గీతలో కూడా సమస్త ప్రాణులందు ఉత్పత్తి యగుచున్న మూర్తులన్నిటికీ మహద్యోగి-ప్రకృతి అందు బీజ ప్రదానం చేసే శివుడు (లింగం). ఇది జగజ్జననీ జనకభావంగా కీర్తింపబడింది.



అర్ధనారీశ్వరతత్త్వానికి ప్రతీక.

యోనిని 'భగము' అన్నారు. 'భగము కలవాడు' భగవాన్ అంటే 'భర్గుడు' దేని ద్వారా 'సృష్టి' జరుగుతుందో అది భగము. లేదా ప్రకృతి భర్గుడు లేదా భగవానుడు పురుషుడు. ఆ భగము నధిష్టించి సృష్టికి మూలకారణమవుతున్నాడు. 'భగము'నకు ఆరు శక్తులున్నాయి. అవి సర్వ, నిత్య, తృప్తి, అనాది, స్వతంత్ర, అలుప్త, సర్వజ్ఞత్వములు. ఈ ఆరుశక్తులను తనయందుంచుకున్నవాడు భర్గుడు. శ్రీచక్రం త్రికోణాకారంలో ఉంటుంది. కోణానికి గల మూడురేఖలు (భుజాలు) ఇచ్ఛా, జ్ఞాన, క్రియాశక్తులకు సంకేతం త్రిభుజాకారంలో మధ్యనున్న బిందువు శివస్వరూపానికి ప్రతీక. అక్కడ స్వయం ప్రకాశకుడై శివుడు విరాజిల్లుతున్నాడని విజ్ఞుల విశ్లేషణ. ఈ విషయాన్ని హయగ్రీవుడు లలితోపాఖ్యానంలో వివరించాడు. ఆ విశ్లేషణపరంగా అఖండమండలాకారమైన శివతత్త్వమని 'మేరుతంత్రం' వచిస్తున్నది. అర్ధనారీశ్వర, అగ్నీసోమాత్మక, నాదబింద్వాత్మక, వాగర్ధస్వరూపతత్త్వమే శివలింగతత్త్వమని వేదవేదాంతాది శాస్త్రాలలో ప్రవచించబడ్డ ఈశ్వరతత్త్వమని రుషులు అన్నారు. లింగవేది పార్వతి. లింగం పరమేశ్వరుడు. శివలింగారాధన పార్వతీపరమేశ్వరుల ఆరాధనయే! మాతాపితరుల ఆరాధన. అంతేకాదు బ్రహ్మ, విష్ణు, రుద్రాత్మకమైన పరంజ్యోతియే లింగ స్వరూపుడైన శివుడని శాస్త్రాలంటున్నాయి. అందువల్ల లింగార్జనకు మించిన సాధన లేదు. సర్వపాపాలను హరించి, ఇహపరభోగాలనిచ్చి, మోక్షాన్ని ప్రసాదించే అనంతశక్తి శివలింగానికి ఉంది. సర్వదాన, వ్రత, తీర్థయజ్ఞ నియమాలన్ని ఒక ఎత్తు. శివలింగార్చన ఒక్కటి ఒక ఎత్తు అని శాస్త్రవచనం. 'మహాశివరాత్రి' నాడు శివుని అర్చించి శివానుగ్రహం పొందుదాం.

- ఏ.సీతారామారావు

జాగారమే విశిష్టం

భారత ప్రజలు ఆ పరమశివుని "ముక్తేశ్వరుడని, పాపకటేశ్వరుడని" పాపాలను తొలగించేవాడని అంటారు. భోళాశంకరుడని అంటారు. దాని అర్థం, సత్వరమే సహజంగా ప్రసన్నుడై భక్తుల కోర్కెలను తీర్చి వరాలను ప్రసాదించేవాడు అన్న భావనను కలిగి ఉన్నారు శివభక్తులు. ఆ మహాశివునిపై జలాభిషేకం చేసి పూజలు చేస్తారు. ప్రశ్న ఏమిటంటే జీవితాంతం శివపూజ రోజూ చేస్తూ, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో శివరాత్రి రోజున జాగరణ, వ్రతాలు, తదితర పూజలు చేయడం వల్ల మానవుల పాపాలు ఎందుకు హరించుకుపోవడం లేదు? వారికి ముక్తి, శాంతి, ఎందుకు ప్రాప్తించడం లేదు? అమరులయ్యే వరాలు ఎందుకు లభించడం లేదు?

ఆ పరమశివుని ప్రసన్నం చేసుకునే సహజమైన పద్ధతి మరి ఏది? శివరాత్రి వాస్తవ స్వరూపం ఏమిటి? మనం శివరాత్రి ఎలా జరుపుకోవాలి. శివునికి-రాత్రికి ఉన్న సంబంధం ఏమిటి? ఇతర దేవతలను పూజించడం, భజించడం ఉదయం వేళలో మాత్రం ఎందుకు చేస్తారు. శివుని రాత్రి మాత్రమే ఎందుకు చేస్తారు?

శివరాత్రి ఫాల్గుణ మాసం పధ్నాల్గవ చీకటి రాత్రివేళలో, అమావాస్యకు ఒకరోజు ముందే ఎందుకు చేస్తారు?

మహారాత్రి అంటే అజ్ఞానానికి సూచిక.

రాత్రి చీకట్లో ఏదీ స్పష్టంగా కనిపించదు. రాత్రివేళలో సామాజిక, నైతికపరమైన అపరాధాలు ఎన్నో జరుగుతాయి. సాధారణంగా చెప్పాలంటే "రాత్రి" అజ్ఞానాంధకారం, పాపం, తమోగుణాలకు నిదర్శనం అంటారు. కృష్ణపక్షం 14వరాత్రి అజ్ఞానం, పాపసంకల్పం దురాచారాలకు ప్రతినిధిత్వంగా భావిస్తారు.

ఫాల్గుణమాసం 12వసంవత్సరం దీని అర్థం చివరిమాసం అని, ఫాల్గుణమాసం కృష్ణపక్షం 14వ రాత్రిని అందువల్లనే మహారాత్రి అంటారు. అది కల్పం చివరిలో జరగబోయే ఘోర అజ్ఞానం, అపవిత్రతకు సూచికగా చెప్పవచ్చు.

నిజమైన శివరాత్రి పద్ధతి

ఈరోజు భక్తిశ్రద్ధలతో చేసే ఉపవాసం, జాగరణలు, అభిషేకాలు మొదలైన వాటికి ఎంతో గొప్ప అర్థముంది.

ఉపవాసం

ఈ ఉపవాసం అనే శబ్దం పరమ ధర్మవంతమైనది. ఉప అనగా 'దగ్గరా' వాసము అనగా 'నివసించుట'. కామ, క్రోధాది విషయ వికారాలు పూర్తిగా విసర్జించి సదా ఈశ్వరుని స్మృతిలో భగవంతుని దగ్గరగా మనస్సు ద్వారా నివసించుట అని బోధించేది నిజమైన ఉపవాసం.

జాగరణ

పరమాత్మ ప్రసాదించిన జ్ఞాననేత్రముతో ఆత్మ మేల్కొని త్రికాలదర్శులైన మనమే, విశ్వాత్మలందరిని జ్ఞాన శంఖారావంతో మేలుకొల్పి ఈశ్వరీయ వారసత్వం అయిన వైకుంఠ సామ్రాజ్యము పొందడానికి పూనుకొండి అని ప్రబోధించేది నిజమైన జాగరణ లేక ఆత్మజాగృతి.

అభిషేకాలు

ఆధ్యాత్మికం

పరమాత్మ ప్రసాదించిన జ్ఞానామృత బిందువులతో ఆత్మప్రక్షాళనం చేసుకొని విశ్వాత్మలందరిని పవిత్రంగా తయారుచేయుటకు పూనుకొనడమే అభిషేకం. బీజరూపుడు, బిందురూపుడైన పరమాత్మను స్వస్వరూప స్థితిలోకి అనుసంధానం చేయడమే ఎడతెరపి లేకుండా శివలింగంపై కురిపించే అభిషేకంలో గల ఆధ్యాత్మిక రహస్యం. ఈ ఉపవాసములు, జాగరణలు, అభిషేకము ఒక్క శివరాత్రి రోజున ఆచరిస్తూ మిగతా రోజులు శవరాత్రులుగా గడపరాదు. పరమాత్మ అవతరించిన తర్వాత మనందరికి రాత్రి కాదు, నూతన సృష్టికి ఆవిర్భావానికి ముందు ఉన్న పురుషోత్తమ సంగమ యుగ సుప్రభాతములో ఉన్నాం. మనం ఇది దివ్యమైన నవ జీవనాధ్యాయానికి పూనుకొనే దివ్య అవకాశం కలిగించే సువర్ణ సమయం. ఈరోజు శివునికి పనికిరాని పూలు, వాస్తవానికి రాత్రి సమయం అజ్ఞానానికి, తమో గుణానికి, పాపాచరణకు చిహ్నం. అందువలననే ద్వాపర కలియుగాలను రాత్రి అందురు. భారతదేశం విషయ వికారములకు లోనై వేశ్యావాటికగా మారిన అతి నికృష్ట సమ యమున పతిత పావనుడైన పరమపిత పరమాత్మ ఈ పుడమిపై, దివ్యజన్మగైకొనును. అందువలన ఇతరులు ఎప్పుడు పుట్టినా జన్మదిన మంటూ, శివ పరమాత్మ అవతరించినది అజ్ఞానాంధకారములో కావున "శివరాత్రి" అందురు. చీకటి, రాత్రివేళలోని నల్లని రంగు అజ్ఞానానికి విషయాదులతో కూడిన రాత్రికి చిహ్నం. ఈవిధంగా అవతరించిన జ్ఞాన సూర్యుడగు శివ పరమాత్మ తన జ్ఞాన, యోగ కిరణాలను ప్రసరింప జేసి అచిరకాలంలోనే కలియుగ తమోగుణమును తొలగించి సత్యయుగీ సత్యగుణమును స్థాపించును. దీనితో కామాది విషయవాసనల అజ్ఞానం పటాపంచలగును. కల్పమంత టిలో పరమాత్ముని అలౌకిక జన్మచేత కొద్ది సమయంలోనే వేశ్యాలయం వంటి ప్రపంచం శివాలయమగును. నరుడు నారాయణునిగా నారి శ్రీమహా లక్ష్మిగా పరివర్తన చెందుదురు. కావున "శివరాత్రి" వజ్రతుల్యమైనది. ❐

బీట్‌రూట్ మాక్రోనీ సూప్

కావలసినవి

బీట్‌రూట్-1
మాక్రోనీ-అరకప్పు
ఉల్లిపాయ-ఒక చిన్నది
వెన్న-ఒక టేబుల్‌స్పూన్
మిరియాలపొడి-పావు టేబుల్‌స్పూన్
కార్న్‌ఫ్లోర్-ఒక టేబుల్‌స్పూన్
అజినోమోటో-చిటికెడు



తయారుచేసే విధానం

రెండు కప్పుల నీళ్లు మరిగించి మాక్రోనీ వేయాలి. అవి బాగా ఉడికిన తర్వాత జల్లెట్లో వేసి వడకట్టాలి.

బీట్‌రూట్ చెక్కు తీసి చిన్నముక్కలుగా కట్‌చేసి, ఉల్లిపాయముక్కలు, మూడుకప్పుల నీళ్లపోసి రెండు కప్పులు అయ్యేంత వరకు ఉడికించాలి. తర్వాత వడకట్టి ఉంచుకోవాలి.

ప్యాన్‌లో వెన్న వేడిచేసి ఈ వడకట్టిన రసం పోయాలి. ఇందులో ఉడికించిన మాక్రోనీ, అజినోమోటో, ఉప్పు, మిరియాల పొడి వేసి మరిగించాలి. కొన్నినీళ్లలో కార్న్‌ఫ్లోర్ కలిపి మరుగుతున్న సూప్‌లో పోసి ఉండలు కట్టకుండా కలుపుతూ ఉండాలి. కొద్దిగా చిక్కబడగానే కొత్తిమీర వేసి దింపి వేడిగా సర్వ్‌చేయాలి. ❐

సందీప్ కిషన్ హీరోగా అమైరా దస్తూర్, త్రిదా చౌదరి హీరోయిన్‌గా మంజుల ఘట్టమనేని దర్శకత్వంలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, ఇందిరా ప్రొడక్షన్స్ బేనర్లపై పి.కిరణ్, సంజయ్ స్వరూప్ నిర్మించిన చిత్రం 'మనసుకు నచ్చింది'.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదలవుతోంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకురాలు మంజుల ఘట్టమనేనితో ఇంటర్వ్యూ విశేషాలు..

మహేష్‌తో సినిమా నా డ్రీమ్..

నా మనసుకు నచ్చిన కథతోచేసిన సినిమా 'మనసుకు నచ్చింది'.. ఏదో ఒక సినిమా చేయాలనే స్టేజ్‌లో నేను లేను.. నేను పనిచేయాల్సిన అవసరం కూడ లేదు.. కానీ ఈరోజు నేను సినిమా చేస్తున్నానంటే.. నా హృదయంలోని విషయాలను వ్యక్తపరచాలనే ఉద్దేశ్యంతోనే..ఎక్కడో ఏదో ఒక సినిమా ..ఐడియా చూసి చేసిన సినిమా కాదు.. నా హృదయంలో నుంచి వచ్చిన ఆలోచనతో చేసిన సినిమా ఇది..



ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు చేంజ్ కూడా.: సినిమా అనేది ఆర్ట్.. ఎంటర్‌టైన్‌మెంట్ అవసరమే. .మన జీవితంలో అవసరమే.. దీంతోపాటు ఏదో ఒక చిన్న ఛేంజ్ కూడ. ఉండాలి.. అలా ఛేంజ్‌తో ఉండే సినిమా ఇది.. రేపు సినిమాచూసిన తర్వాత సూర్యోదయాన్ని , సూర్యాస్తమయ్యాని ్న చూడాలనుకుంటారు.. మన జీవితంలో చిన్నచిన్న ఆనందాలను వదిలేసుకుంటున్నాం.. వేగవంతమైన జీవితంలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాం.. నేను కూడ ఒకపుడు అలాగే ఉండేదాన్ని.. కానీ ఎప్పుడైతే జీవితంలో చిన్నచిన్న ఆనందాలను ఆస్వాదించటం మొదలు పెట్టానో.. (పక్షుల కిలకిల రావాలు.. పువ్వుల సువాసన ఆస్వాదించటం..) నాకు చాలా ప్రశాంతంగా అన్పించింది.. నేను దాన్ని అందరికీ షేర్ చేయాలనిపించింది.. మనం అందరం ఒకటే కదా.. అన్పించింది.. నేను ఫీల్ అయిన అనుభవాలను సినిమా రూపంలో చెబితే బావుంటుందన్పించింది.. సినిమాకు కథ చాలా ముఖ్యం.. మన చుట్టూ ఉన్న సమాజంలో ప్రోగ్రెస్ అనేది మంచి కథలను చెప్పటం ద్వారా ముందుకు సాగుతుంది.. మంచి సినిమాలు ఇపుడు మనకు ఎంతో అవసరం.. ఏదో కమర్షియల్ సినిమాలు చేయాలనుకుంటే చేసేయవచ్చు.. నా అనుభూతులను సినిమా రూపంలో చెప్పాలనుకున్నాను.. నిజంగా ప్రేక్షకులను మదిలో పెట్టుకుని మనం అందరం గర్వంగా ఫీలయ్యేలా ఈసినిమా చేశాను.

చాలా లేయర్స్‌తో..

మనసుకు నచ్చింది.. ఓ సముద్రం లాంటి సినిమా.. సినిమాలో చాలా లేయర్స్ ఉంటాయి.. కంప్లీట్ ఫన్ లవ్‌స్టోరీ.. కథ వెనుక మరో కథ ఉంటుంది.. మన మనసుకు , మనం కనెక్ట్ కావటానికి నేను ప్రకృతి (సూర్యోదయం, సూర్యాస్తమయం, గాలి).. అనే అంశాన్ని ఈసినిమాలో ఉపయోగించాను.. ఈసినిమాలో అసలు హీరో ప్రకృతే.. ప్రకృతి రూపంలో మహేష్‌బాబు వాయిస్ ఓవర్ ఇచ్చాడు..

అందుకే సమయం పట్టింది...

నేనే మొత్తం స్క్రిప్టును రాసుకున్నాను. అలా స్క్రిప్టు అంతటినీ తయరాఉ చేసుకోవటానికి ఏడాది మయం పట్టింది.. నేను ఇంగ్లీషులో రాసిన దాన్ని సాయిమాధవ్ బుర్రా గారు అందమైన తెలుగులోరాశారు.. ఈ ప్రాజెస్ పూర్తి కావటానికి ఏడాదిన్నర సమయం పట్టింది.. క్యారెక్టర్‌కి ఓ ఫ్లో ఉంటుంది.. నేను త్వరగా ఏదో చేసేయాలని ఆ ఫ్లోను దెబ్బతీయలేదు.. మంచి సినిమా చేయాలనే ఈసినిమా చేశాను.. ఎందుకంటే మంచి సినిమాలు మన జీవితంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి.. మంచి కథాబలం ఉన్న సినిమాలు చేయటం నా బాధ్యత..

డైరెక్షన్ కష్టమన్పించలేదు.. దర్శకత్వం చేయటం కష్టమనిపించలేదు. పూర్తిసెట్‌ను నా చేతిలోకి తీసుకున్నాను.. డైరెక్షన్ చేస్తానని చెప్పగా, నా భర్త ఎంకరేజ్ చేశారు. అలాగే నాన్నగారు ఎంతో హ్యాపీగా , థ్రిల్‌గా ఫీలయ్యారు. మహేష్.. నీకు పిచ్చెక్కిందా? దర్శకత్వం చేయటం ఎంతో కష్టం అన్నారు. ట్రైలర్ చూసి తను షాకయ్యాడు.. చాలా బావుందని అప్రీషియేట్ చేశాడు.. నాన్నగారు, మహేష్ ఇద్దరూ తొలి రోజు. తొలి ఆటను చూస్తామని చెప్పారు. దర్శకత్వంలోనాకు ఎవరూ ఇన్‌స్పిరేషన్ లేదు. ఒక్కొక ్క దర్శకుడిలో ఒక్కొక్క శైలి నచ్చుతుంది..

తనే పిలిచి అవకాశం ఇస్తాడు..: నేను మహేష్‌కి ఎలాంటి కథ రాయాలి అని ఆలోచించకూడదు.. ఎందుకంటే తన యాక్టింగ్ గురించి అందరికీ తెలిసిందే. అయితే తన ఇమేజ్‌కు తగ్గ కథ అయితే తనే పిలిచి సినిమా చేయమంటాడు. అదీగాక తను సెట్‌లో నా మాట వినడు.. ఇద్దరం కొట్టుకుంటాం.. మహేష్‌తో సినిమా చేయటం నా డ్రీమ్..

పవన్ సినిమా గురించి: పవన్‌కు మాత్రమే సూట్ కథ ఉంది.. తను ప్రజాసేవ చేయాలనే తపనతో సినిమాల నుండి రాజకీయాలకు వెళ్లుతున్నాడు.. దానికి సంబంధించిన కథ నా దగ్గరుంది..

కీలకపాత్రలో ..: సినిమాలో హీరో, హీరోయిన్ తర్వాత కీలకపాత్రలో మా అమ్మాయి నటించింది..

తదుపరి చిత్రం..: ఒక స్టోరీ రెడీ చేసుకుని దానికి ఎవరు సరిపోతారో వారితోసినిమా చేస్తాను.

'తొలిప్రేమ' నచ్చింది



గతవారం విడుదలైన 'తొలిప్రేమ' చిత్రం ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలతో పాటు పలువురు సినీ పెద్దల మన్ననలు కూడ పొందు తోంది.. ఇప్పటికే రాఘ వేంద్రరావు, ఆర్.నారాయణ మూర్తి వంటి వారు సినిమాను కొనియాడగా, తాజాగా వాళ్ల జాబితాలోకి దర్శక ధీరుడు, ఎస్ఎస్ రాజమౌళి కూడ చేరారు..సోమవారం సాయంత్రం ఆయన తన ట్విట్టర్‌లో సినిమాపై తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సాధారణంగా ప్రేమ కథల్ని పెద్దగా చూడనన్న రాజమౌళి 'తొలిప్రేమ చిత్రాన్ని మాత్రం ఎంజాయ్ చేశానని అన్నారు.. దర్శకుడు వెంకీ తన తొలిచిత్రాన్ని బాగానే హ్యాండిల్ చేశారని, వరుణ్‌తేజ్ రోజురోజుకీ బలమైన నటుడిగా ఎదుగుతున్నాడని, రాశిఖన్నా అందంగా కన్పిస్తూనే బాగా నటించిందని, ప్రసాద్, బాపినీడు నిర్మాణ విలువలు గొప్పగా ఉన్నాయని ప్రశంసించారు.

గ్లామర్ పిక్

- ప్రజ్ఞాజైస్వాల్




ప్రశంసల వర్షం



కొన్నేళ్లుగా కెరీర్‌లో సరైన హిట్ లేక హీరోయిన్ రాశీకన్నా ఇబ్బందిపడిన సంగతి తెలిసిందే.. దీంతో టాప్ లీగ్‌లో ఉన్నా కూడ కెరీర్ పరంగా ఆమె కొద్దిగా వెనుబడిదని, కానీ ఆ పరాజయాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ రాశిఖన్నా ఈనెల 10న వడుదలైన 'తొలిప్రేమ' చిత్రంతో ఘన విజయాన్ని అందుకుంది.. అంతేకాక సినిమాలో ఆమె నటనకు కూడ ప్రేక్షకులు ముగ్ధులైపోయారని అంటున్నారు. ఊహలు గుసగుస లాడే తర్వాత ఆస్థాయి పాత్ర ఫెర్ఫామెన్స్ ఈసినిమాలోనే కనబడ్డాయి.. ఆడియెన్స్‌కు ఈ సక్సెస్‌తో ప్రస్తుతం టాలీవుడ్ మొత్తం ఆమె నటన గురించే చర్చించుకుంటున్నారు. ప్రేక్షకులతోపాటు విమర్శకులు సినీపెద్దలు సైతం ఆమె నటనకు ఫుల్‌మార్కులు వేశారు.. ఈ విజయం ఆమె ఫాలోయింగ్‌ను పెంచటమేకాక నటనకు ఆస్కారమున్న పాత్రలను ఆమెకు చేరువవు తాయని అంటున్నారు.

జువ్వ గీతాలు విడుదల



సోమి ఫిలిమ్స్ పతాకంపై రంజిత్ , పాలక్ లల్వాని జంటగా భరత్ సోమి నిర్మించిన చిత్రం జువ్వ.. ఈచిత్రం ఆడియో విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనగా నిర్వహించారు.. నేతలు బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి బొత్స ఝూన్సీ అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలోప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సంగీత దర్శఖుడు ఎంఎం కీరవాణి, అడివి శేష్, హాస్యనటుడు ఆలీ, సప్తగిరి, భద్రం, చిత్ర దర్శకుడు త్రికోటి, మాటల రచయిత రత్నం, మలయాల నటుడు అర్జునా తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఆడియో సిడిలను ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. మా కుటుంబానికి ఆప్తమిత్రుడు బొత్స సత్యనారాయణ వారి సతీమణి బొత్స ఝూన్సీగారు , వారి అల్లుడు ఈసినిమా నిర్మాత భరత్ సోమిలకు శుభాకాంక్షలు తెలిపారు. తమ్ముడిపై ఉన్న అభిమానంతో హీరోగా పరిచయం చేస్తున్న భరత్‌కు అభినందనలు అన్నారు.. ఈ సినిమా ద్వారా రంజిత్‌కు మంచి నటుడుగా గుర్తింపు రావాలని కోరుకుంటున్నానని అన్నారు.అలాగే కీరవాణి గారు ఈసినిమాకు సంగీతం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. సినిమా ఖచ్చితంగా బాగుంటుంది అనుకుంటేనే సంగీతం అందిస్తారని అన్నారు. కాబట్టే ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

అనాధల వ్యవస్థ రూపుమాపే 'సత్య గ్యాంగ్



సమాజంలో అనాధలనేవారు లేకుండా చేయాలనే సందేశానికి వినోదాన్ని జోడించి రూపొందించిన చిత్రం 'సత్య గ్యాంగ్'.. ఈచిత్రం టీజర్‌ను అనాధ బాలల సమక్షంలో వారే అతిథులుగా విడుదల చేశారు.. అంతేకాదు వారికి రూ.10వేల ఆర్థికసాయం అందించారు చిత్ర నిర్మాత మహేష్ ఖన్నా. సాత్విక్ ఈశ్వర్‌ని హీరోగా పరిచయం చేస్తూ సిద్ధయోగి క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 1గా కర్నూలుకు చెందిన ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త మహేష్ ఖన్నా నిర్మిస్తున్నచిత్రం 'సత్య గ్యాంగ్'.. షూటింగ్‌తోపాటు, పోస్ట్‌ప్రొడక్షన్ పనులన్నీపూర్తిచేసుకున్న ఈచిత్రం టీజర్‌ను ఫిలింఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.. నిర్మాత మహేష్ ఖన్నా, దర్శకుడు ప్రభాస్, హీరో సాత్విక్ ఈశ్వర్, హీరోయిన్ అక్షిత, నియూష్, హర్షిత, ఛాయాగ్రహకుడు అడుసుమిల్లి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు ఓ ముఖ్యపాత్ర పోషిస్తూ.. దర్శకత్వ పర్యవేక్షణ చేస్తున్న మహేష్ ఖన్నా మాట్లాడుతూ, సమాజంలో అనాధలనేవారు ఉండకూడదనే సందేశాన్ని వినోదాన్ని మేళవించి తీస్తున్న చిత్రం సత్య గ్యాంగ్ అన్నారు. అందుకే అనాధ బాలల చేతులమీదుగా టీజర్‌ను లాంఛ్ చేసినట్టు తెలిపారు..



న్యూ ఫొటో లుక్
-అక్షిత

వైజాగ్‌లో ఛలో గ్రాండ్ సక్సెస్ వేడుక


ఐరా క్రియేషన్స్ బ్యానర్‌లో శంకర్ ప్రసాద్ , ఉషా నిర్మాతలుగా నాగశౌర్య, రష్మిక జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'ఛలో'.. ఈసినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌తో దూసుకెళ్తోంది.. ఈసందర్భంగా వైజాగ్‌లో సక్సెస్ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఎపి మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ సిటీగా ఉన్న వైజాగ్‌లో స్మార్ట్ హీరో నాగశౌర్యతో సక్సెస్‌మీట్ జరగటం చాలా మంచి విషయం అన్నారు. శౌర్య 13వ సినిమాకు ఆల్‌రౌండర్‌గా గురిత ంపు తెచ్చుకుంటున్నాడని అన్నారు.. వైజాగ్‌లో ఇలాంటి వేడుకలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.. నాగశౌర్య



భవిష్యతుల్లో మంచి మంచి సినిమాలతో ఎంటర్‌టైన్ చేయాలని అన్నారు.. దర్శకుడు వెంకీ మాట్లాడుతూ, మా సినిమాను ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ చేసినందుకు చాలా ధన్యవాదాలు అన్నారు. ఐరా క్రియేషన్స్ ఏం కావాలంటే అది ఇచ్చి ప్రోత్సహించిందన్నారు.. హీరో నాగశౌర్య మాట్లాడుతూ, ఛలోసక్సెస్ వేడుకలు వైజాగ్‌లో పెట్టటానికి కారణం తన తొలి చిత్రం ఇక్కడేచేశానన్నారు.. కార్యక్రమంలో సీనియర్ హీరో నరేష్, గీత రచయిత భాస్కరభట్ల, హీరోయిన్ రష్మిక, తదితరులు మాట్లాడారు.

'శంభో శంకర'

ఆర్ ఆర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌కె పిక్చర్స్ సమర ్పణలో శ్రీధర్ ఎస్. దర్శకుడిగా శంకర్‌ని హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న ఓచిత్రానికి మహా శివరాత్రి సందర్భంగా శంభో శంకర అనేపేరును టైటిల్‌గా ఖరారుచేశారు. ఈసందర్భంగా చిత్ర దర్శఖుడు శ్రీధర్ మాట్లాడుతూ. తన కథను నన్ను నమ్మి తొలి అవకాశమిచ్చిన నా ప్రియమిత్రుడు శంకర్‌కు ముందుగా తన కృతజ్ఞతలని తెలిపారు.. మా ఇద్దర్నీ నమ్మి నిర్మాతలుగా ముందుకు వచ్చిన వై. రమణారెడ్డి, సురేష్ కొండేటికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సినిమాకు ప్రాణం పెట్టి సంగీతాన్ని అందిస్తున్న సాయికార్తీక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హీరోశంకర్ మాట్లాడుతూ, నేను హీరోగా పరిచయం కావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎన్నో కథలు విన్న తర్వాత నేను హీరోగా ఈ కథ అయితే బాగుంటుందనే ఉద్ధేశ్యంతో చేస్తున్న చిత్రమిదని అన్నారు. నిర్మాత రమణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు డెబ్బై శాతం షూటింగ్‌తోపాటు , ఒక భారీ సెట్, అద్భుతంగా హీరో ఇంట్రడక్షన్ పాటను చిత్రీకరించామన్నారు.. మరో నిర్మాత కొండేటి సురేష్ సహకారంతో అనుకున్నది అనుకున్నట్టుగా షూటింగ్ పూర్తిచేయగలుగామన్నారు. మరో నిర్మాత ఎస్‌కె పిక్చర్స్ అధినేత సురేష్ కొండేటి మాట్లాడుతూ, మంచి కథతో నిర్మిస్తున్న అద్భుతమైన చిత్రమన్నారు.. హీరో శంకర్, మేకింగ్ పరంగా హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కిస్తున్నామన్నారు.. నెలాఖరుకల్లా షూటింగ్ , మార్చి నెలలో పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి వేసవి కానుకగా విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు.



పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధికి కేపిటల్‌గూడ్స్ కీలకం!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచి డిసెంబరునెలలో 7.1శాతంగా నమోదయింది. అంతకుముందు నవంబరు నెలతో పోలిస్తే కొంతమేర తగ్గింది. ఇక గత ఏడాది డిసెంబరు నెలలో అయితే 2.4శాతం మాత్రమే నమోదయింది. గత ఏడాది సూచీలతో పోలిస్తే స్వల్పంగా వృద్ధిని నమోదు చేసిందనే చెప్పాలి. అయితే గత ఏడాది నవంబరునెలలో మాత్రం 8.4శాతంనుంచి తగ్గింది. ఇక రిటైల్‌ద్రవ్యోల్బణం పరంగా 5.21 శాతం నుంచి 5.07శాతానికి దిగివచ్చింది. ఇక డిసెంబరు నెలలో పారిశ్రామిక వృద్ధి ఉత్పత్తి రంగం కారణంగానే పెరిగింది. సూచీలో 77.63 శాతం వాటాతో ఉంది. ఈనెలలో 8.4 శాతం పెరిగింది. గత ఏడాది డిసెంబరులో 0.6శాతం వృద్ధితో పోలిస్తే ఎక్కువే. కేపిటల్ గూడ్స్ విభాగం డిసెంబరులో 16.4శాతం వృద్ధిని సాధించింది. అంతకుముందు ఏడాది భారీ క్షీణత 6.2శాతం నుంచి కోలుకుని వృద్ధి దిశగా నమోదయింది. పెట్టుబడులకు ఎక్కువగా కేపిటల్‌గూడ్స్‌నే ప్రామాణికంగా ఎంచుకుంటారు. ఇక వినియోగరంగ ఉత్పత్తులు ప్రధానంగా ఎఫ్‌ఎంసిజి ఉత్పత్తులు 16.5శాతంగా పెరిగాయి. అంతకుముందు ఏడాది ఇదేనెలలో 0.2శాతం తగ్గాయి. వినియోగరంగపరంగా జరిగిన వర్గీకరణను తీసుకుంటే డిసెంబరు నెలలో వృద్ధిరేట్లు 3.7శాతంగా న్నాయి. ప్రాథమిక ఉత్పత్తులపరంగాచూస్తే 6.2శాతంగా ఉన్నాయి. ఇంటర్మీడియేట్ ఉత్పత్తులపరంగా చూస్తే 6.7శాంగా ఉన్నాయి. మౌలికవనరులు, నిర్మాణరంగ వస్తుసామగ్రిలో వృదిధకనిపించింది. ఇక వినియోగరంగ ఉత్పత్తులపరంగా చూస్తే 2017 డిసెంబరులో 0.9శాతం వృద్ధిని సాధించింది. మొత్తం 23 పారిశ్రామిక గ్రూపుల నుంచి ఎంపికచేసిన వాటిలో 16 పరిశ్రమల్లో ఉత్పత్తిరంగపరంగా సానుకూల వృద్ధినమోదయింది. అంతకుముందు ఏడాది డిసెంబరుతో పోలిస్తే మంచి వద్ధితో ఉన్నసంగతి తెలిసిందే. రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరి గణాంకాలు, డిసెంబరు నెల పారిశ్రామిక ఉత్పత్తి గణాంకాలు ఇన్వెస్టర్లకు స్టాక్ మార్కెట్లకు కీలకంగా ఉంటాయి. ఈ రెండు కీలకసూచీలే 2017-18 స్థూలదేశీయోత్పత్తి మదింపులో కీలకం అవుతాయి. జనవరి మార్చి త్రైమాసికంలో రిటైల్‌ద్రవ్యోల్బణం ఐదుశాతంగా ఉంటుందని అంచనా. ఇక వేసవిలో అయితే రిటైల్‌ద్రవ్యోల్బణం ఆరుశాతంగా ఉంటుందని అంచనా. ఆసమయంలోనే కేంద్ర బ్యాంకు కొంత వడ్డీరేట్లపై పునరాలోచన చేస్తుందని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక 2019 రోండో అర్థభాగంలో ఇప్పటివరకూ అంతగా సానుకూలత కనిపించడంలేదు. అయితే వడ్డీరేట్లపరంగా కొంత కనిపించే అవకాశం ఉందని నిపుణుల అంచనా. జనవరి నెల ద్రవ్యోల్బణ గణాంకాలు స్వల్పంగా తగ్గాయి. ఇక ఆర్‌బిఐ సవరించిన అంచనాలను చూస్తే వచ్చే ఆరునెలల్లో కొంతస్థిరంగా ఉంటుందని అంచనా. ప్రస్తుతం తాము అనుసరించిన తటస్థ వైఖరిలో మార్పు ఉండకపోవచ్చని ఆర్‌బిఐ ప్రకటించింది. అనిశ్చితి వెంటాడుతోంది. భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచీని చూస్తే కొంత వృద్ధి ఉంటుందని అంచనా. వచ్చే ఆరునెలల్లో ద్రవ్యోల్బణం మరింత పెరుగుతుందని ఆర్‌బిఐ అంచనా వేస్తున్నందున ఆర్‌బిఐ తన వైఖరిలో మార్పు ఉండకపోవచ్చని నిపుణు పేర్కొంటున్నారు. వచ్చే ఐదారునెలలకు వడ్డీరేట్ల పెంపు ఉండకపోవచ్చని వెల్త్‌మేనేజ్‌మెంట్ నిపుణులు చెపుతున్నారు. ఇక రుతుపవనాలు, చమురుధరలు వంటివి ద్రవ్యోల్బణమదింపునకు కీలకం అవుతాయి. ఆహారద్రవ్యోల్బణం కూడా రుతుపవనాలు సానుకూలంగా ఉంటే కొంతమేర దిగివచ్చే అవకాశం ఉంటుందని ల్యాడర్‌అప్ వెల్త్‌మేనేజ్‌మెంట్ ఎండి రాఘవేంద్రనాథ్ వెల్లడించారు.





ఆర్‌ఇన్‌ఫ్రా అదానిడీల్‌కు సిసిఐ ఆమోదం

ముంబయి,ఫిబ్రవరి 12: రిలయన్స్ ఇన్‌ఫ్రా ముంబై విద్యుత్ వ్యాపారాన్ని ఆదాని ట్రాన్స్‌మిషన్‌కు విక్రయించే డీల్‌ను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదించినట్లు రిల్‌ఇన్‌ఫ్రా వెల్లడించింది. మొత్తం ఆదాని ట్రాన్స్‌మిషన్‌కు రూ.18,800 కోట్లకు విద్యుత్ బిజినెస్‌ను విక్రయించింది. ఆర్‌ఇన్‌ఫ్రా, అదాని ట్రాన్స్‌మిషన్‌లు ఇందుకు సంబంధించి ఒక సంపూర్ణ ఒప్పందాన్ని చేసుకున్నాయి. నూరుశాతం వాటాల విక్రయానికి ఆర్‌ఇన్‌ఫ్రా ముందుకువచ్చింది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, గ్రిడ్ సరఫరా వంటి బిజినెస్‌ను ముంబైలో ఉన్నంతవరకూ ఆదానిట్రాన్స్‌మిషన్‌కు విక్రయించింది. ఈ ఒప్పందం ప్రకారం విక్రయం ప్రక్రియ మార్చి చివరినాటికి పూర్తవుతుందని అంచనా. ఆర్‌ఇన్‌ఫ్రా ఈ అమ్మకం ద్వారా వచ్చిన సొమ్మును తన రుణ భారం తగ్గించుకునేందుకు వినియోగిస్తుంది. భవిష్యత్ వృద్ధి కోసం ఈ ఈ నగదీకరణ ప్రణాళికను చేపట్టినట్లు చెపుతోంది.



రిలయన్స్ ఇన్‌ఫ్రా ముంబై విద్యుత్ బిజినెస్‌ను రిలయన్స్ ఎనర్జీపేరిట నిర్వహిస్తూ వచ్చింది. మొత్తంమూడు మిలియన్ల మంది నివాసితులకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు విద్యుత్ పంపిణీచేస్తున్నది. 400 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో ఈ పంపిణీ జరుగుతోంది. 1800 మెగావాట్ల పీక్ డిమాండ్‌తో రూ.7500 కోట్లరూపాయలు స్థిరమైన నగదు వసూళ్లతో ఆర్‌ఇన్‌ఫ్రా కొనసాగింది. ఆర్‌ఇన్‌ఫ్రా ఇపుడు రక్షణరంగ వ్యాపారంలో ఇపిసి పద్ధతిలో ప్రాజెక్టులను పరిశీలిస్తోందని తెలుస్తోంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
భెల్	97.60	3.17
అరబిందోఫార్మా	607.85	3.00
ఎస్‌బ్యాంకు	334.95	2.89
బ్రిటానియా	4766.55	2.84
ఐఒబి	21.85	4.30
టాటాస్టీల్	712.50	4.22
జెట్‌ఎయిర్‌వేస్	821.25	3.73
నెస్లేఇండియా	7136.50	2.55
హత్‌వే	39.25	5.80
ప్రెస్టీజ్	311.55	3.32
జెకెటైర్స్	190.35	7.60

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ఐటిసి	269.85	-0.53
ఎసిసి	1651.10	-0.50
హెచ్‌సిఎల్	938.25	-2.53
కోరమండల్	530.35	-0.44
ఎంఅండ్‌ఎం	746.70	-0.43
గ్లాస్కో	2447.55	-0.15
బాటాఇండియా	714.70	-0.15
టిసిఎస్	2967.90	-0.15
కోల్‌ఇండియా	300.20	-0.08
ఇన్ఫోసిస్	1103.80	-0.72
ఇక్రా	3913.80	-0.06

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	68
డ్రెస్డ్	(Dressed)	90
విత్ స్కిన్	(with skin)	131
స్కిన్‌లెస్	(Skinless)	149

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (13 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	12 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30640	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	28760	28910
వెండి .999 (కేజి)	40656	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30650	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	28770	28870
వెండి .999 (కేజి)	40641	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30670	30770
22 క్యారెట్లు	28790	28890
వెండి బార్ (కేజి)	40733	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30700	30810
22 క్యారెట్లు (10గ్రా)	28820	28930
వెండి (కేజి)	40661	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30670	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	28790	28890
వెండి .999 (కేజి)	40656	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30670	30770
22 క్యారెట్లు	28790	28890
వెండి బార్ (కేజి)	40656	41547

ఆర్‌బిఐకి చేరని రూ.23వేల కోట్ల కరెన్సీ

పంపించామంటున్న ప్రింటింగ్ ప్రెస్‌లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఓ సమాచార హక్కు కార్యకర్త దాఖలుచేసిన పిటిషన్‌లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పెద్ద మొత్తంలో దేశీయ కరెన్సీ నోట్లు మాయమైపోయాయని తెలిసింది. పెద్దనోట్ల రద్దుకు ముందు రూ.23వేల కోట్లు ప్రింట్ అయ్యాయని, కానీ అవేమీ రిజర్వ్‌బ్యాంకు ఆఫ్‌ఇండియా (ఆర్‌బిఐ)కి చేరుకోలేదని వెల్లడైంది. దీనిపై ఆర్‌టిఐ కార్యకర్త మనోరంజన్ రామ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఫిబ్రవరి 12న బొంబై హైకోర్టు ముందుకు విచారణకు రానుంది. ఆర్‌బిఐ, ఇతర ప్రింటింగ్ ఇన్‌స్టిట్యూషన్లు కరెన్సీ నోట్లపై ఇచ్చిన డేటా ఆధారంగా ఈ విషయంపై మనోరంజన్ రాయ్ 2015లోనే ఓ పిల్ దాఖలు చేశారు. ప్రింటింగ్ ప్రెస్‌లు ముద్రించిన దేశీయ కరెన్సీ నోట్ల గణాంకాలను ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ వివరాల్లో ప్రింటింగ్ ప్రెస్‌లు రూ.500డినామినేషన్ గత 19,45,40,000పీస్‌ల నోట్లను ఆర్‌బిఐకి పంపించినట్లు తెలిసింది. కానీ ఆర్‌బిఐ మాత్రం తాను కేవలం 18,98,46,84,000 పీసుల నోట్లనే పొందినట్లు పేర్కొంది. అంటే రూ.23,465కోట్ల విలువైన 46,93,16,000 పీసులు మాయమైపోయాయి. ఆర్‌టిఐకి సమర్పించిన డేటాలో రూ.1000డినామినేషన్ కలిగి 4,44,13,00,000పీసుల నోట్లను ఆర్‌బిఐకి పంపినట్లు ప్రింటింగ్ ప్రెస్‌లు తెలిపాయి. కానీ ఆర్‌బిఐ సమర్పించినడేటాలో 4,45,30,00,000 పీసులను తాను అందుకున్నట్లు పేర్కొంది. అంటే రూ.1,170కోట్లు అత్యధికంగా ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి ఆర్‌బిఐ పొందింది. ఈ లెక్కలు సరియైనవిగాలేవు. మరో ఆర్‌టిఐడేటాలో 2000- 2011 వరకు భారతీయ రిజర్వ్‌బ్యాంకు నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.500



డినామినేషన్ కలిగిన 13,35,60,00,000 పీసులను, రూ.1000 డినామినేషన్ కలిగిన 3,35,48,60,000 పీసులను ఆరబిఐకి పంపినట్లు పేర్కొంది. కానీ ఈ నోట్లను అసలు ఆర్‌బిఐ పొందలేదని తెలిసింది. ఆర్‌బిఐ, ప్రింటింగ్ ఏజెన్సీలు విడుదల చేసిన ఈ తారుమారు లెక్కలపై ఆర్‌టిఔ కార్యకర్త రాయ్ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంటే కరెన్సీనోట్ల ప్రింటింగ్ లోనూ, వాటి సరఫరాలోనూ తప్పులుతడకలు చోటుచేసుకున్నాయని ఈ గణాంకాల్లోనే వెల్లడైందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి, హోం వ్యవహారాల మంత్రిత్వశాఖను బాధ్యులుగా చేస్తూ, దీనిపై రాయ్ ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. అయితే 2016 జనవరి 27న అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా అనిల్ సింగ్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పిఎం, ఎఫ్‌ఎం, ఎంహెచ్‌ఎ పేర్లను తొలగించాలని పేర్కొన్నారు. 2016 ఆగస్ట్ 23న సరైన పరిశీలన లేకుండా జస్టిస్ విఎం కనడే, జస్టిస్ స్వప్నా ఎస్‌జోషి ఈ పిటిషన్‌ను కొట్టివేశారు. 2016 సెప్టెంబరు 22న రాయ్ దీనిపై రివ్యూపిటిషన్ చేశారు. ఈరివ్యూ పిటిషన్ నేడు విచారణకు రానుంది. అయితే రాయ్ ముందువేసిన పిటిసన్‌ను కొట్టివేసిన 75 రోజుల్లోనేప్రధాని నరేంద్రమోడీ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే పెద్ద నోట్లరద్దు అవినీతికి వ్యతిరేకంగా, ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి మేడీ ప్రకటించారు. కానీ అసలు విషయం పెద్ద మొత్తంలో దేశీయ కరెన్సీనోట్లు మాయమైపోవడమని రాయ్ ఆరోపిస్తున్నారు.

ఉన్నా లేకున్నా ఆ మూడుసేవలు అందించాల్సిందే!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఆధార్ లేకపోతే, కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది రేషన్ కాని, ఆకలి తట్టుకోలేక మృత్యువు బారిన కూడా పడుతున్నారు. అయితే ఆధార్ లేకపోయినా, కనీస సేవలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని యూఐడిఎఐ ఆదేశాలు జారీచేసింది. ఆరోగ్య సేవలు, స్కూల్ అడ్మిషన్లు, తక్కువ ధరలకు రేషన్ ఈ మూడు సర్వీసులను ఆధార్ లేకున్నా తప్పక ఇవ్వాల్సిందేనని పేర్కొంది. ఆధార్ నంబర్ లేదని, కనీస సేవలు తిరస్కరించవద్దని అధికారిక ప్రకటన విడుదల చేసింది. కొన్ని ప్రభుత్వ ఏజెన్సీలు ఆధార్ లేకపోవడంతో, లబ్ధిదారులకు సామాజిక సర్వీసులు అందించడం లేదు. అయితే నిజమైన లబ్ధిదారుడికి ఆధార్‌లేదని ప్రయోజనాలను తిరస్కరించకూడదని ప్రభుత్వ ఏజెన్సీలకు 2017 అక్టోబరు 24నే యూఐడిఎఐ నోటిఫికేషన్ జారీచేసింది. ఆధార్‌లేదని, నిజమైన లబ్ధిదారున్ని ఆసుపత్రిలో చేర్చుకోలేదని మీడియా రిపోర్టులు వెలువడి సంగతి తెలిసిందే. గురుగావ్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఆధార్‌లేదని ఓ నిండు గర్భిణిని అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించింది. దీంతో ఆమె గేటు వద్దే ప్రసవించింది. దీనిపై పెద్ద



ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయంపై మరోసారి యూఐడిఎఐ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్యదర్శులకు లేఖ రాసింది. ఆధార్ లేకపోతే, బేసిక్ సర్వీసులు అందించడం తిరస్కరించవద్దని హెచ్చరించింది.

రివ్వుమంటున్న ఎల్అండ్‌టి షేర్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించడంతో సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ ఎల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెసోస్ కౌంటర్ ర్యాలీ బాటలో సాగుతోంది. తాజాగా ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 14 శాతం దూసుకెళిల రూ.1495వద్ద ట్రేడవుతోంది. మొదట ఒక దశలో రూ.1542వద్ద సరికొత్త గరిష్టాన్ని తాకింది. జనవరి 18న ఫలితాలు ప్రకటించాక ఈషేరు 56శాతం పెరిగింది. మూడవ త్రైమాసికం అక్టోబర్-డిసెంబర్‌లో ఎల్‌అండ్‌టి టెక్నాలజీ నికర లాభం 16శాతం ఎగసి రూ.126 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం సైతం 20 శాతం పెరిగి రూ.969కోట్లకు చేరింది. నిర్వహణ లాభం 35 శాతం జంప్‌చేసి రూ.126కోట్లనుతాకింది. టర్నోవర్లో ఉత్తర అమెరికా వాటా దాదాపు 59 శాతం కాగా, యూరోపియన్ మార్కెట్లు, ఇండియా వాటా 12శాతం స్థాయిలో ఉన్నట్లు కంపెనీ పేర్కొంది.

స్వల్పంగా పెరిగిన రిటైల్‌ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరి నెలలో 5.07శాతంగా నమోదయింది. 17 నెలల గరిష్టస్థాయిని గడచిన డిసెంబరునెలలో నమోదు చేసిన తర్వాత జనవరినెలలో స్వల్పంగా తగ్గింది. డిసెంబరులో 5.21శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే. కొంతమేర ధరలు తగ్గడంతో రిటైల్ ద్రవ్యోల్బణం దిగివచ్చిందని నిపుణుల అంచనా. అదే జనవరి నెలలో గత ఏడాది 3.17శాతం మాత్రమే ఉంది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తి వృద్ధి కూడా డిసెంబరులో 7.1శాతానికి చేరింది. నవంబరులో ఉన్న 8.80శాతంతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. 2.4శాతం మేర ఉత్పత్తిలో గత ఏడాది పెరిగింది. అదే ఈ ఏడాది జనవరిలో గణనీయంగా తగ్గింది. త్రైమాసికం వారీగాచూసినా 8.80శాతం నుంచి 7.1శాతానికి క్షీణించింది. కేంద్ర అర్థగణాంక శాఖ అంచనాల ప్రకారం చూస్తే వినియోగరంగ ఉత్పత్తులు జనవరినెలలో 4.7 శాతానికి తగ్గాయి. అంతకుముందు డిసెంబరు నెలలో 4.96శాతంగా ఉన్నాయి. ఇక కూరగాయల పరంగాచూస్తే 29.13శాతం నుంచి 26.97శాతానికి తగ్గాయి. అంతకుముందునెలలో చూస్తే పండ్లు ధరలు 6.63శాతం నుంచి 6.24 శాతానికి దిగివచ్చాయి. కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం రిటైల్‌ద్రవ్యోల్బణం కొంత సడలింపులు ఇచ్చింది. ఎంపికచేసిన నగరాల నుంచి క్షేత్రస్థాయి కార్యకలాపాలద్వారా ఎన్‌ఎస్‌ఎస్‌ఒ సేకరించింది. అలాగే పోస్టల్‌శాఖ గణాంకాలప్రకారం గ్రామాల నుంచి రప్పించింది. కొన్ని అంతర్జాతీయ వార్తాసంస్థల అంచనాల ప్రకారం చూస్తే జనవరినెల వినియోగరంగ ద్రవ్యో



ల్బణం 5.4శాతంగా ఉంది. డిసెంబరులో 5.21 శాతంతో పోలిస్తే కొంత తగ్గిందనే భావించాలి. అయితే రిజర్వుబ్యాంకు మాత్రం తన రెపోరేట్లను ఆరుశాతం వద్దనే కొనసాగించింది. కేంద్ర బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ నాలుగోత్రైమాసికంలో ద్రవ్యోల్బణం ధరలుమరింతఆందోళనకరంగా ఉండవచ్చని అంచనావేసింది. ధరలపెరుగుదల కారణంగా మరికొంతద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది.

ఎస్‌బిఐకి మొండి బకాయిల దెబ్బ
పతనమవుతున్న బ్యాంకు షేర్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: దేశీయ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాను మొండి బకాయిలు దెబ్బతీస్తున్నాయి. ఈ బ్యాంకుకు భారీస్థాయిలో మొండి బకాయిలు ఉన్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చెప్పడంతో గత శుక్రవారం వెలువడిన మూడో త్రైమాసికంలో ఎస్‌బిఐ రూ.1886.57కోట్ల నికరనష్టాన్ని నమోదు చేసింది. దీంతో ఈ ప్రభావం ఆ సంస్థ షేర్లపైనాపడింది. సోమవారంనాటిట్రేడింగ్‌లో ఎస్‌బిఐ షేర్లు పతనమవుతున్నాయి. ఆరంభ ట్రేడింగ్‌లో భారీగా 6శాతం వరకు పడిపోయిన షేరు విలువ, ప్రస్తుతం కాస్త మెరుగుపడింది. బాంబే స్టాక్ ఎక్ఛేంజీలో మధ్యాహ్నం 12.30గంటల సమయంలో ఎస్‌బిఐ షేరు విలువ 2.11శాతం పడిపోయి రూ.290.10గా ఉంది. అటు జాతీయ స్టాక్ ఎక్ఛేంజీ ఎన్‌ఎస్‌ఇలోనూ 2.14శాతం పడిపోయి షేరు ధర రూ.290.05గా కొనసాగుతోంది. ఎస్‌బిఐ మూడో త్రైమాసికం ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఈ త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తులు 10.35శాతానికి పెరిగాయి. 2016 అక్టోబరు - డిసెంబరు త్రైమాసికంలో ఇవి 7.23శాతంగానే ఉండటం గమనార్హం.

బ్యాంక్ ఆఫ్ బరోడా షేర్లకు డిమాండ్

ముంబై, ఫిబ్రవరి 12: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఓ మాదిరి ఫలితాలు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ రంగ దిగ్గజం బ్యాంకు ఆఫ్ బరోడా (బిఓబి) కౌంటర్‌కు డిమాండ్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో బిఒబి 7.2 శాతం జంప్‌చేసి రూ.167వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.173వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. ఇందుకు విదేశీ బ్రోకింగ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ బిఒబి స్టాక్‌కు ఈక్విల్ వెయిటేజీని ప్రకటించడం దోహదపడింది. ఏడాది కాలంలో బిఓబి షేరుకి రూ.195టార్గెట్ ధరను ప్రకటించిందవి. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే 25శాతం ప్రీమియంకావడం విశేషం. మూడవ త్రైమాసికం అక్టోబరు- డిసెంబరులో బిఒబి నికర లాభం 56శాతం క్షీణించి రూ.112కోట్లకు పరిమితమైంది. అయితే నికర వడ్డీ ఆదాయం 40శాతం పెరిగి రూ.4394కోట్లను అధిగమించింది. కాగా, లాభదాయకతను మొండిబకాయిలకు కేయింపులు ప్రధానంగా దెబ్బతిశాయి. ప్రొవిజన్లు రూ.2079 కోట్ల నుంచి రూ.3426కోట్లకు పెరిగాయి. స్థూల



ఎన్‌పిఎలు 11.16శాతంనుంచి 11.31శాతానికి పెరిగాయి. నికర ఎన్‌పిఎలు మాత్రం 5.05శాతం నుంచి 4.97శాతానికి ఉపశమించాయి. నికరవడ్డీ మార్జిన్లు 2.31శాతం నుంచి 2.72 శాతానికి బలపడ్డాయి.

అమరరాజా బ్యాటరీస్ క్యూ3 భేష్!

ముంబై, ఫిబ్రవరి 12: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సాధించిన ప్రోత్సాహకర ఫలితాలతో ఆటో విడిభాగాల సంస్థ అమర రాజా బ్యాటరీస్ కౌంటర్‌కు డిమాండ్ పెరిగింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో ప్రస్తుతం బిఎస్‌ఇలో ఈ షేరు 6.3శాతం పెరిగి రూ.849 వద్ద ట్రెడవుతోంది. మొదట రూ.860వరకూ ఎగసింది. మూడవ త్రైమాసికం అక్టోబర్-డిసెంబర్‌లో అమర రాజా నికరలాభం 17శాతంపెరిగి రూ.198 కోట్లను తాకింది.



మొత్తం ఆదాయం సైతం 17శాతం పుంజుకుని రూ.1553కోట్లను తాకింది. నిర్వహణ లాభ మార్జిన్లు 15.4శాతం నుంచి 15.6శాతానికి బలపడ్డాయి.

మార్కెట్లలో లాభాల బోణీ

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లోనూ పరుగు


ముంబయి,ఫిబ్రవరి 12: స్టాక్ మార్కెట్లలో వారం ప్రారంభంలో లాభాల బోణీ జరిగింది. సెన్సెక్స్ సుమారు 300 పాయింట్లు కోలుకుంటే నిఫ్టీ 10,500కుపైబడి స్థిరపడింది. బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ 34,300 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించి 2904 పాయింట్లు లాభపడితే ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 84 పాయింట్లుగరిష్టంగాట్రేడ్ అయి 10,539 పాయింట్లవద్ద స్థిరపడింది. గతవారం వాల్‌స్ట్రీట్ మార్కెట్లు కొంత కోలుకోవడంతో దేశీయ మార్కెట్లకు సెంటిమెంట్ బలంగా పనిచేసింది. ఇతర ఆసియా మార్కెట్లలో కూడా మార్కెట్లు పనితీరు మెరుగుపడటంతో దేశీయ మార్కెట్లపై తీవ్రప్రభావం కనిపించింది. ఎస్‌అండ్‌పి ఫ్యూచర్స్ గణనీయంగా పెరిగింది. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు మరికొంత పెరిగే అవకాశం ఉండటంతో వారంలో భారీగా స్టాక్ అమ్మకాలు జరిగి వాల్‌స్ట్రీట్ కుదేలయింది. ఇక తాజాగా మార్కెట్లు కోలుకోవడంతో దేశీయ మార్కెట్లుసైతం పుంజుకున్నాయి. బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ 34300 పాయింట్లవద్ద స్థిరపడితే ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 84 పాయింట్లు లాభానికి 10,539 పాయింట్లవద్ద స్థిరపడింది. ఆగస్టులోని భారీ పతనంస్థాయిలతో ఉన్న గతవారం నష్టాలనుంచి మార్కెట్లు కోలుకున్నాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు సైతం 1.5శాతం గరిష్టంగా పెరిగాయి. ఇక బ్యాంకులు, ఫార్మా, మెటల్, విద్యుత్, ఆటోరంగాలు లాభాల్లో కదిలాయి. నిఫ్టీ స్టాక్స్‌లో టాటాస్టీల్, అరబిందో ఫార్మా, ఎస్‌బ్యాంకు పవర్‌గ్రిడ్, యుపిఎల్, ఇండస్ ఇండ్ బ్యాంకులు భారీగా లాభపడ్డాయి 2.5 నుంచి 4శాతంవరకూ లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ముగిసిన తర్వాత ద్రవ్యోల్బణ గణాంకాలను ప్రకటించింది. వినియోగరంగ ఉత్పత్తుల ధరలు 5.14శాతంగా ఉంటాయని అంచనా. డిసెంబరులో



5.21శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. లూపిన్, దివి లేబరేటరీస్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ రెండు శాతం లాభాలతో ముగిసాయి. గౌరంగ్‌షా జియోజిత్ ఫైనాన్స్ నుంచి మాట్లాడుతూ మార్కెట్ల ముఖచిత్రం రానున్నకాలంలో మరింత పెరుగుతుందని అంచనావేసారు. ఎస్‌బిఐ షేర్లు 2.58శాతం దిగువన 288.75శాతంగా ఉన్నాయి. ఎస్‌బిఐ బ్యాంకు నికరనష్టం 2416 కోట్లుగా ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 1820 కోట్లుగా ఉన్నాయి. ఐటిరంగస్టాక్‌లో కొంత అమ్మకాలు పెరిగాయి. హెచ్‌సిఎల్‌టెక్ 2.6శాతం ముగిసింది. టిసిఎస్, టెక్ మహీంద్ర 0.8శాంవరకూ పెరిగాయి. ఐఐఎఫ్‌ఎల్ ఉపాధ్యక్షుడు సంజీవ్‌భాసిన్ మాట్లాడుతూ మార్కెట్లలో కొంత సవరణ ఉన్నవాట నిజమేనని కొంత మరికొంత జరుగుతుందని అన్నారు. డారుతో రూపాయి మారకం విలువలు 64.23 రూపాయలుగా కొనసాగాయి. అమెరికా డాలర్ శుక్రవారం 64.40రూపాయలుగా నడిచిన సంగతి తెలిసిందే. అంతకుముందు 64.31గా కొనసాగింది. అమెరికా రిటైల్ గణాంకాలు బుధవారం విడుదలవుతుండటంతో గ్లోతబల్ మార్కెట్లు కొంత అప్రమత్తం అవుతాయని అంచనా. ద్రవ్యోల్బణం వేగంగాపెరుగుతుందని, మరింతగా రేట్లపెంపు ఉంటుందని, అమెరికా ఉపాధి గణాంకాల విడుదల తర్వాత మరింత వృద్ధి కనిపిస్తుందని, ఇదంతా అంతర్జాతీయ మార్కెట్ల ధోరణుల ప్రభావమేనని తెలుస్తోంది. వాల్‌స్ట్రీట్‌పరంగా బెంచ్‌మార్క్ ఎస్‌అండ్‌పి 500 సూచి 5.2శాతం గతవారంలో దిగజారాయి. ఇక వాల్‌స్ట్రీట్‌పరంగా చూస్తే ఎస్‌అండ్‌పి 500 సూచి 5.2శాతం గత వారం దిగజారింది. జనవరి2016 తర్వాత అత్యధిక స్థాయిలో క్షీణించింది.

ఫ్రీడం జార్‌కార్ ఆఫర్ విజేతలకు బహుమతులు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఫిబ్రవరి 12: తమ వినియోగదారుల కోసం ఫ్రీడం రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రీడం జార్‌కార్ ఆఫర్ బంపర్ డ్రా విజేతల పేర్లను సోమవారం జరిగిన కార్యక్రమంలో వెల్లడించింది. ఈ ఆఫర్‌లో విజేతలుగా నిలిచిన వారికి అవార్డులను అందజేశారు. సుప్రసిద్ధ టాలివుడ్ నటి ప్రజ్ఞ జైశ్వాల్ ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి విజేతలుగా నిలిచిన వారికి ఫ్రీడంరిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ సేల్స్ అండ్‌మార్కెటింగ్ ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీడం జార్ కార్ ప్రమోషన్ పథకం 2017 నవంబర్ 1 నుంచి 2018జనవరి 31 వరకూ నిర్వహించామని, ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, కర్ణాటకలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రెండు, మూడు, ఐదు, పది హేనులీటర్ల ఫ్రీడం రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ జార్‌లు కొనుగోలు చేసిన సుమారు ఐదులక్షలకుపైగా వినియోగదారులు మూడు నెలల పాటు ఎస్‌ఎంఎస్‌లు పంపించినట్లు పేర్కొన్నారు. ఈఆఫర్‌లో నమోదు చేసుకునేందుకు 2,3,5,15లీటర్ల జార్‌లు కొనుగోలు చేసి ఆజార్‌తోపాటు వచ్చిన స్క్రాచ్‌కార్డుపై ఉన్న కోడ్‌ను ఎస్‌ఎంఎస్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.



ఈఫ్రీడం జార్‌కార్‌ఆఫర్‌లో రెండు లక్కీడ్రాలు నిర్వహిస్తామని, నాలుగు రాష్ట్రాల్లో వంద బంగారు నాణేలు, 200మందివిజేతలకు ఐదుగ్రాముల బంగారు నాణేం, నలుగురు విజేతలకు బంపర్ ప్రైజ్‌గా మారుతి ఆల్టో 800 ఏసీ కార్లను అందజేయనున్నట్లు తెలిపారు.

వాణిజ్యం పెట్టుబడులే కీలకం

ఒమన్‌లో ప్రధాని మోడీ, 8 రంగాలలో ఒప్పందాలు

మస్కట్, ఫిబ్రవరి 12: ఒమన్ దేశంలో పర్యటించి ఆదేశ అత్యున్నత పాలకులను కలుసుకోవడంద్వారా రెండు దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడినట్లవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఎనిమిది ఒప్పందాలపై సంతకాలు చేసిన తర్వాత మోడీ మాట్లాడుతూ ఒప్పందాల్లో ప్రత్యేకంగా ఉన్నది న్యాయపరమైన న్యాయసహకారం పరస్పరం ఉండాలని, సివిల్, వాణిజ్యరంగాల్లో మరింత న్యాయ సహకారం ఇచ్చిపుచ్చుకోవాలని కోరారు. సుదీర్ఘకాలంగా తాను గల్ఫ్ కూటమిలోని ఈ దేశాన్ని సందర్శించాలని కోరుకుంటున్నానని ఇపుడు ఈ పర్యటనతో రెండు దేశాలమధ్య మైత్రీబంధం మరింత బలపడిందని అన్నారు. ఒమన్‌లో రెండు రోజుల పర్యటనను ముగించుకున్న మోడీ భారత్‌కు బయలుదేరి వస్తూ మీడియాతో మాట్లాడారు. రక్షణరంగ సహకారంతోపాటు ఎనిమిది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. శతాబ్దాల కాలంనాటి సంబంధాలు మరింత పెరిగాయని పారిశ్రామికరంగపరంగా తమ నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని, పెట్టుబడులు వాణిజ్యరంగపరంగా మరింత బలపడిందని అన్నారు. మోడీ నేరుగా దుబాయి నుంచి నేడు ఖతార్‌కు, మస్కట్‌లకు వచ్చారు. మూడు దేశాల పర్యటనను ముగించుకునే దిశగా సుల్తాన్ ఖాబూస్‌తో ఆయన ముందురోజు రాత్రే చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు మరింత పెరగాలని చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందని ఒమన్ అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ రెండు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ



రంగం, భద్రత, ఆహార భద్రత, ఇతర ప్రాంతీయ అంశాలకు సంబంధించి పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించినట్లు విదేశాంగ ప్రతినిధి రవీష్ కుమార్ వెల్లడించారు. సుల్తాన్ ఖ్వాబూస్ ఒమన్ అభివృద్ధికి భారతీయులు చేస్తున్న నిజాయితీ, కఠోరశ్రమను ఆయన ప్రశంసించారు. చర్చల అనంతరం ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. దౌత్య పరమైన, ప్రత్యేక కేటగిరీ, సర్వీస్, అధికారిక పాస్‌పోర్టులకు వీసా మినహాయింపు ఇచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. ఆరోగ్యం, పర్యాటక రంగపరంగాను, దేశ బాహ్యారంగంవైపున కూడా పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. ఒమన్ రక్షణ మంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ మహ్మద్ బిన్ న్సార్ అల్ రస్సీ మాట్లాడుతూ భారత్ వైపునుంచి అనేకరంగాల్లో మంచి సహకారం అందుతున్నదని సంయుక్త మిలిటరీ కసరత్తులు, శిక్షణా తరగతులు పరస్పరం అనుభవాలను పంచుకోవడం వంటివాటితోపాటు రక్షణరంగ కొనుగోళ్లు, ప్రాజెక్టులపరంగాకూడా రెండు దేశాల్లో మంచి సహకారం ఉందన్నారు. ఒమన్‌లో భారత రాయబారి ఇంద్రమాన్ పాండే మాట్లాడుతూ ఎంఒయులు రెండు మిత్ర దేశాల మధ్య పరస్పర సహకారం మరింత పెంపొందిస్తాయని చెప్పారు. ఒమన్‌లో రెండు కంపెనీలమధ్య పటిష్టమైన ఉనికి ఉందని సుహార్, సలాలాహ్ ఓడరేవుల్లో భారత్ నుంచి మంచి పెట్టుబడులు వచ్చాయని, భారతీయ పెట్టుబడులు రెండు ప్రాజెక్టుల్లోను, ప్రత్యేక ఆర్థిక మండలి జోన్ దుఖుమ్‌లోను మొత్తం 1.8 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందాల కారణంగా వాణిజ్యం 5.5 బిలియన్ డాలర్లవరకూ జరుగుతుందని అంచనా వేసారు. విదేశాంగ సేవల సంస్థ, ఒమన్ దౌత్యసంస్థలు రెండూకూడా పర్వరం సహకరించుకునేందుకు ఒప్పందం చేసుకున్నాయి. సుల్తానేట్ ఆఫ్ ఒమన్‌లో రక్షణరంగపరంగా పరస్పరం సహకరించుకునేందుకు ఎన్‌డిసి మధ్య ఒప్పందం జరిగింది. మోడీ డిప్యూటీ ప్రధాన మంత్రులు సయ్యిద్ ఫాద్‌మిన్ మహ్మద్ ఆల్ సైద్, అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించి సయ్యద్ ఆసాద్ బిన్ తారిఖ్ అల్ సైద్‌లను కూడా కలుసుకుని చర్చలు జరిపారు. విద్యుత్, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారభద్రత, రక్షణరంగం, భద్రత, గనులు, ఇతర రంగాలపరంగా పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. ఒమన్‌లోని మెగా ఇన్వెస్టర్లు, వాణిజ్య సంస్థల ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. 125 ఏళ్ల శివాలయంలో మోడీ ప్రార్థనలు చేసారు. సుల్తాన్ ఖ్వాబూస్ పెద్ద మసీదును కూడా సందర్శించారు.

సుంజువాన్ కాల్పుల వెనుక మేమే

ఉగ్రసంస్థ లష్కరే తోయిబా ప్రకటన



జమ్ము, ఫిబ్రవరి 12: జమ్ములోని సుంజవాన్ సైనికసిబిరంపైనా, కారన్‌నగర్ సిఆర్‌పిఎఫ్ శిబిరంపైనా కాల్పులకు తమదేబాధ్యతని లష్కరే తాయిబా ప్రకటించింది. అలాగే 23 బ్యారన్ సిఆర్‌పిఎఫ్ శిబిరంలో ఇద్దరు సాయుధ ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించిన సైన్యంకాల్పులతో విజృంభించింది. శనివారం రోజునే ఉగ్రవాదులు సంజువాన్ సైనిక శిబిరంలోకి చొరబడి ఐదుగురు రక్షణ సిబ్బందిని చంపివేసిన సంగతి తెలిసిందే. ఒక అమాయక పౌరుడుసైతం మరణించాడు. ఆరుగురు సైనిక సిబ్బంది ఆరుగురు పౌరులుసైతం తీవ్ర గాయాలపాలయ్యారు. అలాగే జైషే ఇమహ్మద్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులను ఈ దాడిలో సైన్యంమట్టుపెట్టింది. సుంజువాన్ ఆర్మీ శిబిరంలో గాలింపు చర్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి నిర్మలాసీతారామన్ జమ్ముకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో భద్రతా, రక్షణరంగసమస్యలపై ఆమె సమీక్షించనున్నట్లు చెపుతున్నారు.

త్రిపురలో బిజెపికి కాంగ్రెస్ నుంచే ముప్పు

అగర్తలా, ఫిబ్రవరి 12: త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో తమకు వామపక్షం కంటే కాంగ్రెస్ పార్టీనుంచే ఎక్కువ ముప్పు పొంచి ఉందని బిజెపి భావిస్తోంది. పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా స్వయంగా పార్టీ కేడర్‌వద్ద ఈ అంశంపై చర్చించినట్లు సమాచారం. 25 ఏళ్లుగా త్రిపురలో వామపక్ష కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈసారి ఎలాగైనా వామపక్ష ప్రభుత్వాన్ని గద్దెదించి కాషాయం చేజిక్కించుకోవాలనిశతవిధాలా ప్రయత్నించింది. అప్పటికే ఆర్‌ఎస్‌ఎస్‌చీఫ్ భగవత్, ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాలు త్రిపురలోనే మకాం వేసి ఎన్నికల ప్రచారసరళిని పరిశీలిస్తున్నారు. అయితే ఇక సమీకరణాలుమారుతున్నందున త్రిపురలో పార్టీపరంగా కాంగ్రెస్‌గురిచే ఎక్కువ ఆందోళనపడుతోంది. వామపక్ష వ్యతిరేక ఓట్లను బిజెపికి రావాల్సినవన్నీ కాంగ్రెస్ చేజిక్కించుకునే ప్రమాదం లేకపోలేదని బిజెపి వ్యూహం వేస్తోంది. వాస్తవానికి వామపక్ష కూటమి కంటే బిజెపి వెనుకబడే ఉంది. కాంగ్రెస్ పార్టీ 59 మంది అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి నిలబెట్టింది. కాంగ్రెస్‌పార్టీ



కారణంగా వామపక్ష వ్యతిరేక ఓట్లు ఇపుడు చీలిపోయే ప్రమాదం ఉందని భావిస్తున్నది. ప్రజలు ఈ పరిస్థితిని ఆకళింపుచేసుకుని బిజెపికి ఓట్లువేయాలని త్రిపుర రాజధాని అగర్తలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని రెండుసార్లు పాలన సాగించిందని, వామపక్ష కూటమికి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిందని బిజెపి ఆరోపించింది. ఇకరాష్ట్రంలో బిజెపి క్రమేపీ పుంజుకుంటున్నదని, వామపక్ష వ్యతిరేకతను సొమ్ముచేసుకునేదిశగా దూసుకువెళుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వ వ్యతిరేకతకు సానుకూలంగా మారుతోందని మోడీ అంచనావేసారు. 2013 ఎన్నికలపరంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ తొమ్మిదిస్థానాలు సాధించింది. వామపక్ష పార్టీకూటమి 50స్థానాలను సాధించింది. బిజెపికి ఒక్కసీటుకూడా రాలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఏడుగురు పార్టీనుంచి వీడి కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈఎన్నికలపై బిజెపిఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పార్టీనాయకుడు అసాసం మంత్రి హిమంత బివస్వాశర్మ బిజెపి40స్థానాలకుపైగా గెలుచుకుంటుందనిప్రకటించారు. ప్రతిరోజూ తమ పార్టీకి ఆదరణ పెరుగుతోందని, ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్‌ను గద్దెదించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని వెల్లడించారు. బిజెపి 51స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి మిగిలిన స్థానాలకుగాను ఐపిఎఫ్‌టితో సర్దుబాటుచేసుకుంది. వామపక్ష పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని రాష్ట్రాన్ని చీకటి మయంచేసిందని వెల్లడించారు. అభివృద్ధిలో గడచిన 25ఏళ్లుగా వామపక్ష కూటమి అడుగంటిపోయిందని, అదేసమయంలో ఎక్కువ రాష్ట్రాలు బిజెపిపాలనలో ఉన్నవి భారీ వృద్ధినిసాధించాయన్నారు. సిపిఎం నాయకత్వం కార్యకర్తలు అసహనంతో ఉన్నారన్నారు. ఈ అసహనంతోనే తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు దిగారని షా వెల్లడించారు. అయితే బిజెపి పోటీకి సిద్ధమేనని అయితే శాంతియుతంగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్ననేరాలను ఖండించారు. ప్రతిరోజు ఇద్దరుమహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. త్రిపుర పాలన యంత్రాంగం వామపక్షం చేతిలో కీలుబొమ్మగా నిలిచిందని అన్నారు. రాజకీయ మాస్టర్ల ఉత్తర్వులకుఅ నుగుణంగా పోలీసులు నడుస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఉన్న ప్రతిష్టకు అనుగుణంగా త్రిపురలో తమ పార్టీ గెలిచితీరుతుందని షా అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఉందని, తప్పకుండా త్రిపురను అభివృద్ధిచేస్తుందని భరోసా ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌లో బిజెపి పాలనలోనికి వచ్చిన తర్వాత అత్యధిక సంఖ్యలో మిలిటెంట్లను మట్టుబెట్టగలిగామని అన్నారు.

దేశంకోసం అవసరమైతే సైన్యాన్నే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధం చేస్తుంది

భగవత్ వ్యాఖ్యలపై ఆర్‌ఎస్‌ఎస్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: రాష్ట్రీయస్వయంసేవక్‌సంఘ్ తమ వలంటీర్లను సమాజంలోని పౌరులతో సమానంగా పోలి ్చందని, భారత సైన్యంతో కాదని ఆర్‌ఎస్‌ఎస్ వివరణ ఇచ్చుకున్నది. తమ అధినేత మోహన్ భగవత్ దేశంలోని చట్టాలుకూడా సాయుధ సైన్యంపెంచుకోవాలని సూచిస్తున్నాయని, సాధారణ పౌరులనుసైతం ఆరు నెలల్లో సైనికులుగా మారుస్తామని చేసిన ప్రకటనపై తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అయితే ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్లు అతి తక్కువ వ్యవధిలోనే సుశిక్షతులు కాగలుగుతారని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలతో భారత సైనికులను కించపరిచినట్లుకాదని సైన్యంపట్ల తమ అధినేతకు అపార గౌరవాభిమానాలున్నాయని వెల్లడించింది. ఆర్‌ఎస్‌ఎస్ అధికార ప్రతినిధి మన్‌మోహన్ వైద్య మాట్లాడుతూ దేశంలోని చట్టాలు అనుమతిస్తే సాయుధశక్తులను అనుమతిస్తే సాధారణ పౌరులనుసైతం ఆరునెలల్లో సైనికులుగా తర్ఫీదునిస్తామని అయితే ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మరింత తక్కువ వ్యవధిలోనే సైనికులుగా మారగలరని అన్నారని, సైన్యంతరహాక్రమశిక్షణనే వారు అవలంభిస్తున్నందున భగవత్ అలా అన్నారని వివరణిచ్చారు. భారతసైన్యంతో ఆర్‌ఎస్‌ఎస్ స్వయంసేవక్‌లను సరిపోల్చడం కాదని, సమాజంతో స్వయంసేవక్‌లను పోల్చడమేనని ఆయన అన్నారు. వీరిద్దరినీ కూడా భారతీయసైన్యం శిక్షణ ఇచ్చుకోవాల్సిందేనని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు అవసరమైతే దేశంకోసం పోరాడేందుకు మూడు నాలుగు రోజుల్లోనే సమాయత్తం అవుతుందని, భారత్ సైన్యం



ఆర్‌ఎస్‌ఎస్‌చీఫ్ మోహన్ భగవత్

ఇందుకు ఆరేడునెలలు వ్యవధి తీసుకుంటుందని వ్యాఖ్యానించినట్లు విమర్శలు వచ్చాయి. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి వైద్య మాట్లాడుతూ భగవత్ ఆర్మీ సామర్థ్యాన్ని శంకించలేదని, సైన్యానికి స్వయంసేవక్‌లకు మధ్య ఉన్న తేడాను గపోల్చారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ తలుచుకుంటే సాధారణ పౌరులనుసైతం సైనికులుగా తీర్చిదిద్దగలదన్న భావన మాత్రమే నెలకొన్నదని అన్నారు. ట్విట్టర్ హ్యాండిల్‌లో ఆర్‌ఎస్‌ఎస్ క్లిప్ పోస్టింగ్‌చేస్తూ ఆర్‌ఎస్‌ఎస్ సైనిక లేదా పారామిలిటరీ సంస్థ కానేకాదని, ఒక కుటుంబంలోని సంస్థగా కొనసాగుతున్నట్లు భగవత్ అన్నట్లు ఈ వీడియోను వైరల్‌చేసారు.

ఢిల్లీలో మహిళా గ్యాంగ్ లీడర్లదే హవా!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఢిల్లీలో మహిళా గ్యాంగ్ అరాచకాలు పెరిగిపోతున్నాయి. సెక్స్ ర్యాకెట్ నిర్వహించడంతోపాటు కొన్ని హత్యలకుసైతం ఆదేశాలిస్తున్నట్లు పోలీసు రికార్డుల్లో నమోదవుతున్నారు. అక్రమమద్యం విక్రయం నుంచి జూదగృహాలు, వ్యభిచార రాకెట్లు ఎక్కువ మహిళగ్యాంగ్‌ల చేతుల్లోనే ఉన్నట్లు ఢిల్లీ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఒక 32ఏళ్ల మహిళ సెల్‌ఫోన్లను దొంగిలించి విక్రయిస్తూ జీవిస్తోంది. ఎనిమిది మంది పిల్లలున్న తల్లి నేడు సొమ్ముకోసం హత్యలకకు ఆదేశిస్తోంది. మరో 35 ఏళ్ల మమిళ ఢిల్లీలో అతిపెద్ద వ్యభిచార ర్యాకెట్‌ను నిర్వహిస్తోంది. దేశరాజధానిలో మహిళా నేరగాళ్ల వాటాకూడా ఎక్కువగానే ఉంటున్నది. కొంతమంది మహిళల కింద కొందరు మగాళ్లు కూడా పనిచేస్తున్నారు. 62 ఏళ్ల మహిళ ఒక హత్యకేసులో పరారీలో ఉంది. బసీరన్ పేరున్న ఈమెకు ఆరుగురు కొడుకులున్నారు. మొత్తం 99 క్రిమినల్‌కేసులున్నాయి. ఒక హత్యకు ఆమె రూ. 60వేల రూపాయలు తీసుకుంటున్నదని సమాచారం. తూర్పుఢిల్లీ పోలీస్ స్టేషన్‌లో 53 ఏళ్ల షకీలా అత్యంత చెడుప్రవర్థన కలిగిన మహిళగా ఉంది. మొత్తం 21 క్రిమినల్ కేసులున్నాయి. మాదక ద్రవ్యాల స్మగ్లింగ్, జూదగృహాలనిర్వహణలో ఆరితేరిన చేయి. రమన్‌జీత్‌కౌర్ 32 ఒక మగాడిలాగే డ్రెస్‌చేసుకుని మోటారుబైకులు నడుపుతూ మొబైల్ ఫోన్లు దొంగిలిస్తున్నది. ఢిల్లీలో అత్యధిక వ్యభిచార గృహాలు మహిళలచేతుల్లోనే ఉన్నాయి. చిల్లరదొంగలు కొందరు విభిన్న గ్యాంగ్‌ల్లో పనిచేస్తున్నారు. 90 శాతం పిక్‌పాకెటర్లు సెల్‌ఫోన్లు, పర్సులు దొంగిలిస్తారు. మొత్తం గత ఏడాది 1211 మందిని అరెస్టుచేస్తే మెట్రో రైళ్లలో కేవలం 89 మంది మాత్రమే పురుషులుంటే మిగిలిన అందరూ మహిళలే కావడం గమనార్హం. షకీలాకు షాకార్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అత్యంత చెడు రికార్డు ఉంది. ఒక కూరగాయల వ్యాపారి రానురాను అతిపెద్ద జూదగృహాలు నడిపేస్థాయికి వచ్చింది. మొత్తం 21 క్రిమినల్ కేసుల్లో ఆమెప్రమేయం ఉంది. వాయవ్య ఢిల్లీలోని పేరుమోసిన చెన్నూ పహిల్వాన్ గ్యాంగ్ ఈడెన్‌కు రెగ్యులర్‌గా వస్తారు. 2014లోనే ఆమెను ఢిల్లీనుంచి బహిష్కరించారు. షకీలా సోదరుడు మన్ను అలియాస్ అనీస్ ఖాన్‌తలపై 50వేల రివార్డుకూడా ఉంది. సోనుపంజాబన్ 2017లో అరెస్టుచేశారు. గీతా అరోరా అలియాస్ సోను పంజాబన్ అతిపెద్ద వ్యభిచార ర్యాకెట్‌ను నిర్వహిస్తోంద. ఇరోహాట్ వాసి అయిన ఆమె చివరిసారిగా 13 ఏళ్ల బాలిక ఫిర్యాదుతో అరెస్టు అయింది. సోను ఆమెను చితకబాది, మత్తుమందులు ఇచ్చి వ్యభిచారంలో మగ్గేలాచేసింది. ఎంకోకా తరపున కఠినమైన చట్టాలు ఆమెపై ప్రయోగించారు. ఆమె భర్త విజయ్ సింగ్‌కూడా ఒక గ్యాంగ్‌స్టర్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. ఆమె రెండో భర్త హేమంత్‌సింగ్‌కూడా అదేరీతిలో పోలీస్ టీమ్ చేతుల్లో గురుగ్రామ్‌లో చనిపోయాడు. ఐదు హత్యలు, వ్యభిచారం వంటి కేసులు ఆమోపై ఉన్నాయి. ఆమెచుట్టూ 1నుంచి 20 మందిమనుషులుంటారని వెల్లడించింది. గత ఏడాది ఆమె బాయ్‌ఫ్రెండ్‌కు 10 లక్షల విలువైన హుండై క్రెటాకారును బహుమతి ఇచ్చింది. తన గ్యాంగ్‌లో ప్రతిఒక్కరికి సెకండ్ హ్యాండ్‌కారు కొనిచ్చింది. ప్రతిరోజు ఒక్కొక్క బాలిక నుంచి రూ.50వేలు సంపాదిస్తున్నది. రమాప్రీత్ కౌర్ అలియాస్ రాణి బైక్‌లు నడుపుతూ ఆభరణాలు, సెల్‌ఫోన్లు దొంగిలిస్తుంది. పోలీసులు 28 సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలించి ఇద్దరిని అరెస్టుచేస్తే ఆబైక్ నడిపింది ఒక మహిళ అని చెప్పడంతో పోలిసులు నివ్వెరపోయారు. ఏడు బంగారు గొలుసులు, రెండు బంగారం ఉంగరాలు, రెండుఐఫోన్లు, ఒక శాంసంగ్7 ఫోన్లు 78వేల క్యాష్, వెండి ఆభరణాలు స్వాధీనంచేసుకున్నారు. 2013 నుంచి ఈమె నేరాలుచేస్తోంది. 13సార్లు ఆమె అరెస్టు అయింది. కనీసం ఆమెపై 100కుపైగా కేసులున్నాయి. సైరా28 ఏళ్ల యువతిపై అనేక క్రైమ్‌కేసులున్నాయి. ఢిల్లీలో అతిపెద్ద కాల్‌గర్ల్ మార్కెట్‌నిర్వహిస్తున్నందుకుఈమెను ఆమెభర్త అఫాక్‌ను అరెస్టుచేసారు. ఎంకోకా చట్టం కింద ప్రస్తుతం ఆమె జైలులో ఉంది. నేపాల్‌భారత్‌లనుంచి వందలాది మందిని ఆమె రవాణాచేసింది. పోలీసుల అరెస్టులో ఆమెనుంచి నాలుగు విలాస కార్లుస్వాధీనంచేసుకున్నారు. వాటిలో ఆడికార కూడా ఒకటి. కోటిరూపాయలకుపైగా బ్యాంక్ డిపాజిట్లు ఉన్నాయి. బెంగళూరులో మూడు ఫ్లాట్లు, ఆరుకొత్వాల జిబిరోడ్‌లోని ఫామ్‌హౌస్ ఉన్నాయి. ఇక బసీరన్ అనే మహిళ 62 ఏళ్ల వయసులో కూడా హత్యలు దోపిడీలకు ఆదేశాలిస్తోంది. అక్రమ మద్యంకేసులు కూడా అనేకపోలీసు స్టేషన్లలో ఉన్నాయి. ఆమెకున్న ఆరుగురు కుమారులపై 99 కేసులున్నాయి. అరెస్టుయిన కొద్దిరోజులకే బెయిల్‌పై విడుదలయ్యారు. మున్నీబేగంనుంచి ఆమె సోదరుణ్ణి హత్యచేసేందుకు రూ.60వేలు సుపారి తీసుకున్నట్లు పోలీస్ రికార్డులు చెపుతున్నాయి. తవ్వినకొద్దీ ఢిల్లీలోని మహిళా గ్యాంగ్‌లీడర్ల హవా వారిపై కేసులుకోకొల్లలుగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.



తమిళనాడు అసెంబ్లీలో జయలలిత చిత్రపటం ఆవిష్కరణ

హైకోర్టులో డిఎంకె పిటిషన్



చెన్నై, ఫిబ్రవరి 12: తమిళనాడు అసెంబ్లీ హాలులో దివంగత ముఖ్యమంత్రి జయలలిత చిత్రాన్ని ఆవిష్కరించారు. అయితే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతిపక్షం హాజరుకాలేదు. అవినీతికేసులో శిక్షపడిన వ్యక్తికి గౌరవం కల్పించకూడదని ప్రతిపక్షం విమర్శలుచేసింది. డిఎంకె వర్కింగ్ అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ జయలలిత బతికి ఉంటే ఆమె బెంగళూరు జైలులో వికె శశికళతో పాటు శిక్ష అనుభవిస్తూ ఉండేవారని అన్నారు. అసెంబ్లీ హాలులో అమ్మ చిత్రపటాన్ని ఆవిష్కరించడానికి ముందునుంచి తాము వ్యతిరేకమేనని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమర్శలను కొట్టిపారేసింది. వెంటనే అసెంబ్లీ హాలులో అమ్మ చిత్రపటాన్ని ఆవిష్కరించింది. అయితే డిఎంకె మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేసింది. అసెంబ్లీ నుంచి ఈ చిత్రాన్ని తొలగించాలని డిమాండ్ చేసింది. ఏడు అడుగుల నిడివి ఉన్న ఈ చిత్రంలో జయలలిత ఆమె సాంప్రదాయ ఆకుపచ్చరంగు చీరెలో కనిపించారు. డిఎంకె, కాంగ్రెస్, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్‌లు ఈ వేడుకను బహిష్కరించాయి. జయలలిత స్థాపించిన ఎఐఎడిఎంకె నేతలు ప్రతిపక్ష స్థానాల్లో సైతం ఆశీనులయ్యారు. ప్రభుత్వం జైలుశిక్షపడిన నాయకులను అసెంబ్లీ హాలులో భారీ చిత్రాలను ఏర్పాటుచేసి అసెంబ్లీని కించపరచకూడదని ప్రతిష్టకు భంగం కలిగించకూడదని స్టాలిన్ అన్నారు. 2017 ఫిబ్రవరి 14వ తేదీ శశికళతోపాటు జయలలిత, మరో ఇద్దరు ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న కేసులో విచారణజరిగి జైలుశిక్షను అనుభవించారు. తదనంతరం ఆమె పై కేసు కొట్టివేయడంతో తిరిగి ఆమె పదవిని చేపట్టారు. 21 ఏళ్ల పాటు సాగిన ఈ కేసులో ఎఐఎడిఎంకె వ్యవస్థాపకులు కీలక నిందితురాలుగా ఉన్నారు. జయలలిత ఆమె నెచ్చెలి శశికళను పొయస్ గార్డెన్‌లో నివసించేందుకు అనుమతించలేదని పార్టీ నేతలు చెపుతుంటారు. సంస్థలు, కంపెనీలను జయలలిత నివాసంనుంచే నడిపించేవారని అయితే ఇవేమీ ఆమెకు తెలియవనడం నమ్మదగినది కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. శశికళ కార్యకలాపాలన్నీ జయలలితకు తెలియనివి కాదనికూడా అప్పట్లో జడ్జి పేర్కొన్నారు. ఎవరిపేర్లమీద ఈ కంపెనీలను స్థిరాస్తులను కొనుగోలుచేశారనిజడ్జి ప్రశ్నించారు కూడా. తమిళ శాసనసభ స్పీకర్ పి.ధన్‌పాల్ ముఖ్యమంత్రి పళనిస్వామి సమక్షంలో ఆమె చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

డిప్యూటి సిఎం ఓ పన్నీర్‌సెల్వం, ఇతర సీనియర ఎఐఎడిఎంకె నాయకులు కూడా ఉన్నారు. రెబెల్ ఎఐఎడిఎంకె నేత టిటివిదినకరన్ కూడా ఈ కార్యక్రమానికి దూరంగాఉన్నారు. జయ లలిత చిత్రపటాన్ని అసెంబ్లీలో ఆవిష్కరంచడం ఎలాంటి చట్టవ్యతిరేకం కాదని డిఎంకె ఆరోపణ లను కొట్టిపారేసింది. ఇదేతరహాలో చెన్నైమెరీనా బీచ్‌లో జయలలిత చిత్రపటాన్ని ఆవిష్కరించినపుడు సైతం వివాదం నెలకొంది.

135 మంది ఎఐఎడిఎంకె నేతల బహిష్కరణ



చెన్నై, ఫిబ్రవరి 12: తమిళనాడులో శశికళ మేనల్లుడు టిటివి దినకరన్‌కు మద్దతునిస్తున్న 18 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేసేవిధంగా మద్రాసు హైకోర్టు తీర్పు ఇస్తుందన్న ఆశలతో ఎఐఎడిఎంకె నేతలున్నారు. తాజాగా ఆదివారం ఒక్కరోజే తంజావూర్ తూర్పు జిల్లాలో 135 మంది పార్టీ క్రియాశీలక నేతలను బహిష్కరించింది. పార్టీపట్టును మరింతపెంచేందుకు వీలుగానే రెబెల్స్‌పై ఈ వేటువేసినట్లు నిపుణులు చెపుతున్నారు. ఎఐఎడిఎంకె కోఆర్డినేటర్ డిప్యూటి సిఎం ఒ పన్నీర్‌సెల్వం, ముఖ్యమంత్రి సిఎం ఎడప్పాడిలు మాట్లాడుతూ 135 మంది క్రియాశీలక నేతలను బహిష్కరించామని, పార్టీ గౌరవానికి భంగం కలిగిస్తున్నారని పార్టీ నిబంధనలు ఉల్లంఘించారని చెపుతున్నారు. జిల్లాప్రిసీడియం ఛైర్మన్ ఎన్‌జోతి, జిల్లా సంయుక్త కార్యదర్శి జి.అన్నపురాని, డిప్యూటి కార్యదర్శులు ఆర్.రాజేశ్వరి, సినాగరాజన్‌లు ఉన్నట్లు చెపుతున్నారు. వివిధ విభాగాల నాయకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుంచి సైతం తొలగించినట్లుప్రకటించారు. వారికి ఇచ్చిన పదవులతోపాటు పార్టీ సభ్యత్వంనుంచి సైతం తొలగించారు. ఆర్‌కెనగర్ ఉప ఎన్నికలో పార్టీ నుంచి కొందరు దినకరన్‌కు మద్దతునిచ్చారన్న అభియో గాలపైనే ఈ చర్యలు తీసుకుంటున్నది. 40వేల ఓట్ల తేడాతో ఎఐఎడిఎంకె అభ్యర్థిపై దినకరన్ విజయం సాధించారు. ఎఐఎడిఎంకె ప్రిసీడియం ఛైర్మన్ ఇ మధుసూధనన్‌పై ఆయన గెలుపొందారు. ఇప్పటివరకూ చెన్నైనుంచి సుమారు 700 మందికిపైగా క్రియాశీలక కార్యకర్తలను అధికారపక్షం బహిష్కరించింది. వీరంతా కాంచీపురం, తూత్తుకుడి, కోయంబత్తూరు, తిరువళ్లూరు, తంజావూరు, కరూర్ జిల్లాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారు.

గ్రంథాలయాల పునర్జీవనానికి ప్రభుత్వం కృషి

గ్రామస్థాయి వరకు గ్రంథాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయాలి: ఆర్టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ


నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

ప్రభాతవార్త - ప్రతినిధి, పెద్దపల్లి: గ్రంథాలయాలు విజ్ఞానబాండాగారాలని, వాటి పునర్జీవనానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయం గ్రంథాలయాలో గడిపితే వారి విజ్ఞానం చాలా పెరుగుతుందని, జిల్లా గ్రంథాలయాలను అభివృద్ధి పరచడానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, వారి జ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, గ్రామస్థాయి వరకు గ్రంథాలయ వ్యవస్థను వ్యాప్తి చేసే ప్రజలకు ఉపయోగపడే దిశగా జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి పనిచేయాలని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని, మానసిక పరివర్తన పుస్తకాలు, గొప్ప గొప్ప వ్యక్తుల చరిత్రలు, ఆధునిక సాంకేతికలో జరుగుతున్న మార్పులను సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి పాఠకులకు గ్రంథాలయాలను ఉపయోగపడే విధంగా తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పంచాయితీ అధికారి సుదర్శన్, జిల్లా పౌరసంబంధాల అధికారి జి.వీరయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు డైరెక్టర్ సునీత, కార్యదర్శి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్ కార్గో అనుమతులకు వసతులు కల్పిస్తాం: ఎంపీ హరిబాబు

ప్రభాతవార్త, విశాఖపట్నం: విశాఖ నుంచి దేశ విదేశాలకు వారి ఉత్పత్తులను ఎగుమతులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు ఎగుమతులకు సంబంధించిన ఎటువంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని హరిబాబు సూచించారు. విశాఖ నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు చేసేందుకు ఎయిర్ కార్గో అనుమతులు తీసుకువచ్చేందుకు ఎంతో కష్టపడ్డానని ఆయన తెలిపారు. విశాఖ నుంచి ఇతర దేశాలకు ఫార్మాఉత్పత్తులు ఎగుమతులు చేసేందుకు డ్రగ్ కంట్రోలర్ లేకపోవడంతో సమస్యగా మారిందని చెప్పిన వెంటనే



సోమవారం విశాఖలో జరిగిన సదస్సులో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలు

ఎయిర్‌పోర్టులో డ్రగ్ కంట్రోలర్‌ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ పారిశ్రామిక వర్గాలు విశాఖ నుంచి ఎగుమతులకు వెనకాడడం దురదృష్టకరమని ఆయన అన్నారు. విశాఖ కార్గో టెర్మినల్ కూడా ముంబయి ఇతర నగరాల ఎయిర్‌పోర్టులతో పోటీ పడే సామర్థ్యం ఉందని ఆయన గుర్తుచేశారు. ఫార్మా ఇతర రంగాల ఉత్పత్తులకు ఎయిర్‌కార్గో దోహదకారిగా ఉంటుందన్నారు. విశాఖ కార్గో ప్రోత్సాహం కోసం కేంద్రం అనేక రాయితీలు ఇస్తుందని ఎంపి హరిబాబునస్పష్టం చేశారు. నగరంలోని ఓ హోటల్లో ఏపి ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ ఫెడరేషన్, బ్రాండిక్స్ ఎపరల్ సంయుక్తంగా ప్రమోషన్ ఆఫ్ ఇంటర్ నేషనల్ ఎయిర్ కార్గో ఫెసిలిటీస్ ఇన్ విశాఖపట్నం నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఎంపి కంభంపాటి హరిబాబు, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు సాంబశివరావు, బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరైస్వామి, విశాఖ ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి ఏపీ చాంబర్స్ విశాఖ జోన్ వైస్‌చైర్మన్ సుదీర్ ఏపి చాంబర్ ఏపీ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ రాజా పాల్గొన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తాం: మంత్రి కెఇ


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కె.ఇ.కృష్ణమూర్తి

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ శాఖా మంత్రి కె.ఇ.కృష్ణ మూర్తి అన్నారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నందు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని శానసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మురళీమోహన్‌తోనూ సమావేశమైనారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం అమలుచేయనున్న అభివృద్ధి పనులు అయా నియోజకవర్గాలలో పెండింగ్‌లలో ఉన్న పనులపై సమీక్షించారు. ఎక్సైజ్ శాఖా మంత్రి కె ఎస్ జవహర్ మాట్లాడుతూ బెల్టు షాపులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటూన్నామని అవసరమైతే కేసులు నమోదు చేసి అసరమైతే అరెస్టులు చేస్తున్నామన్నారు. కోటి 29 లక్షల విలువగల గంజాయి మొక్కలను ధ్వంసం చేసామని అన్నారు. పార్లమెంట సభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం పరిదిలో ఐదు ఫ్లైవోవర్‌లకు అనుమతి లబించిందని మార్చి మొదటి వారంలో పనులు ప్రారంబించగలమని అన్నారు. సైన్స్ పార్క్ అబివృద్దికి రూ 18కోట్లు రూపాయలతో నిర్మిస్తామని అన్నారు. కడియం నర్సరీ రైతులకు విద్యుత బకాయిలు చెల్లించనవసరం లేకుండా ముఖ్యమంత్రిని కలిసి అనుమతులు తీసుకొచ్చామని అన్నారు. పట్ట శాసన సభ్యులు అకుల సత్యన్నారాయణ మాట్లాడుతూ పేదలకు 4200ఇళ్ళు నిర్మాణం జరుగతూందని మరో 3675ఇండ్లు మంజూరైనాయని అన్నారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే ఇళ్ళ నిర్మాణం వేగవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామక్రిష్ణా రెడ్డి, నిడదవోలు శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు, గోపాలపురం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు, మేయర్ పంతం రజనీ శేషసాయి, గూడా చైర్మన్ గన్ని క్రిష్ణ, శాసన మండలి సభ్యులు మంతెన వెంకటసత్యన్నారాయణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, కాపుకార్పోరేషన్ చైర్మన్ యర్రా వేణుగోపాల నాయుడు పాల్గొన్నారు.

శివరాత్రికి ఘాట్‌లు సిద్ధం: ఇన్ చార్జ్ కమిషనర్

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని పుణ్య స్నానాలు అచరించే భక్తులకు అన్ని ఘాట్‌లు సిద్ధం చేసామని రాజమహేంద్రవరం ఇన్‌చార్జ్ కమీషనర్ ఎన్‌వివి సత్యన్నారాయణ అన్నారు. వివిద ఘాట్‌లను పరిశీలించిన అనంతరం అధికారులకు పలు సూచనలు చేసారు. మార్కండేయ స్వామి, పుష్కర, వీఐపీ, ఘాట్‌లలో పారిశుద్యం, స్త్రీలు బట్టలు మార్చుకోను గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీటి సదుపాయం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది, పారిశుద్య సిబ్బంది అందుబాటులో ఉండి విదులు నిర్వహించాలని అన్నారు. అయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాండు రంగారావు, శైలజావల్లి, నారాయణరావు, శ్రీనివాసరావు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

వారు నాకు జూనియర్లు : రజనీ, కమల్‌పై విజయకాంత్ వ్యాఖ్య



చెన్నై, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ప్రముఖ నటులు రజనీకాంత్, కమల్‌హాసన్ రాజకీయాల్లో తనకు జూనియర్లని డీఎండీకే అధ్యక్షుడు విజయకాంత్ మరోసారి ఎద్దేవా వేశారు. చెన్నై, అంబత్తూరులో ఆదివారం రాత్రి జరిగిన డీఎండీకే నిర్వాహకుడి దుకాణ ప్రారంభోత్సవంలో విజయకాంత్, ఆయన సతీమణి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. తర్వాత విజయకాంత్ మాట్లాడారు. వైద్యవిద్య ప్రవేశాలకు నీట్ పరీక్షలు తప్పనిసరిగా ఉండాలని, అప్పుడే డొనేషన్లు ఇచ్చి చదువుకునే దుస్థితి పేద విద్యార్థులకు ఉండబోదని తెలిపారు. రూ.50 లక్షలు చెల్లించి పేద విద్యార్థులు చదువుకోగలరా? అని ప్రశ్నించారు. తమిళనాడులో భాజపా కాలు మోపనుందని పలువురు అభిప్రాయపడు తున్నారని, అయితే కాలు కాదు కదా...చేయి కూడా మోపలేదని చమత్కరించారు. సినిమా రంగంలోనే రజనీకాంత్, కమల్‌హాసన్ తనకు సీనియర్లు అని, రాజకీయల్లో మాత్రం తనకు జూనియర్లే అని ఎద్దేవా చేశారు. వారు రాజకీయాల్లో విజయం సాధించలేరని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో డీఎండీకే ఒంటరిగానే పోటీ చేయనుందని మరోసారి స్పష్టం చేశారు.

జిపిఎస్‌తో భూకంపాల విశ్లేషణ: డా.రత్నాకర్

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: భూగర్భ ప్రకంపనల తీవ్రతను, సమయం, ప్రదేశాలను శాస్త్రీయంగా విశ్లేషించటానికి జిపిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం భూగర్భ శాస్త్ర విభాగం హెచ్‌ఓడి డా రత్నాకర్ అన్నారు. కుంచనపల్లి ఏపి విపత్తుల నివారణ సంస్థ ఆవరణలో భూకంపాల విశ్లేషణపై వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. రత్నాకర్ మాట్లాడుతూ భూకంప తీవ్రతను గతంలో రిక్టర్ స్కేల్‌పై తెలుసుకునేవారని, ప్రస్తుతం సిస్మోగ్రాఫ్ ద్వారా తెలుసుకోగలుగుతున్నామన్నారు. ఇప్పటివరకు భూకంపాలను ముందుగా గుర్తించే వ్యవస్థ అందుబాటులో లేదన్నారు. ఏపిలో 7 జిల్లాల్లో జిపిఎస్ రిసీవర్లు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. గుంటూరు, బాపట్ల, మచిలీపట్నం, నర్సాపురం, కాకినాడు, ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో జిపిఎస్ రిసీవర్లను అమర్చితే భూకంపాలను


భూకంపాల విశ్లేషణ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రత్నాకర్

సులభంగా గుర్తించడానికి అవకాశం వుంటుందన్నారు. పోలవరం వంటి సాగునీటి ప్రాజెక్టుల వద్ద భూకంప విశ్లేషణ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నారు. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలను భూకంపాలను తట్టుకునేలా నిర్మించటానికి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తే వారి తల్లిదండ్రులకు వారు విశ్లేషిస్తారని తద్వారా కొంత మేర ఆస్థి, ప్రాణ నష్టాలు నివారించవచ్చన్నారు. ఈ వర్క్‌షాప్‌లు జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె శివశంకర్‌రావు, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రదాన శాస్త్రవేత్త డా శ్రీ నగేష్, ప్రొఫెసర్లు కెఎస్ రమేష్, డా ఆర్ రేవతి, డా కోటేశ్వరరావు, ఇన్‌కోసిస్ డిఎంజీ హెచ్ ఇ.పట్టాభిరామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో ఇఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణానికి కేంద్రం సానుకూలం

కేంద్ర మంత్రి సంతోష్‌కుమార్ గాంగ్వర్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ


ఢిల్లీలో సోమవారం కేంద్ర మంత్రి సంతోష్‌కుమార్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ

ఏలూరు-ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇఎస్ఐ ఆసుపత్రులు నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర కార్మిక,ఉపాధి కల్పన శాఖా మంత్రి సంతోష్‌కుమార్ గంగ్వార్, ఆ శాఖ ఉన్నతాధికారులను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన, శిక్షణ శాఖా మంత్రి పితాని సత్యనారాయణ చేసిన విజ్ఞప్తికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన, శిక్షణ శాఖ మంత్రి పితాని సత్యనారాయణ కేంద్ర కార్మిక,ఉపాధి కల్పన శాఖా మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్‌ను సోమవారం న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ఇఎస్ఐ ఆసుపత్రుల స్థాయి పెంపుదల, నూతన డిస్పెన్సరీలు మంజూరు, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, చంద్రన్న భీమా పథకం అనుసంధానానికి, నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో విద్యార్థుల డేటా పొందుపరిచే అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించినట్లు మంత్రి పితాని వివరించారు. ప్రధానంగా విశాఖపట్నంలో నిర్మాణానికి మంజూరు చేసిన 500 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర రాజధాని అమరావతి సూపర్ స్పెషాలిటీ ఇఎస్ఐ ఆసుపత్రిని 300 పడకలతో విజయవాడలోని ఇఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని విజయనగరంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన భూములను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అందజేసినందున ఈ ఆసుపత్రుల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని సత్వర నిర్మాణం చేసి కార్మికుల సంక్షేమానికి సహకరించాలని కేంద్ర మంత్రిని, ఆ శాఖ అధికారులను కలిసి సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. తిరుపతిలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తి కావచ్చినందున ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రావలసిందిగా కేంద్ర మంత్రిని ఆహ్వానించగా తన అంగీకారాన్ని తెలియజేస్తూ ఏప్రిల్ నెల 2వ వారంలో ప్రారంభోత్సవానికి రానున్నట్లు మంత్రి అంగీకరించినట్లు చెప్పారు. రాజమండ్రిలో వున్న 50 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్పు చేసి, ఇందుకు అవసరమైన భవన నిర్మాణ పనులను చేపట్టాలని కోరామన్నారు. రాష్ట్రంలో 3 పడకలు, 6 పడకలు స్థాయి గల 25 డిస్పెన్సరీలను మంజూరు చేసి అవసరమైన వైద్యులను, సిబ్బందిని నియమించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి వెంట రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన,శిక్షణ శాఖ కమిషనర్ వరప్రసాద్, ఇఎస్ఐ ఆసుపత్రుల సంచాలకులు డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

భిక్షమెత్తుకుని మరుగుదొడ్డి నిర్మించుకున్న మహిళ

చెన్నై, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : జాతిపిత మహాత్మా గాంధీ కల సాకారం చెయ్యాలని, దేశాన్ని స్వచ్ఛ భారత్‌గా తీర్చిదిద్దాలని కేంద్రం ఎన్నో కార్యక్రమాలు తీసుకువస్తోంది. బహిరంగ మల విసర్జన రూపుమాపేందుకు ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మాణాలు చేపడుతోంది. అయితే కొందరు కింది స్థాయి ఉద్యోగులు, అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈ ఘటన. నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మహిళ తన ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు నిధులు ఇవ్వాలంటూ అధికారులను ఆశ్రయించింది. వారు స్పందించకపోవడంతో భిక్షమెత్తుకుని మరీ మరుగుదొడ్డిని నిర్మించుకుంది. బీహార్‌లోని సుపాల్ జిల్లా పత్రా ఉత్తర్ గ్రామానికి చెందిన అమీనా ఖతూన్ పెళ్లయిన కొన్నేళ్లకే భర్తను కోల్పోయింది. కూలి పనులు చేసుకుంటూ కొడుకుతో కలిసి జీవిస్తోంది. నిరుపేద, ఒంటరి మహిళ అయినప్పటికీ తన ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలనుకుంది. దానికి అవసరమయ్యే నిధుల కోసం స్థానిక అధికారులను ఆశ్రయించింది. అయితే అమీనా దరఖాస్తును ఆధికారులు పట్టించుకోలేదు. చేతిలో పాసా లేదు. మరి మరుగుదొడ్డి నిర్మించుకోవడం ఎలా..? అయినా అమీనా వెనుకడుగు వెయ్యలేదు. సమీప గ్రామాల్లో భిక్షాటన చేసి తన నిర్మాణానికి అవసరమయ్యే డబ్బును సమకూర్చుకుంది. ఆమొత్తంతో మరుగుదొడ్డిని నిర్మించుకుంది. ఆమె పట్టుదల చూసిన గ్రామంలోని మేస్త్రీ, కూలీలు..ఎలాంటి డబ్బులు తీసుకోకుండానే ఆమెకు మరుగుదొడ్డి నిర్మించారు. అమీనా గురించి తెలుసుకున్న జిల్లా అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు.

కేంద్ర సాయాన్ని ప్రజలకు నేరుగా వివరిస్తాం: జమ్ముల శ్యాంకిషోర్

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారాన్ని ప్రజలవద్దకు నేరుగా వెళ్లి వారికి వివరిస్తామని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా తమ మిత్రపక్షం తెలుగుదేశం పార్టీ ఎంపీలు రాష్ట్రానికి



సమావేశంలో మాట్లాడుతున్న జమ్ముల శ్యాంకిషోర్

ఎటువంటి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేసిందని ఆరోపిస్తూ పార్లమెంటులో, బయట తమపై నిందలు వేస్తూ దీనిపై యుద్ధం చేస్తామని ప్రకటనలు, హెచ్చరింపులు చేస్తున్నారని దీంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. మిత్రపక్షంగా వున్న తెలుగుదేశానికి ఇది తగనిపని అని ఆయన సూచించారు. రాష్ట్రానికి వచ్చే నిధులను ముష్టిగా పోల్చడాన్ని ఆయన తప్పుపట్టారు. వైసిపితో కలిసి పనిచేస్తున్నామని బిజెపిపై నిందారోపణలు చేసే తెలుగుదేశం, వైసిపి పార్టీతో కలిసి ధర్నా, నిరసన ప్రదర్శనలు చేయ దంలో అంతర్యమేమిటంటూ ప్రశ్నించారు.

నేడే శివరాత్రి జాగరణ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పంచభూత లింగాలల్లో వాయులింగేశ్వరుడి స్వయంభువగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి.ఈ నెల 20 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది భారీ ఏర్పాట్లు చేసారు.ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే జనజాగరణకు గాను సోమవారం ఉదయం ప్రభుత్వం నుంచి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు శాస్త్రోక్తం గా పట్టు వస్త్రాల్నిస్వామి అమ్మవార్లకు రాత్రి నిర్వహించే నందిసేవకు పట్టు వస్త్రాలను అందించారు.గత ఏడాది లక్షమంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు కాబట్టి ఈ ఏడాది కనీసం రెండు లక్షల మంది దర్శనం చేసుకుంటారని భావిస్తూ అధికారులు ఏర్పాట్లు చేసారు.

తెలుగు రాష్ట్రాలకు శివరాత్రి శోభ

భక్తుల రాకతో కిటకిటలాడుతున్న శైవ క్షేత్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినానికి తెలుగు రాష్ట్రాలు ముస్తాబయ్యాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యే వేడుకలకు రెండు రాష్ట్రాలలోని శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ శైవక్షేత్రాలైన కర్నూలు జిల్లా శ్రీశైలం, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మంత్రి మాణిక్యాలరావు ప్రభుత్వం పక్షాన పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆదిదంపతుల వాహన సేవలో పాల్గొన్నారు. నెలూరు జిల్లా వెంకటగిరికి చెందిన దాతలు రూపొందించిన శ్రీకాళహస్తీశ్వరాలయ క్షేత్ర సీడీలను మంత్రి ఆవిష్కరించారు. రూ.250 కోట్ల వ్యయంతో బృహత్ ప్రణాళికతో ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఆలయ సమీపంలోని స్వర్ణముః నదిని ఏడాదిలోగా అభివృద్ధిపరచి నీటితో కళకళలాడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే, తెలంగాణలోని వేములవాడ, చెర్వుగట్టు దేవాలయాలలో భక్తులు పరమ శివుని దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున ఒంటి గంట నుంచే ఆలయాలకు భక్తులు రానున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కీసరగుట్టలో శివరాత్రి సం దర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీభవానీ రామలింగేశ్వరస్వామిని దర్శించు కోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.

హంస, శుకవాహనాలపై సోమస్కంద మూర్తి,జ్ఞానమ్మ


సోమవారం హంస, శుకవాహనాలపై ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు.సోమాస్కందమూర్తి అయిన శ్రీకాళహస్తీశ్వరుడు బంగారు హంసవాహనంపై భక్తుల మనోరథం తీర్చటానికి గ్రామోత్సవానికి రాగా దేవేరి చిలుక వాహనంపై దర్శన మిచ్చారు. ఈ ఉత్సవాలతోపాటు ఉభయదారులు, ఇఒ డి.భ్రమరాంబ, ఎఇఒ శ్రీనివాసులురెడ్డి, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి,దపేదార్లు రాజ హాజరయ్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది.

శ్రీశైల మహాక్షేత్రంలో బ్రహోత్సవ శోభ

శ్రీశైలం టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: భ్రామరీ సమేతుడైన ముక్కంటి కొలువైన శ్రీశైల మహాక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవ శోభతో అలరారుతోంది. శివదీక్షస్వాములతో క్షేత్రం నిండి పోయింది. బ్రహ్మోత్సవాల్లో ఏడవరోజైన సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆది దంపతులు పుష్పాలంకృతమైన గజవాహనం పై శ్రీగిరి పర్వతాన విహరించారు. సుమారు 2లక్షలకుపైగా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా. **మల్లన్నసేవలో జగద్గురుపీఠాధిపతి :** మహాశివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా శ్రీమల్లికార్జునస్వామి వారిని శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి


గజవాహనంపై స్వామి,అమ్మవార్లు

దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన గోపురం వద్ద అలయ అధికారులు, వేదపండితులు పూర్ణ కుంభస్వాగతం పలికారు.

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

వేములవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవోపేతంగా సోమవారం ప్రారంభమయ్యాయి. తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలు చాటేలా వేడుకలను వైభవంగా నిర్వహించడానికి దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. సోమవారం సాయంత్రం రాజన్న క్షేత్రానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇద్రకరణ్‌రెడ్డి చేరుకుని జాతర ఏర్పాట్లను పరిశీలించారు. పొరుగు రాష్ట్రాల నుండి మూడు లక్షల మంది భక్తులు జాతరకు వస్తారని అధికారలు అంచనా వేస్తున్నారు.మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్,ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు,ఎస్పీ విశ్వజిత్‌లు స్వయంగా పర్యవేక్షిస్తునా న్నరు. మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారికి ఉదయం 6 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అదేవిధంగా ఉదయం 8.30లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలను దేవాదాయశాఖ మాత్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్వామి వారికి సమర్పించనున్నారు. సాయంత్రం 6 గంటలకు అద్దాలమండంలో మహాలింగార్చన,రాత్రి 11.30 లకు 11 మంది రుత్వికులచే మహాన్యస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత భకిశ్రద్ధలతో నిర వ్రహిస్తారు.మూడు రోజులపాటు జరిగే జాతర నేపథ్యంలో ఆలయంలో జరిగే అన్ని అర్జిత సేవలను నిలిపి వేశారు.



శ్రీవారికి రూ.10.33లక్షలు విలువైన మారుతీకారు విరాళం

తిరుమల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్తప్రతినిధి: ఇష్టదైవం తిరుమల శ్రీవారికి 10.33లక్షల రూపాయలు విలువైన మారుతీకారును ఓ భక్తుడు విరాళంగా అందజేశారు. అనంతపురంకు చెందిన దుర్గా ఆటోమేటివ్స్ అధినేత వెంకటేశ్వరరావు ఈ విలువైన కారును బహుకరించారు. ఆలయం ఎదుట సోమవారం ఉదయం కారుకు పూజలు నిర్వహించారు. తాళాలను ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్‌కు అందజేశారు. ప్రతి సంవత్సరం తన షోరూమ్‌నుంచి ఒక కారును శ్రీవారికి కానుకగా అందిస్తున్నట్లు దాత వేం కటేశ్వరరావు తెలిపారు.

తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 7గంటలు

తిరుమల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఏడుకొండల్లో భక్తుల రద్దీ మోస్తరుగా వుంది. వారాంతపు సెలవులతో గత రెండురోజులు పెరిగిన భక్తులతో తిరుమలగిరులు కిటకిటలాడాయి. సోమవారం ఉదయానికి ఓమోస్తరుగా భక్తులు వున్నారు. సోమవారం సాయంత్రానికి స్వామివారి సర్వదర్శనానికి వైకుంఠం-2లో 19 కంపార్టుమెంట్లునిండి ,సర్వదర్శనానికి 7గంటలు పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46,920వేలమంది



భక్తులు స్వామివారిని మహాలఘుదర్శనంలో దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో సుమారు 3.38కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. కాగా టిటిడి ట్రస్టులకు 14.19 లక్షలు రూపాయలు విరాళాలు అందాయి.

పాక్‌కు గుణపాఠం చెబుతాం: రక్షణ మంత్రి నిర్మల



జమ్ము సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంజవాన్ దాడిలో గాయపడిన సైనికులను సోమవారం పరామర్శించటానికి వచ్చిన రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్

- సంజవాన్‌దాడి వెనుక జైష్ ఇ మొహమ్మద్ హస్తం
- స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.. పాక్‌పై ఎదురుదాడి తప్పదు
- త్వరలో పాక్‌కు శృంగభంగం తప్పదు రక్షణమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త: పాకిస్తాన్ అనాలోచితంగా చేసిన సంజవాన్‌లో భారత సైనికులపై చేసిన దాడిని భారత్ సీరియస్‌గా తీసు కుంది. సోమవారం జమ్ములో చికిత్స పొందుతున్న సైనికులను పరామర్శించంటానికి వచ్చిన రక్షణశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పాకిస్తాన్‌పై తీవ్రంగా మండి పడ్డారు. దీని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని పాక్‌ను హెచ్చరించారు. సంజవాన్‌దాడి వెనుకు జైష్ ఈ మోహమ్మద్ అధిపతి మసూద్ అజార్ హస్తం ఉందని , అతనే దాడిని రచించాడు అనటానికి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ప్రస్తుతం అధికారులు వాటి సేకరణలో మునిగి ఉన్నారని అన్నారు. ఇప్పటికే చాలా ఆధారాలను సేకరించారని వాటిని వివిధ ఇతర డేటాబేస్‌లతో క్రోడీకరిస్తున్నారని తెలిపారు. ప్రతీసారీ దాడులు జరిగినపుడు ఆధారాలు సేకరించి పాక్‌కు చూపించి ఒప్పించటం ఎప్పుడూ జరిగే తంతు అని అయితే పాక్‌కు మాత్రం ఎప్పుడూ బుద్ధిరాదని తీవ్రంగా విమర్శించారు. పాకిస్థాన్‌కు త్వరలో శృంగభంగం తప్పదనిఅన్నారు. ఇదుదేశాల నడుమ సరిహద్దుల్లో శాంతి విలసిల్లాలంటే ఇరు దేశాలూ తక్షణ చర్చలు జరపాలని అప్పుడే రెండు వైపులా జరుగుతున్న నరమేధం ఆగుతుందని జమ్ము కాశ్మీర్ సిఎం మెహబూబా ముఫ్తీ ఆదివారం వ్యాఖ్యానించారు. అమె గత కొద్దికాలంగా ఇరు దేశాలు తక్షణం కాశ్మీర్ సమస్యను పరిష్కరించు కొనేందుకు చర్చలు జరపాలని ఇరుపక్షాలకూ విజ్ఞప్తులు చేస్తు న్నారు. సంజువాన్ దాడి నేపథ్యంలో ఆమె మళ్లీ అదే మాటను చెప్పారు. ఇప్పటికే కాశ్మీర్ సమస్యపై పలు దఫాలుగా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. అయితే చర్చలు జరుగుతున్నంత సేపూ సరిహద్దుల్లో మౌనంగా ఉండే పాక్ చర్చల అనంతరం మూర ంగా కాల్పుల ఒప్పందాలను ఉల్లఘించటంతో సమస్య ఎప్పటికప్పుడు మొదటికి వస్తూనే ఉంది. 2018 కొత్త సంవత ్సరం మొదటిరోజునుండే ఉల్లం ఘనలకు పాల్పడుతున్న పాక్‌పై ఇక మెతక వైఖరి విడనాడేలా భారత్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోందని పరిశీలకులు అంటున్నారు.

ఎస్సీ వర్గీకరణపై ఉపరాష్ట్రపతి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సుప్రీం కోర్టు ధిక్కరణ: మాలమహానాడు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఆర్టికల్ 341 స్ఫూర్తికి వ్యతిరేకమని, వర్గీకరణ(ఎబిసిడి) దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించినా ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ఎంఆర్‌పిఎస్‌కు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణపై ఆయన మాట్లాడడం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని, మాలమహానాడు గుర్తు చేసింది. సోమవారం మాలమహానాడు గౌరవ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగ బద్దమైన పదవిలో ఉన్న వెంకయ్యనాయుడు రాజకీయాలు మాట్లాడడం ఎంఆర్‌పిఎస్ ఏజెంట్‌గా వ్యవహరించడం రాజ్యాంగాన్ని అవమానిచ్చినట్లుగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా ఉపరాష్ట్రపతి హోదాను కించపరిచినట్లేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. వర్గీకరణ పేరుతో రాజకీయాలు చేయాలనుకుంటున్న వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో అధికారం చేపట్టాలన్నారు. ఉన్నతమైన పదవికి కళంకం తీసుకువచ్చిన వెంకయ్యనాయుడు భారత ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. బహిరంగా క్షమాపణ చెప్పకపోతే వెంకయ్యనాయుడు పర్యటనలు అన్ని మాలలు నిరసన వ్యక్తం చేస్తామన్నారు. ఉపరాష్ట్ర పదవిని తాము అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగాన్ని గౌరవించే వ్యక్తులుగా పూర్తి గౌరవంతో ఉంటా మని, వ్యక్తిగతంగా ఒక సామాజిక వర్గాన్ని, కులాల మధ్య చిచ్చుపెట్టెలా వ్యవహరిస్తున్న వెంకయ్య నాయుడుపై చర్యలకు ఎందరికు తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత ఆశయాలను ధ్వంసం చేసే వెంకయ్యనాయుడుపై చర్యలపై దళితుల ఐక్యపోరాటాలు చేయాలని మాల మహానాడు పిలుపునిస్తున్నట్లు కృష్ణస్వరూప్ పేర్కొన్నారు.

నాగాలాండ్ సిఎం అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక

కోహిమా,ఫిబ్రవరి 12: నాగాల్యాండ్‌ముఖ్యమంత్రి అభ్యర్థి నైపియు రియో నాగాలాండ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఎలాంటి వ్యతిరేకతలేకుండా సులువుగా ఎన్నికయ్యారు. బిజెపి మిత్రపక్షం అభ్యర్థిగా కూడా రియో కొనసాగారు. నాగాల్యాండ్ లోని ఉత్తర అంగామి-2 అసెంబ్లీనియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆయనకు ఉన్నఏకైక ప్రత్యర్థి నామినేషన్‌ను సోమవారం ఉపసంహరించుకోవడంతో రియో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రియోకు ఇలాంటి విజయం వరుసగా రెండోసారి కూడా దక్కింది. ప్రస్తుతం నాగాలాండ్‌కు ఉన్న ఏకైక లోక్‌సభ సభ్యునిగా కొనసాగుతున్న రియో 1998లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యారు. ఇతర పార్టీలు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చినతరునంలో రియో కాంగ్రెస్‌అభ్యర్థిగా పోటీయేలేకుండా ఎన్నిక య్యారు. ఈసారి కొత్త ప్రాంతీయ పార్టీ అభ్యర్థిగా పోటీచేసారు. నేషనలిస్ట్ డెమొక్రటివ్‌ప్రొగ్రెసివ్‌పార్టీ (ఎన్‌డిపిపి)తరపున పోటీచేసారు. బిజెపితో ఎన్నికలకుముందే అవగాహనకు వచ్చింది. ఇక నాగాపీపుల్స్‌ఫ్రంట్ అభ్యర్థి తన నామినేషన్‌ను సోమవారం ఉపసంహరించుకున్నారు. దీనితో ఎన్‌డిపిపి అభ్యర్థి విజేతగా ఎన్నికయినట్లు నాగాలాండ్‌ముఖ్య ఎన్నికల అధికారి అభిజిత్‌సిన్హా వెల్లడించారు. ఎన్‌పిఎఫ్ అధికారప్రతినిధి సెబాస్టియన్ జుంవూ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి చుప్‌ఫువో అంగామి నిర్ణయంపై ఆశ్చర్యపోయిందని, అయితే ఆయనకు అవకాశాలు చాలా తక్కువ ఉన్నట్లు గ్రహించినట్లు ఆయన చెప్పారు. ఎన్‌డిపిపి నేతలు బిజెపి సంయుక్తంగా రియో విజయం కూటమికి మరింత నైతిక బలం చేకూర్చిందన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ముందే విజయం వస్తుందని ఊహించలేదని రియో అన్నారు. ఈ ఎనికతో 27వ తేదీజరిగే పోలింగ్‌లో మరింత విజయావకాశాలు మెరుగుపడతాయని అన్నారు. 2014లో రియో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. 11ఏళ్లపాటు అంటే 2003నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగారు. అయితే అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లోనికి వచ్చేందుకు విఫలయత్నం చేసారు. తిరిగి తాజాగా ఈసారి ఎన్నికయ్యారు. ఎన్‌పిఎఫ్‌నుంచి రియో వేరపడి ఎన్‌డిపిపి పార్టీని ఏర్పాటుచేసారు. 1998లో రియో, థేరీలు 43 కాంగ్రెస్ అభ్యర్థుల్లో గెలిచిన అభ్యర్థులుగా నిలిచారు. ఎన్‌పిఎఫ్‌నుంచి రియో తొలగి వేరుకుంపటి పెట్టుకున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న కెవేఖాపే థేరీతో కలిసి స్థాపించిన ఎన్‌పిఎఫ్ పార్టీనుంచి వేరుపడి ప్రస్తుతం ఎఎన్‌డిపిపిలో చేరారు.



సోమవారం రాజేంద్రనగర్‌లో ప్రదర్శనను తిలకిస్తున్న కేంద్రమంత్రి రాం కృపాల్ యాదవ్

గ్రామీణ యువతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు

కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి రాం కృపాల్ యాదవ్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఉపాధి పథకాలను గ్రామీణ ప్రజలకు అందించాల్సిన అవసరముందని కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి రాంక్రిపాల యాదవ్ అన్నారు.సోమవారం రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్‌ను ఆయన సందర్శించారు.ఈ సంధర్భంగా జరిగిన పైనాన్సి ంగ్ స్మాల్ ఎంటర ప్రైజెస్ ఫర్‌రూరల డెవలఫ్‌ఎమంట్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి గ్రామీన యువతకు అనేక ఉపాధి అవకాశలను కల్పిస్తుం దన్నారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ పరిధిలో రూరల్ టెక్నాలజీ పార్కును ఆయన సందర్శిచారు.అక్కడ నిరుద్యోగ యువతకు అందిస్తున్న శిక్షణను అడిగి తెలుసుకున్నారు.కొత్తగా నిర్మించనున్న మోడ్రన్ మినీ ట్రైనింగ కం కాన్ఫరెన్స్ హాల్, 3కేడబ్ల్యు సోలార్ పవర్ జనరేషన్ యూనిట్లకు మంత్రి శంకుస్థాపన చేశారు.రూరల్ టెక్నాలజీ పార్కులో శిక్షణ పొందుతున్న సూర్యమిత్ర సభ్యులతో సమావేశమై శిక్షణ అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.సోలార టెక్నాలజి దేశానికి ఎంతో అవసరంఅన్నారు.అనంతరం సోలార్ డీ హైడ్రేషన్ అండ కూలింగ్ టెక్నాలజి,మష్రూం కల్టివేషన్,హ్యాండ్ మేడ్ పేపర్,ఎథినిక్ బ్యాగ్స్,హాని ప్రాసెసింగ్,హోం బేసుడ్ ప్రొడక్ట్స్,నీం ఆయిల్ ఎక్స్‌టెన్షన్ వంటి చిన్న తరహా పరిశ్రమలను పరిశీలించారు.గ్రామీణ పేదరిక నిర్మూలనలో రూరల్ టెక్నాలజీ పార్కు ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను అభినందించారు.రూరల్ టెక్నాలజీ పార్కులో ఉన్న పర్యావరణానికి ఇబ్బంది లేకుండా నిర్మించిన గృహ నమూనాలను పరిశీలించారు. ఫిబ్రవరి 12 నుంచి 16వ తేదివరకు బంగ్లాదేశ్,ఇ ండియా,నేపాల్, శ్రీలంకకు చెందిన 35 మందికి గ్రామీణ ప్రాంతాల అభివృద్దిలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు,నీటి నిర్వాహణ,యాజమాన్య పద్దతుల గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డబ్ల్యుఆర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీకి చెందిన ఉన్నతాధికారులు డాక్టర జ్ఞానముద్ర, డా.శ్రీకాంత్,డా.రమేష్,శక్తివేల్,మహ్మద్ ఖాన్,బిఎన్ మణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమీపిస్తుండడంతో చంద్రబాబు నాటకాలు

సిఎం చేతకానితనంవల్ల రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం:

వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: కేంద్రంలోని ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు అసమర్థత, అవకాశవాదం, స్వప్రయో జనాలు, స్వలాభంకోసం రాజీపడటం వల్ల ఒకవైపు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగితే ఆ అన్యాయాన్ని వైఎస్సా ర్సీ కాంగ్రెస్ పార్టీతో సహా విపక్షాలు, ఐదు కోట్ల మంది ప్రజలు ఏకమై ప్రశ్నిస్తుంటే టిడిపి మాత్రం ఏదో సాధించి నట్లు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపి గల్లా జయదేవ్ అటూ, ఇటూకానీ ప్రసంగం చేస్తే, ఊరేగింపులు, సత్కారాలు, సన్మానాలు చేయడం హాస్యాస్పదం అన్నారు. గల్లా జయదేవ్‌కు సన్మానం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది తెలుగు ప్రజలను నవ్వులు పాలు చేసేదిగా ఉందన్నారు. చంద్రబాబు వైఖరి, అస మర్థత, భయపడేతత్వం వల్ల ఆంధ్రజాతి నష్టపోతుం దన్నారు. హిట్లర్ వల్ల జర్మనీ జాతి ఎలా నష్టపోయిం దో చంద్రబాబు చేతగానితనంవల్ల ఆంధ్రజాతి నష్టపోతుందన్నారు. బడ్జెట్‌పై జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించకుండా సన్మానాల పేరుతో టిడిపి కొత్త నాటకాలను తెరదీసింది. బడ్జెట్ ప్రవేశపెట్టి 12 రోజుల గడిచిన మాట్లాడని చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే మడుగులో దాక్కున్న దుర్యోధనుడుగను తలపిస్తు న్నారన్నారు. నిజంగా అన్యాయం మీద ప్రశ్నించదలిస్తే కేంద్ర మంత్రులను ఇప్పటికీ, ఇంకా కొనసాగించే ఉండేవారు కాదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారనే ఎవరికి కనపడితేనే తప్పించుకు తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి స్థానంలో కూర్చొన్న వ్యక్తి వల్ల ఆరు కోట్ల ప్రజలు నష్టపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లనే రాష్ట్రం నాశనం అయిందని, ఈ రోజు ప్రజలు ఎక్కడ ఉంచాలో అర ్ధమయింద న్నారు. విభజన హామీలు నెరవేరక పోయినా, ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా నాలుగు సంవత్స రాలుగా మాట్లాడని చంద్రబాబు ఇప్పుడు బిజెపి మీద మిత్రభేదం అన్నట్లు వ్యవహరిస్తున్నా రన్నారు. నాలుగు సంవత్సరాలు మిత్రలాభం నడిపిన చంద్రబాబు ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారన్నారు.

అత్యంత భద్రతలో ఏడో నేత మోడీ

న్యూఢిల్లీ నుంచి ఆర్. రాజగోపాలన్ / ప్రభాతవార్త ప్రతినిధి

ప్రపంచంలో 7వ అత్యంత పటిష్టమైన భద్రతా వలయంలో అనునిత్యం తనపని తాను చేసుకునే వ్యక్తి ఎవరో తెలుసా !! ఆయనే మన ప్రధాని నరేంద్రమోడీ. ప్రధానులు, మాజీ ప్రధానుల భద్రతను ప్రతిక్షణం పర్యవేక్షిస్తూ.. మరింత పట్టిష్టపరచుతూ 1985నుండీ విశిష్టమైన సేవలను అందిస్తోంది ఎస్‌జిపి. అంటే ప్రత్యేక భద్రతా దళం. ప్రస్తుతం ఈ దళంలో 5600 మంది సభ్యులు ఉన్నారు. వీరందరినీ ఆర్మీ, సిఆర్‌పిఎఫ్,సిఐఎస్‌ఎఫ్ .. వంటి దళాలనుండి సేకరిస్తారు. మెరికెలలాంటి యువకులు చురుగ్గా కదులుతూ అత్యంత ఆధునికి ఆయుధాలతో ప్రధానికోసం అనునిత్యం వివిధ పద్ధతులలో భద్రతా వలయాలను సృష్టిస్తారు. కనీసం చీమ కూడా వీరికి తెలియకుండా పోలేదంటే నిజంగా నమ్మశక్యం కాదు. అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉమయోగిచే వీరు... ప్రతీ క్షణం ప్రధాని మోడీని 350 మంది బ్లాక్ క్యాట్ కమేండోలు కంటికి రెప్పలాగా కాపాడతారు. ఇప్పటికే మోడీపై ప్రపంచ వ్యాప్తంగా వివిధ ఉగ్రవాద సంస్థలు కన్నేసి ఉంచాయి. కొన్ని ప్రత్యక్షంగానో పరోక్షంగానో దాడి చేస్తామని కూడా ప్రకటించాయి...ఈ నేపథ్యంలో ప్రధాని ప్రతేక భద్రతాదళాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు మరింత నవీన పరుస్తోంది. దేశంలో రాబోయే నెలలలో పలు చోట్ల ఎన్నికల సభలు ఉండటం, విదేశీ కార్యక్రమాలు జరగాల్సి ఉండటం వీటన్నిటికీ ప్రధానికి అత్యంత పటిష్టమైన భద్రతను కల్పించటానికి ఎస్‌జిపి సిద్ధం. అప్పటికప్పుడు ఖరారయ్యే ప్రధాని అత్యవసర విదేశీ పర్యటనలకు భద్రతా వలయాన్ని నిర్మించటం... అకస్మాత్తుగా ప్రణాళికలలో లేని ప్రదేశాలను ప్రధాని సందర్శించాల్సి రావటం వంటవి ప్రత్యేక భద్రతా దళానికి అసలు సమస్యలు కావు. ఎందుకంటే మన ప్రధాని భద్రతా దళం అత్యంత పటిష్టం ఎప్పుడైఎలాంటి సవాలను ఎదుర్కొనటానికన్నా సర్వ సన్నధ ్ధం. అందుకే దేశ ప్రజలను ఎస్‌జిపి ఆకట్టు కొంటున్నది.

ప్రస్తుత టారిఫ్‌తో ఎస్‌పిడిసిఎల్‌కు రూ.18,504 కోట్ల లోటు

అవసరం ఉన్నప్పుడు విద్యుత్ వాడితే భూగర్భ జలాలు తగ్గవు

టిఎస్ ఇఆర్‌సి బహిరంగ విచారణలో పాల్గొన్న రైతులు,నిపుణులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి12: వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు వేగంగా పడిపోతాయని రైతు సంఘాలు తమ ఆవేదనను విద్యుత్ నియంత్రణ కమిషన్(టిఎస్ ఇఆర్‌సి) ముందు వెల్లడించాయి. విద్యుత్ సంస ్థల వార్షిక ఆర్థిక అవసరాలపై ఇఆర్‌సి సోమవారం ఫ్యాప్సీ భవన్‌లో బహిరంగ విచారణ నిర్వహించింది. ఇఆర్‌సి చైర్మన్ ఇస్మాయిల్ అలీఖాన్, సభ్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన విచారణలో తొలుత టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి జి.రఘు మారెడ్డి తమ అవసరాలు, టారిఫ్ ప్రతిపాదనపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను తెలుగులో ఇచ్చారు.టిఎస్ ఎస్‌పిడిసిఎల్ కు రూ.23,519 కోట్ల ఆదాయం కావాలని,ప్రస్తుత టారిఫ్‌తో రూ. 18,504 కోట్లు మాత్రమే వస్తుందని వివరించారు. మొత్తంగా రూ.4,222 కోట్లు లోటు ఉందని వివరించారు.ఓపెన్ యాక్సెస్ వినియోగదారులకు స్టాండ్ బై చార్జీలు, విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లకు కొత్త కేటగిరీని ప్రతిపాదించారు. 42,193 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉండగా, ఇందుకు రూ.18,433 కోట్లు వెచ్చించాలని, సగటున ఒక్కో యూనిట్‌కు రూ.4.37 ఖర్చవుతుందని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అవినీతిని ఉపేక్షించేది లేదని, అవినీతికి పాల్పడ్డ ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పలు మార్గాల ద్వారా అవినీతిపరులైన ఉద్యోగులను పట్టించాలని రఘుమారెడ్డి సూచించారు. 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, రైతులు తమకు అవసరమున్నప్పుడే వాడుకోవాలని సూచించారు. అలా వాడితే భూగర్భ జలాలపై ఆందోళన పడాల్సిన అవసరం ఉండదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్లు గతం కంటే తగ్గాయని స్పష్టం చేశారు. అనంతరం ఫ్యాప్సీ, దక్షిణ మధ్య రైల్వే,జిఎంఆర్ విమానాశ్రయం,ఇరిగేషన్ శాఖ ప్రతినిధులు, నిపుణులు వేణుగోపాలరావు, తిమ్మారెడ్డి, ఓపెన్ యాక్సెస్ విద్యుత్ ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు తమ వాదనలు,అభ్యంతరాలు వినిపించారు. ఫ్యాప్సీ ప్రతినిధి సుజాత మాట్లాడుతూ చార్జీలు పెంచకుండా డిస ్కంల ప్రతిపాదిత రూ.9,000 కోట్ల లోటును ఎలా పూడు స్తారని ప్రశ్నించారు.తప్పుడు లెక్కలతో మాయ చేస్తున్నారని ఆరోపించారు.విద్యుత్ కొనుగోలు, సౌర, పవన విద్యుత్, నిర్వహణ వ్యయం,క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలు,ఇతరత్రా వివరాలను సవివరంగా ఎందుకు ఇవ్వడం లేదని,జెన్‌కో స్టేషన్లు బ్యాక్ డౌన్ చేస్తే, దాని ఖర్చు ఎవరు భరించాలని నిలదీశారు. వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేటగిరీ1లో ఇళ్లు కట్టుకుంటా మంటే తాత్కాలిక కనెక్షన్ పేరుతో బాదుడెందుకని ప్రశ్నించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి జివి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైలుకు తమ కంటే పది పైసలు తక్కువ చార్జీలు విధించారని, తమ చార్జీలను రూ.4.05కు తగ్గించాలని కోరారు. నిపుణులు వేణుగోపాలరావు మాట్లాడుతూ డిస్కంల రెవెన్యూ లోటును గత మూడేళ్లుగా కృతిమంగా పెంచుతున్నారని ఆరోపించారు. జల విద్యుత్‌ను ఎందుకు తగ్గించారో చెప్పాలని ప్రశ్నించారు. ఏపీ డిస్కింల నుంచి తెలంగాణ జెన్‌కోకు రావాల్సిన బకాయిలెంతో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నిపుణులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా 5శాతం మాత్రమే పెరిగే అంచనాలు, ఈసారి 10శాతం ఎందుకు పెంచారని ప్రశ్నించారు. చత్తీస్‌గఢ్ విద్యుత్,సింగరేణి విద్యుత్ కంటే జెన్‌కో ప్లాంట్ల చార్జీలెందుకు ఎక్కువగా ఉనా ్నయని అడిగారు. కిసాన్ ఖేత్ మజ్దూర్ యూని యన్ అధ ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ టవర్ల నిర్మాణంలో రైతులకు సముచిత పరి హారం ఇవ్వడం లేదని, దీనిపై గతంలో ఉన ్న ఆదేశాలను ఏ కలెక్టర్ కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మిగులు విద్యుత్ ఉంటే తక్కువ ధరకే కరెంట్ ఇవా ్వలని సూచించారు. స్వామి జగన్మాయానంద మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అవినీతిని నివారించాలని కోరారు. చిన ్న చిన్న సాంకేతిక తప్పిదాలు రైతుల పాలిట శాపాలవుతున్నాయని,గ్రామాల్లో వ్యవస్థ బలోపేతంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. లేకపోతే ఎన్ని ఉదయ్ పథకాలొచ్చినా 50 ఏళ్లయినా డిస్కంలు బాగుపడవని అభిప్రాయ పడ్డారు. ఇరిగేషన్ శాఖ తరఫున ప్రతినిధి బల్వంత్ జోషి మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే, మెట్రో రైలు కంటే కూడా ఎక్కువ చార్జీలు వేశారని, బంగారు తెలంగాణ సాధనలో ఆయకట్టు పెంపు,తాగు,సాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరివ్వడానికే ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నారని స్పష్టం చేశారు. రైతు సంఘాల నేతలు దొంతి నరి ్సంహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాణిక్‌రెడ్డి,నారాయణరెడ్డి తదితరులు మాట్లాడుతూ అవినీతి క్షేత్ర స్థాయిలో పెరిగిపోయిందన్నారు. భూగర్భ జలాల తగ్గుదలపై ఆందోళన వ్యక్తం చేశారు.అధికారుల తప్పిదాలను రైతుల ఖాతాలోకి నెడుతూ పబ ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం పలు అంశాలపై రఘుమారెడ్డి అనుమానాలు నివృత్తి చేశారు.

22న తిరుపతిలో బిసి విద్యార్థి, యువజన సంఘం భారీ బహిరంగ సభ

ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీవిద్యా నిధి పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలి:

బిసి లేజిస్లేచర్ కమిటీ చైర్మన్ వి.గంగాధర్‌గౌడ్, ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: బిసి విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న తిరుపతిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో బిసి లేజి స్లేచర్ కమిటి చైర్మన్ వి.గంగాధర్‌గౌడ్, కమిటి సభ్యు లు ఆర్,కృష్ణయ్య, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, ఫరూక్ హుస్సేన్ తదితరులు ఈ బహిరంగ సభకు సంబంధించిన డిమాండ్ల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం గంగాధర్‌గౌడ్, ఆర్.కృష్ణయ్య తదితరులు మాట్లాడుతూ తెలంగాణ, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లుగా ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని, విదేశీ విద్య నిధి పథకాన్ని జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి బిసి లేజెస్లేచర్ కమిటి ద్వారా నివేదకను అందజేస్తామని చెప్పారు. ఈ పథకాలు అమలు ద్వారా బిసి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి దోహదపడుతుందని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న లక్షా 50 వేల ఉద్యోగాలు, కేంద్రంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలగు రాష్ట్రాలలో ఉన్న కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, ఇందుకోసం అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.భూపేష్ సాగర్, బిసి విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి గజేందర్, బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.రామలింగం, బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వి.గంగాధర్‌గౌడ్, ఆర్.కృష్ణయ్య, చితా ప్రభాకర్, బాలసాని లక్ష్మీనారాయణ, ఫరూక్ హుస్సేన్ తదితరులు

ఎపి విజ్ఞప్తులను ఖాతరు చేయని కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ

- కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనకు ముందే రాష్ట్రానికి అవసరమైననిధుల వివరాలను తెలిపిన ఎపి మంత్రి యనమల



నందిగామ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త: కేంద్ర తాజా ఆర్థిక బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయింపుకు సంబంధించిన ఎపి ప్రభుత్వం చేసిన ఏ ప్రతిపాదన విషయంలో ఆర్థిక మంత్రి అరుణ్‌జెట్లీ స్పందించలేదు. ప్రస్తుతం అధికార తెలుగుదేశం పార్టీ ఎంపీలు,కేంద్రమంత్రులు ఎపి బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై కేంద్రాన్ని నిగ్గదీస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక వెల్లడించిన సమాచారాన్ని గమనిస్తే అమరావతి పారిశ్రామిక క్యారిడర్ పరిధిలో నూతనంగా స్థాపించే పరిశ్రమలకు అయిదేళ్ళపాటు ఎక్సైజ్ సుంకం,ఆదాయపు పన్నుల్లో 100శాతం రాయితీని కల్పించాలంటూ బడ్జెట్ రూపకల్పనకు ముందు ఎపి ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు జెట్లీకి రాసిన లేఖను ఆయన పట్టించుకోలేదు. కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు ముందు గత నెల18న ఢిల్లీలో జెట్లీ ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో నిర్వహించిన సమావేశంలో యనమల చాలా స్పష్టంగా రాష్ట్రానికి అవసరమయిన నిధుల గురించి ప్రస్తావించి,వాటిని అత్యావసరంంగా విడుదల చేయాలని డిమాండ్ చేసిన విషయం పాఠకవిదితమే.ఈ సమావేశంలో ఆయన రాష్ట్రానికి విభజన హామీ చట్టంలో కేంద్రం స్పష్టంగా ఇచ్చిన హామీని అనుసరించి రాష్ట్రానికి రూ.12,099కోట్లు రావాల్సివుందని,వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ఈ నిధుల కేటాయింపు అత్యావసరమని జెట్లీకి వివరించారు. అంతేకాకుండా కేంద్రం ప్రత్యేక ప్యాకెజీ నిధులను తక్షణం విడుదల చేయాలని ఆయన సూచించారు.ఈ నిధులు ఏవీ కేంద్రం విడుదల చేయలేదు.బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసినట్లు చెప్పిన నిధుల్లో రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల అడిగిన నిధుల ఊసులేదు.అంటే బడ్జెట్ ఈ నిధుల విషయాన్ని విస్మరించారనే విషయం అర్దమగుతుంది. ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద అయిదేళ్ళ పాటు 90శాతం నిధులు ఇవ్వాల్సివుంది.ఆ లెక్కన రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.16,447కోట్లు రావాల్సిఉంది. ఈ మొత్తం నిధులను ఒకే పర్యాయం వినియోగించుకునే ఉద్దేశం లేనందున లేనందున గ్రాంటు రూపంలో ఇప్పించి ఆ మొత్తాన్ని ఎఫ్ఆర్‌బీఎం నుంచి తప్పించాలని యనమల విజ్రుప్తి చేసారు. గుజరాత్ తరహాలోనే ట్రెజరీల్లో జమకూర్చే విధానానికి అనుమతినివ్వాలని కోరారు.సమావేశంలో జెట్లీ అన్నింటి తల ఊపటంతో నిధుల విడుదలపై గంపెడు నమ్మకం పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని బడ్జెట్ ప్రకటన తీవ్ర నిరాశకు గురిచేసింది.అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రసు ్తత ఆర్ ్ధక సంవత్స రంలో రూ.1000కోట్లు విడుదల చేయాల్సిన అవసరతను, విజయవాడ, చెన్నయిల నడుమ హైస్పీడు రైలు ప్రాజెక్ట్ నిర్మాణానికి, విజయవాడ,విశాఖ పట్టణం మెట్రో ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యనమల కేంద్రాన్ని కోరారు.అమరావతి నిర్మాణం కోసం ఎపి ప్రభుత్వం వివిధ రకాల అభివృద ్ధ,మౌలికాంశాల గురించి చేస్తున్న ఖర్చులను రాష్ట్ర ఆర్థిక శాఖ కేంద్రాని విశ్లేషించి వివరించింది. మొత ్తం అమరావతి నిర్మాణ అంచనా వ్యయం 40,788లుగా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో కేవలం రాష్ట్రాన్ని ఈ ఆర్థిక సంవతర్సంలో కేంద్రం నుంచి కోరిన నిధులు రూ.1000మాత్రమే కావటం విశేషం,రాష్ట్రానికి అవసరమయిన నిధుల విషయంలో ఆర్థిక మంత్రి యనమల ఢిల్లీ సమావేశంలోనే కాక అనేక సందర్భాల్లో మీడియా సమావేశాల్లో వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్థిక స్థితిని వివరిస్తూ యనమల కేంద్రానికి ఆయా సందర్భాల్లో వివరించినా అందుకు అనుగుణంగా ఎటువంటి ప్రకటన చేయని అరుణ్‌జెట్లీ ఇప్పుడు రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించామని పార్లమెంటులో చెప్పటం విడ్డూరంగా ఉందనే అభిప్రాయం ఎపి ప్రజల్లో ఉంది.నిజంగానే నిధుల కేటాయింపు జరిగితే ఆర్థికశాస్త్ర నిపుణుడిగా వాసికెక్కిన జెట్లీ పార్లమెంటులో ఎపి ఎంపీల నుంచి బడ్జెట్‌పై వ్యతిరేక వ్యక్తమగుతుంటే వేళ్ళ లెక్క ఆధారంగా వాటిని వివరించే వారన్నది సర్వత్రా వినవస్తున్న వాదన.అందువలనే పార్లమెంటు వెలుపల ఎపి బిజెపి అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు ఎపికి నిధుల కేటాయింపుకు సంబంధించి వెల్లడించిన వివరాలను నమ్మలేని పరిస్థితని రాజకీయ విశ్లేషకుల వాదన.

హవాలా రాకెట్ ఛేదింపు, ఆరుగురు అరెస్ట్

ఒకకోటి నలభై లక్షల ఎనభై వేల నగదు, డబ్బును లెక్కించే యంత్రం,

ఆరు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



సోమవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపి శ్రీనివాసరావు

హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: గుజరాత్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి 2009వ సంవత్సరంలో హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో సహా వచ్చి అబిడ్స్‌లో ఉంటూ బంగారు, వజ్రాల ఆభరణాల వ్యాపారం మొదలు పెట్టాడు జయేష్‌కుమార్ పాటిల్ అలియాస్ అతుల్. ఈ వ్యాపారం కొనసాగిస్తున్న సమయంలో హవాలా డబ్బు బదిలీ ఏజెంట్లతో పరిచయంతో వారితో సంబంధాలు పెంచుకున్నాడు. తాను చేస్తున్న వ్యాపారం కంటే హవాలా డబ్బు బదిలీలో ఎక్కువ లాభాలు గడించవచ్చునన్న దురాలోచనకు వచ్చాడు. అదే తడవుగా అబిడ్స్ చిరాగ్‌అలీ లేన్‌లో మహాలక్ష్మి జెమ్స్, జ్యువలరీ మాల్ భవనం 3వ అంతస్థు ఫ్లాట్‌నంబరు 30లో కొంతమంది ఉద్యోగులను ఏర్పరచుకొని అవసరమైన వారికి 0.6 నుండి 0.8శాతానికి అక్రమ హవాలా డబ్బు బదిలీ వ్యా పారం రహస్యంగా చేయడం మొదలుపెట్టాడు. ఇంకా ఎక్కువగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో జయేష్‌కుమార్ పాటిల్ దేశం మొత్తంగా, ముఖ్యంగా మహానగరాల్లోని అక్రమ హవాలా డబ్బు బదిలీ వ్యాపారం చేసేవాళ్లతో సంబంధాలు పెట్టుకొని ఎవ్వరికీ అనుమానం రాకుండా 'వాట్సాప్' ద్వారా వివిధ సంకేతాలతో అనుబంధం పెంచుకున్నాడు. ఇతడిపై మే 2014లో ఆదాయపన్నుశాఖ వారు కేసు పెట్టడం జరిగింది. ఇదిలావుండగా నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్ పోలీసులు తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం నిఘా ఉంచి హవాలా డబ్బు బదిలీకి పాల్పడుతున్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని హవాలా డబ్బు రాకెట్‌ను విజయవంతంగా ఛేదించి వారి వద్దనుండి ఒకకోటి 40లక్షల 80వేల నగదు, ఒక డబ్బును లెక్కించే యంత్రం, ఆరు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొన్నట్లు సోమవారం మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని హైదరా బాద్ నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు వివరించారు. సిపి తెలిపిన నిందితుల వివరాల్లోకి వెళితే ప్రధాన నిందితుడు అబిడ్స్ నివాసి జయేష్‌కుమార్ పాటిల్ అలియాస్ అతుల్, అబిడ్స్ నివాసులు, అతుల్ వద్ద ఉద్యోగం చేస్తున్న వన్‌రాజ్‌సిన్హ్ భమర్షిన్హ్ చౌహాన్ అలియాస్ వన్‌రాజ్, పటేల్ ప్రదీప్‌కుమార్ అలియాస్ జయంతిభాయ్‌లు, మెస్సర్స్ రాయలసీమ స్టీల్ రీరోలింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు హవాలా డబ్బు కలెక్షన్ ఏజెంట్, శంషీర్‌గంజ్ నివాసి గణేష్ సత్యనారాయణ్ సాబూ, మెస్సర్స్ స్కాన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిటెడ్ హవాలా డబ్బు కలెక్షన్ ఏజెంట్, హబీబ్‌నగర్ నివాసి బోనబోయిన విఘ్నేశ్వర్, మెస్సర్స్ స్కాన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, సోమాజిగూడ నివాసి అరుణ్‌కుమార్ దాచేపల్లిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బంది ఈరోజు నిఘావుంచి బోనబోయిన విఘ్నేశ్వర్ హోండా యాక్టీవా ద్విచక్రవాహనంలో అక్రమంగా 65 లక్షలను బ్యాగులో పెట్టుకొని తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు, నిందితుడు ఆ డబ్బు బంజారాహిల్స్ రోడ్ నంబరు 7లోని స్కాన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిటెడ్‌కు తీసుకువెళ్తున్నట్లు తెలిపాడన్నారు. అదేవిధంగా హోండాయాక్టీవా ద్విచక్రవాహనంలో 10 లక్షలను బ్యాగులో పెట్టుకుని అక్రమంగా తరలిస్తున్న మరో నిందితుడు గణేష్ సత్యనారాయణ్ సాబూను అదుపులోకి తీసుకోగా ఆ డబ్బును అబిడ్స్‌లోని రాయలసీమ స్టీల్ రీరోలింగ్ మిల్స్‌కు తీసుకువెళ్తున్నట్లు తెలిపాడని విలేకరులకు తెలిపారు. ఇదేక్రమంలో అబిడ్స్‌లోని ప్రధాన నిందితుడు జయేష్‌కుమార్ ఆఫీసులో తనిఖీలు నిర్వహించగా 18లక్షల45వేల నగదు, అతనివద్ద పనిచేస్తున్న వన్‌రాజ్, జయంతిభాయ్‌లతోపాటు ఒక డబ్బును లెక్కించే యంత్రం ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్‌లోని స్కాన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అరుణ్‌కుమార్ నుండి 47,35,000నగదును స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు సిపి తెలిపారు. నగరంలో ఇలాంటి హవాలా బృందాలు నాలుగైదు ఉన్నట్లు పరిశీలన ద్వారా తెలిసిందని, త్వరలో ఆయా రాకెట్లను ఛేదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను, వారి వద్దనుండి స్వాధీనం చేసుకున్న వాటిని ఆదాయపుపన్ను శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపి శ్రీనివాసరావుతోపాటు ఆదాయపన్నుశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐటి రాజేశ్వర్‌రెడ్డి కూడా మాట్లాడారు. ఈ రాకెట్ ఛేదించడంలో విజయవంతంగా తమ చాకచక్యంతో టాస్క్‌ఫోర్స్ డిసిపి పి.రాధాకిషన్‌రావు నేతృత్వంలో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు, ఎస్ఐలు కె.ఎస్.రవి, బి.శ్రావణ్‌కుమార్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.శ్రీకాంత్, సిబ్బంది సహకారంతో ఛేదించినట్లు, వారిని ఎంతగానో అభినందిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో జిలెటిన్ స్టిక్స్ పేలుళ్లు

ఆందోళన చెందిన స్థానికులు



జిలెటిన్ స్టిక్స్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: నగరంలోని జూబ్లీహిల్స్‌లో ప్రాంతంలో భవన నిర్మాణ పనుల్లో భాగంగా జిలెటిన్ స్టిక్స్ పేలడంతో కలకలం రేగింది. నిర్మాణ పనులు చేపట్టిన సిబ్బంది ఒకే సారి వీటిని వినియోగించడంతో భారీ శబ్దం వచ్చింది. స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగనప్పటికీ పక్కనే ఉన్న కొన్ని ఇళ్లకు స్వల్పంగా పగుళ్లు రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వివరాల్లోకి వెళ్తే జూబ్లీహిల్స్‌లో రోడ్‌నెం 48లో ఒక బడా పారిశ్రామికవేత్త చెందిన స్థలంలో భవనం నిర్మిస్తున్నారు. భవన నిర్మాణం కోసం బండరాళ్లు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించేందుకు జిలెటిన్ స్టిక్స్ వినియోగించారు. దీంతో భారీ శబ్దం చేసుకుంటూ పేలుడు సంభవించింది. కొంతసేపు అసలు ఏం జరిగిందో, ఏం జరుగుతుందో తెలియక స్థానికులు ఆందోళనకు పరుగులు తీశారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీపంలోని కొన్ని ఇళ్లకు స్వల్పంగా పగుళ్లు ఏర్పడ్డాయి. పేలుడు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పేలుడు సంభవించిన స్థలంలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేశారు. జిలెటిన్ స్టిక్స్ ఎక్కడి నుంచి తెచ్చారు, వాటికి అనుమతి ఉందా లేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్ పోలీసుల అదుపులో బొటానికల్ గార్డెన్ హత్యకేసు నిందితులు

కుటుంబ కలహాలే హత్యకు కారణమని అనుమానం



నిందితులు నివాసం ఉన్న భవనం

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: దారుణ హత్యకు గురైన నిండు గర్భిణి హత్యకేసులో సైబరాబాద్ పోలీసులు నిందితులను అరెస్టు చేసినట్లు సమాచారం. మొదటి నుంచి పోలీసులు అనుమానిం చినట్లు గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్‌లోనే నిందితుల ఆచూకిని తెలుసుకున్న పోలీసులు ముగ్గు రు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. కాగా హత్య అనంతరం బీహార్‌కు పారిపోయిన ప్రధాన నిందితుడిని సోమవారం మాదాపూర్ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి తీసుకువచ్చి, హత్యకు గల కారణాలను విచారి స్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... జనవరి 30వ తేదీన గచ్చిబౌలి పరిధిలోని కొత్తగూడ బొటానికల్ గార్డెన్ దారిలో గోనె సంచుల్లో మహిళ శరీర అవయవాలు బయటపడిన విషయం తెలిసిందే. గుర్తు తెలియని దుండగులు మహిళను దారుణంగా హత్య చేసి ముక్కలుగా నరికి గోనెసంచుల్లో రోడ్డు పక్కన పడవేశారు. పోస్టుమార్టంలో మహిళ ఎనిమిది నెలల గర్భిణి అని, మహిళను దారుణంగా కొట్టి చంపి, అనంతరం ముక్కలుగా నరికినట్లు తేలింది. ఈకేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సైబరాబాద్ పోలీసులు గత పది రోజులుగా భారీ ఎత్తున మ ృతురాలి ఆచూకి, నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

సిద్ధిఖ్‌నగర్‌లోనే హత్య: కాగా మొదటి నుంచి పోలీసులు అనుమానించినట్లు గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్ లోనే హత్య జరిగినట్లు తెలియవచ్చింది. హతు రాలు ఆమె కుటుంబ సభ్యుల చేతిలోనే దారుణంగా హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మృతురాలి వివరాలు సేకరించిన పోలీసులు సిద్ధిఖ్ నగర్‌లో ఉన్న ఆమె అత్త,మామలను, ప్రధాన నింది తుడిగా భావిస్తున్న మృతురాలి మరిదిని సైతం మాదాపూర్ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మ ృతురాలి మరిది గచ్చిబౌలిలోనే ఉన్న ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా అక్రమ సంబంధం కారణంగా ఏర్పడిన కుటుంబ కలహాలే హత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసును పకడ్బందిగా విచారిస్తున్న సైబరాబాద్ పోలీసు అధికారులు మీడియాకు సమాచారాన్ని లీక్ చేస్తున్నారనే కారణంగా ముగ్గురు కానిస్టేబుళ్లను సైబరాబాద్ కమీషనరేట్‌కు అటాచ్ చేసినట్లు సమాచారం.

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్ట్



సోమవారం హైదరాబాద్‌లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సిఐ ఎం.మధుకుమార్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ సిఐ ఎం.మధుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ బీరప్పగడ్డకు చెందిన యాస భరత్‌రెడ్డి అలియాస్ భరత్(29), అనంతుల అరుణ్ అలియాస్ అరుణ్ అక్కి(23)లు భద్రాచలం, చింటూరుకు చెందిన అప్పారావు, గంగారంలు గత కొద్ది రోజులుగా అక్రమంగా గంజాయి తరలించి ఉప్పల్‌లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఈనెల 11న సాయంత్రం ఆరు గంటల సమయంలో రాచకొండ ఎస్ఓటి పోలీసులు, ఉప్పల్ పోలీసులు వలపన్ని మాస్టర్ చెఫ్ హోటల్‌వద్ద నిఘాపెట్టి భరత్ రెడ్డి, అరుణ్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కారులో సుమారు వంద కిలోల గంజాయి తరలిస్తుండగా వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి సుమారు 10లక్షల విలువైన గంజాయితో పాటు, రెండు సెల్‌పోన్లు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సబ్సిడీ గ్యాస్ పెద్దల పాలు

పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్, చోద్యం చూస్తున్న అధికారులు

కదిరిరూరల్,అనంతపురం జిల్లా, ఫిబ్రవరి12, ప్రభాతవార్త; పేద ప్రజలు వంట చేసుకొనేందుకు సహాయంగా ప్రభుత్వం తెల్లరేషన్ కలిగిన నిరు పేదలకు ప్రభుత్వం సబ్సిడి ద్వారా ఇస్తున్న వంటగ్యాస్ సిలిండర్లు పెద్దలపాలవుతూ వ్యాపార రంగాలలో చెలామణి అవుతున్నాయి.మహిళలు సులు వుగా వంట చేసుకోవాలని ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో సబ్సిడిని కేటాయిస్తూ వారికి చేయూత నిస్తుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారు మూల ప్రాంతాలలో జీవిస్తున్న పేదప్రజలలో చైతన్యం తీసుక వచ్చి గ్రామీణ ప్రాంతాలలో పొగలేని పొయ్యిలను సబ్సిడి రూపంలో వారికి అందచేయడానికి స్దానిక రెవిన్యూ అధికారులు,వంటగ్యాస్ డీలర్ల భాగస్వామంతో పంపిణి చేశారు.కానీ పేద ప్రజలకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్‌సిలిండర్లు సక్రమ పద్దతిలో అందేందుకు ఆధారుకార్డును కూడా లింకేజీ చేసింది.దీంతో సబ్సిడీ వంటగ్యాస్ పేదప్రజలకు సక్రమంగా అందుతాయని ప్రభుత్వాలు భావించాయి.ప్రభుత్వ యంత్రాంగం ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకొన్నప్పటికి దళారీల ద్వారా సబ్సిడీ వంటగ్యాస్ ప్రవేట్ రంగాలలో యధేచ్ఛంగా చెలామణి అవుతున్నాయని పలువురు తెలుపుతున్నారు.వంటగ్యాస్ పేదప్రజలకే దక్కుతాయని భావించిన పేదప్రజల ఆశలు అడియాశలలయ్యాయి. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందచేసే సబ్సిడీ గ్యాస్ కదిరి పట్టణంలో పక ్కదారి పట్టిందని చెప్పవచ్చు. సబ్సిడీ గ్యాస్ అర్హులకు ఏవిదంగా అందుతుందో పక్కన పెడితే విచ్చల విడిగా వ్యాపార వంటల తయారీలకు ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా వంటగ్యాస్ బుక్ చేసిన పిదప గ్యాస్‌గౌడన్ నుండి 15కిలోమీటర్ల వరకు ఎటువంటి యూజర్ చార్జీలు ఖాతాదారుల నుండి వసూలు చేయరాదు.కానీ ఇక్కడ మాత్రం అలాకాకుండా ఇంటివద్దకు గ్యాస్ సరఫరా చేసినందుకు ఒక్కొరి నుండి 30రూపాయల నుండి 40రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఇదేంటి అని అడిగితే వారు చెప్పే సమాదానం వేరుగా వుంటుంది. హోటల్లు,బేకరిలు,స్వీట్ తయారి తదితర వంట తయారి వ్యాపారస్థులు కమర్శియల్ గ్యాస్ సిలిండర్లు వాడకుండా సబ్సిడీ సిలిండర్లు యధేచ్ఛంగా వాడుతున్నారు.ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ పక్కదారి పట్టకుండా వుండడానికి ఆదార్ అనుసందానం జత చేసినప్పటికి వారికి ఎలా సబ్సిడీ సిలిండర్లు లభ్యమౌవుతున్నాయో ప్రశ్నార్ధకంగా మారింది.వీటిపై పరివేక్షణ చేయాల్సిన అధికారుల మాత్రం అమవాస ్యకో,పున్నానికో తూతూ మంత్రంగా తనిఖీ చేసి వుండిపోతున్నారనే సమాచారం.ఇకనైనా అధికారులు ఏమాత్రం స్పందిచి చర్యలు తీసుకొంటారో వేచి చూద్దాం

తగ్గిన పత్తి ధరలు, క్వింటాకు రూ.800 నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో పత్తి ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా పత్తి తగ్గుతుండగా, మార్కెట్‌లో ధర డిమాండ్ పెరుగుతుండేది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. నవంబర్ నెలలో క్వింటాలుకు 4.200 రూపాయల ధర పలికితే అది జనవరి నెలకు వేల రూపాయల వరకూ పలికింది. ఈనెలలో ఇప్పటి వరకూ క్వింటాల్ 5,200 రూపాయలు ధర పలికితే ప్రస్తుతం 4,400 రూపాయల మేరకే పత్తి కొనుగోళ్లుకొనసాగుతున్నాయి. కనిష్ట ధర క్వింటాలుకు 2,500 రూపాయలు, సాధారణ ధర 4,300 రూపాయలుగా నమెదవుతోంది. ఇది గతంతో పోలిస్తే పూర్తిగా తెబ్బతిన రికార్డుగానే చెప్పుకోవచ్చు. గడచిన 15 రోజులుగా పత్తి ధరలు రోజుకు 100 రూపాయల నుండి 50 రూపాయలకు తగ్గుతున్న సందర్భాలే ఎక్కువగా నమోదవుతున్నాయి. మార్కెట్‌లో పత్తి ధరలు ఆటుపోటు ఇలా ఉండగా, ప్రస్తుతం గతంలో కంటే ధరలు తగ్గుతూ రావడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి సాగు కాగా, ఆదేసమయంలో దిగుబడి కూడా పెరుగుతుందని ప్రభుత్వం సైతం అంచనా వేసింది. అందుకు అనుగుణంగా కొనుగోలుకు ఏర్పాట్లు చేసింది. అయితే రైతుల ఆశలు, అధికారిక అంచనాలను తారుమారు చేస్తూ బిజి-3 పత్తి నట్టేట ముంచింది. రైతుల కలలన్నింటినీ కన్నీళ్లను చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా బీజీ-3 రకం పత్తిని దాదాపు తొమ్మిది లక్షల మందికి పైగా సాగు చేశారు. బీజీ-3 రకం విత్తనాల దెబ్బతో రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రధానంగా బీజీ-3 రకానికి చెందిన పత్తి కారణంగా అనుకున్న దిగుబడి వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్‌లో అన్ని పంటల కంటే పత్తి సాగు పెరిగింది. రాష్ట్రంలో పత్తి సాగు సాధారణ విస్తీర్ణం 16.76 లక్షల హెక్టార్లు కాగా, ఈ ఖరీఫ్‌లో 18.61 లక్షల హెక్టార్లలో సాగైంది. అంటే 111 శాతంగా అది నమోదైంది. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో ఖరీఫ్ సీజనులో పత్తి సాగును పరిశీలిస్తే 2015 సంవత్సరం ఖరీఫ్ సీజనులో ఇదే సమయానికి 16.78 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, 2016 సంవత్సరంలో 12.4 లక్షల హెక్టార్లకు పరిమితం అయ్యింది. అది ఈ ఖరీఫ్ సీజనులో సాధాణ విస్తీర్ణానికి మించి పెద్ద ఎత్తున 18.61 లక్షల హెక్టార్లలో సాగు కావడం విశేం. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా పత్తి సాగు చేసిన విస్తీర్ణంలో కేవలం ఒక్క బీజీ-3 రకాన్ని 13 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్ జల్లాలో 1.5 లక్షల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 1.5 లక్షల ఎకరాలు, వరంగల్ జిల్లాలో 1.5 లక్షల ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 1.10 లక్షల ఎకరాల చొప్పున సాగు చేయగా, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఒక మోస్తరు స్థాయిలో బీజీ-3 విత్తనాలను సాగు చేశారు. ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 2,500 గ్రామాల్లో బీజీ-3 పత్తి విత్తనాలను రైతులు నాటారు. కొన్ని చోట్ల కంపెనీ ప్రతినిధులు ఈ విత్తనాలను అమ్మగా, మరికొన్ని చోట్ల డీలర్లు రైతులకు అంటగట్టారు. పత్తి విత్తన ప్యాకెట్‌ను అమ్మితే సంబంధిత డీలరుకు 30 రూపాయల వరకూ లాభం వస్తుండగా, బీజీ-3 విత్తన ప్యాకెట్‌ను అమి ్మతే 500 రూపాయలు, కిలో విత్తనాన్ని లూజు విక్రయిస్తే 1,250 రూపాయల చొప్పున ఆదాయం లభిస్తోంది. దీంతో పలువురు డీలర్లు బీజీ-3 విత్తనాలను అమ్మకంపైనే దృష్టిసారించి రైతులకు అంటగట్టారు.

తెలంగాణకు ఆంధ్రా కందులు

- కొనుగోలు కేంద్రాల్లో పోటెత్తుతున్న కందులు

- దళారులతో అధికారుల కుమ్మక్కు

- భారీగా నష్టపోతున్న రైతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలకు ఆంధ్రా కందులు పోటెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గుంటూరు జిల్లాలతోపాటు, పలు ప్రాంతాల నుండి కందులు తరలి రావడంతో రాష్ట్రంలోని కంది రైతులకు నష్టం వాటిల్లుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 2.51 లక్షల హెక్టార్లలో కంది సాగు కాగా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఈ ఖరీఫ్ సీజనులో హెక్టారుకు సగటున 633 కేజీల మేర దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈవిధంగా మొత్తంగా కంది దిగుబడి 1.65 లక్షల మెట్రిక్ టన్నులు అవుతుందని లెక్కకట్టారు. కాగా మద్దతు ధరల పథకం (సపోర్ట్ ప్రైస్ స్కీమ్) కింద తెలంగాణ రాష్ట్రంలో 75,300 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేయనున్నట్లు కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇటీవలే లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 1.50 లక్షల టన్నుల కందిని కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాసింది. 2017-18 ఖరీఫ్ సీజనులో కందుల కొనుగోలుకు సంబంధించి మద్దతు ధరల పథకం నిబంధనల మేరకు వ్యవహరించాలని తెలంగాణకు సూచించింది. కందులు కొనుగోలుచేసిన 60రోజుల్లో వర్తించనున్నట్లు కేంద్రం తెలిపింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా కంది పంట ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 95కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని న్ణియించారు. కందుల కొనుగోలుకుగాను తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించారు. దాంతో పాటుగా హెచ్‌ఎసిఎను కూడా నోడల్ ఏజెన్సీగా ఉంచాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, సూర్యాపేట్, నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో హెచ్‌సిఎను నోడల్ ఏజెన్సీగా నియమించారు. మిగిలిన 22 జిల్లాల్లో మార్క్‌ఫెడ్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరి స్తుంది. కందులకు మార్కెట్‌లో 5,459 రూపాయలు చొప్పున కనీస మద్దతు ధర ఉంది. 2016-17 సంవత్సరంలో కందుల కొనుగోలు నిమిత్తం రాష్ట్రంలో 98 కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 2.03 లక్షల మంది రైతుల నుండి 2.04 లక్షల మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేశారు. ఇందుకు 1,030 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా కేంద్రప్రభుత్వం 2017-18 సంవత్సరంలో కందులను మద్దతు ధరలకు కొనుగోలు చేసేందుకు ధరల మద్దతు పథకం కింద అనుమతించింది. ఇందుకు కేంద్రప్రభుత్వం తరపున నాఫెడ్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ పథకం కింద మొదట రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి మద్దతు ధరకు కందులను కొనుగోలు చేసి ఆ వివరాలను కేంద్రానికి సమర్పిస్తే వాటికిగాను నిధులను విడుదల చేస్తుంది. మరోపక్క క్వింటా కందులకు తెలంగాణలో 5,450 రూపాయల మద్దతు ధర ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారులు, కొనుగోలు కేంద్రాలు, దళారులు కుమ్మక్కై తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో రాష్ట్రంలోని కొందరు దళారులు, ఆంధ్రప్రదేశ్‌లోని దళారులు కలిసి కందులను అక్కడ సేకరించి తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని హాలియాలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రానికి ఏపీ నుండి భారీగా కందులు వస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తిండంతో ఏపీలోని అధికారులకు తెలియచేశారు. ఇప్పటి వరకూ ఈ మార్కెట్‌లో 15,209 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశారు. ఆ ప్రాంతంలో కందుల సాగుకు మించి దిగుబడులు మార్కెట్‌కు వస్తుండడంతో విజిలెన్స్ అధికారులు నిఘాపెట్టి ఏపీ నుండి వస్తున్నట్లు నిర్ధారించారు. ఈవిధంగా రాష్ట్రంలోని మిగిలిన కొనుగోలు కేంద్రాలకు ఆంధ్రా కందులు పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు అంచనా. ఇందుకు కొందరు అధికారుల సహకారం కూడా ఉన్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఇటీవల రాష్ట్రంలోని చుండూరులో నాణ్యత లేవని తిరస్కరించిన వాటిని సైతం దళారులు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు తెలియవచ్చింది. చుండూరులో కొనుగోలు చేసిన కందులను మిర్యాలగూడ గోదాంకు పంపగా అందులోని సుమారు 200 బస్తాలకు పైగా నాణ్యత లేవని అక్కడి అధికారులు తిరస్కరించారు. అయితే ఇక్కడి అధికారులు వాటిని నిత్యం పంపించే లోడ్లలో తిరిగి గోదాములకు చేరవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామం నుండి ఒకేసారి 347 క్వింటాళ్ల కందులు చుండూరు మార్కెట్‌కు రావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దాపురంలో కేవలం 30 ఎకరాల్లో కంది సాగు చేయగా, అక్కడి భూముల్లో 60 నుండి 80 క్వింటాళ్ల మేర కందుల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అయితే ఆ గ్రామం నుండి భారీగా మార్కెట్‌కు కందులు రావడంతో పలు ఆరోపణలు ఉన్నాయి. కాగా ట్రేడర్లు రైతులను ఆసరాగా చేసుకుని కందుల విక్రయానికి కొత్త ఎత్తులు వేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే కొంచెం తక్కువకు కందులను రైతులకు విక్రయిస్తున్నారు. రైతులు ధృవీకరణ పత్రాలతో మార్కెట్‌లో మద్దతు ధర పొందుతున్నారు. ఈవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని కందులు తెలంగాణకు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఇక్కడి రైతుల పండించిన కందులను దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన అగత్యం ఏర్పడిందని పలువురు చెబుతున్నారు.

నయీం బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

బాధితులతో రాజకీయ పక్షాల సదస్సు

గోడు వెళ్లబోసుకున్న నయీం బాధితులు



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, చిత్రంలో బాధితులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: నరహంతకుడు, గ్యాంగ్‌స్టర్ నయీం చేతిలో నష్టపోయిన బాదితులకు న్యాయం చేయాలని పలు రాజకీయ పార్టీల నేతలు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.నయీం వల్ల అనేక మంది నిరుపేదలు కూడా తీవ్ర అన్యాయానికి గురయ్యారని, ప్రభుత్వమే నయీంను పెంచిపోషించిందని వారు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం వివిధ రాజకీయ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో గ్యాంగ్‌స్టర్ నయీం బాదితులకు న్యాయం చేయాలంటూ ఒక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, టీజేఏసీ, ఎంసీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్‌ఎస్‌పీ, తెలంగాణ ప్రజాఫ్రంట్, ప్రజా తెలంగాణ, మానవ హక్కుల వేదిక, పౌర హక్కుల సంఘం, నరహంతక ముఠా నయీం బాదితుల పరిరక్షణ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంధర ్బంగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ కమ్యూనిష్టులకు పుట్టిన ఇళ్ళులాంటి నల్లగొండ జిల్లాలో నయీం ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ వామపక్ష ఉద్యమాన్ని అణిచివేసేందుకు నయీంను ప్రభుత్వం పావుగా వాడుకుందని ఆరోపించారు. ఈ క్రమంలోనే నయీం ముఠా బెల్లి లలితను అత్యంత దారుణంగా హత్య చేసిందన్నారు. నయీం చేసిన అరాచకాలకు పోలీసులు, ప్రభుత్వం సహకరించిందన్నారు. మరోవైపు నయీం అరాచకాలకు కేంద్ర ప్రభుత్వం సహకారం కూడా ఉందని ఓ వ్యవస్థీకృత పాలను నుంచి పుట్టిన వాడే నయీం అన్నారు. నయీంం వ్యవహారంపై ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నయీం కేసుపై తాను వేసిన రిట్‌పై ఇప్పటి వరకూ దర్యాప్తు ఎందుకు చేయడం లేదని, నయీంం డైరీ ఆచూకీ లేకుండా పోయిందని, ఈ కేసులో టీఆర్ఎస్ వాళ్ళు కూడా ముద్దాయిలేనని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నయీం కేసులో ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయిందన్నారు. సిట్ వల్ల ఏ ఒక్కరికి న్యాయం జరుగలేదని, పైగా చిన్న చేపలను పట్టుకొని నయీం సహకరించిన పెద్దవాళ్ళను విడిచిపెట్టారని ఆరోపించారు. నయీం బాదిత కుటుంబాలకు, నేరెళ్ళ బాదితులకు కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. నయీం బాదితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ సంధర్భంగా గోకుల్ కార్పొరేట్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ జగదీశ్వర్ మాట్లాడుతూ నయీం తనను కిడ్నాప్ చేయడంతో పాటూ తన బ్యాంక్ సిబ్బంది ముగ్గురిని హత్య చేశారని తన నుంచి నయీం మూడు కోట్ల యాభై లక్షలు వసూలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సొమ్మంతా బ్యాంక్ ఖాతాదారులదని సుమారు పదమూడు వేల మంది ఖాతాదారుల సొమ్మని వివరించారు. ప్రభుత్వం బాదితులందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా సుమారు 30మంది నయీం బాదితులు తమకు జరిగిన అన్యాయం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ, ప్రజాస్వామ్య సంస్థల ప్రతినిధులు, చలపతిరావు, వీరన్న, అన్వేషి, సంజయ్, రవిచంద్ర, ప్రభాకర్‌రెడ్డి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగుతున్న కీసరగుట్ట



కీసరగుట్టలో బ్రహ్మోత్సవాల సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణలతో పూజా కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

- ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు, నేడు లక్షలాదిగా రానున్న భక్తులు
- మేడ్చల్ కలెక్టర్ ఎంవి రెడ్డి అక్కడే ఉండి పర్యవేక్షణ
- 11నుంచి 16వ తేదీ వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవాలు
- జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం, భారీ బందోబస్తు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. కీసరగుట్ట ప్రాంగణం అంతా శివనామస్మరణతో మారుమోగుతుంది. కీసరగుట్ట జాతరకు లక్షలాదిగ భక్త జనం మహాశివరాత్రి సందర్భంగా విచ్చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించటానికి మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ఈ నెల 11న రాష్ట్ర మంత్రి పి.మహేందర్‌రెడ్డి విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11నుంచి 16వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అయితే మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా బ్రహోమ్మత్సవాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మంగళవారం రోజున లక్షలాది మంది భక్తులు తరలివచ్చె అవకాశాలు ఉన్నట్లు, దీనికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి పర్యవేక్షణలో జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో శైవక్షేత్రాలలో ఒకటైన కీసరగుట్ట శ్రీరామలింగేవ్వరస్వామికి ప్రత్యేకత ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మేడ్చల్ జిల్లాతో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు కీసరగుట్టకు విచ్చేయటం జరుగుతుంది. భక్తుల రాక కోసం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మేడ్చల్ జిల్లా నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాక కోసం ఆర్టీసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతూ శివనామస్మరణతో మారుమోగుతుంది. అయితే ఇందులో కొత్త జిల్లాలు ఏర్పాటు జరిగిన తరువాత మరింత ఘనంగా నిర్వహించటం జరుగుతూ వస్తుంది. మేడ్చల్ కొత్త జిల్లాగా ఏర్పాటు జరిగిన తరువాత రెండవ సారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించటానికి భారీ ఏర్పాట్లు చేశారు. శైవక్షేత్రంగా పుణ్యక్షేత్రంగా భావించి కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహిస్తున్నందున లక్షలాది మంది భక్తులు కీసరగుట్టకు విచ్చేయనున్నందున అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా అన్ని శాఖలను జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి అప్రమత్తం చేశారు. కలెక్టర్ స్వయంగా కీసరగుట్టలో ఉండి బ్రహ్మోత్సవాలను, ఏర్పాట్లను పర్యవేక్షించటం ప్రాధాన్యతను సంతరించుకుందని చెప్పవచ్చు. 24గంటల పాటు విధులు నిర్వహించటానికి అదికారులను నియమించారు. ముఖ ద్వారం నుంచి గర్భగుడి వరకు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, బస్టాండ్, స్టాల్స్, క్రీడాప్రాంగణం, పలు ప్రదేశాలను సెక్టారులుగా విభజించి పారిశుద్ధ్యం, తాగునీటి వసతి, ట్రాఫిక్ నియంత్రణ, లడ్డు ప్రసాదాలు, నాణ్యత పరిశీలనకు రెండు షిఫ్టులలో అధికారులను నియమించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్యం అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంకు విచ్చేసిన భక్తులకు బ్రహోత్సవాలను తిలకించిన భక్తులకు ఇదొక పవిత్ర ఖధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అనుభూతిని కలిగించనుంది. అయితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సుమారు 50లక్షల రూపాయలతో మంజూరు చేసి ఏర్పాటు చేసిన మొబైల్ ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ అనే ఆహార పదార్థాల తనిఖీ వాహనాన్ని కీసరగుట్ట బ్రహ్మోత్సవాలలో వినియోగంలోకి తీసుకవచ్చారు. రాష్ట్ర ఆహారభద్రత విభాగం సంచాలకులు డాక్టర్ కె.శంకర్ విచ్చేసి పేర్కొన్నారు. అయితే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు జరిగిన టిఫిన్ సెంటర్లను తినుబండారాలను ఫుడ్ ఇన్స్‌పెక్టర్ జి.వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో తనిఖీ చేసి శుభ్రమైన నాణ్యమైనవి అందించే విధంగా అవగాహన కల్పించటం జరిగింది. రంగులు వేసిన ఆహారపద్దార్థాలను విక్రయించరాదని సూచించారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి భక్తులతో కిక్కిరిసి పోయి శివనామస్మరణతో మారుమోగుతుంది.

కీసరగుట్ట ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా క్రీడాపోటీలు, వివిధ శాఖల ప్రదర్శనలు, వైద్య ఆరోగ్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది. భక్తులు సోమవారం భక్తులు భారీ సంఖ్యలోనే కీసరగుట్టకు చేరుకున్నారు



సోమవారం హైదరాబాద్‌లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది సమావేశాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

సాధారణ ప్రజలకు పారదర్శక సేవలు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో మంత్రి కెటిఆర్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో మంత్రి కెటి.రామారావు సమావేశమయ్యారు. ఖైరతాబాద్‌లోని ఇన్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో జరిగిన ఈసమావేశంలో జిహెచ్‌ఎం సీ, డిటిసిపి అధికారులు,రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలు ప్రభుత్వం నుండి సరికొత్త పాలన ఆశించారని, ఆ దిశగా అనేక పాలనా సంస్కరణలతో ముందుకు పోతున్నామని మంత్రి అన్నారు. అందులో భాగంగానే స్టేట్ యూనిఫైడ్ రూల్స్ తీసుకొచ్చా మన్నారు. సాధారణ పౌరుని అత్యంత పారదర్శకంగా,ఎలాంటి ఇబ్బ ందులు లేకుండా అన్ని అనుమతులు వచ్చేలా డిపియంఎస్ విధానం పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి అవగాహణ పెంచుకోవాలని, సంపూర్ణపరిజా ్ఞనంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఆన్‌లైన్ విధానం పట్ల మంత్రి అధికారుల ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిసు ్తందన్న మంత్రి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 21రోజుల గడువు లోపల అనుమతులు ఇవ్వకుండా ఆలస్యం చేసే అధికారులుపై టియస్ ఐపాస్‌లో మాదిరి పెనాల్టీలు వేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ అధికారులతో ప్రతిమూడు నెలలకోసారి సమావేశం అవుతానని మంత్రి తెలిపారు. క్రమబద్ధమైన పురపాలనలో టౌన్,కంట్రీ ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకమైనదన్న మంత్రి, అధికారులకు ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో రోడ్ల విస్తరణ,అక్రమ కట్టడాలను అరికట్టడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీంతోపాటు అన్ని పురపాలికల్లోని లేఅవుట్లలోని ఖాళీ ప్రదేశాలు(ఓపెన్ ప్లాట్‌లు)ను కాపాడటంలో మున్సిపల్ కమీషనర్లతో కలిపి పనిచేయాలన్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు స్థానికంగా ఉన్న టౌన్‌ప్లానింగ్ అధికారులతోపాటు రాష్ట్రస్థాయిలో తీసుకోవాలి ్సన చర్యలపైన వివరాలు అందించాలని సిడియంఏ శ్రీదేవి, డిటిసిపి డైరెక్టర్ ్లను ఆదేశించారు. ప్రస్తుతం నడుస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను కోరారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు తమ విధుల్లో టెకా ్నలజీ సహకారంతో విధులు నిర్వర్తించేందుకు అవసరమయిన సూచనలివ్వాలన్నారు. ఈ సమావేశంలో జిహెచ్‌ఎంసీ,హెచ్‌ఎండిఏ కమీషనర్లు సిడియంఏ,డిటిసిపి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ కేంద్ర పథకాల అమలు బాగుంది

- మరింత సమర్థవంతంగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి
- కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తాం
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయం మంత్రి రాంకృపాల్‌యాదవ్
- తెలంగాణాకు సహకారం అందించండి: కేంద్ర మంత్రిని కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేంద్ర పథకాలపై టిసిపార్డులో సుదీర్ఘసమీక్ష



సోమవారం కేంద్ర మంత్రి రాంకృపాల్‌యాదవ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: తెలంగాణాలో గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాల అమలు బాగుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రాంకృపాల్ యాదవ్ ప్రశంసించారు. రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర పథకాలపై మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి రాజేంద్ర నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణాలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఉపాధి హామి, పిఎంజిఎస్‌వై, రూర్బన్, డివియుజికెవై, టిఆర్ఐజిపి, పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి రాంకృపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు బాగుందని, మరింత ఉత్సాహంతో పనిచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని సూచించారు. హరితహారంలో భాగంలో నాటిన మొక్కల మనుగడ రేటు 70శాతం వరకు ఉండటంపై కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా గ్రామీణాభివృద్ధి శాఖను మార్చేందుకు తాము సిద్దంగా ఉన్నామని, కేంద్ర నుంచి మరింత సహకారం అందజేయాలని కోరారు. పెద్ద ఎత్తున ఉపాధి హామిని అమలు చేసు ్తన్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఇచ్చిన ఎనిమిది కోట్ల పనిదినాల లక్ష్యాన్ని ఇప్పటికే అధిగమించాలన్నారు. ఈ లక్ష్యాన్ని 16 కోట్లకు పెంచాలని విజ ప్తి చేశారు. అదేవిధంగా 750కోట్ల మెటిరియల్ కాంపోనెంట్ చెల్లించాల్సిందేనని, అది కూడా విడుదల చేసేట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణాలో తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక విధానం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయన్నారు. వీటిని అందిపుచ్చుకునే విధంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద యువతకు పెద్ద ఎత్తున శిక్షణా కార్యరకమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2019 వరకు 47వేల మందికి శిక్షణను లక్ష్యంగా కేంద్ర ఇచ్చిందని, దీనిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 2003-2004లో జరిగిన పొరపాటు నివేదిక వల్ల రాష్ట్రానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రావాల్సిన 1230కోట్ల మీటర్ల రహదారులు మంజూరు చేయలేదన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇచ్చాయని, దీనికి సంబంధించి రూ.800కోట్ల రూపాయల విలువైన రహదారుల నిర్మాణానికి పిఎంజిఎస్‌వై-2 కింద అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రానికి మూడు విడతల్లో 16 అర్బన్ క్లస్టర్‌లను మంజూరి చేశామని, కనీసం జిల్లాకు ఒక్కటైన ఇవ్వాలని కేంద్ర సహాయ మంత్రి రాంకృపాల్ యాదవ్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు వినతి పత్రం అందించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతు ప్రసాద్, సెర్ప్ సిఈఓ పౌలోమి బసు, ఈఎన్‌సి సత్యనారాయణరెడ్డి, స్త్రినిధి ఎండి విద్యాసాగర్‌రెడ్డి, సెర్ప్ డైరక్టర్లు వెంకటేశ్వర్లు, బాలయ్య, సైదులు, ఆశాలు పాల్గొన్నారు.

బలోపేతం దిశగా 'హస్తం' పెద్దల అడుగులు

- కాంగ్రెస్‌కు దూరమవుతున్న కార్యకర్తలతో మంతనాలు
- వచ్చేసారి అధికారం మనదేనంటూ పాఠాలు
- ఆలోచించి ముందుకుసాగాలని సూచనలు
- పార్టీలో ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉందని నాయకుల హితబోధ



హైదరాబాద్,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: అధికార టిఆర్‌ఎస్ పార్టీ ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు ప్రతిపక్ష కాంగ్రెస్ వ్యూహాలకు పదును పెట్టింది. రోజు రోజుకు మహానగరంలో పార్టీ క్షీణించి పోవడంతో చక్కదిద్దేందుకు సీనియర్ నేతలు సమాయత్తం అవుతున్నారు.టిఆర్‌ఎస్ కుట్రలను చేధించి పార్టీని కాపాడుకునేందుకు దారులు వెతుకుతున్నారు.తమ ఆపార్టీనుంచి జంప్‌జిలానీ లిస్టులో ఉన్నావారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం.ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల మినహా ఏ ఎన్నికల్లో కాంగ్రెస్ బతికి బట్టకట్టలేదు. గ్రేటర్ ఎన్నికల్లో కేవలం నాలుగు సీట్లతో సరిపెట్టుకునే పరిస్ ్ధతికి వచ్చింది.అధికారం ఉన్నంతవరకు హాయిగా ఉన్న నేతలకు ప్రతిపక్ష పార్టీగా మారడంతో ఎప్పుడు ఏనాయకుడు పార్టీపై దుమ్మెతిపోస్తాడో తలపడిన నేతలకు అర్ధకాకం తలపట్టుకుంటున్నారు.నగరంలో మంచి పట్టుఉన్న కా ంగ్రెస్ రోజురోజూకి దిగజారిపోతుందని ఆపార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ పేరుతో అధికారం సంపాదించుకుని అక్రమసంపాదనకు అడ్డుదారుల తొక్కేందుకు నయామోసాలకు పాల్పడుతున్నారని మండిపడుతున్నారు.కొత్త రాష్ ్టం ఏర్పాటు చేసి ప్రజలు తమను తిరస్కరించారని లోలోపల మథన పడ్డారు.నగరంలో ఒక సీటు దక్కికపోవడం పార్టీ నేతలకు తల దిమ్మతిరిగింది.నగరంలో పార్టీ పుట్టినప్పటినుంచి ఇలాంటి ఫలితాలు చూడలేదని ఆందోళన వ్యక్త ం చేశారు.కొత్త రాష్ట్రంలో టిఆర్‌ఎస్ అధికార చేపటడంతో కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు సీనియర్‌నాయకులు గులాబీ పార్టీ కండువ దరించారు.వారి దారిలో ఇంకా చాలామంది నేతలు వరుసలో ఉన్నారని గులాబీనేతలు ప్రకటనలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిలువరించే పనిలో పడ్డారు.ఎలాగైనా పార్టీలో ఉన్న క్యాడర్ పక్కదారి పట్టకుండా కాపాడుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఊహించిన విధంగా పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతుందని వృద్దనేతలు పేర్కొంటున్నారు.అంతేగాకుండా ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, రాజేంద్రనగర్, ఎల్‌బినగర్, ఉప్పల్, అంబర్‌పేట, మలక్‌పేట, నాంపల్లి, మల్కాజిగిరి, సికింద్రాబాద్, కంటోనె ్మంట్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు ద్వితీయ శ్రేణినాయకులు పార్టీకి దూరమైతున్నారని సమాచారం ఉండటంతో ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జీలు బుజ్జగింపులు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. అక్రమ సంపాదన కోసమే పార్టీకి వెన్నుపోటు: కొంతమంది నేతలు పార్టీ పేరుతో రాజకీయం జీవితం ప్రారంభించి,పార్టీ అధికారంలోకి రాకపోవడంతో దురాసపరులుగా మారి అక్రమసంపాదనకోసం అడ్డదారుల్లో పయానిస్తున్నారని మండిపడుతున్నారు.పార్టీలో వివిధ పదవులు అనుభవించి ద్రోహులుగా మారుతున్నారని మండిపడుతున్నారు.గతంలో వేలకోట్లరూపాయలు సంపాదించుకుని వాటిని కాపాడుకునేందుకు రోజుకో పార్టీ వేశం ధరిస్తూ పగటి వేషగాళ్ల మారిపోయారని ఎద్దేవాచేస్తున్నారు.కా ంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిది ఎందరో వస్తుంటారు, పోతుంటారు,దీనిగురించి పెద్దగా ఆందోళన పడ్డాల్సి అవసరంలేదని పైకి మాత్రం అంటున్నారు.

జన్మభూమిలో పేదలకందని రేషన్‌కార్డులు

నెల్లూరు (ఆత్మకూరు), ఫిబ్రవరి13ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమం నిర్వహించగా గతనెలలో నిర్వహించిన 5వవిడత జన్మభూమి మావూరు కార్యక్రమంపై ప్రజలు గంపెడాశలు పెట్టుకొనగా తీరా కార్యక్రమంలో వారి ఆశలు తీరక తీవ్ర నిరాశకు, ఆవేదనకు గురయ్యారు. గతంలో నాలుగు విడతలు నిర్వహించడం ఒక ఎత్తు కాగా ఈదఫా జన్మభూమి ప్రజలు కోటి ఆశల ఎదురు చూపులతో జరిగింది. గతంలో జన్మభూమి కార్యక్రమాల్లో వివిద ప్రాధాన్యతాంశాలుగా అధికారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం, తూతూమంత్రంగా కొన్ని రేషన్ కార్డులు, పెన్షన్లు పంపిణీ చేయడం, ప్రజలనుండి వివిద సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించడం పరిపాటిగా సాగుతుండేది. ఈదఫా జన్మభూమి కార్యక్రమం జనవరి2నుండి11వతేదీ వరకు నిర్వహించగా అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ,పెన్షన్లు అందజేస్తామన్న ప్రకటనలు అమలుకు నోచుకోలేదు. జన్మభూమికి నెల ముందే ప్రత్యేకంగా మనజిల్లాలో ప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికలు మండలాల వారీగా నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆర్డీవో ఆధ్వర్యంలో మండలాల వారీగా ఈప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించే అర్జీలకు తప్పకుండా పరిష్కారం ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులతోపాటు అధికారపార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు విస్తృతప్రచారం గావించడంతో ప్రజలు రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు, దీపం కనెక్షన్లు, వికలాంగుల సర్టిఫికేట్లు, పక్కాగృహాలు తదితర అవసరాలు తీర్చాలంటూ అత్యధికంగా ఈ ప్రత్యేక గ్రీవెన్స్‌డే కార్యక్రమాలకు హాజరై అర్జీలు సమర్పించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఈకార్యక్రమం ఏర్పాటు చేసినందున ఈదఫా అన్నీ ప్రజాసమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంగా ఈనియోజకవర్గంలో అనూహ్యంగా అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖమాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం ప్రధానకార్యదర్శి, ఈనియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆనం రామనారాయణరెడ్డి అన్ని మండలాల్లో, మున్సిపాలిటీలో తమ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సంపూర్ణసహకారమందించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దాంతో ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్, అనంతసాగరం, అనుమసముద్రంపేట, సంగం, మర్రిపాడు, చేజర్ల మండలాల నుండి వివిద సమస్యలు పరిష్కారించాలంటూ ఈకార్యక్రమంలో 11598మంది అర్జీలను అధికారులకు సమర్పించారు. వాటిని జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరించేలా ప్రభుత్వం అన్నీ చర్యలు చేపడుతుండడంతో వారంతా ఆ రోజు కోసం కొండంత ఆశతో ఎదురు చూశారు. గతంలో జన్మభూమి కార్యక్రమాల్లో, గ్రీవెన్స్‌డే కార్యక్రమాల్లో వేలాదిగా అర్జీలు ఇచ్చినా వందల్లో కూడా పరిష్కారమయ్యేవి కాదని సర్వత్రా పెదవి విరుస్తుండేవారు. ఈదఫా 100కినూరు శాతం పరిష్కరిస్తామని అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు అధికారపార్టీ శ్రేణులు చెబుతుండడం, అదీగాక ప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల దినంలో అర్జీలివ్వడమే కాకుండా 3 నెలల క్రితం తెలుగుదేశం పార్టీ పరంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించి అందరి సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని హామీలిచ్చారు. ఈనేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో వేలాదిమంది సంక్షేమఫలాలు అందుకునేందుకు ఎంతో ఆశగా ఉవ్విళ్ళూరసాగారు. ప్రత్యేక గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఒక మున్సిపాలిటీ, ఆరుమండలాలకు చెందిన 11598మంది అర్జీలివ్వగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మరికొన్ని సమస్యలు నమోదైఉన్నాయి. రేషన్ కార్డులకోసమే సంగం మండలంలో 510, చేజర్లమండలంలో 255, అనంతసాగరం మండలంలో 626, ఆత్మకూరు మున్సిపాలిటీ,రూరల్‌మండలంలో 569, ఏఎస్‌పేట మండలంలో 476, మర్రిపాడు మండలంలో 951మంది అర్జీలిచ్చారు.గతంలో ఇచ్చన అర్జీలతోకలిపి దాదాపు 9000మంది రేషన్ కార్డుల కోసం నిరీక్షించసాగారు. ఆత్మకూరు మండంలో దాదాపు 800మంది రేషన్ కార్డుల కోసం వేచి ఉండగా జన్మభూమి కార్యక్రమంలో కేవలం 129మందికి మాత్రమే మంజూరు చేశారు. మిగతా వారికి ఇదిగోఅదిగో అంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. నియోజకవర్గంలో 1449 మంది దీపం కనెక్షన్లకు అర్జీలిచ్చారు.ె ఎన్షన్లకోసం అత్యధికంగా అర్జీలిచ్చి ఉన్నారు. ఆత్మకూరు మండలంలో పెన్షన్‌కోసం 510మంది దరఖాస్తులు చేయగా జన్మభూమి కార్యక్రమంలో ఇవ్వకపోగా ఇటీవల వారిలో 308మంది అర్హులంటూ నిర్ణయించిన లక్ష్యం మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఉన్నతాధికారులు సాధికారితసర్వే ఆధారంగా పరిశీలించి అర్హులను నిర్ధారించాక ఎందరు ఎంపికవుతారో వారికి మాత్రమే పెన్షన్లు మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారు. కాగా ఎలాగైనా అదనపు కోటా సాధించి అందరి సమస్యలు పరిష్కరించేందుకు ఆనం రామనారా యణరెడ్డి మాత్రం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుండగా ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. గతంలో జన్మభూమి కార్యక్రమాలంటే ఆసక్తి చూపని వారు కూడా ఈదఫా ఆతృతగా ఎదురు చూడగా తీరా కార్యక్రమంలో పెన్షన్లు, రేషన్ కార్డులు అందలేదని పెదవి విరుస్తూ నిరుత్సాహానికి గురవుతున్నారు. మార్చిలోగా అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటన చేయడంతో జన్మభూమి సందర్భంగా నిరుత్సాహానికి గురైన అందరూ మార్చి నెలకోసం ఎదురు చూస్తున్నారు. మరి ఎందరికీ కార్డులు లభిస్తాయో వేచి చూడాల్సి ఉంది.


పరిశ్రమల భూసేకరణలో న్యాయం జరిగేనా?

ఎపిఐఐసి నిర్వాకం, నాయకులదే పెత్తనం, పేదల ఆందోళన

నెల్లూరు (గూడూరు,) ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: భూ సేకరణ చట్టాలు..ప్రజాభిప్రాయ సేకరణ మిధ్య...నాయకులదే రాజ్యం వారు చెప్పిందే వేదం మరోసారి భూ సేకరణ అంశం చర్చకు రావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని తీరప్రాంత గ్రామాల్లో సాగరమాల ప్రాజెక్ట్‌లో భాగంగా చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్(సిబిఐసి) కోసం భూ సేకరణకు ఎపిఐఐసి రంగం సిద్ధం చేసింది. చిల్లకూరు మండల పరిధిలోని తమ్మినటప్నం, మోమిడి, బల్లవోలు, వేళ్లపాళెం గ్రామాల్లో దాదాపు 4000 ఎకరాలు కోట మండల సిద్ధవరం, కర్లపూడి, క్తొపట్నం గ్రామాల్లో మూడు వేల ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఇందులో భాగంగా సోమవారం(12న) ఆయా గ్రామాల్లో అధికారులు సర్వే బృందాలు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2016లోనే సిబిఐసి భూసేకరణ అంశం వెలుగు లోకి వచ్చిందని పేర్కొంటున్నారు. అప్పట్లో జిల్లా కలెక్టర్‌గా ఉన్న జానకి భూముల ధరలను ప్రకటించి ప్రజల నుంచి సలహాలు, సూచనల పక్రియ సాగుతున్న సమయంలో నిలిచి పోయినట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ సారి అధికారులు భూములకు ధరల నిర్ణయించకుండానే భూములు సర్వే చేసేందుకు నిర్ణయం తీసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలకు భూ సేకరణలో గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు మండలంలో ఎక్కువగా సేకరించినా భూములు ఇచ్చిన ప్రజలు తీవ్రంగా దగా పడినట్లు పేర్కొంటున్నారు. కృష్ణపట్నం పోర్టు నుంచి మాస్, ఎస్‌బిక్యూ, సింహపురి, మీనాక్షి, కెనైటా, కెపిసిఎల్ మల్టీ ప్రొడక్ట్ సెజ్ తదితరాల్లో భూములు పెద్ద మొత్తంలో ఎపిఐఐసి సేకరించింది. ఈ ప్రాంతంలో భూముల సేకరణ సమయంలో అధికారులు, నాయకులు కుమ్మక్కై భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. కృష్ణపట్నం పోర్టు సెజ్‌లో జరిగిన అవకతవకలపై ఎసిబి కేసులు కూడ నమోదు చేసింది. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములకు ధర నిర్ణయించడంలో ఒక పద్దతి లేకుండా నాయకుల దయాదాక్షిణ్యాల మీద చేసినట్లు విమర్శలు ఉన్నాయి. కొన్ని పరిశ్రమలకు భూముల సేకరణ సమయంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో నాయకులే ఈ భూములకు ఈ ధర చాలులే తీసుకోండి అంటూ బెదిరించి నిర్ణయం తీసుకొన్న సంఘటనలు కూడ ఉన్నాయి. అంకులపాటూరు వద్ద ఎస్‌బిక్యూ ఉక్కు పరిశ్రమకు లక్ష రూపాయలు ఇస్తే, మాస్ పరిశ్రమకు 50 వేల నుంచి లక్ష రూపాయలు ఇచ్చారు. సింహపురి, మీనాక్షి, ఇతర పరిశ్రమలకు 3 నుంచి 4 లక్షల రూపాయల వరకు చెల్లించారు. ఇదే సమయంలో కృష్ణపట్నం పోర్టు పరిసర గ్రామాల్లో ఏర్పాటైన పరిశ్రమలకు సేకరించిన భూములకు అక్కడ నాయకులు తమ ప్రాంతంలో రైతుల శ్రేయస్సే ముఖ్యమన్నట్లు పేర్కొని పరిహారం ఏడు లక్షల రూపాయలు నిర్ణయించి ఇప్పించారు. ఒకే సమయంలో భూ సేకరణ మయంలో ఇలా నాయకులు, అధికారులు వ్యవహరించిన తీరు మరిచి పోక పోవడంతో ప్రస్తుతం సిబిఐసి భూ సేకరణపై ప్రజలు ముందు జాగ్రత్తగా ఉ ంటున్నట్లు తెలుస్తోంది. ఈ సెజ్‌కు 2016లో నిర్వహించిన గ్రామసభల్లో కోట మండలం కర్లపూడి వద్ద రైతులు పట్టాభూమికి 20 లక్షల రూపాయలు కోరగా అప్పట్లో కలెక్టర్ 16 లక్షల వరకు ఇప్పించేందుకు చర్యలు తీసుకొంటామని పేర్కొన్నా రైతులతో అంగీకారం కుదరక పోవడం విశేషం. అదే విధంగా ప్రభుత్వ భూములకు 8 లక్షల రూపాయలు ఇచ్చేందుకు చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు.

సహకరించాం, సాయం చేయండి

- జిఎస్టీ, పెద్దనోట్ల రద్దు తదితర అంశాల్లో అండగా నిలిచాం
- కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి కేంద్రం అండగా నిలవాలి
- ఉభయసభల్లో ఎంపీల పోరాటం స్పూర్తిదాయకం
- 116రోజుల జలసంరక్షణలో అందరు భాగస్వాములు కావాలి
- త్వరలో లక్షలన్నర గృహాల సామూహిక గృహ ప్రవేశాలు
- టెలికాన్ఫరెన్స్‌లో ఏపి సిఎం చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: మూడున్నరేళ్లగా కేంద్రానికి అన్ని విధాలా సహకరించామని సిఎంచంద్రబాబునాయుడు అన్నారు. సోమ వారం తన నివాసం నుంచి నీరు-ప్రగతి, వ్యవ సాయం పురోగతిపై ముఖ్యమంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిఎస్టీ, పెద్దనోట్ల రద్దు తదితర అంశాలలో అండగా నిలిచామని, విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరింత సహకారం అందించాలని, పొరుగు రాష్ట్రాలతో సమాన స్థాయి వచ్చే వరకు కేంద్రం చేయూత అందించాలని చంద్రబాబు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న ఎంపీలు

స్వాతంత్ర్యం కోసం పోరాటం గత చరిత్ర అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడటం ప్రస్తుత చరిత్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో పోరాడుతున్న ఎంపీలకు అభినంద నలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేయాలని, మూడున్నరేళ్లగా ప్రభుత్వ యంత్రాంగం తోడ్పాటువల్లే అన్ని సమస్యలు అధిగమించగలిగామని అన్నారు. బాధ్యతపెంచం, సమర్థత చూపామని, దీనిని ఇకపై మరింత బాధ్యతా యుతంగా, పారద ర్శకంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

ప్రతిపక్షం రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడుతుంది

ప్రతిపక్షం లేఖల ద్వారా అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తోందని, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో పట్టుబడిన కేంద్రమంత్రి మీద ప్రతిపక్షం ఫిర్యాదులు చేయడం శోచనీయం అన్నారు. తెలిసిచేసినా తెలియక చేసినా ఇది రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధం అన్నారు. ప్రతిపక్ష పోకడలు ప్రజాప్రయోజ నాలను కాలరాసేలా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడం అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడమే అని ముఖ్యమంత్రి పేర్కొ న్నారు.నరేగా డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రాం అంటూ, దానిపై కూడా ఫిర్యాదులు పంపడం ప్రతిపక్షం అరాచకాలకు పరాకాష్టగా దుయ్యబట్టారు. కన్వర్జెన్స్ ద్వారా నరేగాలో ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించామని అన్నారు. నరేగా నిధులు రాష్ట్రానికి వచ్చేందుకు దోహదపడిన యంత్రాంగాన్ని అభినందించారు. రబీ వ్యవసాయ పనులు పూర్తికావచ్చాయని, రాబోయే రెండునెలలు నరేగా పనులు ముమ్మరం చేయాలని సూచిం చారు. మరో కోటి 80లక్షలు పొందే అవకాశం ఉందంటూ, నరేగా పనిదినాల లక్ష్యం చేరుకోవాలన్నారు.

116రోజుల జలసంరక్షణ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలి

నేటి నుంచి 116రోజుల జలసంరక్షణ పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రెండోదశ జల సంరక్షణ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చెరువుల్లో పూడికతీత, ముళ్లకంపల తొలగింపు, గట్ల పటిష్టం తదితర పనులను ముమ్మరం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14వేల చెరువులు, 2,500 సెల యేళ్లు, 10వేల చెక్‌డ్యామ్‌లలో చేపట్టిన జలసంరక్షణ పనులను విజయవంతవం చేయా లని కోరారు. ప్రతి వర్షపు చుక్కను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాల వాగు పనుల్లో తాను స్వయంగా పాల్గొంటున్నానంటూ, ఆయా జిల్లాలలో జరిగే పనుల్లో కలెక్టర్లు,మంత్రులు విధిగా పాల్గొనాలని ఆదేశించారు.

ఇ-నామ్‌లో మన రాష్ట్రమే ముందుండాలి

రబీ పంటరుణాల లక్ష్యం 76శాతం చేరుకున్నామంటూ, మిగిలిన రుణాలు కూడా వెంటనే అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కౌలురైతులకు పంటరుణాల పంపిణీ శ్రీకాకుళం, కడపలో మరింత ముమ్మరం కావాలన్నారు. నీతి అయోగ్ వ్యవసాయ కమిటీ సభ్యుడు రమేష్‌చంద్ర పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో ఇ-నామ్ (ఇ-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్)ను ప్రశం సించారని వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ పేర్కొనగా, ఇనామ్‌లో దేశంలో మన రాష్ట్రం ముందుండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రపంచంలో మేలైన విధానాలు, శాస్త్ర సాంకేతికత రాష్ట్రంలో రైతులకు చేరువ చేస్తున్న విషయం ప్రస్తావించి ఉద్యానరంగం, పాడి పరిశ్రమల మరింత పురోగతి సాదిం చాలన్నారు. ఈ బడ్జెట్‌లో కేంద్రం పెట్టిన నిధులను పశుగణాభివృద్ధి రంగం, మత్స్య రంగాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.

త్వరలో 1.50లక్షల సామూహిక గృహ ప్రవేశాలు

గత సంవత్సరం అక్టోబర్ 2న లక్ష గృహాల సామూహిక గృహ ప్రవేశాలు విజయవంతం చేశామని, త్వరలోనే జరిగే లక్షన్నర గృహాల సామూహిక గృహ ప్రవేశం కూడా విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రస్తుతం రోజుకు 100ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తున్నామని, దీనిని 150ఇళ్లకు పెంచాలని ఆదేశంచారు. ప్రతిరోజూ 150ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలన్నదే లక్ష్యంగా పేర్కొన్నారు. 2016-17పనులు ప్రారంభం అయిన అన్ని ఇళ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. 2017-18, 2018-19 మంజూరైన ఇళ్ల నిర్మాణపనులు వెంటనే ప్రారంభించాలన్నారు.

ఎయిర్ క్వాలిటిలో మనమే ముందు ఉండాలి

గాలి నాణ్యత(ఎయిర్ క్వాలిటి)లో మనరాష్ట్రమే ముందుండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అటవీశాఖ మిగిలినశాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పర్యావరణం బాగుంటే పర్యాటకంలో గణనీయ ప్రగతి సాధిస్తామ న్నారు. దేశంలో ఇప్పటికే 3వస్థానంలో ఉన్నామంటూ అగ్రస్థానం పొందే దిశగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఫించన్లకు నగదు కొరత లేకుండా చూడాలన్నారు. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ పంపిణీ చేస్తున్న విషయం ప్రస్తావించారు. నగదు కొతర పింఛన్ల పంపిణీకి ప్రతిబంధకం కారాదన్నారు. నగదు కొరత నివారణకు ఆర్బీఐకు లేఖ రాయనున్నట్లుగా తెలిపారు.

మార్చి 31లోపు కార్మికుల బిడ్డల పేర్లు నేషనల్ పోర్టల్‌లో నమోదు చేయాలి

ప్రధానమంత్రి-చంద్రన్న బీమా పథకంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్చి 31లోపు కార్మికుల బిడ్డలందరి పేర్లు నేషనల్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్మికుల బిడ్డలకు రూ.1,200 ఉపకార వేతనం అందేలా చూడాలన్నారు. దీనిపై ఉన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్స్ సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు కుటుంబరావు, జలవనరులు, వ్యవసాయం అనుబంధ రంగాలు, గ్రామీణాభి వృద్ధిశాఖల ముఖ్యకార్యదర్శులు శశిభూషణ్, రాజశేఖర్, గోపాలకృష్ణ ద్వివేది, జవహర్‌రెడ్డి, పంచాయితీరాజ్ కమిషనర్ రామాంజనేయులు, హౌసింగ్, ఆర్టీజీ ఎండిలు కాంతిలాల దండే, బాబు.ఎ, సెర్ప్ సీఈవో కృష్ణమోహన్, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్‌లో ఏపి హైకోర్టు

ప్రతిపాదించిన సిఆర్‌డిఏ అధికారులు

విజయవాడలో హ్యాపీ సిటీస్ సమ్మిట్

సిఆర్‌డిఏ సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: వచ్చే ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించే హ్యాపీ సిటీస్ సమ్మిట్ 2018 సదస్సుకు విజయవాడ ఏ1 కన్వెన్షన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన సీఆర్డీఏ సమీక్షా సమావేశంలో హ్యాపీ సిటీస్ సమ్మిట్‌కు సన్నాహక ఏర్పాట్లపై ఆయన మాట్లాడారు. సదస్సులో అతిథులకు ఆర్గానిక్ వంటకాలను వడించాలని, అతిథుల భద్రతకోసం ప్రత్యేకచర్యలు తీసుకో వాలని, పార్కింగ్ సదుపాయాలు పక్కాగా ఉండాలని సూచనలు చేశారు. హ్యాపీ సిటీస్ సమిట్ అమరావతి 2018కి లోగా రూపకల్పనపై చర్చించారు. ముఖ్యమంత్రి కొన్ని నమూనాలు పరిశీలించారు. ముఖ్యమంత్రి కొన్ని నమూనాలు పరిశీలించారు. మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతిని ప్రతిబించాలని, కూచిపూడి డ్యాన్స్ ఐకాన్‌ను ఉంచాలని సూచించారు. హ్యాపీసిటీస్ సమ్మిట్‌లోగో ఇంకా అసెంబ్లీ భవనం, హరిత, జల రాజధాని ఇతి వృత్తాన్ని ప్రతిబింబించాలన్నారు. సదస్సులో వివిధ అంశాలపై చర్చలకు వేదికలను రూపొం దించాలని కోరారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక హైకోర్టు భవనంగా సిటీ సివిల్ కోర్టు కాంప్లెక్స్‌ను వినియోగించవచ్చని సీఆర్డీఏ ప్రతిపాదించగా ముఖ్యమంత్రి పరిశీలిద్దామన్నారు. రాజధాని అమరావతిలో రోడ్ల నిర్మాణం ఎక్కడిదాకా వచ్చిందని సిసిడి ఎంసి ఎండీ లక్ష్మీ పార్థసారథిని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వర్షాకాలం వచ్చేలోగా రహదారుల నిర్మాణం పూర్తికావాలని చంద్రబాబు ఆదేశించారు.

వర్చువల్ 3డి సిటీపై ప్రజెంటేషన్

దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో తనను కలిసిన దస్సాల్ట్ సిస్టమ్స్ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో సీఆర్డీయే సమావేశంలో పాల్గొని వర్చువల్ 3డి సిటీ ప్రతిపాదనపై ప్రజెంటేషన్ ఇచ్చారు. వర్చువల్ 3డి సిస్టం వల్ల నగరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చని, ప్రభుత్వ డేటాబేస్‌కు తక్షణ సమాచారం అందుతోందని, వాస్తవిక సమయం దృశ్యాలను చూడవచ్చని అన్నారు. నిఘా వ్యవస్థకు, ట్రాకింగ్‌కు సహాయకారిగా ఈ విధానం ఉంటుందని సిఎం చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదాలు సంభవించినా ఎంతో ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు వర్చువల్ 3డి సిస్టం తోడ్పడుతుందన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి మాడ్యూల్స్ తయారు చేయాలని, ప్రపంచంలో ఉత్తమ శ్రేణిని ఎంచుకోవాలని చంద్రబాబు కోరారు. ఏప్రిల్‌లో అమరావతిలో నిర్వహించే హ్యాపీ సమ్మిట్ 2018నాటికి వర్చువల్ 3డి సిటీని రూపొందించాలన్నారు.

అలాగే అమరావతి నగర నిర్మాణానికి ఇప్పటిదాకా ఉన్న నమూనాలను సమీకృతం చేసి వర్చువల్ సిటీ ప్లాన్ విడియో తయారు చేయాలని సీఆర్డీఏ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సిఎంవో ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు..రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్..ఉప ముఖ్య మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి మహమూద్ అలీలు సోమవారం బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో ఇంకా శాసనమండలి ఛైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కే. జోషి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

2020 నాటికి నవభారత్ నిర్మాణానికి ప్రధాని మోడీ కృషి

యుపిఎ కంటే ఎన్డీఎ ప్రభుత్వమే రాష్ట్రాలకు నిధులను పెంచింది: కేంద్రమంత్రి రామ్‌కృపాల్ యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: 2020 నాటికి నవ భారత్ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి రామ్‌కృపాల్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్, ఇతర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో ప్రధానంగా దేశంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. నవభారత్ నిర్మాణంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు, తాగునీటి సరఫరా, ఇళ్ల నిర్మాణం, ఉపాధి కల్పన పథకాలను అమలు చేస్తున్నామని యాదవ్ వెల్లడించారు. యూపిఏ ప్రభుత్వం కంటే కూడా తమ ఎన్‌డిఏ ప్రభుత్వం పిఎంజిఎస్‌వై, ఐఏవై కింద నిధులు..గృహాలకు ఎక్కువగా నిర్మిస్తుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు బేధాభిప్రాయం లేకుండా కేంద్రం నిధులు సమకూరుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా భారీగా నిధులను ఇచ్చిందని, వాటిని ఆయా కార్యక్రమాలకు నిర్దేశిత గడువులోగా ఖర్చు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన సూచించారు. ఆర్థిక సంఘం నుండి మోడీ ప్రభుత్వం గతంలో 32% నిధులు రాష్ట్రాలకు విడుదల చేస్తే..దాన్ని 42% పెంచారని కేంద్రమంత్రి రాంకృపాల్ యాదవ్ వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఇంకా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శులు మంత్రి శ్రీనివాస్,ఆచారి,ప్రేమేందర్‌రెడ్డి, ఎన్.వి. సుభాష్, డా. ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల ప్రధాన పరీక్షల ఎంపిక జాబితా పున:పరిశీలన: టిఎస్‌పిఎస్సీ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: రాష్ట్రంలోని గురుకుల జూనియర్, డిగ్రీ లెక్చరర్లు, ప్రిన్సిపాల్, లైబ్రేరియన్, పిడి ప్రధాన పరీక్షలను వాయిదా వేస్తూ టిఎస్‌పిఎస్సీ నిర్ణయం ప్రకటించింది. ప్రధాన పరీక్షకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాలో తప్పులు దొర్లినట్లుగా టిఎస్‌పిఎస్సీ గుర్తించింది. సీజీజీ డేటాలో తప్పులు దొర్లాయని పేర్కొంది. దీంతో గురుకుల కళాశాల లెక్చరర్ల, వ్యాయామ ఉపాధ్యాయుల ఫలితాల్లో గందరగోళం నెలకొంది ఈనేపథ్యంలో ప్రధాన పరీక్షకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను పునర్ పరిశీలించాలని టిఎస్‌పిఎస్సీ తాజాగా నిర్ణయించింది.

15న కేంద్ర జలవనరుల సంఘం సమావేశం

ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వానం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: కేంద్ర జల వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో సమావేశం నిర్వహించనున్నది. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వానం అందింది. కేంద్ర జలవనరుల మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు, ఆయా రాష్ట్రాల ఇరిగేషన్, ఆర్థిక శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, కేంద్ర జల సంఘం ఛైర్మన్, నాబార్డు ఛైర్మన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ప్రాధాన్యక్రమంలో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద పూర్తి చేయతలపెట్టిన 99 సాగునీటి పథకాలు, అవసరమైన నిధులు, ఇప్పటి వరకు నాబార్డు నుంచి అందించిన నిధులు ఇతర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో 15వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు ఈసమావేశం ప్రారంభమవుతుంది.

ఆర్టీసిని నిర్వీర్యం చేస్తే ఊరుకోం

గతంలో కేటాయించిన నిధులను కొనసాగించాలి

ఫిబ్రవరి 23న బస్‌భవన్ వద్ద పెద్దఎత్తున ఆందోళన

చిక్కడపల్లి, ఫిబ్రవరి 12ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుంచి ఆర్టీసిని నిర్లక్ష్యం చేస్తూ వస్తోందని తెలంగాణ ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్‌డబ్ల్యుఎఫ్) ఆరోపించింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన



సమావేశంలో ఆందోళనకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

కార్యదర్శి విఎస్.రావు, ఉపాధ్యక్షులు కె.గంగాధర్, ప్రచార కార్యదర్శి పి.రవీందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ నెల 23న ఆర్టీసికి బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, వేతన ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బస్‌భవన్ వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. ముఖ్యంగా బస్‌పాస్‌ల రీయింబర్స్‌మెంట్‌కు 2017-18 బడ్జెట్‌లో రూ.520కోట్లు నిధులు కేటాయించారని, దీనిని కొనసాగించాల్సిన అవసరం ఉందని, అలాగే ఆర్టీసికి బకాయి పడ్డ రూ.685కోట్లతో పాటు, రూ.1500కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ,గ్రామీణ ప్రాంత సర్వీసుల నిర్వహణలో వస్తున్న నష్టాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. 75శాతం ఫిట్‌మెంట్‌తో పాటు 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు అయ్యేలా వెంటనే వేతన ఒప్పందం చేయాలన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఆర్టీసిలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అరు హ్వైవారికి ప్రమోషన్లు ఇవ్వాలని, నియామకాలు పొందిన డ్రైవర్లకు వెంటనే పోస్టింగులు ఇవ్వాలని, రాత్రి 9 గంటలలోపు దిగే డ్యూటీలను మహిళలకు వేయాలని, మహిళలకు ప్రత్యేక చార్టులు వేయాలని, మెడికల్ వ్యవస్థ ప్రైవేటీకరణ చర్యలు ఆపాలని, తార్నాకను సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారం కోసంఫిబ్రవరి 23న బస్ భవన్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని వివరించారు.

ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ గ్రేటర్ జోనల్ కార్యదర్శి జిఆర్.రెడ్డి, అధ్యక్షులు ప్రకాశ్, ముషీరాబాద్-2 డిపో కార్యదర్శి లింగయ్య, ఉప్పల్ డిపో ఉపాధ్యక్షులు డి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎఒబిలో ఎదురుకాల్పులు తప్పించుకున్న ఆర్‌కె!

తప్పించుకున్న మావోయిస్టులకోసం కటాఫ్ ఏరియాలో వేట సాగిస్తున్న ఆంధ్రా-ఒడిశా గ్రేహౌండ్స్ బలగాలు

ముంచంగిపుట్టు (విశాఖపట్నం), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఎఒబి కటాఫ్ ఏరియాలో సోమవారం తెల్లవారుజామున మావోయిస్టులకు ఆంధ్రా-ఒడిశా గ్రేహౌండ్స్ పోలీసు బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇరుపార్టీలకు మధ్య ఎటువంటి ప్రాణనష్టం చేసుకోలేదు. ఈ ఘటనలో మావోయిస్టులు తప్పించుకోగా 70కిపైగా కిట్‌బ్యాగులు ఇతర వస్తువులను పోలీసుబలగాలు స్వాధీనం చేసుకు న్నాయి. గడచిన కొద్దిరోజులుగా మావోయిస్టులకు పోలీసు బలగాలకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. ఏఒబిలో ఎవరి పట్టుకోసం వారు వ్యూహ రచనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఒకవైపునుంచి మావోయిస్టులు ఇన్‌ఫార్మర్లను చంపుకుంటూపో తుంటే పోలీసులు మాత్రం దుందుడుకు చర్యలకు పోకుండా గ్రామాల్లో ప్రజలను మచ్చిక చేసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి దగ్గరౌతూ ప్రణాళికా భద్దంగా ముందుకు వెలుతుండటంతో పోలీసులు మావోయిస్టులపై పైచేయి సాధించగలుగుతు న్నారు. ఇదే దిశగా మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలను పోలీసుబలగాలు ఏఒబి కటాఫ్ ఏరియాలో సంయుక్త రాష్ట్రాలైన ఆంధ్రా-ఒడిశా పోలీసుబలగాలు మావోయిస్టు లకు



ఎఒబిలో కూబింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టున్న జంత్రి అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఉధృతం చేస్తున్నాయి. జగన్నాద్ గూడా అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్ర నేతల ఆధ్వర్యంలో భారీ పీనరీ జరుగుతుందన్న సమాచారంతో పాటు ఆ సమావేశంలో మావో యిస్టు అగ్రనేత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్‌కే ఉన్నట్టు పక్కా సమాచారం అందడంతో ఆ దిశగా పోలీసు బలగాలు కూంబింగ్‌ను ముమ్మరంచేస్తూ వెలుతున్నాయి. పోలీసుల రాకను గమనించిన మావోయిస్టులు అక్కడినుంచి తప్పించుకునే ప్రయత్నంలో సోమవారం తెల్లవారుజాము 6గంటల సమయంలో అటుగా వస్తున్న గ్రేహౌండ్స్ బలగాలకు మావోయిస్టు పార్టీదళం ఎదురు కావడంతో ఇరుపార్టీలు అప్రమత్తమ య్యారు. ఇరుపార్టీల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసు కోవటంతో మావోయిస్టులు కాల్పులు జరుపుతూ అక్కడి నుండి తప్పించుకున్నారు. ఈ ఘటనలో మావోయిస్టు అగ్రనేత అర్‌కేఉన్నట్లు సమాచారం ఈ ఎదురుకాల్పుల్లో సుమారు 200 మందికిపైగా మావోయిస్టులు పాల్గొన్నట్లు తెలిసింది.

పోలవరం 53శాతం పనుల పూర్తి: మంత్రి దేవినేని

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు 53శాతం పనులు పూర్తి అయ్యాయని, రు.12వేల 910 కోట్ల వ్యయం అయ్యిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 51 సార్లు వర్చువల్ ఇన్స్‌పెక్షన్ల ద్వారా సమీక్షించారని, సోమవారాన్ని పోల వారంగా మార్చుకున్నారని దీంతో పనులు వేగంగాజరిగి 53శాతం పనులు పూర్తయయ్యా యన్నారు. కుడి ప్రధాన కాలువకు 91శాతం, ఎడమ కాలువ పనులు 60 శాతం, హెడ్‌వర్క్ పనులు 39 శాతం, స్పిల్‌వే పనులు 71శాతం పనులు పూర్తి చేశామని 2019 డిసెంబర్ నాటికి 48 గేట్లను ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నా మన్నారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు రు.12వేల 910 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ వ్యయంలో తమ ప్రభుత్వం రు7వేల 79 కోట్లు ఖర్చుచేశామన్నారు. ఇప్పటివరకు కేంద్రం రు.4వేల932కోట్లు విడుదలచేసిందని, రు.2వేల 247 కోట్లను విడుదల చేయాల్సి వుందన్నారు. వచ్చే సోమవారం సిఎం స్వయంగా పోలవరం పనులు తనిఖీ చేస్తారన్నారు. ప్రాజెక్టు పనుల వివరాలను ప్రత్యేక వెబ్‌సైట్లో పొందుపర్చడం ద్వారా ఎవరైనా తెలుసుకునేలా వీలుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా పెట్టుకున్న 28 ప్రాజెక్టుల్లో ఇప్పటికే 6 ప్రాజెక్టులు పూర్త య్యాయన్నారు.

'హోదా'పై రాజీలేని పోరాటం

మార్చి 1న కలెక్టరేట్ల వద్ద ధర్నా -5న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా

సీనియర్ నేతలతో జగన్ సమావేశం -భవిష్యత్ కార్యాచరణ వెల్లడి

నెల్లూరు(కార్పోరేషన్) ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ప్రత్యేక హోదా సాధనకై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ నడుంబిగించింది. దీనిలో భాగంగా ఆ పార్టీ ముఖ్య నాయకులతో జగన్ భేటీ అయ్యారు. సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం పెద్ద కొండూరులో జరిగిన ఈ కీలక సమావేశంలో పార్టీ భవిష్యత్ ప్రణాళికపై తీవ్ర స్థాయిలో చర్చించారు. దాదాపు 2గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ప్రత్యేక హోదాపై తమ నిరసన గళాన్ని ఏ విధంగా కేంద్రానికి వినిపించాలన్న దానిపైనే చర్చ సాగింది. సమావేశం అనంతరం పార్టీసీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక హోదా ఒక్కటే ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని అని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సాధించేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ప్యాకేజీలతో మోసపోవద్దన్న నినాదంతో మార్చి 1న రాష్ట్రంలోని అన్ని కలక్టరేట్ల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రత్యేక హోదా మా హక్కు, ప్యాకేజీ మాకొద్దు అన్న నినాదంతో మార్చి 5న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పార్లమెంటు సభ్యులు, కీలక నేతలు ధర్నా నిర్వహించనున్నారని తెలిపారు.

ఎపిఒఎలో సయోధ్యకు ‘సై’

‘ప్రభాతవార్త’ క్రీడాప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘంలో సయోధ్యకు ఇరువర్గాలు సన్నద్ధమవుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా రాజీ మార్గాలను అన్వేషిస్తూ చర్చల దిశగా పావులు కదుపుతున్నారు. ఐఒఎ సూచనల మేరకు ఇరు వర్గాలు ఏకమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో కుంటు పడిన క్రీడా రంగాన్ని గాడిలో పెట్టేందుకు నడుం బిగించినట్టు ఆ వర్గాలు చెబుతున్నాయి. మధ్యే మార్గంగా ఇరువర్గాలు రాగద్వేషాలను పక్కన పెట్టి కలిసి పనిచేసేందుకు సుముఖత చూపుతున్నాయి. ఈ విషయాన్ని ఇరు వర్గాలకు చెందిన ప్రతినిధులు ధృవీకరిస్తున్నాయి. ఐఒఎ ఎన్నికల్లో చుక్కెదురు కావడంతో గల్లా వర్గం ఒకడుగు వెనక్కు తగ్గింది. ఎన్నికల్లో సిఎం రమేష్ వర్గానికి అనుకూలంగా ఆర్బిట్రేషన్ కమిటీ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. చకచక పావులు కదిపిన ఐఒఎ కొత్త అధ్యక్ష,కార్యదర్శులు సిఎం రమేష్ వర్గానికి ఓటింగ్ అవకాశం కల్పించారు. దీంతో ఎపిఒఎలో సమూల మార్పులకు అవకాశం లభించింది. అధికారికంగా తమకు గుర్తింపు లభించిందని సిఎం రమేష్ వర్గం రాష్ట్ర సంఘాలకు భరోసా కల్పించింది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి వర్గం అయోమయంలో పడింది. దీనికి తోడు ఆ వర్గానికి కార్యదర్శిగా వ్యవహరించిన ఆర్కే పురుషోత్తం వ్యవహారశైలి పట్ల విసిగి పోయిన పున్నయ్య చౌదరి, కోదండరామయ్య వంటి కురువృద్ధులు అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. ఇతని కంటే ప్రత్యర్థి వర్గం ఎంతో నయమని స్వయంగా పున్నయ్య చౌదరి వెల్లడించడం విశేషం. కలిసి పని చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అభిప్రాయపడ్డారు. త్వరలో ఒక నిర్ణయానికి వస్తామని ఆయన పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిఎం రమేష్ వర్గం చర్చలకు తాము సిద్ధమేనని వెల్లడించింది. కాగా, ఇప్పటికే సిఎం రమేష్ అధ్యక్ష పదవి నుంచి గౌరవంగా తప్పుకుని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను తూచతప్పకుండా సిఎం రమేష్ అమలు చేయడంతో అతనిపై గౌరవం పెంపొందింది. ఈనేపథ్యంలో ఇరు వర్గాలు కలసి కొత్త అధ్యక్ష, కార్యదర్శులతోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకునే అవకాశాలు మెండుగా వున్నాయి. ఈ నెలాఖరు లోపు ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగే అవకాశం వున్నట్టు తెలుస్తోంది. సయోధ్యకు ఐఒఎ పెద్దన్న పాత్ర పోషించనుంది. కాకలు తీరిన ఇద్దరు కీలక వ్యక్తులు రాజీ ఫార్ములాను ప్రవేశపెట్టి ఢిల్లీలో మంతనాలు చేస్తున్నారు.

ఆర్కే పురుషోత్తంపై వేటు ?

అయితే పానకంలో పుడకలా ఇంకా తానే ఎపిఒఎ కార్యదర్శి అంటూ ఆర్‌కె పురుషోత్తం ఎన్నికల బాజాకు తెరలేపడంతో మళ్లీ అలజడి మొదలైంది. దీన్ని ఎవరు పట్టించు కోవద్దని ఇరు వర్గాల ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. కంటిలో నలుసుగా మారిన ఆర్‌కె పురుషోత్తంపై వేటుకు రంగం సిద్ధంచేశారు. త్వరలోబహిష్కరణవేటు వేయడానికి ఒకవర్గం కంకణం కట్టుకుంది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆర్కేను శాశ్వతంగాతప్పించాలని ఒలింపిక్ పెద్దలు ఒక నిర్ణయానికి రావడం విశేషం. ఆర్కే ఒంటెద్దుపోకడతో విసిగిపోయిన కురువృద్ధులు అడ్డు తొలలిగించు కొని ప్రత్యర్థి వర్గంతో కలిసి పోవాలని నిర్ణయించడం శుభపరిణామంగా భావిస్తున్నారు. దీంతో ఇన్నిరోజులు ఒక మెరుపులా మెరిసి ఉరుములా ఉరి మిన ఆర్కే ఏకాకిగా మారి మబ్బుల్లో కలిసిపోయే రోజు దగ్గర పడింది. అడ్డదారిలో అందలమెక్కిన ఆర్కే దొడ్డిదారిలో దిగిపోయే ముందు కోడిగుడ్డుకు ఈకలు పీకిన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. కొన్ని క్రీడా సంఘాలపై కక్షగట్టి ఇబ్బందులకు గురిచేసినట్టు ఆరోపణలు ఊపందుకున్నాయి. కొత్తగా ఏర్పడిన రగ్బీ సంఘం విషయంలో ఏక పక్షంగా వ్యవహరించాడనే విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నిక సందర్భంగా తనకు సహకరించలేదని హాకీ సంఘంపై రుసరుసలాడినట్టు చెబుతున్నారు.

క్రీడా సంఘాల హర్షం

రాష్ట్ర ఒలిపిక్ సంఘంలో ఇరుర్గాలు కలిసి పనిచేడానికి సుముఖత చూపడం పట్ల పలు క్రీడా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆటగాళ్ల శ్రేయస్సు దృష్ట్యా కలిసి పని చేయడమే మంచిదని అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో నష్టపోయామని, ఆలస్యంగా కళ్లు తెరిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొంత మంది కలిసి పనిచేయడానికి ఇష్టపడడం లేదు. కలిస్తే ఎక్కడ తమ ఉనికికి భంగం కలుగుతుందనే బెంగ వారిని వెంటాడుతోంది.

వ్యూహం మార్చిన కాంగ్రెస్

బలమైన ఎంపి అభ్యర్థుల కోసం వెతుకులాట

నల్లగొండ ఎంపిగా బరిలో దిగుతానన్న కోమటిరెడ్డి



సోమవారం వేములపల్లి సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి: 2019ఎని న్నికల్లో రాష్ట్రంతోపాటు, కేంద్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహ రచన చేస్తోంది. ఇందుకోసం ఆయా రాష్ట్రాల్లో పార్లమెంట్ అభ్యర్థులుగా భలమైన వ్యక్తులను రంగంలోకి దించాలని యోచిసు ్తంది. దీని వల్ల ఆ ప్రభావం ఆ పార్ల మెంట్ పరిధిలోని శాసన సభ స్థానాలపై పడి రాష్ట్రంలో కూడా మెరుగైన ఫలితాలొస్తాయని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలోను ఈ అస్త్రాన్నే ఉపయోగించనున్నారు.

తెలంగాణ ఇచ్చిన పార్టీగా 2014 ఎన్నికల్లో భంగపడిన కాంగ్రెస్ 2019ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ దృఢ నిశ్చయంతో ఉంది. ఈ సమయంలోనే ఎవరికి వారుగా ఉన్న పార్టీ నేతలను ఒక్కతాటిపై తేవడంతో కొంత విజయం సాధించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా విషయానికొస్తే ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టిపిసిసి ఛీఫ్‌గా, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జానారెడ్డి సిఎల్‌పి నేతగా, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సిఎల్‌పి ఉపనేతగా ఉన్నారు. నిత్యం ఉప్పు, నిప్పులా ఉండే ఈ నేతలు ఈ మధ్య కలివిడిగా ఉంటున్నారు. టిపిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆ పదవికి అనర్హుడని తీవ్ర విమర్శలు చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ మధ్యకాలంలో తమమధ్య ఐక్యతనుతెలిపే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మిభర్త శ్రీనివాస్ హత్య తర్వాత కాంగ్రెస్‌కు అధికార టిఆర్ఎస్ పార్టీకు మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఈ హత్యకు టిఆర్ఎస్ పార్టీనే కారణమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా దానికి దీటుగా కాంగ్రెస్ పార్టీ కూడా స్పందించింది.

2014 ఎన్నికల్లో తెలంగాణలో విజయం సాధించిన టిఆర్ఎస్‌పార్టీ 2019ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా ముందడుగు వేస్తోంది. రాష్ట్రంలో అధికార టిఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి రావాలని గట్టి నిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ తెలంగాణలో పార్టీలోని బలమైన అభ్యర్థులను పార్లమెంట్ బరిలో నిలపాలని యోచిస్తోంది.

రాష్ట్ర రాజకీయాల్లో టిపిసిసి చీఫ్, ముఖ్యమంత్రి పదవులను ఆశించిన సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లిలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ అవసరమైతే తాను వచ్చే ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేస్తానని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి నల్లగొండ పార్లమెంట్ పరిధిలో మంచి పట్టుంది. ఆయన్ను ఎంపిగా నిలబెట్టడంద్వారా నల్లగొండ పార్లమెంట్‌తో పాటు ఏడు శాసనసభ స్థానాల్లోను పార్టీ విజయావకాశాలు మెరుగవుతాయని పార్టీ ఉద్దేశంగా తెలుస్తోంది. టిపిసిసి చీఫ్, ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన కోమటిరెడ్డి సోదరుల్లో వెంకట్‌రెడ్డిని ఎంపిగా బరిలోకి దించి రేపు కేంద్రంలో అధికారంలో వస్తే కేంద్ర మంత్రి పదవి ఇస్తామని ఆశ చూపినట్లు తెలుస్తోంది. ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డికి రాష్ట్రంలో క్రియాశీలక భాధ్యతలు అప్పచెప్తామని హామి ఇచ్చినట్లు సమాచారం.

పార్టీ అధికారంలో వస్తే ముఖ్యమంత్రి పదవి విషయంలో జానారెడ్డిపేరును కోమటిరెడ్డి సోదరులు బలపర్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీన్ని బలపర్చేలా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాజాగా సిఎల్‌పి నేత జానారెడ్డి సహకారంతో గెలుపు గుర్రాలకు టికెట్లు దక్కేలా చూస్తామన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పార్లమెంట్ బరిలో దిగితే ఆయన ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ సీటును బొడ్డుపల్లి శ్రీను సతీమణి నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి కి ఇప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఒక వేల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కూడా భువనగిరి పార్లమెంట్ పరిధిలో దింపితే టిపిసిసి ఛీఫ్ పదవిలాంటిది అప్పగిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది.

సంక్షోభంలో ఫార్మారంగం

13 శాతానికి తగ్గిన కంపెనీల మార్కెట్ వాటా

హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఫార్మా రంగం సంక్షోభంలో పడే సూచనలు కనిపిస్తున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫార్మా కంపెనీల మార్కెట్ వాటా 13 శాతం పడిపోవడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణలో ఫార్మా రంగంపై ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో కొత్త పరిశోధనల వైపు మొగ్గు చూపే పరిశ్రమల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ, ఈ కారణంగా ఔషధాల తయారీ పెరిగి బహిరంగ మార్కెట్‌లో వాటి ధరలు గణనీయంగా తగ్గిపోయాయని వెల్లడించింది. ఫార్మా రంగంలో అగ్రశ్రేణి సంస్థలుగా వెలుగొందుతున్న దేశీయ కంపెనీల నికర విక్రయాలు కేవలం 4.7 మాత్రమే పెరిగాయని పేర్కొంది. దీనికి తోడు దేశీయ మార్కెట్‌లో తమ ఉత్పత్తులను గణనీయంగా విక్రయించే మందుల కంపెనీలలో కొన్ని అమెరికాకు మందుల తయారీకి సంబంధించి ముడి సరుకులను ఎగుమతి చేస్తున్నాయని పేర్కొంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో దేశీయ ఫార్మ రంగానికి నష్టాలు తప్పవనీ, ఈ పరిస్థితిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొంది.

తెలంగాణలో ప్రపంచ శ్రేణి ఏరోస్పేస్ ఇంజిన్ కేంద్రం



సోమవారం హైదరాబాద్‌లో ఇంజిన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు భూమిపూజ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులు

మాదాపూర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: తెలంగాణలో మరో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ తన ఆరంగేట్రం చేసింది. ప్రపంచ శ్రేణి ఇంజిన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆదిబట్లలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత జీఈ గ్రూప్ ఆండ్ టాటా గ్రూప్ హెచ్ఐసిసిలో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటి, పంచాయతీ రాజ్ శాఖమంత్రి కెటి.రామారావు, రవాణా శాఖమంత్రి మహేందర్ రెడ్డి, టాటా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో విమాన విడిభాగాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఇంతపెద్ద పరిశ్రమ నెలకొల్పుతున్నందుకు టాటా గ్రూప్, జీఈ గ్రూప్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్‌లో ఏవియేషన్ రంగం మరింతగా అభివృద్ధి చెందుతోందని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. ఒక్క భారత్ మార్కెట్ మాత్రమే కాకుండా మన ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ అకాడమీ, స్కిల్డ్ పర్సన్స్‌ను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇప్పటికే ఈ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని విధాలుగా సమాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులతో పాటు జీఈ, టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు.

క్రీడా సంఘాలపై ‘శాప్’ కొరడా!

‘వార్త’ క్రీడాప్రతినిధి,తిరుపతి: రాష్ట్రంలో క్రీడా సంఘాలపై కొరడా ఝుళిపించేందుకు ‘శాప్’ సిద్ధమవుతోంది. మూడేళ్ల నుంచి రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్ల జాబితాలను సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాలపై కొన్ని సంఘాలు మాత్రమే స్పందించాయి. ఈనేపథ్యంలో క్రీడా సంఘాల వైఖరిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శాప్ అధికారులు చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఆటగాళ్ల వివరాలనుసమర్పించని పక్షంలో ఆయా క్రీడా సంఘాలకు నిధులు కేటాయింపు నిలుపుదల చేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ బంగారాజు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నూతన క్రీడావిధానం అమలు చేసిన నేపథ్యంలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈనేపథ్యంలో గత ఏడాది ‘శాప్’ అధికారులు క్రీడాకారుల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకితెచ్చారు. విశాఖ, విజయవాడల్లో రెండు పర్యాయాలు క్రీడా సంఘాలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి యాప్‌పై అవగాహన కల్పించారు. బోగస్ ఆటగాళ్ల ఆట కట్టించేందుకు యాప్‌ఉపయోగ పడుతుందని భావించారు. గతనెల 10వ తేదీలోపు అన్ని క్రీడాసంఘాలు తమఆటగాళ్ల జాబితాలను సమర్పించాలని ఆదేశించారు. అయితే కొన్ని క్రీడా సంఘాలు మాత్రమే స్పందించడం పట్ల ‘శాప్’ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాప్ ఆదేశాలను బేఖాతరు చేసిన క్రీడా సంఘాలకు నిధుల కేటాయింపు ఉండబోదని పేర్కొన్నారు. ఆటగాళ్ల జాబితాలను ఇవ్వడంలో పలు క్రీడా సంఘాలు నిర్లక్ష్య వైఖరి అవలంభించడం పట్ల విమర్శలు వెల్లు వెత్తాయి. వివిధ క్రీడా సంఘాలు టోర్నీల సందర్భంగా బోగస్ ఆటగాళ్లను బరిలోకి దించి సొమ్ము చేసుకుంటున్నాయి. ఇటీవల తెనాలిలో జరిగిన సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ ఇందుకు నిలువుటద్దం పడుతోంది. అసలీల స్థానంలో డూప్లికేటుగాళ్లను దించి సర్టిఫికెట్లను పంచుకుని పొరుగు రాష్ట్రాలకు పంగనామాలు పెట్టారు. ఇప్పటి వరకు క్రీడాకారు లకు సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో ఆందోళన చెందుతున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో దళిత విద్యార్థి హత్య

అల్లర్లలో బస్సు దగ్ధం

సోమవారం అలహాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం

అతి కష్టం మీద పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు

ఉత్తరప్రదేశ్‌లో దళితులకు రక్షణ ఏది? : మాయావతి



సోమవారం అలహాబాదులో దళిత విద్యార్థి హత్యకు నిరసనగా దళితులు నిప్పుపెట్టిన ఒక బస్సు

అలహాబాదు(ఉత్తర ప్రదేశ్),ఫిబ్రవరి12,ప్రభాతవార్త: అలహాబాదు విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసిస్తున్న దిలిప్ సరోజ్(26) దళిత విద్యార్థిపై ఆదివారం హత్యా ప్రయత్రం జరగింది. తీవ్ర గాయాలతో బాధపడుతున్న బాధితుడుని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే సోమవారం పొద్దునవాటికి అతని పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీంతో కోపోద్రిక్తులైన స్థానిక దళిత ప్రజలు వీధుల వెంట పరుగెడుతూ ఆందోళనలకు పాల్పడినారు. సోమవారం అలహాబాదులో దాదాపు అన్ని ప్రధాన వీధులలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరుపక్షాలకు చెందిన అల్లరి మూకలు వీధుల వెంబడి పరుగెడుతూ పరస్పరం దాడి చేసుకున్నారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వారి వెంట పరుగెడటంతో అలహాబాదు వీధులలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. అల్లరి మూకలు రోడ్డుమీద ఆగివున్న ఒక బస్సుకు నిప్పుపెట్టారు. స్థానిక పోలీసులు అందించిన సమాచారం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... ఎల్ఎల్‌బి చదువుతున్న దిలిప్ సరోజ్(26) ఆదివారం రాత్రి తన స్నేహితులతో కలసి స్థానిక రెస్టారెంట్‌లో డిన్నర్ చేసారు. అక్కడే మొదటి అంతస్థులో ఉన్న వరండాలోని మెట్ల దగ్గరకూర్చొని తన స్నేహితులతో మాట్లాడుతుండగా వెనకనుండి రెస్టారెంట్‌లో పనిచేస్తున్న మున్నచౌహాన్ ఇనుపరాడ్లు ఇటుకలతో తన సహచరులతో కలసి దాడికి పాల్పిడినాడు ఈఘటనలో దిలిప్ తీవ్రంగా గాయపడినాడు. ఆ తర్వాత వైద్య చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు మున్నాకు సహకరించిన అందరినీ అదుపులోకి తేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో దళితులకు రక్షణ ఏది? : మాయావతి

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులకు ఎలాంటి రక్షణా లేకుండా పోయిందని, దిలిప్ సరోజ్ హత్య లాంటి సంఘటనలు ఉత్తరప్రదేశ్‌లో రోజుకొకటి జరుగుతున్నాయని బహుజన సమాజ్‌వాదీ పార్టీ అధినేత మాయావతి విమర్శించారు. వెంటనే విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

హైదరాబాద్, కర్ణాటక ప్రాంత అభివృద్ధికి

ఏడాదికి 4వేల కోట్లు ఇచ్చాం

ఏటా 6వేల మంది విద్యార్థులకు ఇంజినీరింగ్, మెడికల్ సీట్లు ఇప్పించాం

గుల్బర్గా జిల్లా జీవర్గి బహిరంగసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్

బెంగళూరు,ఫిబ్రవరి 12,(ప్రభాతవార్త): హైదరాబాద్ కర్ణాటక ప్రాంతం సమగ్ర అభివృద్ధి కోసం ఆర్టికల్ 371జె చట్టసవరణలు చేయటం వలన ఈ ప్రాంతంలో ఏడాదికి 4వేలకోట్ల రూపాయల కేంద్రసాయం,ఏటా 5వేలమంది విద్యార్థులకు ఇంజనీరింగ్ మెడికల్ సీట్లను ఇప్పించామని అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చెప్పారు. ఆయన సోమవారం సాయంత్రం గుల్బర్గా జిల్లా జీవర్గిలో ఏర్పాటైన బృహత్ కాంగ్రెస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు హైదరాబాద్ కర్ణాటక ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేకహోదా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తే ఆనాడు కేంద్రహోంశాఖ మంత్రి ఎల్‌కె.అద్వానీ ఇది సాధ్యం కాదని తోసిపుచ్చారు. ఆతరువాత మేము చొరవ తీసుకుని ఈ ప్రాంతానికి ప్రత్యేకహోదా ప్రతిపత్తిని కల్పించామన్నారు. దీంతో ఈ ప్రాంతం ముఖచిత్రంలో భారీ మార్పులు వచ్చాయన్నారు. గుల్బర్గాలో కొత్తగా విమానాశ్రయం ఏర్పాటు, బీదర్, గుల్బర్గా,కొప్పళ్ జిల్లా కేంద్రాల్లో కొత్తగా మెడికల్ కాలేజీల ఏర్పాటు సాధ్యపడిందని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ పేదలపార్టీ. ఎస్సీ ఎస్టీలు మైనారిటీలు, మహిళలు విద్యార్థులు యువకుల సంక్షేమం కోసం కర్ణాటకలో సిద్దరామయ్య నాయకత్వంలో పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలి పారు. హైదరాబాద్ కర్ణాటక ప్రాంతంలోని 6జిల్లాల్లో సమగ్రమైన మార్పులు తెచ్చేందుకు ఆర్టికల్ 371జె వలన సాధ్యపడిందన్నారు. మళ్లీ మాకోసారి కర్ణాటకలో అవకాశం ఇస్తే నవకర్ణాటక అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని చెప్పారు. దేశంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమంకోసం మోడీ ప్రభుత్వం 2017లో 55వేల కోట్లు వ్యయం చేస్తే ఒక్క కర్ణాటకలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 27500కోట్ల రూపాయలను వ్యయం చేసి అట్టడుగువర్గాల్లో విశ్వాసాన్ని పెంపొందించింది. రైతుల రుణాలను మాఫీ చేయాలని మోదీని నేను స్వయంగా కలిసి మనవి చేస్తే ఆయన వీటికి స్పందించలేదన్నారు. అదే కర్ణాటకలో నేను సిద్దరామయ్యకు మనవి చేస్తే కేవలం పదిరోజుల్లోనే 8వేలకోట్ల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేశారన్నారు. చిన్నసన్నకారురైతులకు చెందిన 50వేల రూపాయల లోపు రుణాలను మాఫీ చేసి 27.50లక్షల మంది రైతులకు మేలు చేశారని చెప్పారు. ఇది ప్రగతి అంటే. రైతులు, మహిళలు, ఎస్సీ ఎస్టీకులాల సంక్షేమానికి కర్ణాటకలో అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా అమలు కావటంలేదన్నారు. సర్వోతోముఖ అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని చెప్పారు. మేం ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ఇచ్చాము. మోడీ లాగా ఏడాదిలో రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆచరణ సాధ్యంకాని హామీలు ఇవ్వబోమన్నారు.

కర్ణాటకలో ఏటా 50వేల నూతన ఉద్యోగాలు సృష్టి అవుతున్నాయి. మోదీ ప్రకటించిన మేకిన్ ఇండియా స్టార్టప్ ఇండియా పథకాల వలన రోజుకు దేశంలో కేవలం 450 ఉద్యోగాలు సృష్టి అవుతుంటే ఒక్క కర్ణాటకలోనే సమగ్ర సంక్షేమ కార్యక్రమాల వలన వేలాది మందికి ఉపాధిని కల్పించినట్లు చెప్పారు. మోదీ మార్కు అభివృద్ధి అంటే అమిత్‌షా కుమారుడు జై షా కేవలం 50వేల రూపాయల ఇండస్ట్రీను పెట్టి మూడు నెలల్లోనే 50కోట్లు దండుకోవటం లాంటిదన్నారు. అవినీతి గురించి పెద్దపెద్దగా ప్రసంగాలు చేసే ప్రధాని మోడీకి కర్ణాటక బెంగళూరు సమావేశంలో వేదికపైన పక్కన యడ్యూరప్ప పెట్టుకుని ప్రసంగాలు ఇవ్వటం కాదన్నారు. సిద్దరామయ్య 5 సంవత్సరాల్లో కళంకరహితంగా పరిపాలించారు. ఏ ఒక్క అవినీతి ఆరోపణలు ఈ ప్రభుత్వంపైన రాలేదన్నారు. అదే యడ్యూరప్ప హయాంలో ముగ్గురు ముఖ్య మంత్రులు మారటం నలుగురు మంత్రులు జైలుపాలుకావటంఅవినీతిలో ప్రపంచంలోనే రికార్డు స్థాపించటం జరిగిందన్నారు. వీరు మాకు అవినీతి నిర్మూలన గురించి పాఠాలు చెబితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిశీలంగా పనిచేసి అందరి మద్దతు పొందిందన్నారు. సభలో కేంద్ర లోక్‌సభ కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ఆర్టికల్ 371జె కోసం తాను మాజీ సిఎం ధరంసింగ్ చాలా కష్టపడి సాధించామని చెప్పారు. ఇదంతా యుపిఎ సర్కారు హైదరాబాద్ కర్ణాటక ప్రాంతం ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం అని చెప్పారు. ఒకనాడు ఇక్కడి ప్రజలను పట్టించుకోని బిజెపి నాయకులు ఇపుడు తామే దేశాన్ని ఉద్ధరిస్తునట్లు ఫోజులు పెడుతున్నారని ఆరోపించారు. గుల్బర్గాలో కొత్త విమానాశ్రయం స్థాపనకు యుపిఎ ప్రభుత్వం సాయం అందించిందని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారానికి తేవాలని ప్రజలకు మనవి చేశారు. సభలో జీవర్గి శాసనసభ్యుడు, మాజీ సిఎంధరంసింగ్ తనయుడు డాక్టర్ అజయ్‌సింగ్, కెపిసిసి అధ్యక్షుడు డాక్టర్ జి.పరమేశ్వర, ప్రచార కమిటి అధ్యక్షుడు డికె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం గుల్బర్గాజిల్లా జీవర్గిలో ఏర్పాటైన బహిరంగసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.